

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA

TELUGU DAILY

నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17వ వసంతంలోకి దిగ్విజయంగా..



అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9177006871 - 8919586239



కరీంనగర్ సంపుటి : 16 సంచిక : 239 ఎడిటర్ : బి. వెంకటేశం ఆదివారం, డిసెంబర్, 1, 2024 పేజీలు : 12 వెల : రూ. 5 /-


## 5న మహారాష్ట్రలో కొత్త ప్రభుత్వం



**ముంబయి,నవంబర్ 30:** మహారాష్ట్రలో మహాయుతి కూటమి కొత్త ప్రభుత్వం డిసెంబర్ 5న ఏర్పాటు అవుతుందని, దేవేంద్ర ఫడ్నవీస్ తదుపరి ముఖ్యమంత్రి అయ్యే అవకాశం ఉందని బిజెపి సీనియర్ నేత ఒకరు శనివారం ప్రకటించారు. నవంబర్ 20న జరిగిన మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (బిజెపి), ఏక్‌నాథ్ షిండే నాయకత్వంలోని శివసేన, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సిపి 288 అసెంబ్లీ సీట్లకు ఏకంగా 230 సీట్లు గెలుచుకుని అధికారాన్ని నిలబెట్టుకున్నది. 132 సీట్లతో బిజెపి అతిపెద్ద పార్టీగా ఆవిర్భవించగా, శివసేన 57, ఎన్‌సిపి 41 సీట్లు సాధించాయి. అయితే, ఎన్నికల ఫలితాలు ఒక వారం క్రితం (నవంబర్ 23న) ప్రకటించిన పిమ్మట కూడా ప్రభుత్వం ఏర్పాటుఆలస్యం అయింది. తదుపరి ముఖ్యమంత్రి అభ్యర్థిని త్రిపక్ష కూటమి ఇంకా నిర్ణయించకపోవడం అందుకు కారణం. తదుపరి ప్రభుత్వానికి సంబంధించి అధికారం పంపిణీ గురించి చర్చించేందుకు షిండే, ఫడ్నవీస్, అజిత్ పవార్ గురువారం రాత్రి పొద్దుపోయిన తరువాత బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డాను, కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షాను కలుసుకున్నారు. శుక్రవారం జరగవలసిన మహాయుతి కీలక సమావేశం వాయిదా పడింది. ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే సతారా జిల్లాలోని స్వగ్రామానికి వెళ్లడంతో ప్రభుత్వం ఏర్పాటు మరింత ఆలస్యం అయింది. కాగా,కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకారం డిసెంబర్ 5న జరుగుతుందని పేరు వెల్లడికి ఇష్టపడని బిజెపి నేత చెప్పారు. రెండు సార్లు ముఖ్యమంత్రిగా, గత ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన బిజెపి సీనియర్ నేత దేవేంద్ర ఫడ్నవీస్ సిఎం పదవికి ప్రధాన అభ్యర్థిగా ఉన్నారని ఆనేత తెలిపారు. ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవం దక్షిణ ముంబయిలోని అజాద్ మైదాన్‌లో జరుగుతుందని మరొక సీనియర్ బిజెపి నేత తెలియజేశారు.

# నల్లమలలో పుట్టా.. గుంట నక్కలకు భయపడను

- ఇంటికో ఉద్యోగం ఇస్తాం.. సీఎం
- మాయమాటలు నమ్మి అభివృద్ధిని అడ్డుకోవద్దు: సీఎం రేవంత్‌రెడ్డి
- మహబూబ్‌నగర్ బహిరంగ సభలో రేవంత్



**మహబూబ్‌నగర్, నవంబర్,30,తెలంగాణ పత్రిక :** మాయమాటలు నమ్మి అభివృద్ధిని అడ్డుకోవద్దని పాలమూరు జిల్లా ప్రజలకు సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. 70 ఏళ్ల తర్వాత వచ్చిన అవకాశాన్ని పోగొట్టుకోవద్దని విజ్ఞప్తి చేశారు. మహబూబ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన 'రైతు పండుగ' సభలో సీఎం ప్రసంగించారు. రైతుల కోసం ఇప్పటి వరకు ప్రజాప్రభుత్వం రూ. 54 వేల కోట్లు ఖర్చు పెట్టిందని తెలిపారు. రైతులను అన్ని విధాలుగా ఆదుకున్నది కాంగ్రెస్ ప్రభుత్వాలేనని గుర్తు చేశారు. "ఈ రోజు ఎంతో ప్రత్యేకమైంది. సరిగ్గా ఏడాది క్రితం మీరంతా ప్రజాప్రభుత్వం కోసం ఉత్సాహంగా ఓట్లు వేశారు. నిరంకుశ ప్రభుత్వాన్ని దింపి ప్రజాప్రభుత్వాన్ని తెచ్చుకున్నారు. పాలమూరు జిల్లాలో కృష్ణమ్మ పారుతున్నా జిల్లా ప్రజల కష్టాలు తీరలేదు. ఉపాధి కోసం ఎన్నో కుటుంబాలు ముంబయి, హైదరాబాద్‌కు వలస పోయాయి. బూర్గుల రామకృష్ణారావు తర్వాత ఇన్నాళ్లకు మళ్లీ పాలమూరు బిడ్డ సీఎం అయ్యారు. గత ప్రభుత్వం రైతు రుణమాఫీని పూర్తి చేసిందా? వరి వేస్తే.. ఉరి వేసుకున్నట్లే అని గత సీఎం అనలేదా? ఈ ప్రభుత్వం మాత్రం వరి వేస్తే.. రూ. 500 బోనస్ ఇచ్చి వరి రైతులకు పండుగ తెచ్చింది. గత ప్రభుత్వం రూ. 1.02 లక్షల కోట్లు ఖర్చు పెట్టి కాళేశ్వరం కట్టింది. మూడేళ్లు నిండకుండానే ఆ ప్రాజెక్టు కూలింది. ఈ ఏడాది రాష్ట్రంలో 1.50లక్షల మెట్రిక్ టన్నుల వరి పండింది. గత ప్రభుత్వం వడ్డీతో సహా రూ. లక్ష రుణమాఫీ చేస్తామని చెప్పి మోసం చేసింది. ఏడాదిలో 25 లక్షల రైతు కుటుంబాలకు రూ. 21వేల కోట్ల రైతు రుణమాఫీ చేసిన ప్రజా ప్రభుత్వం ఇది. దేశంలోని ఏ రాష్ట్రంలో అయినా ఇంత రుణమాఫీ చేశారా? అని ప్రధాని మోదీ, కేసీఆర్‌కు సవాల్ విసురుతున్నా. రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది. గతంలో ఎవరూ భూసేకరణ చేయలేదా.. ప్రాజెక్టులు కట్టలేదా..పరిశ్రమలు నిర్మించలేదా? నా జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేసి ప్రజలకు ఉపాధి కల్పించాలని భావించాను. కానీ, మాయగాళ్ల మాటలు విని పరిశ్రమలు అడ్డుకుంటున్నారు. వారి మాటలు విని లగచర్ల ప్రజలు కేసుల్లో ఇరుక్కున్నారు. జిల్లాను అభివృద్ధి చేయాలంటే భూ సేకరణ చేయాలా? వద్దా? అధికారులను కొడితే.. శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులు పూర్తయ్యేవా? కేసీఆర్,కేటీఆర్, హరీశ్‌రావు చెప్పే మాయమాటలు నమ్మి అభివృద్ధిని అడ్డుకోవద్దు. ఇంటికో ఉద్యోగం వస్తే ఆ కుటుంబం తలరాత మారుతుంది. నష్టపరిహారం ఎక్కువ ఇచ్చేందుకైనా సిద్ధంగా ఉన్నాం. పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ఇలాంటి అవకాశం మళ్లీ రాదు. వచ్చిన అవకాశాన్ని జార విడుచుకోవద్దు. కేసీఆర్‌కు గజ్వేల్‌లో వెయ్యి ఎకరాల ఫామ్‌హౌస్ ఉంది.కానీ, పరిశ్రమల కోసం మాత్రం 1300 ఎకరాల భూమి సేకరించొద్దా. పాలమూరు ప్రజలకు ఉద్యోగ, ఉపాధి కల్పిస్తాం. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తా. ఈ జిల్లా ప్రజల రుణం తీర్చుకుంటా" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

## పెద్దపల్లి యువశక్తి సభకు సీఎం రేవంత్ రెడ్డి

- సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఐటి మినిస్టర్
- పలువురికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేత

**మంథని,నవంబర్,30,తెలంగాణ పత్రిక :** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగి సంవత్సరం పూర్తయిన సంద ర్భంగా పెద్దప ల్లి జిల్లా కేంద్రంలో యువశక్తి పేరుతో నిర్వహించే భారీ బహిరంగ సభకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. ఈ బహిరంగ సభ ఏర్పాట్లను ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు దగ్గర ఉండి సమీక్షిస్తున్నారు.

పెద్దపల్లిలోని ఈ యువ శక్తి సభకు హాజరైన రేవంత్‌రెడ్డి సుమారు 9000 మందికి ఉద్యోగ నియా మక పత్రాలు అందజేస్తారని రాష్ట్ర పరిశ్రమ లు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. పెద్దపల్లిలో డిసెంబర్ 4వ తేదీన తలపెట్టిన ముఖ్యమంత్రి సభా ఏర్పాట్లపై ఈ మధ్య స చివాల యంలో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు



మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఒక సంవత్సరం పూర్తయిన సందర్బంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో యువతకై ప్రత్యేకంగా..

## మీ కోసం నా ఇల్లు, ఆఫీసు తెరిచే ఉంటాయి..

### వయనాడ్ ఎంపీగా ప్రియాంక తొలి ప్రసంగం

**న్యూఢిల్లీ,నవంబర్ 30:** వయనాడ్ ప్రజల కోసం తన ఇల్లు,ఆఫీసు తలుపులు ఎల్లప్పుడూ తెరిచే ఉంటాయని లోక్‌సభ ఎంపీ ప్రియాంకాగాంధీ అన్నారు. స్థానికంగా ఏ సమస్య వచ్చినా తనను కలవాలని నియోజకవర్గ ప్రజలకు ఆమె సూచించారు. ఎంపీగా ఎన్నికైన తర్వాత తొలిసారిగా ప్రియాంకాగాంధీ వయనాడ్‌లో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. శనివారం రోజు వయనాడ్‌లో నిర్వహించిన ర్యాలీలో ఆమె మాట్లాడారు.

తనను ఎంపీగా ఎన్నుకున్నందుకు నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. వయనాడ్ ప్రజానీకం సమస్యలను లోతుగా అర్థం చేసుకొని, వాటి పరిష్కారానికి శాయశక్తులా ప్రయత్నాలు చేస్తానని ప్రియాంక హామీ ఇచ్చారు. అవస రమైతే వయనాడ్ ప్రజల ఇళ్లకు వెళ్లి సమస్యలు తెలుసుకుంటానన్నారు. తనను గెలిపించినందుకు.. ప్రజలను అస్సలు నిరాశపర్చనని ఆమె స్పష్టం చేశారు. వయనాడ్‌లోని పలు ఏజెన్సీ ఏరియాల్లో మనుషులపై జంతువులు దాడి చేస్తున్న ఘటనలు ఆందోళన రేకెత్తిస్తున్న అంశం గురించి తనకు తెలుసున్నారు. తప్పకుండా వయనాడ్‌లోని వైద్య, విద్యా వసతులను మెరుగుపరుస్తానని ప్రియాంక తెలిపారు.





## ఫెంగల్ తుపాను బీభత్సం..

### 7 రాష్ట్రాలకు హెచ్చరిక, స్కూళ్లు, కాలేజీలు బంద్

**హైదరాబాద్,నవంబర్ 30,తెలంగాణ పత్రిక :** ఫెంగల్ తుపాను ఈరోజు పుదుచ్చేరి తీరాన్ని తాకిన తర్వాత 7 రాష్ట్రాల్లో విధ్వంసం సృష్టించే అవకాశం ఉందని వెదర్ రిపోర్ట్ అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు జారీ చేశారు. ఆ విశేషాలేంటో ఇక్కడ తెలుసుకుందాం. బంగాళాఖాతంలో ఏర్పడిన ఫెంగల్ తుఫానువిధ్వంసం సృష్టించడానికి సిద్ధంగా ఉంది. ఈరోజు పుదుచ్చేరిలోని కారైకల్, తమిళనాడులోని మహాబలిపురం తీరాన్ని ఈ తుపాను తాకనుంది. దీని ప్రభావంతో గంటకు 100 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని వెదర్ రిపోర్ట్ అధికారులు వెల్లడించారు.

## పోటీ అంశాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమతుల్యత పాటించాలి : సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ,నవంబర్,30:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సర్వోన్నత న్యాయస్థానం కీలక సూచనలు చేసింది. కేంద్ర సంస్థల అధికారులు రాష్ట్ర పోలీసుల చే దర్యాప్తు చేయబడిన, దర్యాప్తు చేస్తున్న కేసుల్లో పోటీ అంశాల మధ్య సమతున్యతను పాటించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. ఈడీ అధికారి అంకిత్ తివారీ లంచం కేసు విచారణ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. సమాఖ్య నిర్మాణంలో, ప్రతి భాగంప్రతి భాగం దాని గుర్తింపు, అధికార పరిధిని కలిగి ఉండేలా చూసుకోవాలని చెప్పింది. ఒక రాష్ట్రం ఏకపక్షంగా కేంద్ర ప్రభుత్వ అధికారులను అరెస్టు చేయాలని నిర్ణయించుకుంటే.. అది రాజ్యాంగ సంక్షోభానికి దారి తీస్తుందని కోర్టు పేర్కొంది.అలాంటి పరిస్థితిలో రాష్ట్రానికి ప్రత్యేక అరెస్టు అధికారం ఉందని చెబితే, అది సమాఖ్య నిర్మాణానికి ప్రమాదకరమని.. అయితే తమ పరిధిలోని కేసును దర్యాప్తు చేసేఅధికారాన్ని రాష్ట్ర పోలీసులకు లేకుండా చేయడం సరికాదని కూడాధర్మాసనంపేర్కొంది. ఈ కేసులో ఇరువర్గాల వాదనలు విన్న కోర్టు.. ఈ పోటీ అంశాల మధ్య సమతుల్యతను సాధించేందుకు ఇరుపక్షాల వాదనలు పరిశీలిస్తామని చెప్పింది. విచారణలో నిందితుడు తన పక్షాన్ని ప్రదర్శించలేనప్పటికీ, న్యాయమైన దర్యాప్తునకు ఆయనకు హక్కు ఉందని పేర్కొంది. కేసు విచారణను జనవరిలో విచారించనున్నట్లు తెలిపింది.

## పార్టీ కోసం... కష్టపడే వారికి గుర్తింపు

### కింది స్థాయి నాయకుల కష్టంతోనే మనం రాష్ట్రంలో అధికారం లోకి వచ్చాం రాబోయే అన్ని రకాల పదవులలో నాయకులకు అవకాశాలు ఇస్తాం - పీసీసీ చీఫ్

**హైదరాబాద్,నవంబర్ 30,తెలంగాణ పత్రిక :** పార్టీ కోసం కష్టపడ్డ నాయకులకు తప్పకుండా కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు ఉంటుందని పీసీసీ చీఫ్ బి.మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. కింది స్థాయి నాయకుల కష్టంతోనే మనం రాష్ట్రం లో అధికారం లోకి వచ్చామని,రాబోయే అన్ని రకాల పదవులలో నాయకులకు అవకాశాలు ఇస్తామని భరోసానిచ్చారు.గాంధీ భవన్ లో టీపీసీసీ ఆదివాసీ కాంగ్రెస్ సమావేశం చైర్మన్ బెల్ల య్య నాయక్‌అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జాతీయ నాయకులు కొప్పుల రాజు తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన తెలంగాణలో ఉద్యమ ఆకాంక్షలను తుంగలో తొక్కిన కేసీఆర్ కుటుంబంతో సహా బీఆర్ఎస్ నాయకులు పదేళ్లుగా రాష్ట్ర వనరులను ఇష్టమున్నట్టు దోచుకున్నారని విమర్శించారు. అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడి 8 లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని నాశనం చేసిన చరిత్ర బీఆర్ఎస్ వాళ్ళదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని రకాల హామీలను నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామని, ఏడాదిలోనే మనం ఎన్నో మంచి పనులు చేసినా బీఆర్ఎస్ మనపై అబద్దాలు ప్రచారం చేస్తూ రాజకీయంగా పూట గడుపుకుంటుందని మండిపడ్డారు. ప్రభుత్వం చేసిన మంచి పనులకు పెద్ద ఎత్తున గ్రామాల్లో ప్రచారం కల్పించాలని, చేసిన పనులను మనం చెప్పుకోకపోతే వెనుకబడి పోతామని, బీఆర్ఎస్, బీజేపీలు మనపై చేస్తున్న అబద్దాలను తిప్పికొట్టాలని కేడర్ కు పిలుపునిచ్చారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతు బంధు ఇచ్చామని, రైతు రుణమాఫీ కోసం 18 వేల కోట్లు కేటాయించామని, మరో 3 వేల కోట్లు ఇస్తున్నామని, 50 వేల ఉద్యోగాలు 10నెలల్లోనే ఇచ్చిన ఘనత మన ప్రభుత్వానిదన్నారు.



## బీసీలు, వెనకబడ్డ వారు కాదు.. వెనక పడేయబడ్డవారు : ఈటల



**హైదరాబాద్,నవంబర్ 30,తెలంగాణ పత్రిక :** వీళ్లు బీసీలు, వెనకబడ్డ వారు అంటే కొంత బాధేస్తుందని ఎంపీ ఈటల రాజేందర్ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీసీలు అంటే వెనక పడ్డవారు కాదు వెనక పడేయబడ్డవారని అన్నారు. మన ఆత్మగౌరవం మీద దెబ్బ కొట్టి వీరు చిన్నవారు, వెనకబడ్డ వారు, వేరే వారి సపోర్ట్ ఉంటే తప్ప ముందుకు పోరు అనే భావన మంచిది కాదన్నారు.

టీ హబలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. పారిశ్రామిక విప్లవం మొదలు కాకముందు మానవజాతికి అన్ని సౌకర్యాలు అందించింది ఈ వర్గాల ప్రజలే అని మనం అంటున్నామని అన్నారు. వృత్తుల వారీగా కులాలు ఏర్పడ్డాయి తప్ప మేధస్సు, సంపద వారీగా కులా లు ఏర్పడలేదని వివరించారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వస్తున్న ఈ రోజుల్లో అనేక రకాల శాస్త్ర విజ్ఞాన ఆవిష్కరణలు జరుగుతున్నాయని తెలిపారు. పేదరికం ఎదుగుదలకు శాపం కాదని, తెలివి ఎవరి సొత్తు కాదన్నారు.

# రాష్ట్ర సమాచార కమిషన్ కొరకు ఎదురుచూపులు..

### సమాచార హక్కు రక్షణ చట్టం 2005,తెలంగాణ రాష్ట్ర ఉప అధ్యక్షులు కే. కమలాకర్

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ నవంబర్ 30:తెలంగాణ పత్రిక** ప్రభుత్వం ద్వారా అమలవుతున్న పథకాలు, కార్యక్రమాలు వాటి అమలు విధానం, నిధులు వాటి ఖర్చుల వివరాలు ప్రజలు తెలుసుకునేందుకు, ప్రభుత్వ కార్యాలయాలు పారదర్శకంగా, అధికారులల్లో జవాబుదారితనం కొరకు ప్రజలు ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రశ్నించడానికి భారత ప్రభుత్వం 12 అక్టోబర్ 2005 తేదీన రాజ్యాంగ బద్ధంగా సమాచార హక్కు చట్టాన్ని సామాన్య ప్రజలకు ఒక వరంగా దేశవ్యాప్తంగా అమలులోకి తీసుకువచ్చింది. సమాచారం కోరుతున్న దరఖాస్తుదారులు ఎవరైనా సహ చట్టంలోని సెక్షన్ 6(1) ప్రకారం ప్రజా సమాచార అధికారికి దరఖాస్తు చేసుకోవాలి. సెక్షన్ 7(1) ప్రకారం సంబంధిత దరఖాస్తు దారులకు 30 రోజులలో సమాచారం ఇవ్వాలి లేని పక్షంలో దరఖాస్తుదారులు మొదటి అప్పీల్ సెక్షన్ 19(1) ప్రకారం అప్పిలెట్ అధికారికి దరఖాస్తు చేసుకోవాలి. రెండవ అప్పీల్ సెక్షన్ 19(3) ప్రకారం రాష్ట్ర సమాచార కమిషన్ నందు అప్పీల్ చేయాలి. రాష్ట్ర వ్యాప్తంగా సహ చట్టం అమలు విధానంలో, చట్టం బలోపేతం లో రాష్ట్ర సమాచార కమిషన్ కీలకపాత్ర పోషిస్తుంది. ఒక్కమాటలో చెప్పాలంటే చట్టానికి రక్షణ కవచంలా రాష్ట్ర సమాచార కమిషన్ ఉంటుందిని అనడంలో సందేహం లేదు. అలాంటి రాష్ట్ర సమాచార కమిషన్ పూర్తిగా ఏర్పాటు లేదంటే సహ చట్టం అమలు విధాన పరిస్థితి రాష్ట్రంలో ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. తెలంగాణ రాష్ట్రంలో సమాచార కమిషన్ 2017 సెప్టెంబర్ లో ఏర్పడింది. ప్రధాన సమాచార కమిషనర్ గా డాక్టర్ రాజా సదరం, కమిషనర్ గా బుద్ధ మురళి ని నియమించారు. 2020 ఆగస్టులో ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ రాజా సదరం పదవి విరమణ చేయగా, వారి స్థానంలో బుద్ధ మురళి ప్రధాన సమాచార కమిషనర్ గా బాధ్యతలు చేపట్టారు. అనంతరం 2022 సెప్టెంబర్ లో పలువురు రాష్ట్ర సమాచార కమిషనర్లు నియమింపబడ్డారు. కానీ వీరందరి పదవి కాలం 2023 ఫిబ్రవరి లో ముగియడం జరిగింది. అప్పటి నుండి నేటి వరకు రాష్ట్రంలో సమాచార కమిషన్ ఏర్పాటు చేయలేదు. రాష్ట్ర సమాచార కమిషన్ ఏర్పాటు చేయాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని గతంలో సూచించడం జరిగింది. ప్రభుత్వం 2023 జూన్ లో కమిషన్ ఏర్పాటు కొరకు నోటిఫికేషన్ ఇచ్చిన ఇప్పటి వరకు ఏర్పాటు చేయలేదు దీనితో వేలాది అప్పీలు, ఫిర్యాదులు పెండింగ్ లో ఉన్నాయి. రాష్ట్ర సమాచార కమిషన్ లేదు అనే సాకుతో ఏపీఐఓ, పిఐఓ, మొదటి అప్పిలేట్ అధికారులు సమాచారం అందించడంలో జాప్యం చేస్తూ, నిర్లక్ష్యం వహిస్తున్నారని దరఖాస్తుదారులు భావిస్తున్నారని అనడంలో సందేహం లేదు. జిల్లా స్థాయిలో సహ చట్టం అమలు కమిటీలు (ఉత్తర్వుల నెంబర్: 1185 ప్రకారం) ఏర్పాటు చేయాలి కానీ రాష్ట్ర వ్యాప్తంగా ఏ జిల్లాలో కూడా వీటి జాడే లేదు. సామాజిక కార్యకర్తలను భాగస్వామ్యం చేస్తూ అమలు కమిటీలు ఏర్పాటు చేయాలని పలువురు సామాజిక కార్యకర్తలు కోరుకుంటున్నాను.



గతంలో రాష్ట్రంలో పనిచేసిన పలువురు కమిషనర్లు నామా మాత్రంగానే విచారణ నిర్వహించి చేతులు దులుపుకున్న దాఖలాలు ఉన్నాయని పలువురు సహ చట్టం కార్యకర్తలు అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ నందు 24 ఫిబ్రవరి 2023 నాటికి సుమారు 4586 అప్పీల్లు, 3335 ఫిర్యాదులు కలవు. ప్రస్తుతం నేటి వరకు మొత్తం 9445 అప్పీల్లు, 5122 ఫిర్యాదు కేసులు పెండింగ్ లో కలవు. విశిష్ట అధికారాలు గల రాష్ట్ర సమాచార కమిషన్ రాష్ట్రంలో లేకపోవడంతో సమాచార చట్టం అమలు సన్నగిల్లుతుందని ప్రజలు భావిస్తున్నారు. రాష్ట్ర సమాచార కమిషన్ ఏర్పాటుసహ చట్టంలోని సెక్షన్ 15 (1) అనుసరించి రాష్ట్ర సమాచార కమిషన్ ఏర్పాటు అవుతుంది. ఇట్టి కమిషన్ నందు సెక్షన్ 15(2)(ఎ) ప్రకారం రాష్ట్ర ప్రధాన కమిషనర్ %ళి%సెక్షన్ 16(1) ప్రకారం 65 ఏళ్ల వయసు లోబడిన వారిని%రి% మరియు సెక్షన్ 15(2)(బి) ప్రకారం పది మంది కమిషనర్ల వరకు (అవసరమైన సంఖ్యలో రాష్ట్ర సమాచార కమిషనర్లను) నియమించవచ్చు. కమిషనర్ ల నియామక కమిటీరాష్ట్ర సమాచార కమిషన్ ఏర్పాటు కొరకు సహ చట్టంలోని సెక్షన్15(3) ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి కమిటీ చైర్ పర్సన్ గా, శాసనసభాపక్ష నేత, ముఖ్యమంత్రి నామినేట్ చేసిన క్యాబినెట్ మంత్రి తో ఏర్పడిన కమిటీ సిఫార్సుల మేరకు గవర్నర్ రాష్ట్ర సమాచార కమిషనర్ లను నియమిస్తారు. కమిషన్ అధికారాలురాష్ట్ర సమాచార కమిషన్ కు సివిల్ కోర్టుకు ఉండే అధికారాలు ఉంటాయి. ప్రజల అభిప్రాయంభారతదేశంలో రాజ్యాంగం లాగా ప్రజాదారణ పొంది, ప్రజల చట్టంగా పేరొందిన సమాచార హక్కు చట్టం అమలు అయ్యి 19 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో చట్టాన్ని మరింత పకడ్బందీగా అమలు చేయాలని, తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ ను వీలైనంత త్వరగా ఏర్పాటు చేయాలని, కమిషన్ ఏర్పాటు చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం వీలైనంత త్వరగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రజలు, మేధావులు, విద్యావేత్తలు, సహ చట్టం కార్యకర్తలు, ప్రజా సంఘాలు కోరుకుంటున్నాను. సమాచార కమిషనర్ ఉంటేనే పిఐఓ, ఏఓ కూడా ఎలాంటి జాప్యం చేయకుండా సమాచార అందించే అవకాశం ఉంటుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్ర సమాచార కమిషన్ ఏర్పాటుతోనే సహ చట్టం గ్రామ స్థాయి వరకు పకడ్బందీగా అమలవుతుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# డిసెంబర్ 1 నుంచి డిసెంబర్ 9 వరకు ఘనంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల నిర్వహణ

### జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

**జగిత్యాల,నవంబర్ 30(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**డిసెంబర్ 1 నుంచి డిసెంబర్ 9 వరకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణం లో ఘనంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి ,సత్య ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.డిసెంబర్ 1న విద్యా శాఖ ఆధ్వర్యంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల రెండవ దశ నిర్మాణాల శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహిస్తామని,పాఠశాల విద్యార్థులకు స్వీట్ల పంపిణీ,వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామని, సీఎం కప్ పేరిట క్రీడ పోటీలు నిర్వహణ ఉంటుందని అన్నారు.డిసెంబర్ 2న 16 నర్సింగ్ కాలేజీలు, 28 పారామెడికల్ కళాశాలలను,213 నూతన అంబులెన్స్ , 33 ట్రాన్స్ జెండర్ ల క్లినిక్ లు ప్రారంభిస్తారని అన్నారు. డిసెంబర్ 3న హైదరాబాదులో నిర్మించిన అరంఘర్ నుంచి జూ పార్క్ ఫ్లై ఓవర్, 485 ఎం.ఎల్.డి సామర్థ్యం గల 6 ఎస్టిపి, 150 కోట్లతో చేపట్టిన సుందరీకరణ పనులు, 17 కోట్లతో చేపట్టిన వర్షపు నీరు నిల్వ స్ట్రక్చర్స్ ప్రారంభిస్తారని, అదే సమయంలో కేబీఆర్ పార్క్ వద్ద మల్టీ లెవెల్ ఫ్లైఓవర్ పనులు, 5942 కోట్లతో చేపట్టే హెచ్.సి.ఐ.టి.ఐ పనులు, 586 కోట్లతో చేపట్టే ఎస్.ఎన్.డి.పి పనులు శంకుస్థాపన జరుగుతుందని అన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీలలో కార్యాలయాల్లో విద్యుత్ దీపాలంకరణ చేయడం, మున్సిపల్ కార్మికులకు హెల్త్ క్యాంప్ ల నిర్వహణ, పారిశుధ్య సిబ్బందికి అవసరమైన సేఫ్టీ ఎక్విప్మెంట్, పిపిఈ పంపిణీ , అమృత పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని అన్నారు.డిసెంబర్ 4న హైదరాబాదులో తెలంగాణ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ బోనా నెక్ శంకుస్థాపన, వర్చువల్ సఫారీ థీం పార్క్, వృక్ష పరిచయ క్షేత్రం ప్రారంభిస్తారని, అదే రోజు సాయంత్రం పెద్దపల్లి జిల్లాలో బహిరంగ సభ నిర్వహించి 9007 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తారని తెలిపారు. డిసెంబర్ 5న హైదరాబాద్ మాదాపూర్ లో మహిళా శక్తి బజార్ ప్రారంభోత్సవం, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం విజయాల పై శివశక్తి మహిళా సంఘాలలో చర్చ నిర్వహించాలని అన్నారు. డిసెంబర్ 6న ఈ యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవం, 244 సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన ఉంటుందని అన్నారు.డిసెంబర్ 7 నుంచి 9 వరకు హైదరాబాదులో ఘనంగా వేడుకలు జరుగుతాయని అన్నారు.డిసెంబర్ 7న స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, విద్యుత్ శాఖకు నూతన ఎమర్జెన్సీ రెస్పాన్స్ వాహనాలు ప్రారంభిస్తామని అన్నారు. డిసెంబర్ 8న ఏఐ నగరానికి శంకుస్థాపన, 7 నూతన ఏఐ ఇన్నిసేటివ్, 130 నూతన పౌర సర్వీసులు, కమలాపురం ఫ్యాక్టరీ పునరుద్ధరణ మొదలగు 15 పరిశ్రమలతో ఎమ్ఓయూలు, స్పోర్ట్ యూనివర్సిటీ కు శంకుస్థాపన ఉంటుందని, డిసెంబర్ 9న హైదరాబాద్ సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహాన్ని లక్ష మంది మహిళల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని తెలిపారు.ప్రజాపాలన ప్రజా దినోత్సవ కార్యక్రమాలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## ఎంపిడిఓ రమేశ్వర్ గుండెపాటుతో మృతి

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ నవంబర్ 30:తెలంగాణ పత్రిక** ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండల ఎంపిడిఓ రమేశ్వర్ శనివారం గుండెపాటుతో మృతి చెందారు, కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం శనివారం తెల్లవారుజామున 4 గంటల సమయంలోఆదిలాబాద్ నివాసం లోని ఎంపిడిఓ రమేశ్వర్ కు గుండె పాటు వచ్చింది, దీనితో అక్కడికి అక్కడే మృతి చెందిన్నారని వారు అన్నారు.



## రక్తహీనత పై మెడికల్ క్యాంప్..



**( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి నవంబర్ 30:** రక్తహీనతపై మండల కేంద్రం ఇనుగుర్తి సాంఘిక సంక్షేమంబాలికల గురుకుల విద్యాలయంలోఆర్బిఎస్కె డా.శివరాం ఆధ్వర్యంలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు.8,9,10 తరగతుల బాలికలకు రక్తహీనత లోపం గుర్తించేందుకు పలువురికి పరీక్షలు నిర్వహించారు.లోపం ఉన్నవారికి పలు సూచనలు ఇచ్చి అవసరమైన మందులు అందజేశారు.కొందరిని పీహెచ్సీకి రిఫర్ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జి.జయశ్రీ, వైస్ ప్రిన్సిపల్ ఆర్.ఆశ, ఆర్.బి.సి సిబ్బంది,సుభాషిణి, ఏ.ఎన్. ఫార్మసిస్ట్ కె.సుమలత కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నం పెట్టమంటే అరెస్ట్ చేస్తారా

### -మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

**రామడుగు, నవంబర్ 30 (తెలంగాణ పత్రిక) :** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు గురుకుల బాట కార్యక్రమానికి బయలు దేరిన చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ను మార్గమధ్యంలోనే పోలీస్ లు అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించారు. నన్నెందుకు అరెస్టు చేస్తున్నారో తెలుపాలని పోలీస్లను సుంకె రవి శంకర్ నిలదీసారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ మాట్లాడుతూ, అన్నం పెట్టమంటే అరెస్ట్ చేస్తార అని, గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీలను పరిశీలించేందుకు బయలు దేరగా పోలీసుల అక్రమ అరెస్టును ఖండిస్తున్నట్టు తెలిపారు. గురుకుల, పాఠశాల విద్యను రేవంత్ సర్కార్ సంక్షోభంలోకి నెట్టిందని ఆయన విమర్శించారు. 11 నెలల్లో 52 మంది విద్యార్థుల మరణించారని ఇందులో 38 ఫుడ్ పాయిజన్ సంఘటనలు జరిగాయని తెలిపారు. పాలన గాలికొదిలేసి నేరపూరిత నిర్లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను పొట్టన బెట్టుకుంటోందని ఆరోపించారు. రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేరని, ముఖ్యమంత్రికి ఢిల్లీకి తిరిగేందుకే సమయం సరిపోతలేదని సుంకె రవిశంకర్ దుయ్యబట్టారు. విద్యార్థులు చనిపోతున్నా ఒక్క సమీక్ష కూడా నిర్వహించని ప్రభుత్వానికి ఉసురు తప్పదని కామెంట్స్ చేశారు. రాష్ట్ర ఏర్పాటుకు ముందు అన్ని రకాల గురుకుల విద్యాసంస్థలు కలిపి 291 ఉంటే వాటిల్లో కేవలం 1లక్ష 54 వేల మంది చదివేవారు.కేసీఆర్ పాలనలో స్వరాష్ట్రంలో 1022 గురుకులం ఏర్పాటు చేసుకుని 6 లక్షల10 వేల 810 మంది విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య, భోజనం అందిచడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా అన్ని గురుకుల పాఠశాలలు, కళాశాలలుగా అప్ గ్రేడ్ చేసుకొని,కేవలం గిరిజన గురుకులాలు గతంలో 91 మాత్రమే ఉంటే అదనంగా మరో 97 గురుకులను ఏర్పాటు చేసుకుని 91,370 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యావిధానం, ఇంగ్లిష్ మీడియంలో బోధన, సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం, పౌష్టికాహారం వంటి విద్యాభివృద్ధి పథకాలను రాష్ట్ర ప్రభుత్వం సమర్థంగా అమలు చేసింది అని చెప్పారు. రాష్ట్రంలోని ప్రైవేటు విద్యాసంస్థల నుంచి ప్రభుత్వ విద్యా సంస్థలకు విద్యార్థుల వలసలు పెరుగేయని . గురుకులాల్లో సీట్ల పొందడం కోసం విద్యార్థులు పోటీ పడేవారని పేర్కొన్నారు. ఎలా ఉండే విద్యవ్యవస్థ ఎలా తయారు అయిందని ప్రభుత్వాన్ని విమర్శలతో గుప్పించారు.





## నిజామాబాదులో సర్వే పేరుతో డబ్బులు డిమాండ్



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) ప్రతినిధి నవంబర్ 30నిజామాబాద్ నగరంలోని ఓ వ్యక్తి సర్వే పేరుతో వచ్చి డబ్బులు డిమాండ్ చేశాడు. ఈ ఘటన శనివారం కంఠేశ్వర్ ప్రాంతంలో చోటుచేసుకుంది. రఫిక్ అనే వ్యక్తి సర్వే కోసం వచ్చి ప్రజల వివరాలు సేకరించాడు. అనంతరం రూ.500 ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు స్థానికులు తెలిపారు. దీంతో కాలనీ వసూలు నిలదీయడంతో అక్కడి నుంచి పారిపోయినట్లు పేర్కొన్నారు. అయితే గతంలో సైతం పెన్షన్ సర్వే కోసం వచ్చి డబ్బులు డిమాండ్ చేశాడని కాలనీవాసులు ఆరోపించారు. దీనిపై తగు చర్యలు తీసుకోవాలని పోలీసులకు కోరుకున్నారు.

## ఎంబీఏ హెల్త్ కేర్ హాస్పిటల్ మేనేజ్మెంట్ సీటు

# దక్కించుకున్న నిరుపేద విద్యార్థిని భూక్య స్వరూప

### భూక్య స్వరూపకు లాప్టాప్ అందజేసిన, స్త్రీ శిశు సంక్షేమ, పంచాయతీరాజ్, గిరిజన అభివృద్ధి శాఖల మంత్రి ధనసరి (అనసూయ) సీతక్క

**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- నవంబర్ 30. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-** మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం, మైలారం తండాకి చెందిన భూక్యా స్వరూప అనే పేద గిరిజన విద్యార్థిని, ఈ విద్యా సంవత్సరంలో సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ (%ఎజఖ%) ఎంబీఏ హెల్త్ కేర్ అండ్ హాస్పిటల్ మేనేజ్మెంట్ లో, సీటు ను కైవసం చేసుకున్నందుకు గాను, పంచాయతీ రాజ్, గిరిజనాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ ధనసరి (అనసూయ) సీతక్క, ములుగు లో జరిగిన కార్యక్రమంలో ప్రోత్సాహకరంగా లాప్టాప్ ను బహుకరణగా అందజేశారు. మైలారంలో నివాసం ఉండడానికి కనీసం ఇల్లు లేని, వ్యవసాయ భూమిలేక హైదరాబాదులో అడ్డా కూలీలుగా పనిచేస్తున్న, తల్లిదండ్రులను చూసి పట్టుదలతో, నిరుపేద అమ్మాయి క్యాట్ ఎగ్జామ్ లో సెంట్రల్ యూనివర్సిటీలో సీటు సాధించడం. ఈ మండలానికి గర్వకారణం అని తండా ప్రజలు, మండల ప్రజలు, ప్రజా ప్రతినిధులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై అమ్మాయితో మీడియా వాళ్ళు ఫోన్లో సంప్రదించగా, నాలాంటి పేదవాళ్లకు సేవ చేయడం కోసం, సివిల్స్ సాధిస్తానని అంతవరకు పట్టుదలతో చదువుతానని పేర్కొన్నారు. నాకు లాప్టాప్ రావడానికి సహకరించిన కొత్తగూడ సర్పంచ్ మల్లెల రణధీర్ కు, మా గ్రామ పెద్దలకు, మానవ హక్కుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బాధావత్ రాజు లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, విద్యార్థిని భూక్య స్వరూప అన్నారు.





# చిన్ననాగారంలో పశుగణన..

**( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి నవంబర్ 30:**మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం చిన్ననాగారంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశుగణన కొనసాగుతోంది.ఈ మేరకు శనివారం మేచరాజుపల్లి పివిసి వెటర్నరీ అసిస్టెంట్ కమటం మౌనిక గ్రామంలో ఇల్లిల్లు తిరుగుతూ ఆవులు, గేదెలు,కోళ్లు,కుక్కలు,గొర్రెలు,మేకల పై ఆయ కుటుంబాలను వివరాలు అడిగి తెలుసుకుని రికార్డులలో నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఐదు సంవత్సరాల కోమారు నిర్వహించే పశుగణలలో భాగంగా సంబంధిత సర్వే చేస్తున్నట్లు తెలిపారు.



# పెద్ద పులి దాడి కి ఇంకా ఎంత మంది ప్రాణాలు పోవాలి

### భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం కుమురం భీం జిల్లా కమిటీలి



**కొమురంభీమ్ ఆసిఫాబాద్ నవంబర్ 30: తెలంగాణ పత్రిక**జిల్లా ఫారెస్ట్ అధికారులు ఉన్నతాధికారుల మెప్పు పొందడం కోసం పెద్దపులు లను పట్టుకోవడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ ( మార్క్సిస్టు) సిపిఎం కుమురం భీం జిల్లా కమిటీ ఆరోపిస్తుంది. నిన్న పులి దాడి లో కాగజ్ నగర్ మండలం గన్నారం గ్రామానికి చెందిన మొర్లే లక్ష్మి మరణించి 24 గంటలు గడవకముందే సిర్పూర్( టి )మండలం దుబ్బగూడలో పత్తి ఎరుతున్న రైతు సురేష్ పైన పెద్ద పులి దాడి చేయడం జరిగింది.అయిన ఫారెస్ట్ అధికారుల నుంచి ఎటువంటి చలనం లేకపోవడం బాధాకరం జంతువుల ప్రాణాలకు ఇచ్చినటువంటి విలువ మనుషుల ప్రాణాలకు ఇవ్వడం లేదు. ఈ ప్రాంతంలో తిరుగుతున్న పెద్దపులిని వెంటనే బంధించి తడోబా పులుల సంరక్షణ ప్రాంతానికి తరలించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము. అదేవిధంగా పెద్దపులి దాడిలో గాయపడిన రైతుకు మెరుగైన వైద్యం అందేలా చూసి తన ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేస్తున్నాం. పెద్దపులి సంచరిస్తున్నప్పుడు ప్రజలకు సూచనలు చేయాల్సిన ఫారెస్ట్ డిపార్ట్మెంట్ చాలా




అలసత్వంగా ప్రదర్శించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. వెంటనే ట్రాక్టర్లను ఏర్పాటు చేసి పులిని పట్టుకోవడం కోసం నైపుణ్యం కలవారిని పిలిపించి దానిని బంధించాలని డిమాండ్ చేస్తున్నాం. అదేవిధంగా అడవి జంతువుల బారిన పడి మరణిస్తున్న కుటుంబాలకి తెలంగాణ రాష్ట్రంలో 25 లక్షలు ఎక్స్గ్రేషియా , 5 ఎకరాల సాగు భూమి, ఇంట్లో ఒకరికి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కాకుండా ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చేలా జీవో తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. అభినందనలతో... కూశన రాజన్న సీపీఎం జిల్లా కార్యదర్శి. ముంజం ఆనంద్ కుమార్ సీపీఎం సిర్పూర్ నియోజకవర్గ కన్వీనర్. సిహెచ్ సాయి కృష్ణ వి సాయి సిపిఎం నాయకులు పాల్గొన్నారు.



తెలంగాణ పత్రిక

|| సంపాదకీయం ||

# రష్యా ఒంటరి కాదు

ఉడుత ఊపులకు భయపడేది లేదు, ఆంక్షలు విధించినా మరొకటి చేసినా రష్యా ఒంటరి కాదు అన్నదే రష్యాలోని కజాన్ పట్టణంలో జరిగిన పదహారవ వార్షిక " బ్రిక్స్‌ప్లస్ " శిఖరాగ్ర సభ సందేశం. ప్రపంచాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకోవాలని చూస్తున్న అమెరికా, దానిఅనుంగు దేశాలకు సున్నితంగా చేసిన ఒక హెచ్చరిక ఇది. అయితే నిర్దిష్టంగా సాధించిందేమిటి? అని అడిగేవారికి అరగ్లాసు నిండిన ఉదాహరణ మాత్రమే చెప్పగలం. ప్రభుత్వాల మధ్య సహకారం, వివిధ అంశాలపై ఉమ్మడి అవగాహన సాధన వంటి వాటిపై కేంద్రీకరణతో ప్రారం భమైన ఈ కూటమి ఇంకా బాల్యదశలోనే ఉంది. అమెరికా డాలరు ఆధిపత్యం నుంచి బయటపడటంతో పాటు అనేక అంశాల మీద సానుకూల వైఖరితో ముందుకు పోతున్న కారణంగానే ఈ కూటమిలో చేరేందుకు అనేక దేశాలు ముందు కొస్తున్నాయి. ముప్పు ఊహిస్తున్నవారు బుసలు కొడుతున్నారు. స్థాపకదేశాలైన బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా తరువాత చేరిన దక్షిణ కొరియాలతో పాటు ఇరాన్, ఈజిప్టు, ఇథియో పియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ తొలిసారిగా సభ్యత్వహెూ దాతో హాజరు కాగా మరికొన్ని కొత్త దేశాలు కజాన్ సభకు హాజరయ్యాయి. గతం లోనే ఆహ్వానం అందుకున్న సౌదీ అరేబియా, అర్జెంటీనాలతో పాటు కొత్తగా ఆసక్తి చూపుతున్న లేదా దర ఖాస్తు చేసుకున్న అజర్‌బైజాన్, బెలారస్, టర్కీ, మంగోలియా వంటి రెండు డజన్ల దేశాలకు పుతిన్ ఆహ్వానం పంపాడు. రానున్న రోజుల్లో లాంఛనాలు పూర్తి చేసుకొని అవి చేతులు కలపబోతున్నాయి. ప్రపంచ భూవిస్తీర్ణంలో 30, జనాభాలో 45శాతం ఉన్న దేశాలు ఈ కూటమిలో ఉండగా జీడీపీలో 27శాతం, 5.2లక్షల కోట్ల డాలర్ల విదేశీ మారక ద్రవ్యం కలిగిన ఈ కూటమి దేశాలను చిన్నవైనా పెద్ద దేశాలైనా విస్మరించజాలవు. న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్, బ్రిక్స్ కంటింజెంట్ రిజర్వు అరేంజ్‌మెంట్, బ్రిక్స్ గణాంకాల ఉమ్మడి ప్రచురణ వంటి చొరవలతో ఇటీవలి కాలంలో వివిధ అంశాలలో ధనిక దేశాల జీ7 కూటమికి ఇవి సవాలు విసురుతు న్నాయి. దీనర్ధం, అమెరికా నాయ కత్వంలోనికి కూటమి దేశాల మాదిరి ప్రపంచంలో దేశాలు, ప్రాంతాల మధ్య తంపులు పెట్టడం, ఆక్రమిం చటం, దురాక్రమణదారులకు మద్దతు వంటి దుర్మార్గాలకు బ్రిక్స్ లేదా బ్రిక్స్ ప్లస్ మద్దతునిస్తుందని కాదు. అభివృద్ధిలో పోటీపడతుంది. తానాషాహీ నహీ చెలేగీ అని హెచ్చరిస్తాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసేందుకు చట్టవిరుద్ధమైన బెదిరింపు చర్యలు, ఆంక్షలు చెల్లవని, అవి ఐరాస లక్ష్యాలు, నిరంతర వృద్ధి, పర్యావరణ ఒప్పం దాలకు విరుద్ధమని కజాన్ ప్రకటన హెచ్చరించింది. స్థాపకదేశాలైన బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా తరువాత చేరిన దక్షిణ కొరియాలతో పాటు ఇరాన్, ఈజిప్టు, ఇథియోపియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ తొలిసారిగా సభ్యత్వహెూదాతో హాజరు కాగా మరికొన్ని కొత్త దేశాలు కజాన్ సభకు హాజరయ్యాయి. గతం లోనే ఆహ్వానం అందుకున్న సౌదీ అరేబియా, అర్జెంటీనాలతో పాటు కొత్తగా ఆసక్తి చూపుతున్న లేదా దర ఖాస్తు చేసుకున్న అజర్‌బైజాన్, బెలారస్, టర్కీ, మంగోలియా వంటి రెండు డజన్ల దేశాలకు పుతిన్ ఆహ్వానం పంపాడు. రానున్న రోజుల్లో లాంఛనాలు పూర్తి చేసుకొని అవి చేతులు కలపబోతున్నాయి. ప్రపంచ భూవిస్తీర్ణంలో 30, జనాభాలో 45శాతం ఉన్న దేశాలు ఈ కూటమిలో ఉండగా జీడీపీలో 27శాతం, 5.2లక్షల కోట్ల డాలర్ల విదేశీ మారక ద్రవ్యం కలిగిన ఈ కూటమి దేశాలను చిన్నవైనా పెద్ద దేశాలైనా విస్మరించజాలవు. పలుచోట్ల హింసాకాండ, సాయుధ వివాదాలు పెరగటం పట్ల ఆందోళన వెల్లడించింది. ఏ ఒక్కదేశం పేరు ఈ ప్రకటనలో ప్రస్తావించకపోటాన్ని అవకాశంగా తీసుకుని ఉక్రెయిన్ యుద్ధం మీద కూటమి ఏకాభిప్రాయానికి రాలేకపోయిందని, ఇది తమ విజయమే అని ఉక్రెయిన్ చెప్పుకుంది. అదే అయితే సైనిక చర్య జరుపుతున్న రష్యాను కూడా బ్రిక్స్ తప్పు పట్టలేదు. ఈ వివాదంలో ఈ కూటమిలోని రెండు పెద్ద దేశాలైన చైనా, భారత్‌లు తట స్థంగా ఉన్నాయి, ఇదే సమయంలో పశ్చిమ దేశాల ఆంక్షలను ఖాతరు చేయకుండా రష్యా నుంచి చమురు, ఇతర ఉత్పత్తులను ఈ రెండు దేశాలు గతంకంటే ఎక్కువగా కొనుగోలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సభ ఆక్రమిత పాలస్తీనా ప్రాంతం, దక్షిణ లెబనాన్‌లో నెలకొన్న పరిస్థితి మీద తీవ్ర ఆందోళన వెల్లడిం చింది. ప్రత్యేకించి సామూహిక మారణకాండ జరుపుతున్న గాజా, పశ్చిమగట్టు ప్రాంతాలలో ఇజ్రాయిల్ చర్యలను నిలిపి వేయాలని డిమాండ్ చేసింది. ఉగ్రవాదంతో సహా ముఖ్యమైన సమస్యలన్నింటి పట్ల బ్రిక్స్ సభ తన వైఖరిని తెలిపింది. పశ్చిమదేశాలు ఏర్పాటుచేసిన సంస్థలు కలవరపడుతున్న సమయంలో బ్రిక్స్ కూటమి కొత్త ఊపిరి పోసు కుంటున్నది. రష్యాను దెబ్బతీసేందుకు ఉక్రెయిన్ శాంతిసభల పేరుతో చేసిన ప్రయత్నం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే మాదిరిగా ఉంది తప్ప మరో అడుగు ముందుకు పడటం లేదు. తక్షణమే డాలరుకు ప్రత్యామ్నాయంగా మరో కరెన్సీని బ్రిక్స్ ముందుకు తీసుకురాలేకపోయినా, ముందుగా తమ కరెన్సీలను పటిష్టపరచుకొనే పనిలో నిమగ్నమైంది. అంతర్జాతీ య బ్యాంకింగ్, విత్తద్రవ్య చట్టాలు మొదలైన వాటి మీద కసరత్తు జరుపుతున్నది.వందల ఏండ్లపాటు ప్రపంచ సంపదల ను కొల్లగొట్టి తెగబలిసి ఇంకా కావాలంటున్న సామ్రాజ్యవాద– ధనిక దేశాలు తమ ఆధిపత్యాన్ని అయితే గడ్డిపోచలు ఒకటైతే గజాన్ని కూడా బంధిస్తాయన్నట్లుగా తగిన సమయం రావాలి.

# అఖిలభారత దళిత హక్కుల ఉద్యమం

## రెండవ జాతీయ మహాసభలు



**గంగాధర తెలంగాణ పత్రిక నవంబర్ 30**బీగంగాధర మండలం లో ఈరోజు అఖిలభారత దళిత హక్కుల ఉద్యమం ( ఏ ఐ డి ఆర్ ఎం) రెండవ జాతీయ మహాసభ తెలంగాణ రాష్ట్రంలో దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) ఆధ్వర్యంలో హైదరాబాద్ నగరంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవనంలో జనవరి 5. 6. 7. తేదీలలో జరగనున్నది ఈ జాతీయ మహాసభలకు సంబంధించిన కరపత్రాన్ని గంగాధర మండల కేంద్రంలో విడుదల చేయడం జరిగింది. దీన్ని ఉద్దేశించి దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్లపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లు పూర్తి చేసుకున్న అట్టడుగు వర్గాలైన దళితుల అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు నేటికీ దళితుల దరి చేరడం లేదు భారత రాజ్యాంగం ప్రతి మనిషికి ఓటు హక్కు కల్పించడం మహత్తరమైనది సమన్యాయ కల్పనలో మన ప్రభుత్వాల కృషి లోపం కనిపిస్తున్నది తరతరాలుగా అణిచివేత అంటరానితనం. వివక్షత. దోపిడీ. పీడనాల కింద నలిగిపోతున్న అట్టడుగు వర్గాలైన దళితుల అభివృద్ధి లక్ష్యంగా దేశవ్యాప్తంగా దళిత సామాజిక న్యాయం కోసం విద్యా. వైద్య. వ్యాపారాన్ని రద్దు చేయాలని. ఉద్యోగ. ఉపాధి అవకాశాల కోసం దేశ సంపదలో దళితులను వాటా కోసం సమర శంఖారావం పూరించడానికి 2025 జనవరి 5. 6. 7. నా మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవన్ హైదరాబాదు నగరంలో జరుగుతాయని ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా దళితులను ఆర్థిక రాజకీయ సామాజిక హక్కుల పరిరక్షణ సామాజిక న్యాయం కోసం కుల వివక్షత కుల నిర్మూలన కొరకు ఎస్సీ సబ్ ప్లాన్ దేశవ్యాప్తంగా అమలు చేయాలని దళితుల అభ్యున్నతికి కేటాయించిన నిధులు దారి మళ్లించకుండా స్వయం ఉపాధి పథకాలు అమలు చేయాలని కోరుచున్నారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చినటువంటి అంబేద్కర్ హస్తం కింద ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షలు ఇవ్వాలని మరియు ఇండ్లు లేని వారు చాలావరకు దళితుల్లో ఉన్నారు కాబట్టి ఇందిరమ్మ ఇండ్లను దళితులకు ఎక్కువ శాతం కేటాయించాలని మరియు ప్రభుత్వం 10 లక్షల రూపాయలు ప్రతి ఇంటికి ఇవ్వాలని చెప్పి ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు ఈ మహాసభలు 5. 6. 7. తేదీలలో హైదరాబాదులో జరిగే అఖిల భారత దళిత హక్కుల ఉద్యమం (ఏ ఐ డి ఆర్ యం) మహాసభలకు దళితులు. విద్యార్థులు. మేధావులు. దళిత సంఘాల నాయకులు. అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో (డి హెచ్ పి ఎస్ )రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇరుగురాల భూమేశ్వర్ మరియు గంగాధర మండల కన్వినర్ కోలేపాక మల్లేశం, కో కన్వినర్ గంగాధర రఘు మరియు సభ్యులు కోలేపాక వినోద్, గంగాధర కుమార్,చిలుముల మైసయ్య, గంగాధర మధు, గంగాధర ఎల్లయ్య, గంగాధర అంజయ్య, గంగాధర శంకర్, సుంకే రాంచంద్రరు, లింగాల లచ్చయ్య,తదితరులు పాల్గొన్నారు

# ముస్తాబాద్ మండల్ ప్రభుత్వ పాఠశాలలు బంద్ విజయవంతం

## - ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర రాకేష్ ఆధ్వర్యంలో








**ముస్తాబాద్, నవంబర్ 30 (తెలంగాణ పత్రిక)**భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల బంద్ ముస్తాబాద్ మండల కేంద్రంలో విజయవంతం అయ్యిందని, తెలంగాణ రాష్ట్రంలో వరుసగా ఫుడ్ ఫాయిజన్ ఘటనలు జరుగుతున్నా రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్పందించడం లేదు.ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదు అని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర రాకేష్ అన్నారు.విద్యార్థులు చనిపోతున్న అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. పాఠశాలలు, సంక్షేమ వసతిగృహాలు,గురుకులాలు సమస్యలతో సతమతం అవుతున్నాయి.రక్షణ కరువై, పర్యవేక్షణ లేకుండా పోతున్నాయి. రాష్ట్రంలో ముఖ్యమైన విద్యారంగానికి మంత్రి లేకుండానే 1 సంవత్సరం గడిచిపోతుంది.ఈ సమస్యలు పై కనీసం సమీక్ష చేసే పరిస్థితి రాష్ట్రంలో లేకుండా పోయింది.అందుకే ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా ఇవాళ ప్రభుత్వ పాఠశాలల బంద్ కు పిలుపునిచ్చింది ఎస్ఎఫ్ఐ. తక్షణమే ముఖ్యమంత్రి విద్యాశాఖ, వసతిగృహాలు,గురుకులాలు, కెజిబివిలపై రివ్యూ చేసి , సమస్యలు పరిష్కారం చేయాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది. విద్యాశాఖ మంత్రి ని నియమించాలని డిమాండ్ చేస్తోంది. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఈ సమస్యపై ఎస్ఎఫ్ఐ పోరాడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర రాకేష్,మండల నాయకులు ఉత్తర్ల భాను, శివతేజ,బండి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఉత్తమ సామాజిక సేవ

# అవార్డు అందుకున్న ప్రేరణ స్వచ్ఛంద సంస్థ




**సిరిసిల్ల నవంబర్ 30 (తెలంగాణ పత్రిక)**తెలంగాణ రాష్ట్ర స్థాయి లో బ్యాక్వర్డ్ క్లాసెస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ బిక్కి ప్రకటించిన అవార్డుల్లో ఉత్తమ సామాజిక సేవ విభాగంలో సిరిసిల్ల పట్టణానికి చెందిన ప్రేరణ స్వచ్ఛంద సంస్థ అందుకుంది. హైదరాబాద్ లోని టి హబ్ వేదిక గా శనివారం జరిగిన అవార్డుల ప్రధానోత్సవం లో రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, ఎం ఎల్ సి మధుసూదనా చారి చేతుల మీదుగా. ప్రేరణ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు. అన్నారపు వేణుగోపాల్, వెల్దండి సాయి కృష్ణ, నీలి సంతోష్ లు అందుకున్నారు. ఈ కార్యక్రమం లో బిక్కి సంస్థ బాధ్యులు ప్రముఖ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి, చేరాల వెంకటస్వామి, దాసరి కిరణ్ లు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**కొమురంభీమ్ ఆసిఫాబాద్ నవంబర్ 30**:తెలంగాణ పత్రిక ఆసిఫాబాద్ : కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే జన్మదినం సందర్భంగా శనివారం జిల్లా కలెక్టరేట్ లో ఎం ఎం హెల్ప్ లైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోవ లక్ష్మి , సింగల్ విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్, ఎం ఎం హెల్ప్ లైన్ ఫౌండేషన్ అధ్యక్షుడు ఎండి అహ్మద్, బిఆర్ఎస్ మండల , టౌన్ అధ్యక్షులు రవీందర్ , అహ్మద్ బిన్ అబ్దుల్లా , పార్టీ నాయకులు సయ్యద్ నిసార్ , జాకీర్ హుస్సేన్ , సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట ప్రభుత్వాసుపత్రిని సందర్శించిన సబ్బని వెంకట్






**హుజురాబాద్ నవంబర్ 30 (తెలంగాణ పత్రిక)** జమ్మికుంట ప్రభుత్వాసుపత్రిని శనివారం ప్రముఖ సామాజికవేత్త, మల్టీ నేషనల్ కంపెనీ 'జెన్ ప్యాక్ట్' గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్ సబ్బని వెంకట్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస వసతులకు నోచుకోకపోవడం సరికాదన్నారు. ఆస్పత్రిలో గుండె వైద్య నిపుణుడు ఉండాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ఇటీవల మృతి చెందిన అధికార పార్టీ నాయకుడు తుమ్మేటి సమ్మిరెడ్డి, హుజురాబాద్ కు చెందిన అడ్వకేట్, జర్నలిస్ట్ శ్యామ్.. మైనర్ చెస్ట్ పెయిన్ వల్ల మృతి చెందారని వారికి సరైన సమయంలో తగు ట్రీట్మెంట్ అందినట్లయితే బతికేవారని పేర్కొన్నారు. హుజురాబాద్ తో పాటు జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్డియాలజిస్ట్ ఉండాలని స్థానిక నియోజకవర్గ నాయకులు ఎందుకు ప్రభుత్వాన్ని అడగడం లేదని ప్రశ్నించారు. కరీంనగర్, హన్మకొండ జిల్లా కేంద్రాల నడుమ ఉన్న హుజురాబాద్ నియోజకవర్గం ఇంకా ఎందుకు అభివృద్ధి చెందడం లేదని అడిగారు. విద్య, వైద్యం ఉపాధి పైన దృష్టి సారించాలని సూచించారు. విద్య, ఉపాధి ప్రభుత్వ పరిధిలో ఉన్నప్పటికీ వైద్యం విషయమై వ్యవస్థలో నిర్లక్ష్యం వహించడం సరికాదని వెల్లడించారు. స్థానిక ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి సీఎంఆర్ఎఫ్ చెక్కుల కోసం కొట్లాడుకోవడం సరికాదని అభిప్రాయపడ్డారు. హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో మెడికల్ కాలేజీ, కంపెనీల ఏర్పాటు కోసం నాయకులు ఎందుకు అడగడం లేదని ప్రశ్నించారు. సమర్ధవంతులైన మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు లకు ఈ విషయమై ఎందుకు వినతి పత్రాలు సమర్పించడం లేదని అడిగారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే సిబ్బందికి సైతం ఫిట్ నెస్ టెస్టులు ఉండాలని అభిప్రాయపడ్డారు.

# పోతుగల్ ఎస్సీ బాలుల హాస్టల్లో తనిఖీలు చేసిన విద్యాధికారి

## - ముస్తాబాద్ మండల్ ఎంఈఓ నిమ్మ రాజిరెడ్డి







**ముస్తాబాద్ నవంబర్ 30 (తెలంగాణ పత్రిక)**ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలోని ఎస్సీ బాలుల హాస్టల్లో వంట రూములను కూరగాయల నాణ్యతను బోజన సరుకులను పరిశీలించినారు అలాగే విద్యార్థులను భోజనం ఎలా ఉంటుందని అనే దానిపై అడిగి తెలుసుకున్నారు. వారితో కలసి భోజనం చేసినారు. అలాగే రేపటి నుండి జిల్లా విద్యా శాఖ ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యా సంస్థల్లో ప్రజా పాలన విజయోత్సవాలు కార్యక్రమాలు ఉంటాయి అని ఒక ప్రకటనలో తెలిపారు. రేపు డిసెంబర్ 1 న షెడ్యూల్లో భాగంగా మండలంలోని విద్యార్థులకు మండలంలోని విద్యార్థులకు బాలుర ఉన్నత పాఠశాల నందు వ్యాసరచన పోటీలు నిర్వహించబడతాయని ఎంఈఓ నిమ్మ రాజిరెడ్డి తెలిపారు.

# పిల్లల ఆరోగ్యం భద్రత విద్యా ప్రమాణాలు పెంచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుంది

## -స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**ధర్మసాగర్ నవంబర్ 30 (తెలంగాణ పత్రిక):** పిల్లల ఆరోగ్యం భద్రత విద్యా ప్రమాణాలు పెంచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని ముప్పారం గ్రామ పరిధిలో గల కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని సందర్శించారు. విద్యార్థినిలను కస్తూర్బా పాఠశాల కల్పిస్తున్న మౌలిక వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకోవాలని పిల్లలకు సూచించారు. పాఠశాల కలియతిరుగుతూ పరిసరాలను వంటలు వంట గదులు కూరగాయలు స్టోర్ రూమ్ వాటర్ సప్లై గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ కస్తూర్బా పాఠశాలలో అన్ని వసతులు సరిగ్గా ఉన్నాయని అన్నారు. ఎక్కడో ఏదో ఫుడ్ పాయిజన్ జరిగితే కొందరు పనిగట్టుకొని గోరంతలు కొండంతలు చేస్తున్నారని అలాంటివి స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో ఎక్కడ లేవని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నదని అలాగే ఇప్పుడు కూడా ప్రతి పాఠశాలలో సేఫ్టీ కమిటీ హెడ్ మాస్టర్ అధ్యక్షతన ఏర్పాటు చేస్తుందని అన్నారు. ఎవరూ ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. ముప్పారం మెయిన్ రోడ్ నుండి కస్తూర్బా పాఠశాల వరకు 25 లక్షలు సీసీ రోడ్డు నిర్మాణం కొరకు మంజూరు చేశామని అలాగే ఐ మాస్ లైట్స్ స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు ముళ్ళ పొదల చెట్లు తొలగింపు ఈజీఎస్ సంధానంతో చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రాథోడ్ రమేష్ డిటి సంతోష్ ఆర్ ఐ అనిత ధర్మసాగర్ ఎంపీడీవో అనిల్ కుమార్ కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపల్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ విధేయుడికి పట్టాభిషేకం ..!?

**- తూంకుంట నర్సారెడ్డికి నమ్మిన బంటు..**
**- శ్రీనన్న సైన్యం నిరాశలో ఉందా..!?**
**- 18ఏళ్ల కృషీవలుడికి పార్టీ సత్కారం..**

**కుకునూరుపల్లి, నవంబర్ 30,(తెలంగాణ పత్రిక):**విరుపాక శ్రీనివాస్ రెడ్డి.. ఉమ్మడి కొండపాక మండలంలో ఈయన పేరు తెలియని వారు ఉండరు. ఈయనది ఉమ్మడి కొండపాక మండలం మేదినీపూర్ అనే చిన్న గ్రామం. ఒకమారుమూల పల్లెటూరు వ్యవసాయ ఆధారిత కుటుంబంలో జన్మించారు. ఈయనది రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం కానప్పటికి ఈయన తండ్రి విరుపాక నర్సారెడ్డి గతంలో ఉపసర్పంచ్ గా పనిచేసారు. పుట్టి, పెరిగిన ప్రాంతానికి సేవ చేయాలన్న తపనతో యుక్త వయసులోనే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతలకు ఆకర్షితులై పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పని చేస్తూనే, సాధ్యమైనంత మేరకు సామాజిక సేవ చేస్తూ ముందుకు సాగుతున్న ఈయనకు కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ వరించే అవకాశం ఉన్నట్లు విశ్వాసనియ వర్గాల సమాచారం.

**-కరుడుకట్టిన కాంగ్రెస్ వాది..**

చిన్నతనంలోనే రాజకీయాలలో రావాలనే ఆసక్తి ఈయనను కరుడుకట్టిన కాంగ్రెస్ వాది అనే పేరు వచ్చేలా చేసింది. ఎన్నో ఏళు ్లగా కాంగ్రెస్ పార్టీని పట్టుకొని పార్టీ ఏ ఆదేశం ఇచ్చిన ఒక క్రమశిక్షణ గల కార్యకర్తగా పార్టీలో ఈయనకు మంచి గుర్తింపు తెచ్చి పెట్టింది. నేటి రాజకీయాల్లో కండువాలు మార్చే సంస్కృతి ఉన్నప్పటికీ ఈయన మాత్రం పార్టీనే పట్టుకొని వేలాడుతున్నారు. పార్టీ పదేళ్లు అధికారంలో లేకున్నా మండల పార్టీ అధ్యక్షుడిగా తన సొంత ఖర్చులతో పార్టీని ముందుకు తీసుకెళ్లిన దాంట్లో ఈయన పాత్ర కీలకం అని చెప్పుకోక తప్పదు.

**- తూముకుంట నర్సారెడ్డికి నమ్మిన బంటు..**

సిద్దిపేట డీసీసీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి అనుచరుడిగా ఈయనకు మంచి గుర్తింపు ఉంది.



జిల్లా రాజకీయాలలో నర్సారెడ్డి ఏ నిర్ణయం తీసుకున్న ఈయన పాత్ర అందులో తప్పకుండా ఉంటుందని ఈయన సన్నిహితులు చర్చికుంటున్నారు. ఒకరకంగా చెప్పాలంటే నర్సారెడ్డి కి సోదరుడిగా, అనుంగు అనుచరుడిగా ఈయన మండల రాజకీయాల్లో చాలా కీలకంగా ఉన్నారు. మండలంలో జిల్లా పార్టీ ఏ నిర్ణయం తీసుకున్న శ్రీనివాస్ రెడ్డి పాత్ర కీలకంగా ఉ ంటుంది. నర్సారెడ్డి గతంలో ఎమ్మెల్యేగా పోటీ చేసిన సందర్భంలో అధికార బిఆర్ఎస్ అప్పుడు బలంగా ఉన్నప్పటికీ, ఈ నియోజకవర్గం ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి పోటీ చేసినది అయినప్పటికీ, ఈయన మీద ఎంతో ఒత్తిడి ఉన్నా, అధికార పార్టీ ప్రలోభాలకు లొంగకుండా పార్టీ సిద్ధాంతలకు కట్టుబడి, నర్సారెడ్డిపై ఉన్న అభిమానంతో ఈయన కాంగ్రెస్ పార్టీనీ వీడలేదు. పార్టీపై ఉన్న విధేయత, నాయకుడిపై ఉ న్న ప్రేమ ఈయనను ఉన్నత పదవులు అధిరోహించేలా చేస్తుంది. ఒక నాయకుడి పట్ల ఈయనకు ఉన్న ప్రేమ, అదే సమయంలో నాయకుడికి ఈయనపై ఉన్న ప్రేమ ఈ మండల రాజకీయాల్లో అందరికి ఆదర్శప్రాయంగా నిలుస్తుంది.

**- శ్రీనన్న సైన్యం నిరాశలో ఉందా..!?**

మండల రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీకి ఈయన "కేరాఫ్ అడ్రెస్" గా మారారు. పదేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేదు. ఏ ఎన్నికైన, ప్రచారం అయినా ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీకి చెప్పుకొదగ్గ క్యాడర్ లేదు. కానీ నేడు మండల రాజకీయం శ్రీనివాస్ రెడ్డి కేంద్రంగా సాగుతుంది. నేడు కాంగ్రెస్ పార్టీ మండలంలో బలంగా ఉంది, చేరికలు జరుగుతున్నాయి. అంటే ఒకటి కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడం, రెండవది శ్రీనివాస్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షునిగా ఉండడం. పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రాగానే మండలంలో శ్రీనివాస్ రెడ్డికి జిల్లా స్థాయి పదవి వస్తుందని అంతటా చర్చ జరిగింది. కార్యకర్తలు కూడా తమ నాయకునికి మంచి పదవి వస్తే చితికిన తమ బతుకులు బాగుడ్తాయని అందరు ఆశపడ్డారు. ఎందుకంటే శ్రీనివాస్ రెడ్డి పార్టీకి చేసిన కష్టం కూడా అలాంటిదే. ఒకానొక సందర్భంలో సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ పదవి వరిస్తుందని, ఈయన కూడా రేసులో ఉన్నారనీ, ఒకదశలో పదవి ఖాయం కూడా అయిందని కార్యకర్తలు లోలోపల ఎంతో సంతోష పడ్డారు. కానీ ఆ పదవి హుస్నాబాద్ నియోజకవర్గానికి, మంత్రి పొన్నం ప్రభాకర్ అనుచరుడికి వెళ్లడం శ్రీనన్న సైన్యానికి ఎంతో నిరాశను మిగిల్చింది. కష్టపడ్డ తమ నాయకుడికి ప్రాధాన్యత గల పదవి దక్కలేదని కార్యకర్తలు ఎంతో మధనపడ్డారు. డీసీసీ అధ్యక్షులు నర్సారెడ్డి బుజ్జగింపు మేరకు చల్ల బడ్డ కాంగ్రెస్ క్యాడర్ తమ నాయకుడిని మార్కెట్ కమిటీ చైర్మన్ గా చూడాలన్న ఉత్సాహంతో ఉంది అన్న గుసగుస వినిపిస్తుంది. చూడాలి మరి కాంగ్రెస్ పార్టీ క్యాడర్, శ్రీనన్న అభిమానుల కోరిక తీరాలంటే మరెన్ని రోజులు ఆగాలో..

**- 18ఏళ్ల కృషీవలుడికి పార్టీ సత్కారం..**

తన రాజకీయ ప్రస్థానాన్ని కాంగ్రెస్ తోనే ప్రారంభించిన శ్రీనివాస్ రెడ్డి. 18ఏళ్లుగా ఇదే పార్టీలో కొనసాగుతున్నారు. పార్టీ అధికారంలో ఉన్నా, లేకున్నా పార్టీ కోసం అంకితభావంతో పని చేస్తున్నారు. ఏనాడు పదవుల కోసం ఆరాటపడకుండా ఒకే పార్టీని అంటుపెట్టుకొని ఉ న్నారు. దేశంలో "జంపింగ్ జపాంగ్" ల పర్వం కొనసాగుతుంది. గ్రామ స్థాయిలో ఒక మామూలు కార్యకర్తగా ఉండి, తమ నాయకుడు కూడ ఒకానొక సందర్భంలో వేర్వేరు కారణాలతో పార్టీలు మారుతున్నప్పటికి నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేస్తున్న శ్రీనివాస్ రెడ్డి లాంటి పార్టీకి విధేయత కల్గిన కార్యకర్తల గురించి, ఈ సందర్భంలో చెప్పుకోవడం మాత్రం తప్పడం లేదు. పార్టీకి విధేయత ఉండే వాళ్లకు సముచిత స్థానం లభిస్తుంది అని చెప్పడంలో కాంగ్రెస్ పార్టీ తీసుకున్న ఈ నిర్ణయం పార్టీకి విధేయతగా ఉంటున్న ప్రతి కార్యకర్తలో భరోసాను నింపే కార్యక్రమంగా కార్యకర్తలు సంబరపడుతున్నారు. చూడాలి మరి పార్టీ అధికారంలోకి రావడంలో కృషి చేసిన కార్యకర్తల పట్ల భవిష్యత్ లో పార్టీ వారిని సంతృప్తి పరిచేందుకు ఎలాంటి నిర్ణయాలు తీస్కుంటుందో. 18ఏళ్లుగా పార్టీ నీ పట్టుకొని ఉన్న శ్రీనివాస్ రెడ్డికి పార్టీ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవీతో సత్కారం చేయనుంది.

**- విరుపాక శ్రీనివాస్ రెడ్డి అను నేను..**

పార్టీకి సుధీర్ఘకాలం సేవలందించిన తమ నాయకుడి ప్రమాణ స్వీకారం రోజు కోసం పార్టీ క్యాడర్, అభిమానులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు, బాణసంచా కాల్చి తమ నాయకునికి శుభాకాంక్షలు తెలుపడం కోసం ఎదురుచూస్తున్నారు. జిల్లా పార్టీ ఆ రోజు ఎలాంటి ఏర్పాట్లు చేస్తుందో, అతిథులుగా ఎవరిని ఆహ్వానిస్తుందో, ఎంత మందితో సభను నిర్వహిచేందుకు సమాయత్తం అవుతుందో చూడాలి.. ఆ సభ యొక్క పూర్తి పిక్చర్ రావాలంటే శ్రీనన్న అభిమానులు మరిన్ని రోజులు వేచిచూడాలి..

---

# డిసెంబర్ 1 నుంచి డిసెంబర్ 9 వరకు ఘనంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల నిర్వహణ

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**



**సిరిసిల్ల, నవంబర్-30.(తెలంగాణ పత్రిక)**డిసెంబర్ 1 నుంచి డిసెంబర్ 9 వరకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణం లో ఘనంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 1న విద్యా శాఖ ఆధ్వర్యంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల రెండవ దశ నిర్మాణాల శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహిస్తామని, పాఠశాల విద్యార్థులకు స్వీట్ల పంపిణీ, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామని, సీఎం కప్ పేరిట క్రీడ పోటీలు నిర్వహణ ఉంటుందని అన్నారు. డిసెంబర్ 2న 16 నర్సింగ్ కాలేజీలు, 28 పారామెడికల్ కళాశాలలను,213 నూతన అంబులెన్స్ , 33 ట్రాన్స్ జెండర్ ల క్లినిక్ లు ప్రారంభిస్తారని అన్నారు. డిసెంబర్ 3న హైదరాబాదులో నిర్మించిన అరంఘర్ నుంచి జూ పార్క్ ఫ్లై ఓవర్, 485 ఎం.ఎల్.డి సామర్థ్యం గల 6 ఎస్టిపి, 150 కోట్లతో చేపట్టిన సుందరీకరణ పనులు, 17 కోట్లతో చేపట్టిన వర్షపు నీరు నిల్వ స్ట్రక్చర్స్ ప్రారంభిస్తారని, అదే సమయంలో కేబీఆర్ పార్క్ వద్ద మల్టీ లెవెల్ ఫ్లైఓవర్ పనులు, 5942 కోట్లతో చేపట్టే హెచ్.సి.ఐ.టి.ఐ పనులు, 586 కోట్లతో చేపట్టే ఎస్.ఎన్.డి.పి పనులు శంకుస్థాపన జరుగుతుందని అన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీలలో కార్యాలయాల్లో విద్యుత్ దీపాలంకరణ చేయడం, మున్సిపల్ కార్మికులకు హెల్త్ క్యాంప్ ల నిర్వహణ, పారిశుధ్య సిబ్బందికి అవసరమైన సేఫ్టీ ఎక్విప్మెంట్, పిపిఈ పంపిణీ , అమృత పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని అన్నారు.డిసెంబర్ 4న హైదరాబాదులో తెలంగాణ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ బోనా నెక్ శంకుస్థాపన, వర్చువల్ సఫారీ థీం పార్క్, వృక్ష పరిచయ క్షేత్రం ప్రారంభిస్తారని, అదే రోజు సాయంత్రం పెద్దపల్లి జిల్లాలో బహిరంగ సభ నిర్వహించి 9007 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తారని తెలిపారు. డిసెంబర్ 5న హైదరాబాద్ మాదాపూర్ లో మహిళా శక్తి బజార్ ప్రారంభోత్సవం, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం విజయాల పై శివశక్తి మహిళా సంఘాలలో చర్చ నిర్వహించాలని అన్నారు. డిసెంబర్ 6న ఈ యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవం, 244 సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన ఉంటుందని అన్నారు.డిసెంబర్ 7 నుంచి 9 వరకు హైదరాబాదులో ఘనంగా వేడుకలు జరుగుతాయని అన్నారు. డిసెంబర్ 7న స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, విద్యుత్ శాఖకు నూతన ఎమర్జెన్సీ రెస్పాన్స్ వాహనాలు ప్రారంభిస్తామని అన్నారు. డిసెంబర్ 8న ఏఐ నగరానికి శంకుస్థాపన, 7 నూతన ఏఐ ఇన్నిసేటివ్, 130 నూతన పౌర సర్వీసులు, కమలాపురం ఫ్యాక్టరీ పునరుద్ధరణ మొదలగు 15 పరిశ్రమలతో ఎమ్ఓయూలు, స్పోర్ట్ యూనివర్సిటీ కు శంకుస్థాపన ఉంటుందని, డిసెంబర్ 9న హైదరాబాద్ సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహాన్ని లక్ష మంది మహిళల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని తెలిపారు.ప్రజాపాలన ప్రజా దినోత్సవ కార్యక్రమాలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

---

## రాష్ట్ర పోటీలకు నెల్లికుదురు విద్యార్థులు..

**అభినందించిన హై స్కూల్ హెచ్ఎం రవి టీచర్స్..**



**( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు నవంబర్ 30**:మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల జిల్లా పరిషత్ హై స్కూల్ కు చెందిన స్టూడెంట్స్ ఎం.రితీష్ బి. సుమన్ జి.భారత్ బి.అశోక్ జి.కార్తీక్ రాష్ట్ర సెపక్ తాక్ర పోటీలకు ఎంపికైనట్లు హెచ్ ఎం మిట్ట కోలు రవి తెలిపారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. వీరు కామారెడ్డిలో డిసెంబర్ 1నుండి 3వరకు జరుగు 68 వ,రాష్ట్రీయ పోటీలకు ఉ మ్మడి వరంగల్ జిల్లా తరుపున ఆడుతారన్నారు. అ సాధారణ ప్రతిభ కనపరచి ఎంపికైనందున హెచ్ఎం రవి,ఎఎపిసి చైర్మన్ పొన్నం మమత,ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు జలగం శ్రీను,పి.డి చెడుపల్లి ఐలయ్య,స్టాఫ్ సెక్రటరీ శ్రీనివాస్,ఉపాధ్యాయిని ఉపాధ్యాయ బృందం అభినందించారు.

---

# విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి.మెదక్ ఎంపీ రఘునందన్ రావు






**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 30: తెలంగాణ పత్రిక** విద్యార్థులు చిన్నప్పటినుండి సైన్స్ పై దృష్టి కేంద్రీకరించి భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు సూచించారు. మెదక్ పట్టణంలో రెండు రోజులపాటు నిర్వహించిన ఇన్స్పైర్ వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు సమావేశానికి శనివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నేటి తరుణంలో ప్లాస్టిక్ వాడకం విపరీతంగా పెరిగిందని దాని మూలంగా రకరకాల అనర్థాలు చోటు చేసుకుంటున్నాయని వాటిని అరికట్టడానికి ప్రతి గ్రామంలో ప్లాస్టిక్ ను నివారించేందుకు ప్రతి ఒక్కరూ తన వంతు కృషి చేయాల్సిందిగా ఆయన సూచించారు. అంతేకాకుండా ప్లాస్టిక్ తానే ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలని అన్నారు. ఈ మధ్యకాలంలో వాయు కాలుష్యం సైతం విపరీతంగా పెరుగుతుందని దీంతో ప్రజలు అనారోగ్యాల బారిన అవకాశం ఉంటుందని వీటిని నివారణపై ప్రజలు యువత విద్యార్థులు సైతం దృష్టి కేంద్రకరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఏదేమైనా ఇన్స్పైర్ కార్యక్రమం వల్ల విద్యార్థులకు సైన్స్ అండ్ టెక్నాలజీ పరంగా ఎంతో లబ్ధి చేకూరుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు చిన్నారులను ఎంపీ రఘునందన్ రావు అభినందించారు. కార్యక్రమంలో గౌరవ మెదక్ జిల్లా విద్యాధికారి రాధాకిషన్ రావు, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఏ ఎమ్ ఓ సుదర్శన్ మూర్తి, పరీక్షల విభాగం. అధికారులు రామేశ్వర్ ప్రసాద్, ఎంఈఓ నీలకంఠంజిల్లాలోని మండల విద్యాధికారులు ,నోడల్ ఆఫీసర్లు, అన్ని ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు 16 కమిటీల సభ్యులు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు గైడ్ టీచర్లు సైన్స్ ఉ పాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

---

# నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ

**- చిట్టినేని మాధవి శ్రీనివాసరావు మంచి మనసు...**
**-చికోడు గ్రామంలో దుప్పట్ల పంపిణీ**

**ముస్తాబాద్ ,నవంబర్ 30 (తెలంగాణ పత్రిక)**ముస్తాబాద్ మండలంలోని చికోడ్ గ్రామంలో నివసిస్తున్న నిరుపేదలకు గూడెం వాస్తవ్యులు చిట్టినేని మాధవి వెంకటేశ్వరరావు సహాయంతో బాధ నరేష్ వృద్ధులకు దుప్పట్లు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాద నరేష్ మాట్లాడుతూ.. ధనం అనేకమంది దగ్గర ఉంటుంది కానీ దానం చేసే గుణం కొంతమందిలో మాత్రమే ఉంటుంది అందుకు అతిథుడు గూడెం వాస్తవ్యులు చిట్టినేని మాధవి వెంకటేశ్వరరావు అని అన్నారు. చలికాలం చలి తీవ్రత దృష్ట్యా గ్రామంలోని వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. గతంలో కూడా గ్రామంలోని ప్రజల కోసం సొంత ఖర్చులతో అనేక కార్యక్రమాలు చేయడం జరిగిందని అన్నారు. ఈయనకు ప్రజల అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. చికోడ్ గ్రామానికి అన్ని వేళల స్వచ్ఛంద సేవలను కొనసాగిస్తున్న మాధవి వెంకటేశ్వరరావు కు చీకోడ్ గ్రామము తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాధ నరేష్,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గున్నాల రమేష్ గౌడ్, ఓబీసీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి ఊరడి రాజు యాదవ్,చికోడు గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, చెరుకు బుధవ్వ, బైతి లక్ష్మి ,వడ్ల కమల, లచ్చవ్వ, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.













---

## విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించడంలో

# ప్రభుత్వం వెంటనే తగు చర్యలు చేపట్టాలి

**ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం**
**(పి డి ఎస్ యు.) ఆధ్వర్యంలో**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- నవంబర్ 30. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ.. శనివారం రోజు పిడిఎస్ యు, ఇతర వామపక్ష విద్యార్థి సంఘాల అధ్యర్యంలో, రాష్ట్ర వ్యాప్తంగా జరిన ప్రభుత్వ పాఠశాల బంద్ లో భాగంగా, గూడూరు మండల కేంద్రం, మట్టేవాడ, సీతానగరం గిరిజన ఆశ్రమ పాఠశాలల బంద్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా (పిడిఎస్ యు) మాజీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుంచి ఫుడ్ పాయిజన్ తో 51 మంది విద్యార్థులు చనిపోయారని, ముఖ్యంగా గురుకుల, కేజీవిపి, ఆశ్రమ పాఠశాలు, ప్రభుత్వ స్కూల్స్ లో తరచుగా ఫుడ్ పాయిజన్ ఘటనలు తరచు జరుగుతున్నాయని, నాణ్యమైన పోషక ఆహారం పెట్టాడటం లేదని, సంబంధిత విద్యాశాఖ అధికారులు నిత్యం పర్యవేక్షించాలని, ఇప్పటి వరకు విద్యాశాఖ మంత్రిని నియమించక పోవడం సరైంది కాదని, ఫుడ్ పాయిజన్ తో చనిపోయిన విద్యార్థులకు ఎక్స్ గ్రేషియా ప్రకటించి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, మధ్యాహ్నం భోజనం బిల్లులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు. నాయకులు శ్రావణ్, వినయ్, రవి, సూర్య, రజిత, అనిత, అశ్విని, కోమల, తదితరులు పాల్గొన్నారు.




---

# సమగ్ర శిక్ష అభియాన్ కాంట్రాక్ట్ ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులర్ చేయాలి

**సమగ్ర శిక్ష అభియాన్ మండల**
**అధ్యక్షురాలు ఫాతిమా**
**రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపుమేరకు**
**సమగ్ర శిక్ష అభియాన్ కాంట్రాక్ట్ ఎంప్లాయ్**
**ఒక్కరోజు నిరసన దీక్ష**

**వెల్దుర్తి నవంబర్ 30 తెలంగాణ పత్రిక:**మండల కేంద్రంలోని మండల వనరుల కార్యాలయం వద్ద శనివారం సమగ్ర శిక్ష ఉద్యోగులు దీక్ష కార్యక్రమం చేపట్టారు. రేవంత్ రెడ్డి, ఎన్నికలకు ముందు వచ్చిన హామీ మేరకు సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపు మేరకు . వెల్దుర్తి మండల ఉ ద్యోగులు నిరసన కార్యక్రమం చేపట్టారు. గత సంవత్సరం హన్మకొండలో నిర్వహించిన దీక్ష కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి సమగ్ర శిక్షకులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేస్తారు. ఈసందర్భంగా మండల సమగ్ర శిక్ష అభియాన్ అధ్యక్షురాలు ఫాతిమా మాట్లాడుతూ. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్నప్పటికీ తమ సమస్యలు పరిష్కరించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తమను రెగ్యులరైజ్ చేయాలని లేని పక్షంలో డిసెంబర్ మొదటి వారంలో సమ్మె చేపడుతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు కౌసర్ ఫాతిమా, కోఆర్డినేటర్ నవీన్, ప్రధాన కార్యదర్శి అశ్విని, ఆగమయ్య తదితరులు పాల్గొన్నారు



# సీఎం పర్యటనకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ప్రోటోకాల్ ప్రకారం శంకుస్థాపన/ప్రారంభోత్సవ శిలా ఫలకాలు తయారు చేయాలి
- సభా వేదిక పై సీటింగ్ అరేంజ్మెంట్స్ పక్కాగా ఉండాలి
- ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన కలెక్టర్

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-30 (తెలంగాణ పత్రిక):** డిసెంబర్ 4న పెద్దపల్లి జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటనకు అధికారులు




కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో డిసెంబర్ 4న జరిగే ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లు వేణు,జే. అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటన లో సుమారు 9500 మంది అభ్యర్థులకు నియామక పత్రాల పంపిణీ ఉంటుందని, సింగరేణి పరిధిలో కూడా నూతనంగా నియమించిన అభ్యర్థులకు నియామక పత్రాల పంపిణీ చేయాలని కలెక్టర్ తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో హెలీ ప్యాడ్ ఏర్పాటు చేయాలని, ఇక్కడ నుండి బహిరంగ సభ నిర్వహణ స్థలానికి చేరుకునేందుకు ప్రోటోకాల్ ప్రకారం ముఖ్యమంత్రి



కాన్వాయ్ సిద్ధం చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పెద్దపల్లి జిల్లాలో రోడ్డు భవనాల శాఖ ద్వారా 266 కోట్లు, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా 66 కోట్లతో రోడ్డు నిర్మాణ పనులు, 10 కోట్లు వెహికల్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులు, 26 కోట్ల నర్సింగ్ కళాశాల, 10 కోట్లు శాతవాహన కళాశాల అకాడమిక్ బ్లాక్ నిర్మాణ పనుల శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రాజ్ ద్వారా సందర్భంగా చేపట్టబోయే నిర్మాణ పనుల వివరాలు హెడ్ ఆఫీస్ నుంచి వెంటనే సేకరించి, ప్రోటోకాల్ ప్రకారం శంకుస్థాపన/ ప్రారంభోత్సవ శిలా ఫలకాలు తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. సీఎం సభా స్థలి వద్ద ఏర్పాటు చేసే స్టాళ్ళను రెవెన్యూ డివిజన్ అధికారి ఫైనల్ చేయాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం సీఎం వేదిక పైకి చేరుకొని జ్యోతి ప్రజ్వలన చేస్తారని, రాష్ట్ర గేయం వస్తుందని అన్నారు. సభ వేదిక పై ఉండే వి.వి.ఐ.పి లు, వీఐపీలు, ఇతర నాయకులు, ఉన్నతాధికారుల జాబితా ముందుగానే తయారు చేసి పోలీస్ శాఖకు అందజేయాలని కలెక్టర్ తెలిపారు. సభా వేదిక పై ఉన్న ప్రతి కుర్చీలో ఎవరు కూర్చునేది స్పష్టంగా తెలియజేస్తూ ఏర్పాట్లు చేయాలని అన్నారు. స్కిల్ యూనివర్సిటీకి ఎం.ఓ.యూ లు కుదుర్చుకునే ఏజెన్సీల వివరాలు ముందుగానే తీసుకుని వర్క్ స్టేజ్ పైకి సకాలంలో వచ్చేలా చూడాలని కలెక్టర్ మంథని రెవెన్యూ డివిజన్ అధికారికి సూచించారు. సీఎం కార్యక్రమానికి విధులు నిర్వహించే సిబ్బందికి గుర్తింపు కార్డులు అందజేయాలని కలెక్టర్ పరిపాలన అధికారికి సూచించారు. సీఎం సభకు వచ్చే ప్రజలు, అభ్యర్థులు, రైతులు వివిధ వర్గాల ప్రజలకు అవసరమైన త్రాగునీరు మజ్జిగ ప్యాకెట్లు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. సీఎం సభ నేపథ్యంలో అధిక సంఖ్యలో వాహనాల పార్కింగ్ కొరకు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మహర్షి విద్యార్థినిలు



**పాలకుర్తి,నవంబర్ 30(తెలంగాణ పత్రిక):** పాలకుర్తి మండలం చెన్నూర్ గ్రామంలోని మహర్షి విద్యామందిర్ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న వి. అకిత 12 సంవత్సరాల విభాగంలో 400 మీటర్స్ మరియు 5వ తరగతి చదువుతున్న ఏ.పూజ 10 సంవత్సరాల విభాగంలో 100 మీటర్స్ కి 10వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం పి వెంకటాచారి మరియు కరస్పాండెంట్ జి. నరేందర్ రెడ్డి తెలియజేశారు. డిసెంబర్ 1న మంచిర్యాలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో వీరిద్దరూ పాల్గొననున్నారని హెచ్ఎం తెలియజేశారు.

## జిల్లాలో 30,30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి



మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 30: తెలంగాణ పత్రిక:జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని డిసెంబర్ 01 వ తేది నుండి 31 వ తేదీ వరకు నెల రోజుల పాటు మెదక్ జిల్లా వ్యాప్తంగా 30,30( ఏ ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. జిల్లాలో పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లాలో ప్రజలు ప్రజాప్రతినిధులు వివిధ ప్రజా సంఘాల నాయకులు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లాలో ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

# ఘనంగా జిల్లా వైజ్ఞానిక ప్రదర్శన

**మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్ 30( తెలంగాణ పత్రిక)** మహబూబాబాద్ జిల్లా స్థాయి ఇన్స్పైర్ మరియు రాష్ట్రీయ వైజ్ఞానిక ప్రదర్శనలు ఘనంగా . స్థానిక మోడల్ స్కూల్ అనంతారం నందు ప్రారంభం అయ్యాయి. ఈ ప్రదర్శనకు దాదాపు 245 మంది విద్యార్థులు వివిధ వైజ్ఞానిక విషయాలపై ప్రదర్శనలురూపొందించారు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎ రవీందర్ రెడ్డి, అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనమండలి సభ్యులు సత్యవతి రాథోడ్, తక్కెళ్ళపల్లి రవీందర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి సత్యవతి రాథోడ్, మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రుల ఆశయాలను క్రమశిక్షణతో సాధించాలని చదువుకు పేదరికం అడ్డు కాదని తెలిపారు. ఉపాధ్యాయులతో గౌరవంగా నడుచుకుంటూ భవిష్యత్తు నిర్మించుకోవాలని అన్నారు. ముఖ్యఅతిథి ఎమ్మెల్సీ రవీందర్ రావు మాట్లాడుతూ విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనలను ఉపయోగించుకొని శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని అన్నారు నిష్ణాతులైన ఉపాధ్యాయుల సలహాలు సూచనలతో ఉన్నత స్థితికి ఎదగాలని సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఇన్స్పైర్ వైజ్ఞానిక ప్రదర్శనలో 245 మంది విద్యార్థులు తమ ప్రదర్శనలతో హాజరయ్యారని ఈ కార్యక్రమంలో పాల్గొనే విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించామని తెలిపారు విద్యార్థులలో సృజనాత్మక పెంపొందించడానికి వైజ్ఞానిక పరీక్షలు ఉపయోగపడతాయని అన్నారు. ఆదివారం జరిగే ముగింపు సమావేశానికి ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొంటారని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విజేతలను ప్రకటిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి నివేదిక అందించారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఎంఈఓ లతో వివిధ కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా డిగ్రీ కాలేజీ మరియు జూనియర్ కాలేజీలకు చెందిన సైన్స్ అధ్యాపకులు వ్యవహరించారు. ఈ ప్రదర్శనను తిలకించడానికి వివిధ మండలలకు చెందినటువంటి 8 9 10 వ తరగతికి సంబంధించినటువంటి విద్యార్థిని విద్యార్థులు రావడం జరిగింది, అలాగే మోడల్ స్కూల్ అనంతారం, మాదాపురం జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థులు కంకర బోడు బాలురు



విద్యార్థులచే సంస్కృత కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో 18 పద్ధతి మండలాలకు సంబంధించినటువంటి ఏ సి జి ఈ శ్రీరాములు ఎంఈఓ లు మరియు అదేవిధంగా జిల్లా కోఆర్డినేటర్లు వివిధ కమిటీలకు సంబంధించినటువంటి ఉపాధ్యాయులు గైడ్ టీచర్లు పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మారినేని వెంకన్న , మోడల్ స్కూల్ ఉపేందర్ రావు, ఉపాధ్యాయ సంఘం బాధ్యులు, మీడియా ఇన్చార్జి సంకా బద్రినారాయణ, లచ్చిరాం నాయక్, డి ఎస్ ఓ అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీల ఎదుగుదలను అడ్డుకుంటున్న బీఆర్ఎస్.!

- ప్రభుత్వనికి మంచి పేరు వస్తుందిఅని బీఆర్ఎస్ డ్రామా!
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్

**చిన్నకోడూరు/ సిద్దిపేట, నవంబర్ 29 (తెలంగాణ పత్రిక):** బీసీల ఎదుగుదలను బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేకపోతున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ ఆరోపించారు. శుక్రవారం చిన్నకోడూరు మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాహుల్ గాంధీ, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రం లో కులగనన చేసి బీసీ లకు రిజర్వేషన్ లు కల్పించి తగిన రాజకీయంగా, విద్యపరంగా అన్ని ఇలా అన్ని రంగాల్లో న్యాయం చేసే దిశగా అన్న మాటకు కట్టుబడి అధికారులు సర్వే చేయడానికి గ్రామల్లోకి వెళితే ఈ అవినీతి దొంగ బీఆర్ఎస్ నాయకులు ప్రజల ముసుగులో అడ్డుకొని సోషల్ మీడియాలో.. గ్లోబల్స్ ప్రచారం చేస్తూ ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ అధికారంలో వున్నప్పుడు కులగనన పేరుతో ప్రజలను ఇబ్బంది పెట్టి దూర ప్రాంతాలకు బతుకుదెరువు కోసం వెళ్లిన వారిని మరి రప్పించి రాకుంటే రేషన్ కార్డులు రద్దుచేస్తామని బెదిరించి మరి సర్వే చేసి కోడి పిల్లల లెక్కలు కూడా రాసుకున్న సన్నాసులు మరి ఆ సర్వేను



ఎం చేసారని ఎందుకు చేపించినరో చెప్పాలని బీఆర్ఎస్ నాయకులను నిలదీశారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సర్వే చేపించి బీసి లకు న్యాయం చేస్తే ప్రభుత్వనికి మంచి పేరు వస్తుందనే అది ఓర్వలేని బీఆర్ఎస్ నాయకులు ఇలా అడ్డుకుంటుంటున్నారని.. వారికీ ప్రజలే తగిన బుద్ధిచెపుతారన్నారని.. అంతేకాకుండా ప్రజలు అందరూ సర్వేలో పాల్గొన్న ఎన్యూమరేటర్లకు సహకరించాలని మీ వివరాలను ప్రభుత్వం గొప్యంగా ఉంచుతుందన్నారు. ఈ అవినీతి బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దాన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ ఉప అధ్యక్షులు సంధబోయిన పర్శరాం, సెక్రటరీ కోరిమి రాజు, మండల యూత్ కాంగ్రెస్ ప్రధానా కార్యదర్శి బర్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

**కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 30( తెలంగాణ పత్రిక)**కేసముద్రం మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఈరోజు కేసముద్రం పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద అమరులకు నివాళి అర్పించి,నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు చాగంటి కిషన్ మాట్లాడుతూ..తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులందరినీ ప్రభుత్వం తరఫున స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తించి సత్కరించాలని,తెలంగాణ ఉద్యమంలో అమరులైన ఉద్యమకారుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్నారు. 10 లక్షల పరిహారం అందించి ఆదుకోవాలని,ప్రభుత్వం ద్వారా గుర్తించిన ఉద్యమకారులకు మండల కేంద్రంలో 250 చదరపు గజాల నివాస స్థలము కేటాయించి,డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేయాలన్నారు. నెలకు 25 వేల రూపాయలు పింఛన్ అందించాలని,అర్హత గల ఉద్యమకారులకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని,ఉద్యమకారులందరికీ ప్రభుత్వ ధ్రువీకరణ పత్రం మరియు గుర్తింపు కార్డులు అందించాలని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం కార్య నిర్వాహక అధ్యక్షులు మాంకాల



కట్టమల్లు,ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్, కోశాధికారి దామరకొండ ప్రవీణ్ కుమార్,విద్యార్థి,యువజన జెఎసి పూర్వ కన్వీనర్ దండు శ్రీనివాస్,చిట్యాల వీరన్న,బాలు మోహన్,వేం నరసింహారెడ్డి,సోమారపు వెంకటయ్య,జనిగల కొమురయ్య,జనిగల పరమేశ్వర్,వంగాల అశోక్ ,బర్ల చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# మధ్య మానేరు నిర్వాసితులకు ఉపాధి కల్పించాలి

కారిడార్ ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి.
బోయినిపల్లి మండల సిపిఎం పార్టీ శాఖ డిమాండ్.

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్, 30)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లో మధ్య మానేరు నిర్వాసితులు భూములు కోల్పోయిన,రైతులకు, మరియు యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ఇక్కడ ఈ ప్రాంతంలో కారిడార్ ఏర్పాటు చేస్తామని తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో భాగంగా వాగ్దానం హామీ ఇవ్వడం జరిగింది. అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం పూర్తిఅవుతున్న సందర్భంలో ఇప్పటికీ ఆ కారిడార్ కు సంబంధించిన విధి విధానాలు, రూపకల్పన చర్యలో భాగంగా ఆ దిశగా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నట్టుగా ఎక్కడ కనబడడం లేదు, మరి మధ్య మానేరు భూములు ఇచ్చి, సర్వం కోల్పోయి ఉపాధి లేక ఎప్పుడు పని దొరుకుతుందో తెలియని అయోమయ స్థితిలో అక్కడి ప్రజలు ఉన్నారు , అలాగే చదువుకున్న యువకులకు ఉపాధి లేక చదివిన చదువుకు అర్థం లేక కూలినాలి చేసుకుంటూ జీవనం గడుపుతున్నారు. మరి ఈ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకొని మద్యం మానేరు నిర్వాసితులకు అండగా నిలబడి కారిడార్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా మండల సిపిఎం పార్టీ శాఖ తరపున ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుంది. అలాగే మద్య మానేరు



నిర్వాసితులలో ఇల్లు లేని వారిని గుర్తించి పారదర్శకంగా విచారణ చేపట్టి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇల్లు అలాగే ఎన్నికల కు ముందు చెప్పిన విదంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఐదు లక్షల నాలుగు వేల రూపాయలు ఇచ్చి ఇండ్లు లేని వారికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని మండల సిపిఎం పార్టీ పక్షాన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, మరియు మధ్య మానేరు నిర్వాసితులు సింగిరెడ్డి శంకర్, కడదుల రవి, అనుముల రవి, ఆవుల మల్లయ్య, ఆవుల రాములు తదితరులు పాల్గొన్నారు.

# కిరాణం షాప్ ను ప్రారంభించిన చిలువేరు సమ్మిగౌడ్

కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 30( తెలంగాణ పత్రిక)కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సమీపంలో వేల్పుల మరియ- యాకయ్య దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అభిషేక్ లక్ష్మి కిరాణం నూతన షాపును సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా షాపు నిర్వాహకులకు లాభాలను సమకూర్చేలా భగవంతుడు సహకరించాలని వేడుకున్నారు. సరసమైన ధరలకే నాణ్యమైన వస్తువులు ఇచట లభిస్తాయని ఈ అవకాశాన్ని గ్రామంలోని ప్రజలందరూ సద్వినియోగపరుచుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సమ్మి గౌడ్ ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సామల నర్సయ్య, ఎర్రం శెట్టి అశోక్,బబ్బురు ఉప్పలయ్య,మోడం రాజు,ఎస్కే జానీ, వెలుగొండ కరుణాకర్, బత్తుల నరేష్,బిర్రు సుదర్శన్,గుండాల



కృష్ణస్వామి,భద్రయ్య, ఎండి సైదులు,గంధం వెంకన్న,గంధసిరి యాదగిరి,వేల్పుగొండ అశోక్,వేముల నవీన్, లాజరు,గుర్రాల భద్రయ్య,గంధం సంతోష్,శ్రీనివాస్, సురేష్,యాకయ్య, కంచకట్టయ్య,కొండేటి కళాధర్,పబ్బతి ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# సింహ గర్జనకు మాలలు తరలిరావాలి..

- మాల మహానాడు- సుధీర్ బాబు.

**( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి నవంబర్ 30:** ఆత్మగౌరవం కోసం సికింద్రాబాద్ లో నేడు(ఆదివారం) నిర్వహించే సింహ గర్జన సభకు అధిక సంఖ్యలో తరలిరావాలని మాల మహానాడు ఇనుగుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు నాగెల్లి సుదీర్ బాబు మాలలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలో శనివారం గోడపత్రికలు నాయకులతో కలిసి ఆవిష్కరించారు. మాలల హక్కుల పరిరక్షణకు మరో ఉద్యమానికి నాంది పలుకాలన్నారు. కార్యక్రమంలో దార్ల రాంమూర్తి, బేతమల్ల



చంద్రయ్య, పప్పుల వెంకన్న(108),వోటమరి యాకసాయిలు ,నాగెల్లివెంకన్న,ప్రభుదాస్,బేతమల్ల మనోజ్, సాంబయ్య,దేవేందర్, కోమురయ్య,సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయంలో దివ్య పడిపూజ పుష్పభిషేకం

**నర్సంపేట నవంబర్ 30( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**ఇరుకుల్ల స్వరాజ్యం వీరలింగం నర్సంపేట పట్టణంలో ఈరోజు 30 నవంబర్ 2024 శనివారం ఉదయం శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయం ప్రాంగణంలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా ఆదేశాల మేరకు పూజ నిర్వాహకులు బ్రహ్మశ్రీ శ్రీ వెంకటేష్ గురుస్వామి పాల్గొనగా దాతలు రాజేశ్వరి మాధవ శంకర్ శిరస్సుపై స్వామివారి విగ్రహాన్ని ధరించి పదినెట్టాంబడి స్వామివారిని ఆసిన్నాం చేయగా చైర్మన్ అధ్యక్షులు ఆలయ కమిటీ దాతలు జ్యోతులు వెలిగిస్తూ కలశం వినాయక పూజలతో గంగా పూజ కలశాలు పుష్పాలతో అలంకరిస్తూ శరణు ఘోష కీర్తనలతో ఆలయం కిక్కిరిసిపోగా స్వామివారి విగ్రహానికి నెయ్యాభిషేకం తేనాభిషేకం పాలు పెరుగు పంచామృతం తో చందనాభిషేకం విబుదాభిషేకం పుష్పాభిషేకం చేస్తూ అభిషేకాల ఫలితాలు మానవ జన్మకు పూజ ఫలాన్ని వివరిస్తూ భక్తులను పరవశింప చేశారు.దాతలు నైవేద్యం శిరస్సుపై ధరించి నృత్యం చేస్తూ పప్పు నెయ్యి ఆవకాయ అరవన్నపాయసం ఇష్టపూర్తిగా స్వామివారికి అవయవాహనం చేస్తూ అన్న ప్రసాద వితరణ దాతలు ఇరుకుల్ల వీరలింగం స్వరాజ్యం మాధవ శంకర్ రాజేశ్వరి, రీనా రిషిత రోనిత్,దొండేటి సుజాత శ్రీనివాసరావు రవికంటి శ్రీదేవి అశోక్ దంపతుల కూతురు యశస్విని జన్మదినం తక్కలపల్లి జయలక్ష్మి సత్యనారాయణ రావు బండారు విజయలక్ష్మి దామోదర్ భూపతి కృష్ణమూర్తి పద్మ సిరిమల్ల నిర్మల కుమారస్వామి దంపతుల కుమారుడు కోడలు మానస మనోజ్ కుమార్ పెళ్లిరోజు అమెరికా నివసితులు మాలదర స్వాములకు నైవేద్యం అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది. తదుపరి చైర్మన్ మాట్లాడుతూ... పంపారట్టు పూజలో పలు అభిషేకాల కొరకై దాతలు ముందుకు రాగా భక్తులు కరచాల దోళతో ఆనందం వ్యక్తపరిచారు తదుపరి దాతలకు నూతన వస్త్రాల తో సన్మానం చేయగా పడిపూజ దాత ఇరుకుల్ల వీరలింగం ఆలయ సిబ్బందికి నూతన వస్త్రాల బహూకరణ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు ఆలయ చైర్మన్ శింగిరికొండ సైఫా సురేష్, చింతల కమలాకర్ రెడ్డి దొడ్డ రవీందర్ గుప్తా, దేవుని అంజయ్య,మాధవ శంకర్ గుప్తా, మాదారం చంద్రశేఖరం, శ్రీరాం ఈశ్వరయ్య, వంగేటి గోవర్ధన్, దోమ కుంట్ల సదానందం, శ్రీరాముల శంకరయ్య మిడిదొడ్డి బాబురావు మదనపల్లి వెంకటేశ్వర్లు చెక్కులను కృష్ణమూర్తి పాలకుర్తి



శ్రీనివాస్,వజినే పెల్లి శ్రీనివాస్, పిన్న రామనాథం, శింగిరికొండ వేణుగోపాల్, భూపతి లక్ష్మీనారాయణ దొడ్డ వేణు మల్లెల రాజు ఆకుల ప్రభాకర్ బీరం రవీందర్ రెడ్డి కే భరత్ రావుల సతీష్ శ్రీరాముల కార్తీక్ కాట రఘు మరియు గురుస్వాములు అర్చకులు ఆలయ సిబ్బంది ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మికంగా తనిఖీ చేసిన డి ఈ ఓ... ఎం ఆర్ ఓ



**కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 30( తెలంగాణ పత్రిక)**కల్వల మోడల్ స్కూల్ ను కేసముద్రం విద్యాశాఖాధికారి కాలేరు యాదగిరి, తహసిల్దార్ ఎం ఎర్రయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ, మెనూ, నిల్వ ఉన్న బియ్యం బస్తాలను పరిశీలించి, మధ్యాహ్న భోజన పదార్థాల శుభ్రతపై, వంట వారికి, ప్రధానోపాధ్యాయులకు తగు సూచనలు అందించారు. అలాగే విద్యార్థినుల వసతి గృహాన్ని సందర్శించి గుంటగదిలో పరిశుభ్రత గురించి అలాగే మెనూ ప్రకారం టైం కు ఆహార పదార్థాలు అందించాలని విద్యార్థినుల ఆహారం పట్ల అశ్రద్ధ వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేముల శ్రీనివాసరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నవీన్ కుమార్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజం కోసం పని చేద్దాం

### -బజరంగ్ దళ్ నష ముక్త్ భారత్ పేరుతో బజరంగ్ దళ్ 2కే రన్
### -జెండా ఊపి ప్రారంభించిన బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వినర్ శివరాములు
### -నర్సంపేట ఎస్ ఐ అరుణ్

**నర్సంపేట నవంబర్ 30( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**నర్సంపేట లో వందలాదిమంది విద్యార్థులు యువకులతో బజరంగ్ దళ్ మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన కల్పించడం, డ్రగ్స్ సంస్కృతికి వ్యతిరేకంగా భారీ ర్యాలీ 2కే రన్ నిర్వహించడం జరిగింది.డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని నినాదాలు చేస్తూ ప్రజల దృష్టిని ఆకర్షించే విధంగా ప్రచారం చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర బజరంగ్ దళ్ కన్వినర్ శివరాములు గారు మాట్లాడుతూ యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, విద్యార్థులు, యువకులు ఆరోగ్యకరమైన జీవన శైలిని ప్రోత్సహించడం మరియు మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా , చదివే విద్యా దేశం కోసం ఉపయోగపడే విధంగా చదివిన చదువు ద్వారా ఈ సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని పిలుపునివ్వడం జరిగింది. నర్సంపేట ఎస్ ఐ అరుణ్ మాట్లాడుతూ... దేశం కోసం ధర్మం కోసం



ఆరోగ్యకరమైన భారతదేశం ఉండాలని విద్యార్థులు యువకులు, ప్రజలు ఆరోగ్యకరంగా ఉండాలని మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా విశ్వహిందూ పరిషత్ సహ కార్యదర్శి మల్యాల రవి నర్సంపేట అధ్యక్షులు చోల్లేటి జగదీశ్వర్ కార్యదర్శి వేల్పుల శ్రీధర్ బజరంగ్ దళ్ వరంగల్ జిల్లా కన్వీనర్ ఆదిత్య సాయి నర్సంపేట కన్వీనర్ మేరుగు శోభన్ సురక్ష ప్రముఖ్ చరణ్ సాయి సహ ప్రముఖ్ సాయి బలోపాసన ప్రముఖ్ ప్రేంచంద్ గో రక్ష దళ్ రాజు నాగార్జున నరేందర్ కుమార్ హరీష్ తదితర బజరంగ్ దళ్ కార్యకర్తలు పలు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు సదరం క్యాంపు లో పాల్గొనేందుకు మీసేవ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకోవాలి

### -జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వసంత

**పాలకుర్తి నవంబర్ 30(తెలంగాణ పత్రిక):**దివ్యాంగులు సదరం క్యాంపు లో పాల్గొనేందుకు మీసేవ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎన్. వసంత తెలిపారు.సదరన్ క్యాంపులో మీసేవ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకునే వారికి రెన్యువల్స్ 140 ఫ్రెష్ 90 ఉన్నాయ న్నారు.డిసెంబర్ 10, 12 తేదీల లో ఆర్థోపెడిక్ రెన్యువల్స్70, ఫ్రెష్ 30 ఉన్నాయని, అలాగే ఈనెల 17 తేదీన దృష్టిలోపంకు సంబంధించి రెన్యువల్సు 10, ఫ్రెష్ 15 ఉన్నాయని, అదేవిధంగా 20వ తేదీన మానసిక వికలాంగుల లోపంతో ఉన్నవారికి ఎం.ఐ రెన్యూవల్ 15,ఫ్రెష్ 10, ఎం.ఆర్ రెన్యువల్స్ 15, ఫ్రెష్ 15 ఉన్నట్లు తెలిపారు. వినికిడి లోపం ఉన్నవారు 27వ తేదీన రెన్యువల్స్ 30, ఫ్రెష్ 20 ఉన్నాయన్నారు.రెన్యువల్/ ఫ్రెష్ చేసుకునే వికలాంగులకు మీ సేవ కేంద్రం లో సదరం స్లాట్ బుకింగ్అందుబాటులోఉంటుందన్నారు. అర్హులైన సంబంధిత వికలాంగులు సదరం స్లాట్ బుక్ చేసుకున్న వారి ఫోన్ నెంబర్ కు మెసేజ్ వచ్చిన తేదీలలో కొత్తవారికి, రసీద్ లో ఉన్న తేదీలలో రెన్యూవల్ వారికి ఆయా తేదీలలో మీసేవ రసీదు, డాక్టర్ రిపోర్ట్ లు, ఆధార్ కార్డ్ తో ఫోటోలు, ఎక్స్ రే లతో జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ జనగామ లో ఏర్పాటు చేసిన వికలాంగుల సదరం క్యాంపుకు హాజరుకావాల్సిందిగా కోరారు. మీ సేవ లో స్లాట్ బుకింగ్ కు 35 రూ.లు మాత్రమే చెల్లించాలని, అంతకంటే ఎక్కువ రుసుము తీసుకున్న నిర్వహకులపై చర్యలు తీసుకుంటామన్నారు. సదరం సర్టిఫికెట్ లో ఒకసారితిరస్కారానికి గురైన వారి వివరాలు ఐ.డి. సాఫ్ట్ వేర్ లో తొలగింప బడదని తెలుపనైనది. ప్రస్తుతం వాస్తవంగా ఉన్న వికలాంగులు అపి లెట్ మేరకు జిల్లా ఆసుపత్రి లోని మెడికల్ బోర్డ్ ను సంప్రదించాలన్నారు.జిల్లా లోని వికలాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం

### -పి డి ఎస్ యు, యు ఎస్ ఎఫ్ ఐ

**నర్సంపేట నవంబర్ 30( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాల బందు యు ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొగిలిచర్ల సందీప్, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు అలవాల నరేష్ బందులో పాల్గొనాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నర్సంపేట నగరంలో లో వాపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బందు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు యు ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మొగిలిచర్ల సందీప్పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు అలువాల నరేష్, మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుంచి ఫుడ్ పాయిజన్ తో 51 మంది విద్యార్థులు చనిపోయారని, ముఖ్యంగా గురుకుల ,కేజీవిపి, ఆశ్రమ పాఠశాలు, ప్రభుత్వ స్కూల్స్ లో తరచుగా ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నాయని, నాణ్యమైన పోషక ఆహారం పెట్టాడటం లేదని ,సంబంధిత విద్యాశాఖ అధికారులు




నిత్యం పర్యవేక్షించాలని, ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం సరైంది కాదని, ఫుడ్ పాయిజన్ తో చనిపోయిన విద్యార్థులకు ఎక్స్గ్రేషియా ప్రకటించి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. బంద్ కిసహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో , యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా కన్వీనర్ సమ్మెట వెర్షన్, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు అలువాల నరేశ్ నాయకులు. క్రాంతి కుమార్, సురేష్, హరిప్రసాద్ పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి సైన్స్ ఫేర్ లో జెడ్పిహెచ్ఎస్ మోడల్ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

### -జిల్లా స్థాయి సైన్స్ ఫేర్ లో తృతీయ బహుమతి పొందిన బండారి సంజయ్

**నర్సంపేట నవంబర్ 30( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**నవంబర్ లో ఈ నెల 26 నుండి 28వ తేదీ వరకు శివాని పబ్లిక్ స్కూల్ మహేశ్వరం లో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఫేర్ పోటీల్లో జడ్.పి.హెచ్.ఎస్ మోడల్ నర్సంపేట నుండి నేచురల్ ఫార్మింగ్ విభాగంలో ప్రొటెక్ట్ ఆఫ్ వైల్డ్ ఫ్రమ్ హంటర్ అనే ప్రాజెక్టును పదవ తరగతి విద్యార్థి బండారి సంజయ్ గణేష్ తృతీయ స్థానంలో నిలవడం జరిగింది.అదేవిధంగా జూనియర్స్ విభాగంలో వేస్ట్ మేనేజ్మెంట్ థీమ్లో వీల్ చైర్ వ్యాక్యూమ్ క్లీనర్ ప్రాజెక్టుకు బోడ వెంకి 8వ తరగతి విద్యార్థికి ప్రథమ బహుమతి సాధించడం జరిగింది. వీరిద్దరితో పాటు గైడ్ టీజర్ పి కుమారస్వామి మరియు జి. సుజాత ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం శాంతా కుమారి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం,



విద్యార్థులు ప్రశంసించడం జరిగింది. భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలు మన పాఠశాల నుండి తయారు కావాలని సమాజానికి ఉపయోగపడేటటువంటి కొత్త కొత్త విషయాలను కనుగొని మంచి స్థాయిలో నిలబడాలని వీరికి శుభాకాంక్షలు తెలియడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలతో పాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందము మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# గౌడ సంఘాల ఆధ్వర్యంలో జర్నలిస్ట్ మల్లేశం గౌడ్ కు ఘనంగా సన్మానం

**నర్సంపేట నవంబర్30( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**నర్సంపేట పట్టణంలోని ఎస్ఆర్ కాలేజీ లో తెలంగాణ వైజెఎఫ్ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన బోడిగె మల్లేశం గౌడ్ కు గౌడ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానం జరిగింది. ఈ సందర్భంగా గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ మాట్లాడుతూ... సీనియర్ జర్నలిస్ట్ బోడిగె మల్లేశం గౌడ్ జర్నలిజం లో చేస్తున్న సేవలను గుర్తింపుగా జిల్లా అధ్యక్షులుగా ఎంపిక కావడం అభినందనీయమన్నారు. సంఘాల సభ్యులు శాలువా, పూలదండా తో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వరంగల్ గోపా జిల్లా అసోసియేటెడ్ అధ్యక్షులు రామగోని సుధాకర్ గౌడ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సొల్టీ సారయ్య గౌడ్, గౌడ పరపతి సంక్షేమ సంఘం అధ్యక్షులు గండి లింగయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి మాచర్ల ఐలుమల్లు గౌడ్, మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్,రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య




గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు జూలూరి హరిప్రసాద్ గౌడ్, జిల్లా ప్రచార కార్యదర్శి జునూరి నరేష్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతి సంతోష్ గౌడ్, జిల్లా కార్యదర్శి రాము గౌడ్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి గోపగాని శోభన్ గౌడ్, జిల్లా సలహాదారులు మాచర్ల రమేష్ గౌడ్, సట్ల వీరయ్య గౌడ్, దూపటి సుమన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వీణవంక మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల బంద్ విజయవంతం

**హుజురాబాద్ నవంబర్ 30 (తెలంగాణ పత్రిక)**పి డి ఎస్ యు వీణవంక మండల్ అధ్యక్షులు అంగిడి దేవేందర్ మాట్లాడుతూ త్యాగాల తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు బలహీనవర్గాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో హాస్టల్స్ లలో గురుకుల పాఠశాలలో చదువును కొనసాగిస్తున్నారు వీరికి రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజనం అందిస్తున్న విద్యార్థులు పౌష్టికంగా ఉండాలని ప్రైవేటు పాఠశాలల కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ర్యాంకులు తీసుకురావాలని ప్రభుత్వాలు హామీలను ఇస్తున్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం కాలం గడిచిపోతున్న ఇప్పటివరకు విద్యా శాఖ మంత్రి నియమించలేదు విద్యా సంస్థల పైన పర్యవేక్షణ లేదు చాలా జిల్లా లోని మండల కేంద్రంలో ఎంఈఓ పోస్టులు డివో పోస్టులు ఖాళీగా మిగిలిపోతున్నాయి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వస్తువులు లేవు విద్యార్థి సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వం ఉ




చిత పథకాల పేరుతోనే ప్రజల్ని పక్కదో పటించడం అనేది సరైనది కాదని అన్నారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నాయకులు భోగం అర్జున్ రాజు సంపత్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్జీవో ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే




(తెలంగాణ పత్రిక) వెంకటాపురం నవంబర్ 30ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని బర్లగూడెం గ్రామపంచాయతీలో చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్ నుండి మల్లి లక్ష్మా రెడ్డి కాలేజ్ నుండి బీటెక్ విద్యార్థులు ఒక సర్వీస్ టూ మాన్ కైండ్ ఎన్జీవో స్థాపించి మారుమూల గ్రామాలలో అనేక సేవా కార్యక్రమాలు చేసి అందులో భాగంగా వెంకటాపురం మండలంలోని బర్లగూడెం గ్రామపంచాయతీ లో ఇంటింటి సర్వే చేయడం జరిగింది.అందులో భాగంగా ప్రభుత్వ పథకాలు మరియు విద్య విద్యుత్ సరఫరా మంచినీటి విష జరాలు అంటువ్యాధులు రవాణా సౌకర్యాలు పట్ల ఒక సర్వే నిర్వహించి దానికి సంబంధించి డేటా ఆధారంతో ఎన్జీవోల సహకారంతో తన వంతు కృషి చేస్తామని అలాగే ఈ డేటా సంబంధిత ప్రభుత్వానికి అందజేసే గ్రామ అభివృద్ధికి తోడ్పడటం ఈ సర్వే యొక్క ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమంలో చేయూత ఫౌండేషన్ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాష్ అమ్మ ఫౌండేషన్ నుండి కుర్సం కుమార్ పంచాయతీ సెక్రెటరీ తాటి మౌనిక మాజీ సర్పంచ్ నరసింహ మూర్తి మరియు సర్వీస్ టు మాన్ కైండ్ స్వచ్ఛంద సంస్థ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యవర్గ ఎన్నిక



**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్, 30)**రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మ్యకల పరుశురాం, ఆధ్వర్యంలో నూతన కమిటీలను ఏర్పాటులో భాగంగా జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా సంబు ఎలేందర్, వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జిగా దొరిశెట్టి అరుణ్ తేజ చారి, వేములవాడ రూరల్ మండల అధ్యక్షులుగా దానే తిరుపతి, వేములవాడ అర్బన్ మండల ప్రధాన కార్యదర్శిగా చిగుర్ల పరశురాం, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా, గడ్డం నరేష్ ,చందుర్తి మండల అధ్యక్షులుగా అమరబండ ప్రసాద్, కి నియామక పత్రాలు అందజేశారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ బీసీల హక్కుల కోసం విద్య ,ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీల హక్కుల కోసం ఎప్పటికప్పుడు పోరాడుతూ ముందుకు వెళ్లాలని ఆదేశించారు. త్వరలో గ్రామ గ్రామాన బీసీలను చైతన్య పరుస్తూ ఐక్యం చేసి, అన గారిన బిసి వర్గాలకు సంక్షేమ సాధించుకునే అంతవరకు ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మేకల పరుశురాం, జిల్లా ప్రధాన కార్యదర్శి బైరగోని గోపి గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్, జిల్లా కార్యదర్శి ఎడ్ల నరేందర్, చిలువేరు మల్లేశం, తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# మానవ సంబంధాలన్నీ, ఆర్థిక సంబంధాలే

**- లెఫ్ట్ , బహుజన సిద్ధాంతాల నుండి వచ్చిన మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలే.**
**- మానవత్వం మరిచి పోతున్నా మనుషులు.**
**- కల్మషం లేని చిన్నతనం లోని ప్రేమలు, పెద్దయి అయ్యాక కనుమరుగవుతుంది.**
**- ఏ వర్గాల నుండి ఎదిగాము అదే వర్గాలకు నష్టం చేస్తున్నాం- సాదాసీదా జీవన విధానం దీనికి అంతిమ పరిష్కారం.**

**ఎం.హన్మకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 30(తెలంగాణ పత్రిక్నో** పుస్తకాలు లెఫ్ట్ సిద్ధాంతాలు, బహుజన సిద్ధాంతాలు, మేధావులు, తత్వవేత్తలు, రాజకీయ నాయకులు రాసిన పుస్తకాల అధ్యయనం చేసిన, ధర్మ, అధర్మాలు వివిధ మత గ్రంధాలు , సాంప్రదాయాలు, సాంస్కృతులు అధ్యయనం చేసిన అన్ని ఆధిపత్యంలో కొట్టు మిట్టాడుతున్నాయి అని కనులకు కట్టినట్టుగా చెప్పబడ్డాయి, మనిషి యొక్క ఆలోచనలు ఎదుగుదల తన విధ్వంసానికి నాందిగా మారుతున్నాయి, చిన్నతనంలో ప్రేమను కనబరుస్తూ తనకున్న ప్రపంచంలో మానవ సంబంధాలే గొప్పవని ఆ చిన్న ప్రపంచంలో కనపడిన మనుషుల మీద ప్రేమను చూపుతూ కల్మషం లేని జీవితాన్ని ఆ బాల్య ప్రపంచం లో చూస్తారు. అలా అని ముందుకు సాగుతున్న మనిషి కాలంతో పాటు అన్ని రకాలుగా ఎదుగుతూ సమాజాన్ని చదువుతూ, చుట్టూ ఉన్న మనుషులను చదువుతూ, కల్మషం లేని మనసుకు కోసం ఎదురు చూసి సమాజమంతా దుర్మార్గంగా దోపిడి తత్వంతో నిండి ఉంటే మనిషి యొక్క విలువలను కోల్పోతున్నాయి, స్వార్థం పెరిగిన సమాజాన్ని చూసి తాను ఒక స్వార్థపరుడుగా మారి తోటి మనిషిని ఇబ్బంది పెడుతున్నాను అని సోయి మరిచిపోయితున్నాడు కుటుంబాలను , వ్యవస్థను నాశనం చేస్తూ తన ఎదుగుదలను పెంచుకుంటూ, సామాన్యులను, పేదవారిని నిస్సహాలను తొక్కుతూ ఒక్కొక్క మెట్టు ఎక్కుతున్నాడు, ఏ సమస్య పరిష్కారం కావాలన్నా డబ్బుతో ముడి పెడుతున్నాడు, అందుకే ఆనాడు తత్వవేత్తలు మహనీయులు చెప్పిన మాట మానవ సంబంధాలన్నీ కూడా ఆర్థిక సంబంధాలే అది నిర్మొహమాటంగా నిజం సమాజంలో జరుగుతున్న ప్రతి విషయంలోనూ లంచం దోపిడీ దౌర్జన్యం ఆదిపత్యం



ఇలా ఏదోరకంగా తోటి వారిని దోచుకుంటూనే వెళుతున్నాను రక్షించాల్సిన పోలీస్ స్టేషన్లో , ప్రభుత్వ రంగాల్లో లంచాలతో పీడిస్తున్నారు, మరో వైపు రాజకీయ అండ రౌడీయిజం రెండూ లేని సామాన్యునికి ఏ ప్రభుత్వ రంగంలో కూడా న్యాయం జరగడం లేదు పైగా లంచం పేరుతో నిస్సహాయుల దగ్గర డబ్బులు లాగుతున్నారు, వ్యవస్థను దుర్మార్గంగా నాశనం చేస్తున్నారు, కాలంతో పాటు మనిషి మేధస్సు పెరుగుతుంది , ఆధునిక వ్యవస్థలో కొత్త ఆవిష్కరణలు జరుగుతున్నా యి, మనిషి భూమి మీద నుండి చంద్రమండలం పైన మరియు ఇతర గ్రహాల పైన అడుగు మోపి తన మేధస్సును మానవ జాతి ఉపయోగపడాలని ప్రయత్నాలు చేస్తుంటే త్యాగాలు చేసి ప్రాణాలు కోల్పోతూ సాటి మనిషి కోసం మార్పులు తీసుకొస్తుంటే మరోవైపు విధ్వంసం రాజకీయ ముసుగులో మత, కుల వ్యవస్థను పోషిస్తూ దుర్మార్గంగా తోటి మనిషి జీవితాన్ని ఆగం చేస్తున్నారు నా మనస్సాక్షిగా చెబుతున్నాను పునర్జన్మ ఉందో లేదో నాకు తెలియదు కానీ మనిషి పుట్టుక ఒక్కసారే జరుగుతుంది మరణం కూడా ఒకసారే అలాంటి జీవితం స్వేచ్ఛ, సమానత్వం కొన్ని ఆశలతో అందంగా సుఖ సంతోషాలతో సాగాలి, చివరిగా మనిషి ప్రశాంతగా తన జీవితాన్ని గడపాలి అనేది నా అభిప్రాయం, లక్ష్యాలను కేవలం తమ ఆధిపత్యం కోసం నాశనం చేస్తున్నటువంటి వ్యక్తి అధికారం అనే ముసుగు ద్వారా సాటి మనిషిని దుర్మార్గంగా దోపిడీ చేస్తున్నారు, ఒక మనిషిని కొల్లగొట్టడం అంటే వారి కుటుంబాన్ని ఆ కుటుంబంతో సత్సంబంధాలు ఉన్న మరి కొన్ని కుటుంబాలు, వారి స్నేహితులను ఇలా ఒకరితో మొదలై వందలు, వేల వరకు వారిపై ఆధారపడిన వ్యక్తుల జీవితాలను కూడా ఆగం చేస్తాయి, మరి పరిష్కారమేంటి ఇది ఎక్కడ ఆగిపోతుంది, ఆనాడు తన సామ్రాజ్యాన్ని తన ఆస్తులను రాజ్యాన్ని అన్నిటిని వదిలి శాంతి మార్గంలో పయనించి ఎంతో మందికి బోధనలు నేర్పించి ఆదర్శంగా నిలిచిన గౌతమ్ బుద్ధుని మార్గమే చివరి పరిష్కారం స్వార్థం వదిలి, నాది అనేది వదిలి మనది అనే స్థాయికి మనిషి ఎదిగినప్పుడు, నేను , మా వారు అని కాకుండా అందరం అనే అభిప్రాయానికి మనిషి వచ్చినప్పుడు, ఈ భూమి మీదికి తాత్కాలికంగా వనరులను అనుభవించి వెళ్లే సామాన్యుడిగా మాత్రమే మనిషి ఆలోచనలు ఉంటే పక్కవాడికి నష్టం జరగదని అలా సమాజ నిర్మాణంతో పాటు సుఖ సంతోషాలతో ప్రజలు జీవించే అవకాశం ఉందని చెప్పినా ఆ బుద్ధుడి బోధనలో నిజాయితీ ఉంది పరిష్కారం అది కనుక నెరవేరితే మనిషి మానవత్వం విలువలతో పది కాలాలపాటు సుఖసంతోషాలతో మానవ సంబంధాలు బలపడుతూ మంచి మార్గంలో పయనించే అవకాశం ఉంటుందని మానవ సంబంధాల ఆర్థిక సంబంధాలు కాకుండా ప్రేమ అనురాగం ఆప్యాయలతో ఉండి బంగారు భవిష్యత్తు కోసం నిర్మాణం జరుగుతుందని , మనిషి విలువలతో బ్రతికి భావితరాలకు ఆదర్శంగా ఉండే విధంగా ఉంటాయని కోరుతూ ఆర్టికల్ రాసిందితాడిశెట్టి క్రాంతి కుమార్తెలంగాణ జిల్లాల పూలే యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్, హనుమకొండ జిల్లా జేఏసీ కన్వీనర్, జలసాధన సమితి ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి, వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ కంటెస్టెంట్ కాండిడేట్

# గురుకులాలపై బిఆర్ఎస్ పార్టీ కుట్రపూరిత రాజకీయం చేస్తుంది..

**-సంక్షేమ హాస్టల్లో ఉండే పిల్లలపై కారు పార్టీవి కపట నాటకాలు..**
**-రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..**
**-కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి..**

**(గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 30)** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి తో కలిసి మీడియా సమావేశం లో మాట్లాడుతూ గురుకులాలపై బీఆర్ఎస్ పార్టీది ముమ్మాటికీ కుట్ర కుతంత్రమే గురుకులాలపై బీఆర్ఎస్ దృతరాష్ట్ర ప్రేమనే...ఇది ముమ్మాటికీ గుడ్డి ప్రేమనే సంక్షేమ హస్టళ్ళలో ఉండే పిల్లలపై కారు పార్టీ వాళ్లు కపటనాటకాలు ఆడుతున్నారు అధికారం పోయిందన్న బాధతో ప్రజల్లోకి ఏ అంశంతో వెళ్లాలో తెలియక చిన్న పిల్లల మరణంపైకూడా బీఆర్ఎస్ రాజకీయం చేయడం వారి క్రూరపూరిత మనస్తత్వానికి నిరూపణ తనరాజకీయ లబ్ధికోసం రాజకీయ మనుగడకోసం శవాల మీద రాజకీయాలకు బీఆర్ఎస్ ఓడిగట్టడం దారుణంలవాంకిడి ఆశ్రమ పాఠశాల విద్యార్ధిని శైలజ మృతి చెందడం చాలా బాధాకరం మేము అందరం ఆ చిన్నారి చనిపోతే బాధపడ్డాంవాంకిడి ఆశ్రమపాఠశాలలో ఆహర కలుషితంతో పలువురు అమ్మాయిలకు సమస్య తలెత్తగానే హుటాహుటిన ఆసుపత్రులకు తరలించి చికిత్స అందించాముమా మంత్రి కొండా సురేఖ మంత్రివర్గ సభ్యురాలు సీతక్క వేరే నాయకులు కూడా చూసి వచ్చారు ఆమెకు ప్రత్యేక వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారుశైలజ తల్లిదండ్రుల కోరిక మేరకే మంచిర్యాల లోని మాక్స్ కేర్ ఆసుపత్రిలో చికిత్స చేయించారు ఆ తర్వాత పరిస్థితి కుదుటపడక పోవడంతో హైదరబాద్ లోని నిమ్స్ ఆసుపత్రికితరలించి చికిత్స్ అందించాము మంచిర్యాలలోని మాక్స్ కేర్ లో రూ. 5 లక్షల బిల్లు అయినా నిమ్స్ లో బిల్లు అయినా పూర్తిగా ప్రభుత్వమే చెల్లించిందిచికిత్స జరుగుతున్న సమయంలో ప్రభుత్వం తరుపున నిరంతర పర్యవేక్షణజాగ్రత్తలు అన్ని తీసుకున్నా%శీ% మా వైద్య శాఖ మంత్రి దామోదరరాజనర్సింహ మంత్రులు పొన్నం ప్రభాకర్ నిమ్స్ ను సందర్శించరు ఇలాంటి ఘటనలు జరగగానే బాధ్యులపై చర్యలు తీసుకున్నాం వాంకిడి ఆశ్రమ పాఠశాలలో సరైన పర్యవేక్షణ నిర్వహణ చేయని వారిని ఇప్పటికే సస్పెండ్ చేశాం బీజేపీ బీఆర్ఎస్ విద్యార్థిని మరణం పట్ల రాజకీయాలు మానుకోవాలి గత పదేండ్లలో గురుకులాలకు అద్దెభవనాలు తప్ప సొంత భవనాలు లేవు..కేసీఆర్ ఫాంహౌజ్ లో రెండు సార్లు జన్వాడ ఫాంహౌజ్లో రెండు సార్లు భవంతులు నిర్మించుకున్నారు తప్ప గురుకులాలకు మాత్రం సరైన వసతులు, భవనాలు నిర్మించలేదు అదేమా ప్రజా ప్రభుత్వ%శీ% ప్రతినియోజకర్గంలో 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తోంది మధ్యాహ్న భోజన తనిఖీ కోసం జిల్లా స్థాయిలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తున్నాం ప్రతి పాఠశాలలో భోజన కమిటీలుఏర్పాటు చేస్తున్నాంబీఆర్ఎస్ హయాంలో స్వయంగా బీఆర్ ఎస్ ఎమ్మెల్యేలే గురుకులాల్లో టెండర్ల ప్రక్రియ ద్వారా కూరగాయలకొనుగోలు షూస్ కొనుగోలు వంటివి టెండర్లు లేకుండా



జరుగుతున్నాయని ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ అక్రమాలపై పరోక్షంగా దాడి చేశారు కానీ ఆ తర్వాత ఈ విషయంపై అటు ప్రభుత్వం మాట్లాడలేదు ఇటు ఆ ఎమ్మెల్యేలు మాట్లాడలేదుదాదాపు 103 గురుకులాల స్కూల్స్ బిల్డింగులు అన్నీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే ల బంధువుల ఇండ్లలో కిరాయినడిపించారు ఎందుకు నడిపించారు ఎవరికి లబ్ధిచేకూరేందుకు ఆనాడు దాదాపు 1000 మంది స్టాఫ్ ను ప్రభుత్వ అనుమతి లేకుండా రిక్రూట్ చేసిండునెలకు రూ. 9 కోట్లు ఇష్టారీతిన ఖర్చు చేసిండు. వాళ్ళంతా ఆర్ ప్రవీణ్ కుమార్ అనుచర గణంగాఉ ంటున్నారుకాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం పథకం ప్రకారం ముందుకువెళు తుంటే వాళ్ళ పప్పులు ఉడకడం లేదనిఆందోళన వేస్తుందిగురుకులాలలో అక్రమల పాపం పూర్తిగా బిఆర్ఎస్ దేరాజకీయాల కోసం గురుకులాలను వాడుకుంటున్నారు అన్నారు అబద్దాల మాటలకు నూకలు చెల్లాయి అందుకే కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు బిఆర్ఎస్ పార్టీని నమ్మి పరిస్థితిలో ప్రజలు లేరు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ దొమ్మాట నరసయ్య జిల్లా ఇంచార్జ్ కొండూరి గాంధీబాబు గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రామచంద్రం మండల అధ్యక్షులు ఎండి హమీద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ ఉపాధ్యక్షులు పాతూరి అంజిరెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి బీసీ అధికార ప్రతినిధి పర్ష హనుమాన్లు జిల్లా నాయకులు సంగీతం శ్రీనివాస్ సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు కార్యవర్గం తో పాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# గంభీరావుపేట మండలంలో ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం..

**-ప్రజా పాలనలో విద్యార్థులు చావడనికేనా ఈ చదువులు..**
**- S F x జిల్లా సహాయ కార్యదర్శి కళ్యాణ్ కుమార్..**

**(గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 30)** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ఎస్ఎఫ్ఐ ఆదేశాలతో గంభీరావుపేట మండలంలో పాఠశాలల బంద్ కు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుచున్నాను అన్నారు అనంతరం కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ కేసులు పెరుగుతున్నాయి. ఇటీవల కాలంలో వరుస ఘటనలు జరుగుతున్నా అధికారులు మొద్దు నిద్రపోతున్నారా? అంటూ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ప్రభుత్వాన్ని మందలించే స్థితికి విద్యా వ్యవస్థ చేరింది సాక్షాత్తూ రాష్ట్ర ముఖ్యమంత్రే విద్యార్థులకు పోషకాహారం అందించడంలో రాజీపడే ప్రసక్తే లేదని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం అని ఇటీవల ప్రకటించారు ముఖ్యమంత్రి తో పాటు రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులూ ఘటన జరిగిన పుడు హడావుడి చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటించడం నిత్యకృత్యమైంది. ఆ తర్వాత షరామామూలే.ఆర్థిక స్థోమత లేనివారు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో చేర్పిస్తారు. అక్కడైనా వారికి కడుపునిండా తిండి, నాణ్యమైన విద్య, భవిష్యత్తుకు భరోసా అందుతుందని వారి ఆశ. కానీ, గురుకులాలు, పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ వల్ల తమ పిల్లలు ఆస్పత్రుల పాలయ్యారని తెలియగానే ఎక్కడో స్వగ్రామాల్లో కూలి చేసుకుని బతికే తల్లిదండ్రులు ఎంత వేదనకు గురవుతారో చెప్పనక్కర్లేదు. వారి స్థానంలో ఉండి ఒక్కసారి ఆలోచిస్తేనే కడుపు తరుక్కుపోతోంది. పేద విద్యార్థులు చదువుకుంటున్న ఈ విద్యాసంస్థల పట్ల పాలకులు తమ బాధ్యతను మరచిపోతు న్నారని చెప్పడానికి ఫుడ్పాయిజన్ ఘటనలు నిదర్శనం.



ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుండి రాష్ట్రంలో ఇలాంటివి అనేకం వెలుగుచూశాయి. ఈ ఏడాదిలోనే 38 సార్లు ఫుడ్ పాయిజన్ కేసులు నమోదయ్యాయి. నలుగురు విద్యార్థులు చనిపోయారు 938 మంది విద్యార్థులు ఆస్పత్రుల్లో చేరారు ఇట్టి సమస్యలు పరిష్కారం చెయ్యక పోతే రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నాయకులు అరుణ్ కిరణ్ తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు

## చందుర్తి లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**తెలంగాణ పత్రిక. చందుర్తి మండలం,నవంబర్ 30.** చందుర్తి మండల కేంద్రంలోని బస్టాండు ఆవరణలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శనివారం జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గొట్టే ప్రభాకర్ పంపిణీ చేశారు. వివిధ వ్యాధులతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి ఈ చెక్కులను పంపిణీ చేశారు, గ్రామంలో 70,000 రూపాయల చెక్కులను కాంగ్రెస్నాయకుల ఆధ్వర్యంలో ఈ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మరియు వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పులి సత్యం, మార్కెట్ డైరెక్టర్లు మర్రి కృష్ణ, నాగుల శంకర్, పోతరాజు రవి, పొంచెట్టి లింగయ్య, మర్రి లక్ష్మణ తిరుపతి,పులి నరేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వాలీబాల్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే





సుల్తానాబాద్, నవంబర్-30 (తెలంగాణ పత్రిక): బాలశక్తి మెగా ఆధ్వర్యంలో శ్రీచైతన్య విద్యాసంస్థల వారి సౌజన్యంతో సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9,10 వ తరగతుల విద్యార్థులకు వాలీబాల్ పోటీలను స్థానిక నాయకులతో కలిసి శనివారం ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు. ఎమ్మెల్యే కు శ్రీ చైతన్య యాజమాన్యం గ్రామస్తులు, క్రీడాకారులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించడం జరిగింది. జాతీయ, రాష్ట్ర స్థాయి లో క్రీడల్లో రాణించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ,విద్యార్థులు, క్రీడాకారులు నైపుణ్యత పై దృష్టి పెట్టి రాణించాలన్నారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు, మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేందుకు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడా రంగానికి బడ్జెట్లో అధిక నిధులను కేటాయించడం జరిగిందన్నారు. అలాగే ఒలంపిక్స్ లో, అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ ఖ్యాతిని క్రీడారంగంలో చాటేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారని, సుల్తానాబాద్ మండలం క్రీడలకు పుట్టినిల్లు అని,గర్రెపల్లి లో వాలీబాల్ క్రీడలను నిర్వహించడం అభినందనీయమని, తమకెంతో గర్వకారణమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. క్రీడాకారులకు తాను ఎప్పుడు అండగా ఉంటానని, వారికి తగిన ప్రోత్సాహం అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు,శ్రీ చైతన్య విద్యాసంస్థల యాజమాన్యం, ఉపాధ్యాయులు, క్రీడాకారులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

**- మాదక ద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన...**

**చిగురుమామిడి,నవంబర్30 (తెలంగాణ పత్రిక):** మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని తిమ్మాపూర్ ఎక్సైజ్ ఎస్ఐ భారతి,ఎస్సై శ్రీకాంత్లు తెలిపారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి విస్డం స్కూల్లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేర శనివారం విద్యార్థులతో క్లబ్ ఏర్పాటు చేసి,మత్తు పదార్థాల నిర్మూలనపై అవగాహన కల్పించామని ఎస్సైలు తెలిపారు. ఈ క్లబ్ లో ముగ్గురు ఉపాధ్యాయులు,ఇద్దరు విద్యార్థులు సభ్యులుగా ఉంటారని తెలిపారు. మత్తు పదార్థాల వాడము వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించి వారికి దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. అలాగే సమాజంలో చిన్న పిల్లల పైన జరిగే అఘాయిత్యాలు,వారి యొక్క రక్షణ భద్రత గురించి,మొబైల్ వాడకం గురించి అణను చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ సంప్ పై అవగాహన కల్పించారు. ఏదైనా




పిల్లలకు సమస్యలు వచ్చినప్పుడు చైల్డ్ హెల్ప్ లైన్ కు కాల్ చేసి సమస్య పరిష్కారం అయ్యో విధంగా చూసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్నాయు నీలి శ్రీనివాస్, కరస్పాండెంట్ కంది సంధ్య,పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయినీలు,ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాల కూల్చివేత

**బెల్లంపల్లి నవంబర్ 30 తెలంగాణ పత్రిక** బెల్లంపల్లి పట్టణంలో అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు శనివారం కొరడా ఝులిపించారు. బెల్లంపల్లి కన్నాల రైల్వే ఓవర్ బ్రిడ్జి సమీపంలో ఏర్పాటు చేసిన అక్రమ నిర్మాణాన్ని తహశీల్దార్ జోత్స్న ఆధ్వర్యంలో జేసీబీ సాయంతో అధికారులు కూల్చివేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మాట్లాడుతూ, ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు చేపట్టితే కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

## -తెలంగాణ హై కోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ నగేష్ భీమపాక
## -ఘనంగా ప్రారంభమైన ఐఏఎల్ రాష్ట్ర మహాసభలు

**హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 30 (తెలంగాణ పత్రిక)**భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యంత పటిష్ఠమైనదని, రాజ్యాంగ పరిరక్షణ అందరి సమిష్టి బాధ్యత అని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేష్ బీమపాక అన్నారు. శనివారం హనుమకొండలోని స్థానిక కాకతీయ హరిత హెూటల్ లో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) రాష్ట్ర రెండవ మహాసభలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. తొలుత మహాసభల ప్రాంగణంలో ఐఏఎల్ రాష్ట్ర అధ్యక్షులు పొట్ల మాధవరావు ఐఏఎల్ పతాకావిష్కరణ చేశారు. అనంతరం ప్రారంభమైన రాష్ట్ర మహాసభలకు ఐఏఎల్ జాతీయ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా తెలంగాణ హై కోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ నగేష్ భీమపాక హాజరయ్యారు. ఈ సందర్భంగా 'భారత రాజ్యాంగం ఉద్దేశాలు' అనే అంశంపై జస్టిస్ నగేష్ బీమపాక మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు, త్యాగాల ఫలితంగా మనకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యం సిద్ధించాయని, ఎంతో మంది మహానుభావులు దేశాన్ని, రాజ్యాంగాన్ని ముందుకు నడిపించారని అన్నారు. మన దేశ రాజ్యాంగం 75 ఏళ్లు గడిచినా పటిష్ఠంగా ఉందని, సాంఘిక, ఆర్థిక, సామాజిక, రాజకీయ న్యాయం లక్ష్యాలుగా నమ్మకం, విశ్వాసం, వ్యక్తి స్వేచ్ఛ మన రాజ్యాంగం గొప్పతనం అన్నారు. రాజ్యాంగం అమలులో కొన్ని వైఫల్యాలు ఉన్నప్పటికీ మెజారిటీ ప్రజల హక్కులను కాపాడుతున్నదన్నారు. రాజ్యాంగం పీఠికలో ఉన్న లక్ష్యాలను అమలు, అందరికీ సమాన హక్కులు అందించడంలో సమస్యలను అధిగమిస్తూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగంలో అంతర్లీనంగా ఉన్న అనేక హక్కులు, విశ్వాసాలను గుర్తించనపుడే సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, వాటి పరిరక్షణలో న్యాయవాదులు ముందంజలో ఉండాలన్నారు. అలాగే దేశ పౌరులుగా మనం హక్కులతో పాటు మన బాధ్యతలను కూడా గుర్తెరగాలని సూచించారు. సోషల్ మీడియా వచ్చిన తరువాత ఏ వ్యక్తి వ్యక్తిగత జీవితం తన చేతిలో లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎవరు ఎవరి గురించి ఏదైనా మాట్లాడవచ్చుననే స్థాయికి భావ ప్రకటన స్వేచ్ఛ చేరుకుందన్నారు. ప్రజలు తమ హక్కులనే గుర్తిస్తున్నారు కాని, బాధ్యతలను గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి వారు ఏమిచ్చారోనని ఆలోచించకుండా దేశం తనకేం ఇచ్చిందని ఆశిస్తున్నారని అన్నారు. ఈ క్రమంలో రాజ్యాంగం పరిరక్షణకు, ప్రజల హక్కుల రక్షణ కొరకు న్యాయవాదులు మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని సూచించారు. మహాసభలలోతెలంగాణ బార్ కౌన్సిల్ చైర్మన్ ఏ. నరసింహా రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఐఏఎల్ ప్రతిష్టాత్మక సంస్థ అని, ఎంతోమంది పోరాటాల ఫలితంగా ఏర్పడిందని, ఈ మహాసభలలో న్యాయవాదుల సమస్యల పై చర్చించి తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి రాష్ట్ర బార్ కౌన్సిల్ కృషి చేస్తుందని అన్నారు ఈ సందర్భంగా ఇండియన్ లాయర్స్ యూనియన్ (ఐలు) రాష్ట్ర అధ్యక్షుడు కొల్లి సత్యనారాయణ మహాసభలలో సౌహార్ద సందేశం ఇస్తూ న్యాయవాదుల సమస్యల పై రానున్న రోజుల్లో కలిసి ముందుకు సాగుతామన్నారు. ఈ మహాసభల్లో ఐఏఎల్ జాతీయ ప్రధాన కార్యదర్శి సిహెచ్ మురళీధర, రాష్ట్ర అధ్యక్షులు పొట్ల మాధవరావు, రిసెప్షన్ కమిటీ చైర్మన్, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు దుస్సా జనార్ధన్, ఐఏఎల్ నాయకులు, న్యాయవాదులు ఏవి. క్రిష్ణారావు, బొమ్మ గాని శ్రీనివాస్, ఉదయ్ భాస్కర్, రాష్ట్ర కార్యదర్శి బీమనాథ్ శ్రీనివాస్, ఐయిప్సో జాతీయ కార్యదర్శి కేవిఎల్, హనుమకొండ, వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. రమేష్ బాబు, జీవన్ గౌడ్, ఐఏఎల్ నాయకులు ఎం. ఆది రెడ్డి, జయ శ్రీనివాస్, ఓరుగంటి శేషగిరిరావు, మాధవరావు, లతీఫ్, రాములు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాసభలలో ఇటీవల ఏఐబీఈ పరీక్షలలో ముందంజలో నిలిచిన ఐదుగురిని జస్టిస్ నగేష్ బీమపాక శాలువాతో సత్కరించి క్రిమినల్ లా పుస్తకాలను అందజేశారు.






## సెస్టో బాల్ జాతీయ స్థాయి పోటీలకు 6 గురు గాయత్రి విద్యార్థులు

### - గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-30 (తెలంగాణ పత్రిక)**: తెలంగాణ సెస్టో బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 20 న జగిత్యాలలో నిర్వహించిన స్టేట్ టీమ్ బాయ్స్ అండ్ గర్ల్స్ సెలెక్షన్స్ ట్రయల్స్ లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన 9వ తరగతి విద్యార్థినులు అల్లెంకి మహాలక్ష్మి, కర్ర రుహిక, భూక్యా గీతిక, పెద్ది వెంకట్ మాధవ్ లు, 8 వతరగతి కి చెందిన అచ్చ లాస్య ప్రియ, భూక్యా నందిని లు అద్భుత ప్రతిభ చూపి, డిసెంబర్ 6, 7, 8 వ తేదీల్లో పంజాబ్ లోని సునామ్ లో జరిగే జాతీయ స్థాయి సెస్టో బాల్ పోటీలకు ఎంపికైనట్లు గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందించి, వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కేవలం చదువు పైనే దృష్టి పెట్టకుండా శారీరక, మానసిక వికాసంలో ముఖ్య పాత్ర పోషించే క్రీడల పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక అయ్యేలా కృషి చేస్తూ, పాఠశాలకు, జిల్లాకు గొప్ప పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి ఎమ్మెల్యే వివేక్

## తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ఎమ్మెల్యే వివేక్ కీలకపాత్ర
## ఘనంగా ఎమ్మెల్యే వివేక్ జన్మదిన వేడుకలు





**మందమర్రి, నవంబర్ 30 (తెలంగాణ పత్రిక):-**చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి బడుగు బలహీన వర్గాల నాయకుడని, పేదల పెన్నిధి అని, పేదల కోసం తపించే నాయకుడని కాంగ్రెస్ నాయకులు, అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు బండి సదానందం యాదవ్ తెలిపారు. ఎమ్మెల్యే వివేక్ జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని శనివారం బండి సదానందం యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ కార్మికులకు, పేదవారికి ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేసి, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తహశీల్దార్ సతీష్, సీఐ కే శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ లు హాజరై, కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా బండి సదానందం యాదవ్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో అనేక పోరాటాలు చేసి, రాష్ట్ర ఏర్పాటుకు ఎమ్మెల్యే వివేక్ ఎంతగానో కృషి చేశారని గుర్తుచేశారు. చెన్నూరు నియోజకవర్గానికి వెయ్యి కోట్ల రూపాయలు నిధులు తీసుకు వచ్చిన ఘనత ఎమ్మెల్యే వివేక్ దక్కుతుందని కొనియాడారు. వివేక్ వెంకటస్వామి అధికారంలో ఉన్నా లేకున్నా విశాఖ ట్రస్ట్ తో ఎంతమంది ఉద్యోగ అవకాశాలు కల్పించాడని, ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాడని తెలిపారు. ఆయన అడుగుజాడల్లో పయనిస్తూ ఆయన జన్మదిన పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఆయన ఇలాంటి మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని కోరుకుంటూ, ఆయనకు, ఆయన కుటుంబ సభ్యులకు భగవంతుడు అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు కల్పించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మంద తిరుమల్ రెడ్డి, రాగడి రాంరెడ్డి, పెద్ది రాజన్న, ఎండి ఇబ్రహీం, మల్లెత్తుల నరేష్ యాదవ్, కొలుగూరి విజయ్ కుమార్, రామసాని సురేందర్, సుద్దాల రాజ్ కుమార్, ఎండి ఇసాక్, వేముల శ్రీనివాస్, అడేపు వేణు, బాకం రవి, యువజన నాయకులు రాయబారపు కిరణ్, ఎండి జావీద్, రవి కిరణ్, సుజిత్, గణేష్ లు పాల్గొన్నారు.

# గ్రంథాలయ సంస్థ చైర్మన్ ను సత్కరించిన భీమారం కబడ్డి క్రీడాకారుల బృందం

**హన్మకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 30(తెలంగాణ పత్రిక)**హన్మకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా మొహమ్మద్ అజీజ్ ఖాన్ రెండవ సారి ఎన్నికైన సందర్భంగా శనివారం 55వ డివిజన్ భీమారంలో నేతాజీ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు సరిపడా పుస్తకాలు అందిస్తూ వారికి తోడ్పడాలని తెలిపారు మరియు కబడ్డి అసోసియేషన్ బాధ్యులుగా కబడ్డి క్రీడాకారులకు తోడ్పాటునందించి, భవిష్యత్తులో మరింత మందిని క్రీడాకారులను తయారు చేస్తూ.. క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కబడ్డి అసోసియేషన్ హన్మకొండ జిల్లా సెక్రటరీ ఆకుల సారంగపాణి, అడ్వైజర్ బిన్నీ లక్ష్మణ్, జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు కందుల సృజన్ కుమార్, జాతీయ స్థాయి కబడ్డి క్రీడాకారులు చెట్లపెల్లి



లింగమూర్తి, సంగాల విక్టరీ బాబు, ఆకుల కుమార్, పల్లపు కిషన్, సంగాల రాజు, జక్కుల రాజు, అటికం శ్రావణ్, పల్లపు రవికుమార్, చింతల నరేష్, బర్ల రేవంత్ మరియు కబడ్డి క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్లకు చెందిన ప్రముఖ బిసిఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా న్యాయవాది పిట్టల భూమేష్ ముదిరాజ్..

**సిరిసిల్ల, నవంబర్ 30. (తెలంగాణ పత్రిక)**రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర వెనకబడిన కులాల సమాఖ్య (బిసిఎఫ్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా రాజన్న సిరిసిల్ల జిల్లా కు చెందిన ప్రముఖ న్యాయవాది పిట్టల భూమేష్ ముదిరాజ్ ఎన్నికవడం జరిగింది. ఈమేరకు రాష్ట్ర కమిటీ తీర్మానాన్ని ప్రకటించింది తేదీ 28/11/ 2024 రోజున హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ వేదికగా తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన కులాల సమాఖ్య (బీసిఎఫ్) ను ఆవిర్భవించగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా జిల్లాకు చెందిన పిట్టల భూమేష్ ముదిరాజ్ కి స్థానం కల్పిస్తూ రాష్ట్ర కమిటీ ఆమోదం తెలిపినందుకు పిట్టల భూమేష్ ముదిరాజ్ మాట్లాడుతూ భవిష్యత్తులో బిసి వర్గాల అభ్యున్నతికి,



సంస్థ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ప్రకటించాడు భూమేష్ ముదిరాజ్ గతంలో బహుజన సమాజ్ పార్టీ తరఫున రెండు పర్యాయాలు వేములవాడ, గత ఎన్నికలలో సిరిసిల్ల శాసనసభ స్థానానికి పోటీచేయగా రాష్ట్ర ముదిరాజ్ సంఘం, రాష్ట్ర సర్పంచ్ ల సంఘం న్యాయ సలహాదారుగా, పనిచేసి బహుజన ఉద్యమంలో వివిధ స్థాయిలలో పనిచేసి ఇటీవలే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షములో కాంగ్రెస్ పార్టీ లో చేరగా నేడు ఈ విధమైన బిసి ఉద్యమంలో భాగస్వామ్యం కావడం పట్ల జిల్లా లోని వివిధ బీసి, ఎస్సీ, ఎస్టీ వర్గాల విద్యావంతులు, సామాజిక ఉద్యమకారులు హర్షం ప్రకటించారు.

# రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలి : ధనుంజయ నాయుడు

**మునగాల - ప్రతినిధి, నవంబర్ 30, (తెలంగాణ పత్రిక )**రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీలు ముందుకు సాగాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు కోరారు. శనివారం మునగాల మండల కేంద్రంలో బీసీ సంఘం మండల అధ్యక్షుడు చింతకాయల నాగరాజు తో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని, గత గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీసీలకు కేటాయించిన సీట్లు యధాతధంగా కొనసాగించాలని 27 శాతం ఉన్నబీసీల రిజర్వేషన్లు 50 శాతానికి పెంచడం ద్వారా బీసీలకు సముచిత న్యాయం లభిస్తుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ కుల గణన చేపట్టడం చారిత్రాత్మకమని సుదీర్ఘ కాలంగా బీసీలు చేస్తున్న పోరాటానికి లభించిన విజయం అని దేశంలో సగానికి పైగా ఉన్న బీసీలు రాజ్యాధికారం సాధించడం లక్ష్యంగా ముందుకు



సాగాలని దేశానికి స్వాతంత్రం సిద్ధించి 77 సంవత్సరాలు దాటినప్పటికీ నేటికీ బీసీలు పాలితులు గానే మిగిలిపోయారని, బీసీలు తమ హక్కుల కోసం పాలకులను యాసించే స్థాయి నుంచి శాసించే స్థాయికి ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీసీ నాయకులు చిలకరాజు శ్రీను కొమర్రాజు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

## లింగ నిర్ధారణకు పాల్పడితే చట్టా రిత్య చర్యలు

జగిత్యాల,నవంబర్ 30(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)గర్భస్థ ,పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం పిసిపి ఎన్ డి టి యాక్ట్ 1994 కింద నమోదైన ఆసుపత్రులకు కొత్తగా నమోదు చేసుకున్న ఆరు కేంద్రాలకు,రెన్యువల్ కొరకు దరఖాస్తు చేసుకున్న 12 ఆసుపత్రులకు రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్స్ అందజేస్తున్న సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని, లింగ నిర్ధారణ నిషేధ చట్టం ప్రకారం ఎవరైనా పుట్టబోయే శిశువు ఆడ ,మగా అని నిర్ధారణ చేసినట్లయితే వారికి జైలు శిక్షతోపాటు జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి సెంటర్లో నిర్వహించే స్కానింగ్ వివరాలకు సంబంధించిన ఫారం ఎఫ్ మరియు నెలవారి రిపోర్టును ఆన్లైన్లో నమోదు చేసి, ప్రతి నెల 5 తేదీ లోపల జిల్లా వైద్యాధికారి



కార్యాలయంలో సమర్పించాలని ఆదేశించారు. ఫారం ఎఫ్ మరియు స్కానింగ్ చేసిన రిజిస్టర్ లను ఐదు సంవత్సరాల వరకు నిల్వ చేయాలని ఆదేశించారు . ఈ కార్యక్రమంలో మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి , ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఏ శ్రీనివాస్ ,పి సి పి ఎన్ డి మరియు ఇన్చార్జ్ డెమో కటుకం భూమేశ్వర్, హెల్త్ ఎడ్యుకేటర్ తరాల శంకర్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన

# ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..

**(గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 30)** రాజన్న సిరిసిల్ల జిల్లాగంభీరావుపేట మండలం దమ్మన్నపేట గోరంటాల గ్రామంలో ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి తో కలిసి శనివారం రోజున దమ్మన్నపేట గ్రామంలో 24 లక్షలతో నిర్మించిన పల్లె దావకాన తో పాటు గోరంటాల గ్రామంలో క్యాచ్ వే బ్రిడ్జి 62 లక్షలతో నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడుతూ పల్లె దవాఖానను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, దావకానలో వైద్య సిబ్బంది ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు బ్రిడ్జి పనులు త్వరగా పూర్తి అయిన కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట జిల్లా నియోజకవర్గ ఇన్చార్జ్ కొండూరు గాంధీరావు, గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ తిరుపతి,డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, సిహెచ్ఓ రమేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ పలు గ్రామాల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కార్యవర్గం తో పటు నాయకులు కార్యకర్తలు పలువురు అధికారులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# దాసరి ఉష కు ఉత్తమ సామాజిక సేవా పురస్కారం

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-30 (తెలంగాణ పత్రిక):** శనివారం టీ-హబ్‌లో నిర్వహించబడిన బిఐసిసిఐ వార్షిక వ్యవస్థాపకత అవార్డులలో ఉత్తమ సామాజిక సేవా పురస్కారం మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ చేతుల మీదుగా దాసరి ఉష అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ, బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ (బీఐసిసిఐ) అనే సంస్థ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి మార్గదర్శకత్వం లో బీసీల కోసం స్థాపించబడినందుకు దన్యవాదాలు తెలిపారు. భారతదేశంలోని వెనుకబడిన తరగతుల (ఓబీసీ) సాధికారతపై దృష్టి సారించాలన్నది బిఐసిసిఐ ముఖ్య ఉద్దేశ్యమని, వ్యవస్థాపకత, నైపుణ్యాభివృద్ధి ఆర్థిక వృద్ధిని ప్రోత్సహిస్తుందని తెలిపారు.



# బాలలు అందరికీ చదువు, ఆరోగ్యం, భద్రత ముఖ్యం

## -వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 30 (తెలంగాణ పత్రిక )బాలలు అందరికీ చదువు, ఆరోగ్యంతో పాటు బాల బాలికల భద్రత ముఖ్యమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం హన్మకొండ బాలసముద్రంలోని కాళోజి కళాక్షేత్రంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ( మిషన్ వాత్సల్య) ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తో కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. పిల్లలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అన్నారు. ముఖ్యంగా బాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపులు అరికట్టాలని తెలిపారు. బాలికలు ఏవైనా ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదురైనప్పుడు వెంటనే తల్లిదండ్రులకు గాని లేదా చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098కి కాల్ చేసి చెప్పాలని సూచించారు. మన బాల్యం ఎంత హ్యాపీగా ఉంటుందో జీవితం అంతే హ్యాపీగా ఉంటుందని అన్నారు. పిల్లలు ఒక నిర్ణీత లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికి అనుగుణంగా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. కేవలం చదువు పైన మాత్రమే దృష్టి పెట్టాలని, సోషల్ మీడియా, స్మార్ట్ ఫోన్లకు దూరంగా ఉండాలని తెలిపారు. ప్రతీ ఒక్కరూ సమాజంలో మంచి పౌరులుగా పేరు తెచ్చుకోవాలని అన్నారు. అనంతరం చెస్ గ్రాండ్ మాస్టర్ ప్రపంచ 2వ ర్యాంక్, ఇండియా 1వ ర్యాంకర్ ఏరిగైసి అర్జున్ కి కలెక్టర్ ప్రావీణ్య గారితో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళా స్త్రీ




శిశు సంక్షేమ శాఖ అధికారులు, విద్యార్థులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా నిధులు

## ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
## రూ. 2 కోట్ల 85 లక్షలతో పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన
## హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక నవంబర్ 30**మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేస్తున్నదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. తంగళ్ళపల్లి మండలం పద్మనగర్ హెచ్ పీ పెట్రోల్ పంపు నుంచి మండేపల్లి మల్లుపల్లె వరకు బీటీ రోడ్డుకు సీఆర్ ఆర్ నిధులు 2 కోట్ల 25 లక్షల రూపాయలు, ఆర్%డ%బి రోడ్డు నుండి ఆశ్రమం వరకు రూ. 60 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణనికి నిధులు మంజూరు కాగా పనులకు ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ శనివారం శంకుస్థాపన చేశారు. అనంతరం విప్ మాట్లాడారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పథకాలు అమలు చేస్తున్నదని తెలిపారు. ఇటీవల సీఆర్ఆర్ నిధులు రూ.18 కోట్లతో జిల్లాలోని పలు చోట్ల రోడ్లకు మంజూరు చేసి, పనులకు శంకుస్థాపన చేశామని తెలిపారు.వృద్దులకు ఆత్మీయ పలకరింపుతంగళ్లపల్లి మండల



కేంద్రంపరిధిలోని ఓ వృద్ధాశ్రమాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించారు. తంగళ్లపల్లిలోని లగిశెట్టి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలోని వృద్ధాశ్రమం కొనసాగుతుండగా, విప్, కలెక్టర్ కలిసి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా వృద్ధులను ఆత్మీయంగా పలుకరించి, యోగ క్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం స్థానిక సంతోషిమాత ఆలయంలో పూజలు చేశారు.

# మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి

## - అధికారులను ఆదేశించిన
## జిల్లా కలెక్టర్ మను చౌదరి

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 30 (తెలంగాణ పత్రిక):** కొండపాక మండల పరిధిలోని రాజీవ్ రహదారి ప్రక్కన గల మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ వెనకబడిన తరగతులు అభివృద్ధి శాఖ బాలుర గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాల(గొల్లపల్లి)ను శనివారం జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి ఆకస్మికంగా సందర్శించారు. గురుకుల పాఠశాల అద్దె భవనంలో నిర్వహిస్తున్నట్లు.. ఇందులో 500 మంది విద్యార్థులు చదువుతున్నట్లు ప్రిన్సిపల్ కలెక్టర్ కి తెలిపారు. కిచెన్ షెడ్, కిచెన్లోని కూరగాయలను మరియు స్టోర్ గదిలో బియ్యం, పప్పులు ఇతర వంట సామాగ్రి పాడవకుండా సేఫ్టీ మెథడ్స్ పాటించాలని సూచించారు. కాలం చెల్లిన సరుకుల వాడరాదని హెచ్చరించారు. బియ్యం నాణ్యతలో ఎలాంటి రాజీ పడవద్దని తెలిపారు. ఎట్టి పరిస్థితిలో మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని అలాగే విద్యార్థులకు రుచికరంగా వండాలని సిబ్బందికి



తెలిపారు. సాయంత్రం స్నాక్స్ లో భాగంగా అటుకులను రుచి చుశారు. అన్నం, కూరగాయలు మరియు మెను ప్రకారం మంసాహారం కూడా అందించాలని తెలిపారు. వంటలో ఎలాంటి పొరపాట్లు రాకుండా వంట సిబ్బందికి విద్యార్థులకు భోజనం మరియు చదువు విషయంలో ఎలాంటి చిన్న సమస్య ఎదురైన వెంటనే పరిష్కారించాలని ప్రిన్సిపాల్ తో పాటు ఇతర అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# గురజాడ వెంకట అప్పారావు వర్ధంతి సందర్భంగా మొక్క నాటిన నల్లగొండ సమ్మయ్య

**నర్సంపేట నవంబర్ 30( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గుండ్ర పల్లి గ్రామంలోని పాఠశాల. వాటర్ ట్యాంక్. చెరువు మత్తడి మీద గంగమ్మ తల్లి దేవత శిల్పం. స్మశాన వాటిక. 4 వైపులా వెళ్లే రోడ్ ప్రక్కన అభ్యుదయ కవితా పితామహుడు గురజాడ వెంకట అప్పారావు వర్ధంతి సందర్భంగా ప్రముఖ వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య మఱ్ఱి మొక్క నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేను నాటిన ఈ మఱ్ఱి మొక్క ఎదగడానికి మఱ్ఱి చెట్టును పెంచడం బాధ్యత నాదే అన్నారు. భవిష్యత్తు తరాలకు ఉపయోగపడడానికి వటవృక్షం ఐ మానవులకు జంతువులకు పక్షులకు ప్రాణకోటి జీవులకు గాలి నీడ ఫలములు అందించాలని భగవంతుని వేడుకున్నారు. దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అని ఎలుగెత్తి చాటిన తెలుగు వైతాళికుడు గురజాడ అప్పారావు బాల్యవివాహాలు కన్యాశుల్కం వంటి సాంఘిక దురాచారాలను ఎదిరించిన గొప్ప సంఘ సంస్కర్త శ్రీ గురజాడ



అప్పారావుని కొనియాడి మహనీయునికి వన ప్రేమికుడు సమ్మయ్య ఘన నివాళులర్పించారు.

# వాహనం టైరు కింద పడి చిన్నారి మృతి

**సుల్తానాబాద్, నవంబర్-30 (తెలంగాణ పత్రిక):** ఓ వాహనం ట్రాలీ చిన్నారి ప్రాణాన్ని బలి తీసుకుంది. వాహనం టైరు కింద పడి చిన్నారి మృతిచెందిన సంఘటన పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కదంబాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామంలో రోడ్డుపై ఆడుతున్న పాప క్షణాల్లో అనంత లోకాలకు వెళ్లిపోయింది. రోజు మాదిరిగానే ఉదయం లేచిన చిన్నారి ఇంటి ముందు ఆడుకుంటుండగా ప్రక్కనే ఉన్న ట్రాలీని రివర్స్ తీస్తుండగా ప్రమాదవశాత్తు దాని టైర్ల కింద పడి రఫీనా అనే ఏడాది పాప అక్కడికక్కడే మృతి చెందింది. ఉదయం లేచి ఆడుకుంటున్న పాప ఒక్కసారిగా మృతిచెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పొట్టకూటి కోసం పాప తండ్రి రాజ్ మహ్మద్ దుబాయిలో జీవనం కొనసాగిస్తుండగా, రోజులాగే తల్లి ఖరీదా ఇంట్లో పనిచేసుకుంటుంది. రఫీనా ఇంటిముందు ఆడుతుండగా, ఇంటి దగ్గరలో ఉండే షకీల్ అనే వ్యక్తి తన వాహనం ట్రాలీ వెనుకకు తీసే క్రమంలో ఆడుకుంటున్న పాపను



గమనించకపోవడంతో అక్కడికక్కడే మృతి చెందింది. పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాన్ని సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# పోలీస్ శాఖలో అంకితభావంతో,క్రమశిక్షణతో విధులు నిర్వర్థించాలి:

## జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.,

సిరిసిల్ల, నవంబర్ 30. (తెలంగాణ పత్రిక):రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని తొమ్మిది నెలల శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకొని జిల్లాకు చేరుకున్న 125 (సివిల్,ఆర్మడ్ రిజర్వ్, కమ్యూనికేషన్ )కానిస్టేబుళ్లకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ.అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయం నందు గల కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాకు చేరుకున్న నూతన సివిల్ ఆర్మడ్ రిజర్వ్ కానిస్టేబుల్ తో సమావేశం నిర్వహించి విధులపై దిశ నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.క్రమశిక్షణకు మారుపేరైన పోలీసు శాఖలో పూర్తి నిబద్ధతతో,అంకితభావంతో,క్రమ శిక్షణతో విధులు నిర్వర్తిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకారవలన్నారు.పోలీస్ శాఖ అనుసరిస్తున్న సాంకేతక పరిజ్ఞానం అందిపుచ్చుకోవలన్నారు. శరీరకంగా మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే ఎలాంటి సవాళ్లనైన ఎదుర్కొని నిలబడవచ్చాన్నారు.తొమ్మిది నెలల శిక్షణలో నేర్చుకున్న నూతన చట్టాలపై నిరంతరం పటనం చేస్తూ అన్ని చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు.ఉన్నత అధికారుల ఆదేశాలను పాటిస్తూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని,విధి నిర్వహణలో ఎలాంటి అలసత్వం చూపిన,శాఖ పరమైన చార్యలుంటాయన్నారు.విజిబుల్ పోలిసింగ్ లో భంగంగా



అమలు చేస్తున్న విలేజ్ పోలీసింగ్ లో భాగంగా తమకు కేటాయించిన గ్రామాలపై పట్టు సాధించాలని, పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఫంక్షనల్ వర్టీకల్స్ పై పూర్తి అవగాహన కలిగి ఉంటూ సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు.ఆర్మడ్ రిజర్వ్ సిబ్బంది నాకబంది,పికెట్స్,విఐపి బందోబస్త్ డ్యూటీస్,వివిధ బందోబాస్త్ డ్యూటీలలో ,ప్రిసనర్,క్యాష్ ఎస్కార్ట్స్,లా అండ్ ఆర్డర్ విధులలో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆర్.ఐ కు రమేష్, మధుకర్, ఆర్.ఎస్.ఐ శ్రవణ్ యాదవ్, కమ్యూనికేషన్ సి.ఐ శ్రీలత ,నూతన కానిస్టేబుల్ పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యుల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడుతా!

## - ఉన్నతాధికారులతో మాట్లాడి మీ సమస్య ను పరిష్కారిస్తానని హామీ ఇచ్చిన హరీష్ రావు

**సిద్దిపేట , నవంబర్ 30 (తెలంగాణ పత్రిక):** వైద్యాధికారుల వేధింపులపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావుని శనివారం సిద్దిపేట గ్రామీణ వైద్యుల ప్రతినిధులు కలిశారు. గత కొద్దీ రోజులుగా ఆర్ఎంపిలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య అధికారులు చేస్తున్న వేధింపుల సమస్యల గురించి సిద్దిపేట ఆర్ఎంపిలు హరీష్ రావుకు వివరించారు. వైద్యాదికారులు సంబంధం లేకుండానే ఆసుపత్రి తనిఖీల పేరిట తమను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా హరీష్ రావు సానుకూలంగా స్పందించి అసెంబ్లీలో గ్రామీణ వైద్యుల సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మాట్లాడుతా అని, ఉన్నతాధికారులతో కుడా మాట్లాడి సమస్యను పరిష్కారించేల



కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. నిబంధనలు అతిక్రమించకుండా చూసుకోవాలని హితవు పలికారని గ్రామీణ వైద్యులు చెప్పారు.

# రైతు సంక్షేమానికి పాటుపడతాం..

**పిఎం( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు నవంబర్ 30:**మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం ఎర్రబెల్లి గూడెం పి ఎస్ సి ఎస్ లో రైతు పండుగ ఉత్సవాలు శనివారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ పొనుగోటి దేవేందర్ రావు మాట్లాడుతూ..రైతు సంక్షేమానికి వ్యవసాయ శాఖ తోపాటు,ప్రాథమిక సహకార శాఖ సైతం నిరంతరం పాటుపడుతోందన్నారు.కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యం అమ్మినట్లయితే నన్న వడ్లకు బోనస్ రూ. 500 పొందవచ్చన్నారు.వడ్లవిక్రయాలలో మోసాలకు గురికాకుండా ఉండడానికి కొనుగోలు కేంద్రాలు ఎంతో ఉపయోగంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో సీఈవో పులి సుభాష్,ఏఈఓ నీరజ రైతులు పాల్గొన్నారు.నెల్లికుదురు శ్రీరామగిరి పీఏసీఎస్ ఆధ్వర్యంలో రైతు పండుగలు నిర్వహించారు.ఎస్ చైర్మన్ దేవేందర్ రావు.



# జిల్లా లో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

## - జిల్లా ఎస్.పి. శ్రీమతి సిహెచ్. సింధు శర్మా

**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 30**. కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని ( డిసెంబర్ 1వ తేది నుండి 07 వ తేదీ వరకు) జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్.పి. సిహెచ్.సింధు శర్మా తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. హెచ్చరించారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజల దృష్టిలో ఉంచుకొని ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని పోలీసులు పేర్కొన్నారు.




# కస్తూర్బా విద్యాలయంలో టీచర్లు కావలెను

## -స్పెషల్ ఆఫీసర్ నవీనా

**పాలకుర్తి నవంబర్ 30(తెలంగాణ పత్రిక):**పాలకుర్తి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఫిజికల్ సైన్స్, జువాలజీ సబ్జెక్టులు బోధించుటకు ఆసక్తిగల మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ నవీన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఫిజికల్ సైన్స్ బోధనకు డిగ్రీలో బీఎస్సీ గణితంతో పాటుగా బీఈడీలో ఫిజికల్ సైన్స్, గణితం సబ్జెక్టులు గల వారికి అర్హత, జువాలజీ బోధనకు పీజీ, బీఈడీ అర్హత గల మహిళల అభ్యర్థులు డిసెంబర్ 2న (సోమవారం) రోజున ఉదయం 9 గంటలలోపు ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాఠశాలలో హాజరు కావాలని సూచించారు.ఫిజికల్ సైన్స్ కు రూ 18వేలు, జువాలజీకి రూ 23వేల నెలకు గౌరవ వేతనం చెల్లించనున్నట్లు పేర్కొన్నారు.ఈ విద్యా సంవత్సరం వరకే ఎంపికైన




మహిళా అభ్యర్థులు బోధించవలసి ఉంటుందని చెప్పారు.మరిన్ని వివరాలకు 9701679310 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలని సూచించారు

# కళ్యాణ లక్ష్మీ-షాదీ ముభారక్ చెక్'లను అందజేసిన ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు

(తెలంగాణ పత్రిక ) వెంకటాపురం నవంబర్ 30తెలంగాణ ప్రజాప్రభుత్వం నిరుపేదలైన ఆడబిడ్డల కల్యాణ సహాయర్థంగా అందజేస్తున్న కళ్యాణలక్ష్మీ-షాదీ ముభారక్"లి పథకాలకు సంబంధించి అర్హులైన సుమారు 61 మంది ఆడబిడ్డలకు ములుగు జిల్లా కలెక్టర్,అధికారులు మరియు స్థానిక నాయకుల సమన్వయంతో సంబధిత లబ్ధిదారులకు సహాయక చెక్కులను అందజేసిన శాసనసభ్యులు శ్రీ తెల్లం వెంకటరావు ఈ కార్యక్రమంలో...!జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ వెంకటాపురం మండల అధికారులు పోలీసు అధికారులు, సిబ్బంది మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,అభిమానులు స్థానిక లబ్ధిదారులు, సోషల్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# మాలల సింహ గర్జన.. ఐక్యత కోసం.. హక్కుల కోసం

**నవంబర్ 30 (తెలంగాణ పత్రిక)డిసెంబర్ 1న** హైదరాబాద్?లో జరగనున్న మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయాలని సిద్దిపేట జిల్లా మాల మహానాడు యూత్ ప్రధాన ప్రధాన కార్యదర్శి చందా శ్రీకాంత్ కోరారు.మాలల గుర్తింపు కోసమే జాతిని ఏకం చేస్తున్నామని.. మాలల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని అన్నారు. మాలల సింహగర్జన సభ నిర్వహణకు సంబంధించి హైదరాబాద్?లో ఎమ్మెల్యే వివేక్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో 30 లక్షల మంది మాలలు ఉన్నారు. ఇకనైనా మాలలు ముసుగు వేసుకుని ఇంట్లో కూర్చోకుండా బయటికి రావాలని పిలుపునిచ్చారు.అన్నీ కులాల వారు సమావేశాలు నిర్వహించుకుంటారని.. అలాంటప్పుడు మాలలు సమావేశం జరుపుకుంటే తప్పేంటని ప్రశ్నించారు. మేము వేరే కులాల గురించి మాట్లాడట్లేమని.. మా ఆత్మ గౌరవం కోసం పోరాటం చేస్తున్నామని స్పష్టం చేశారు. తక్కువ సంఖ్యలో ఉన్న మాలలు దోచుకుంటున్నారని.. ప్రభుత్వ ఉద్యోగాల్లో పోస్ట్?లు వారికే వస్తున్నాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టికల్ 341 ప్రకారం ఎస్సీ వర్గీకరణపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తున్నామని తెలిపారు.సుప్రీంకోర్టు తీర్పు మాలలకే కాదు.. మాదిగలు, ఎస్టీలకు కూడా వ్యరేతికంగా ఉందన్నారు. సుప్రీం కోర్టు తీర్పు కుల వివక్ష లేదనే భావన కలిగించేలా ఉందని పేర్కొన్నారు. కుల వివక్ష, ఆర్థిక వెనుకబాటు ఒక్కటి కాదని రాజ్యాంగంలో అంబేద్కర్ స్పష్టంగా చెప్పారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ గుర్తు చేశారు. మేం ఎవరికీ వ్యతిరేకం కాదని.. రాజ్యాంగాన్ని కాపాడాలనే మా పోరాటమని స్పష్టం చేశారు. దేశ వ్యాప్తంగా కుల వివక్ష లేదని ఏ ఒక్కరైనా చెప్పగలరా అని ప్రశ్నించారు.ఎస్సీ, ఎస్టీల్లో కుట్రలు ఉన్నాయి అలాంటి కుట్రలు మాలల్లో ఉండొద్దు అనేది మా లక్ష్యమని అన్నారు. మాలల హక్కుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా సమావేశాలు నిర్వహించాం.. కానీ రాహుల్ గాంధీకి, ప్రభుత్వానికి ఎక్కడ మేం వ్యతిరేకంగా మాట్లాడలేదని చెప్పారు. జనాభా ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వాలని ఎక్కడ లేదని.. దళితుల్లో విభజన తెచ్చే ప్రయత్నాలు చేయొద్దని కోరారు. మా మాల జాతి ఐక్యత కోసమే 2024, డిసెంబర్ 1న మాలల సింహగర్జన సభ నిర్వహిస్తున్నామని.. ఈ సభను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని ఈ సందర్భంగా సిద్దపేట మాల మహానాడు జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి చందా శ్రీకాంత్ పిలుపునిచ్చారు.



# స్పీడ్ బ్రేకర్లు, చెట్ల పొదలు తొలగించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) అబ్దుల్ హమీద్**

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 30 (తెలంగాణ పత్రిక):** రహదారుల వెంట స్పీడ్ బ్రేకర్లు, చెట్ల పొదలు తొలగించాలని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) అబ్దుల్ హమీద్ ఆదేశించారు. శనివారం (ఐడిఓసి) కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రోడ్డు భద్రత కమిటీ, మత్తు పదార్థాల వినియోగంపై సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశానికి అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రోడ్డు ప్రయాణాలు, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగ నిషేధం పై అన్ని శాఖలు సమన్వయంతో అవగాహన సదస్సులను నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంకా తొలగించవలసిన స్పీడ్ బ్రేకులు, చెట్ల పొదలు ఉన్నట్లు గుర్తించినట్లయితే వారంలోగా పనులు పూర్తి చేయాలని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవింగ్ మరియు మైనర్ డ్రైవింగ్ లపై అధికారులు కఠినంగా వ్యవహరించడం మాత్రమే కాకుండా, కౌన్సిలింగ్ కూడా ఇవ్వాలని సూచించారు. రోడ్డు, రద్దీ ప్రాంతాల్లో బస్సులు, ఇతర వాహనాలను ఆపడం లేదా పార్కింగ్ చేయడం వంటివి జరగకుండా ఆర్టీసీ, పోలింస్ సిబ్బంది సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో నిర్వహించే బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని, విద్యాసంస్థలలో డ్రగ్స్ వంటి మత్తుపదార్థాల వినియోగంపై అవగాహన సదస్సులను నిర్వహించాలన్నారు. జిల్లాలో బయటి ప్రాంతాల నుండి మత్తుపదార్థాల తరలింపు జరగకుండా తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి డీఈఈ బి.మనోహర్, ఎసిపి మధు, జిల్లా వైద్యాధికారి డా పల్వన్ కుమార్, ఎన్.హెచ్. డీఈఈ డి. అన్నయ్య, జిల్లా సంక్షేమ శాఖ అధికారి శారద, ఇతర పోలీస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# రైతు పండుగ ప్రజా పాలన విజయోత్సవాలు

**పిఎసిఎస్ చైర్మన్ గూడూరు చల్లా లింగారెడ్డి ఆధ్వర్యంలో**

**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- నవంబర్ 30. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-** ఈనాటి ప్రస్తుత ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా, ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న రైతుల పండుగ తేదీ:28.11.2024 నుండి 30:11.2024 జరుగుతుండగా, నేడు చివరి రోజు కావడంతో రైతులకు, ప్రజలకు ఏ విధమైన స్కీములు అందిస్తున్నాము. అనే దానిపై సంఘ అధ్యక్షుడు, చల్లా లింగారెడ్డి అధ్యక్షతన సంఘ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పిఎసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి మాట్లాడుతూ.. రైతు రుణమాఫీ మా సొసైటీ పరిధిలో ఇప్పటివరకు, 774 మంది రైతులకు, 4.59 కోట్లు రూపాయలు మాఫీ రాగా, మరల తిరిగి 635 మందికి, 4.81 కోట్ల రూపాయలు రుణబట్వాడా చేశాము . మా సంఘంలో 60% రుణమాఫీ జరిగింది. మిగిలిన 40% కూడా త్వరలో మాఫీ చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు, 42,450 ఎరువుల బస్తాలు ఈ సీజన్ కు అందించాము. వాటి యొక్క విలువ 1.30 కోట్ల రూపాయలు. సకాలంలో మార్క్ ఫెడ్ వారికి చెల్లించాము. వరి ధాన్యం కొనుగోలు బోనస్ తెలంగాణ ప్రభుత్వం ఈ సంవత్సరంలో, సన్న రకం వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ కల్పించడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. జి ఎస్ టి లేని వ్యవసాయం తెలంగాణ ప్రభుత్వంలో, వ్యవసాయానికి అవసరమైన వస్తువులు కొనుగోలుపై, ఉత్పత్తుల పై జి.ఎస్.టి పన్ను తొలగింపు చేయడమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ వేం శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు నలమాస యాకయ్య, కత్తి కృష్ణ, మల్లేష్, రమేష్, యాకూబ్ పాషా, జయపాల్, యాకాంబరం పాల్గొన్నారు.



# సి.సి-రహదారుల నిర్మాణాలకు నాందిపలికిన ఎమ్మెల్యే డా??తెల్లం వెంకట్రావ్..

**నియోజకవర్గ అభివృద్ధి-ప్రజాసంక్షేమమే ధ్యేయంగా. తెలంగాణ ప్రభుత్వం,పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగము వారి సహకారంతో.**

**తెలంగాణ పత్రిక వెంకటాపురం నవంబర్ 30.**ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని బిసి మర్రిగూడెం గ్రామమందు సుమారు రూ??.25.00 లక్షల అంచనా వ్యయంతో కూడిన అంతర్గత సిసి రహదారుల నిర్మాణ శంకుస్థాపనలకు హాజరై...అభివృద్ధికి బాటలు వేస్తున్న ప్రజానాయకులు....భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులుతెల్లం వెంకటరావు.ఈ కార్యక్రమంలో.వెంకటాపురం మండల సంబధిత పంచాయతీ రాజ్ అధికారులు,ఇతర మండల అధికారులు,పోలీస్ అధికారులు, సిబ్బంది, మండల పార్టీ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు, స్థానిక ప్రజలు,అభిమానులు సోషల్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ..నిరుపేద కుటుంబానికి ఎల్ ఓ సి మంజూరు చేపించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..

**..కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు..**

**(గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 30)** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నాగంపేట్ గ్రామానికి చెందిన నర్రా బాల్ రెడ్డి అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు 1,10,000/- రూపాయలు మంజూరు చేపించారు అత్యవసర ఆరోగ్య చికిత్స నిమిత్తం ఎల్ఓసి మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు


VEMULA SRINIVASULU,
LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor,
Dr.B.R.Ambedkar Telangana
Secretariat Hyderabad.
Ph.No. 040-23450466
Fax No. 040-23459944

CHIEF MINISTER'S OFFICE

Lr. No.12619/CMRF-LOC/2024, Dated:30-11-2024

To
The Director,
M/s Nizams Institute Of Medical Sciences, Punjagutta, Hyderabad-82(R).

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s Nizams Institute Of Medical Sciences, Punjagutta, Hyderabad-82(R) towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the Sri Srinivas Aadi , Hon'ble Vemulawada - Govt WHIP, dt.:26-11-2024

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of Sri. N. Bal Reddy, S/O Sri. N. Narsa Reddy, H.no.3-17, Nagamapet, Gambhiraopet, to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.1,10,000 (Rupees One Lakh Ten Thousand Only) to undergo Exploration Procedure Nerve Transplant.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment and thereafter furnish the bills for reimbursment of actual expenditure or above assured amount, whichever is less.

With best wishes,

Yours sincerely,

( Vemula Srinivasulu )

Copy to:
Sri Srinivas Aadi ,
Hon'ble Vemulawada - Govt WHIP
Copy to:
Sri. N. Bal Reddy,
S/O Sri. N. Narsa Reddy,
H.no.3-17, Nagamapet, Gambhiraopet,

# వరంగల్ జిల్లా లో ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం

**- ఏ.ఐ.ఎస్.బి, పి. డి.ఎస్.యు ,యు.ఎస్.ఎఫ్.ఐ సంఘాలు**

**వరంగల్ జిల్లా నవంబర్ 30( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థలలో జరుగుతున్న వరస ఫుడ్ పాయిజన్ ఘటన లకు నిరసనగా ఏ.ఐ.ఎస్.బి , పి. డి.ఎస్.యు ,యు.ఎస్.ఎఫ్.ఐ సంఘాలలు ప్రభుత్వ పాఠశాలల బంద్ వరంగల్ జిల్లా వ్యాప్తంగా విజయవంతం అయింది ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు వరంగల్ నగరలో జరుగుతున్న ప్రభుత్వ పాఠశాలల బంద్ ను పర్యవేక్షించారు. బంద్ లో భాగంగా శయంపేట్ ప్రభుత్వ పాఠశాల లో తరగతులను బహిష్కరించి నిరసన తెలిపారు ఈ సందర్భంగా ఏ.ఐ.ఎస్.బి జిల్లా కన్వీనర్ రోహిత్, పి. డీ.ఎస్.యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అర్జున్, మిశ్రీన్ సుల్తానా, యు.ఎస్.ఎఫ్.ఐ జిల్లా నాయకులు రంజిత్ నాయక్ లు మాట్లాడుతూ...సంవత్సర కాలంగా రాష్ట్రవ్యాప్తంగా 38 సార్లు ఫుడ్ పాయిజన్ జరిగిన కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు ఇప్పటికి ఆరుగురు ఆత్మహత్య చేసుకున్నారు 8 మంది అనారోగ్యాల బారిన పడిన ఈ ప్రభుత్వం పట్టనట్టు వ్యవహరిచటం ఏంటని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు, ప్రభుత్వం కమిషన్ వేసినప్పటికీ ఆ కమిషన్ సమాచారం ఇవ్వకుండా పోకుండా ముందస్తు సమాచారం ఇవ్వడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని తెలిపారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం నాసిరకం సరుకులను సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా మధ్యాహ్న భోజనానికి పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వ పాఠశాలలో మెస్ కు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేస్తూ , రాష్ట్రవ్యాప్తంగా ఎప్పటికీ అప్పుడు ఫుడ్డు పైజాన్ సంఘటనలు మళ్లీ జరగకుండా పర్యవేక్షించాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో ఈ సంఘాల ఆధ్వర్యంలో ప్రజాభవన్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్. యు జిల్లా కోశాధికారి రేవంత్ , నాయకులు మధు, .ఏ.ఐ.ఎస్.బి నాయకులు సతిష్, యుఎస్ఎఫ్ఐ నాయకులు చందు తదితరులు పాల్గొన్నారు.




# బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బోల్లి రామ్మోహన్ అరెస్ట్

**- సిరిసిల్ల లో ఎంఎల్ఏ కేటీఆర్ ప్రధాన అనుచరుడు.**

**సిరిసిల్ల నవంబర్ 30 (తెలంగాణ పత్రిక)**సిరిసిల్ల కు చెందిన సీనియర్ బిఆర్ఎస్ పార్టీకి చెందిన బొల్లి రామ్మోహన్ ను తెల్లవారు ఝామున అదుపులోకి తీసుకున్న పోలీసులు. అసైన్డ్ ల్యాండ్ లో అక్రమంగా క్రషర్ నిర్వహిస్తున్నారని కలెక్టరేట్ కార్యాలయంలోని ఈ- సెక్షన్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఎమ్మార్వో గుగ్గిళ్ళ వేణు ఫిర్యాదు మేరకు రామ్మోహన్ అరెస్ట్. కేటీఆర్ ప్రధాన అనుచరుడుగా ఉన్న రామ్మోహన్ ట్రాక్టర్ అసోసియేషన్, ఆటో యునియన్ గౌరవ అధ్యక్షులుగా ఉన్న రామ్మోహన్. సిరిసిల్ల పట్టణ బిఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడిగా ఉన్న రామ్మోహన్. బోల్లి రామ్మోహన్ కోర్టుకు హాజరు పరిచిన పోలీసులు. 14 రోజులపాటు రిమాండ్ విధించిన కోర్టు.



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాచారెడ్డి మండల మాజీ ఎంపీపీ లోయపల్లి నర్సింగ్ రావు

**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 30:**మాచారెడ్డి మండలంసోమరిపేట్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల నాయకులు నూనవత్గణేష్ నాయక్ తమ్ముడు, నూనవత్ రావుజి నాయక్ అనారోగ్యంతో మరణించడం జరిగింది. కావున మాచారెడ్డి మండల మాజీ ఎంపీపీ నర్సింగ్ రావు దుబాయ్ పర్యటన ముగించుకొని వచ్చాక విషయం తెలుసుకొని బాధిత గణేష్ నాయక్ కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సాయం చేయడం జరిగింది. రావుజి నాయక్ కుమార్తె, కుమారుడు కలరు. వారి పిల్లల భవిష్యత్తు మరియు చదువుల కోసం తాను అండగా ఉంటానని బాధిత కుటుంబానికి తెలియజేశారు.



# ఆరు రోజుల్లో 18 మంది చిన్న పిల్లలకు గుండె ఆపరేషన్లు

## సత్య సాయి ఆస్పత్రి సేవలను ప్రశంసించిన హరీష్ రావు





కొండపాక, నవంబర్ 30, (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా, కొండపాకలోని సత్యసాయి సంజీవని ఆస్పత్రిని మాజీ మంత్రి హరీష్ రావు శనివారం సందర్శించారు. ఆరు రోజుల్లో 18 మంది చిన్నారులకు విజయవంతంగా గుండె శస్త్రచికిత్సలు నిర్వహించడంపై హర్షం వ్యక్తం చేశారు. చిన్న వయసులోనే తీవ్రమైన గుండె సమస్యలతో బాధపడుతున్న పిల్లలకు ఉచిత చికిత్సలు అందిస్తూ పేద కుటుంబాలకు ఆశాజ్యోతిగా నిలుస్తున్న ఆస్పత్రి సేవలను ప్రశంసించారు. "సత్యసాయి ఆస్పత్రి సేవలను దేశంలోని పది వేల గ్రామాల్లోని చిన్నారులకే కాకుండా, 18 ఇతర దేశాల్లోని పిల్లలకు కూడా అందుబాటులో ఉన్నాయని అన్నారు. గత 12 ఏళ్లలో 33,600 మందికి పైగా చిన్నారులకు సర్జరీలు నిర్వహించారని, పేద కుటుంబాల ఆవేదనలకు ఈ ఆస్పత్రి ముగింపు పలుకుతున్నదని, అత్యాధునిక పరికరాలు, ప్రపంచ స్థాయి వైద్య సౌకర్యాలతో దేశానికి గర్వకారణంగా నిలుస్తున్నది" అని హరీష్ రావు అన్నారు. చిన్న వయసులోనే తీవ్ర ఆరోగ్య సమస్యలను ఎదుర్కొని జీవన పోరాటంలో గెలిచిన చిన్నారులను చూసి ఆయన భావోద్వేగానికి గురయ్యారు. "ప్రభుత్వాలు చేయలేని పనిని సత్యసాయి ట్రస్ట్ ఘనంగా చేసి చూపుతోంది. మహారాష్ట్ర, హర్యానా, కర్ణాటక, చెత్తిస్గడ్ తో పాటు మన తెలంగాణలోనూ ఇలాంటి ఆస్పత్రి ఉండటం మన రాష్ట్ర ప్రజల అదృష్టం. మూడు లక్షల నుంచి పది లక్షల వరకు ఖర్చయ్యే గుండె ఆపరేషన్లను పేద కుటుంబాలకు ఉచితంగా అందించడం గొప్ప సేవ. ఇక్కడి వైద్యులు, సిబ్బంది సేవాస్ఫూర్తితో పనిచేస్తున్నారు" అన్నారు. ఈ సందర్భంగా సత్య సాయి ట్రస్ట్ చైర్మన్ శ్రీ శ్రీనివాస్ ని, మధుసూదన సాయిని హరీష్ రావు హృదయపూర్వకంగా అభినందించారు. "వారిద్దరి నాయకత్వం వల్లే ఇలాంటి గొప్ప సేవా సంస్థలు సమాజానికి లభిస్తున్నాయి. వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం రెండు లక్షల మంది పిల్లలు గుండె సమస్యలతో జన్మిస్తుంటే, అందులో 60000 మందికి శస్త్ర చికిత్స అవసరం కానీ వారిలో కేవలం 10వేల మందికి మాత్రమే చికిత్స లభిస్తోంది. ఈ పరిస్థితుల్లో సత్యసాయి ట్రస్ట్ సేవలు మరింత విస్తరించి, చిన్నపిల్లల ప్రాణాలు కాపాడాలని మనసారా కోరుకుంటున్నాను" అన్నారు. ఇంత గొప్ప సేవలను తెలుగు రాష్ట్రాల ప్రజలు పూర్తిగా ఉపయోగించు కోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. "సత్య సాయి సంజీవని ఆసుపత్రిలో 150 పడకల సామర్థ్యంతో 50 ఐసీయూ పడకల ద్వారా అత్యుత్తమ సేవలు అందించబడుతున్నాయి. రోజుకు ఐదు గుండె ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహిస్తున్న వైద్యులు మరియు సిబ్బందికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ ఆసుపత్రి గుండె ఆపరేషన్లకే పరిమితం కాకుండా, ప్రపంచ స్థాయి వైద్య సౌకర్యాలతో ప్రజలకు సేవ చేస్తోంది. కేవలం ఆరు రోజుల్లో 18 మంది చిన్నారులకు సర్జరీలు పూర్తిచేసి, వారికి పునర్జన్మ ప్రసాదించడం నిజంగా గొప్ప విషయం," అని హరీష్ రావు ప్రశంసించారు. పేద పిల్లలకు ఉచిత గుండె ఆపరేషన్లు అందించాలని కోరగా, మధుసూదన సాయి పెద్ద మనసుతో అంగీకరించి ఈ ఆసుపత్రిని తెలంగాణలో ఏర్పాటు చేయడం విశేషం. ఇప్పుడు ఇదే ఆసుపత్రిలో ఇంతమంది చిన్నారులకు ఉచితంగా గుండె ఆపరేషన్లు చేసి, వారిని ఆనందంగా ఇంటికి పంపడం గొప్ప విషయం," అని హరీష్ రావు పేర్కొన్నారు. ఇక్కడి వైద్యులు మనసుతో పని చేస్తూ మానవత్వానికి నిలువెత్తు ఉదాహరణగా నిలుస్తున్నారని, ప్రైవేట్ ఆస్పత్రుల్లో కోట్ల రూపాయలు సంపాదించే అవకాశాలు ఉన్నప్పటికీ, తమ సేవలను పేద పిల్లల జీవితాలను కాపాడటానికి అంకితమిచ్చిన వైద్యులు నిజమైన దేవదూతలు అని అన్నారు. "ఇది కేవలం వైద్యసేవ మాత్రమే మాత్రమే కాదు. మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం కూడా ఇలాంటి గొప్ప సేవలను అందించినందుకు సత్య సాయి ట్రస్ట్కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అని అన్నారు. సత్యసాయి ట్రస్ట్ సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని పేర్కొంటూ, ఈ సేవలను విస్తరించి తెలుగు రాష్ట్రాల్లోని ప్రతి కుటుంబానికి చేరాలని ఆకాంక్షించారు.



## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు

# పాల్పడే వారిపై కఠిన చర్యలు

### తంగళ్ళపల్లి ఎస్ఐ బి రామ్మోహన్




తంగళ్లపల్లి, నవంబర్ 30.(తెలంగాణ పత్రిక):చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవు రూ. 12 వేల విలువగల మద్యం స్వాధీనం చేసుకున్నారు. శనివారం తంగళ్లపల్లి మండలంలోని పలు గ్రామాల్లోని దాబాలు, హెూటళ్లలో చట్ట వ్యతిరేకంగా సిట్టింగులు పెట్టి మద్యం అమ్ముతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై దాడులు నిర్వహించారు. సారంపల్లి గ్రామంలో అంబటి రాములు, నేరెళ్ల గ్రామంలో చంద్రగిరి అనిల్, ఓబులాపూర్ గ్రామంలో నందగిరి దేవయ్యలను అదుపులోకి తీసుకొని వారి వద్ద సుమారు 12 వేల రూపాయల విలువ గల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తంగళ్ళపల్లి ఎస్సై బి.రామ్మోహన్ తెలిపారు. మండలంలో ఇలాంటి దాబాలు, హెూటళ్లల్లో అక్రమంగా సిట్టింగ్లు పెట్టి మద్యం విక్రయించి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ శ్రీకాంత్, నరేందర్, రాంప్రసాద్ ఉన్నారు.

## వైద్యులందరి సహాయ సహకారులతో

# మూడవసారి హ్యాట్రిక్ కొట్టిన డాక్టర్ కె ఎం భాష

### - గ్రామీణ వైద్యుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రజల సమస్యల పరిష్కరిస్తాం- గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు కే ఎం భాష



వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 30 తెలంగాణ పత్రిక గ్రామీణ వైద్యుల సంఘం ఉమ్మడి మండల అధ్యక్షులుగా వరుసగా మూడోసారి (హ్యాట్రిక్)డాక్టర్ కే ఎం భాషా ఎన్నికైన సందర్భంగా వారి మిత్రులు సితార వెంకటేశ్వర్లు, మరగల రాజశేఖర్, ఎండి మజీద్, డాక్టర్ వీరయ్య, రాజు, రంగాపూర్ రాజు, కరాటే మాస్టర్ విజయ్ లు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ భాషా మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తానని ఎప్పుడు ఏ ఆపద వచ్చినా తాను ముందు ఉంటానని తెలిపారు గ్రామీణ ప్రాంతాలలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ల చేత ఉచిత క్యాంపులు ఏర్పాటు చేసి పేద ప్రజలకు చికిత్సను అందిస్తామని, గ్రామీణ వైద్యులు అందర్నీ కలుపుకొని పోతానని, పేర్కొన్నారు.

## తెలంగాణ యూత్ డే

# సదస్సును విజయవంతం చేయండి




మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 30 (తెలంగాణ పత్రిక):తెలంగాణ జన సమితి అనుబంధ విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో మలిదశ తెలంగాణ అమరుడు శ్రీకాంత్ చారి వర్ధంతి సందర్భంగా డిసెంబర్ 3న హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించు తెలంగాణ యూ త్ డే సదస్సుకు విద్యార్థులు, యువకులు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో విద్యార్థి, యువజన సంఘాల నాయకులు యూత్ డే పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం అమరుల స్ఫూర్తిని మరిచి, పరిపాలన చేసిందని, గత నాలుగు సంవత్సరాలుగా అమరుడు శ్రీకాంత్ చారి వర్ధంతిని తెలంగాణ యూత్ డే గా నిర్వహిస్తూ, నిరుద్యోగుల, యువత సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. యూత్ డే లో అనేక సమస్యలు లేవనెత్తగా గత బిఆర్ ఎస్ ప్రభుత్వం వాటిని పట్టించుకోలేదని, 10 నెలల కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని పరిష్కరించిందని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొలువైన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి ప్రైవేట్ ఐటి రంగాలలో ఉద్యోగ, ఉపాధి కల్పన మీద దృష్టి పెట్టిందని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో యువత సమగ్ర అభివృద్ధికై ఒక యువజన విధానం రూపొందించాల్సిన అవసరం ఉందని, రాష్ట్రంలో స్థానిక యువకులకే పరిశ్రమలలో మెజార్టీ ఉద్యోగులు దక్కేలా ప్రత్యేక చట్టం రావాలన్నారు. గంజాయి, డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తెలంగాణ ను నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మయ్య, శ్రీధర్, శ్రీజ, రమ్య, అనుష లు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణతో పాటు క్రీడల్లో ప్రతిభ కనబర్చాలి

### జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి





మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 30 తెలంగాణ పత్రిక: శనివారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి. ఉదయ్ కుమార్ రెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయ మైదానంలో వాలీబాల్ టోర్నమెంట్ క్రీడా పోటీలను జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఖాకీ బట్ట లతో నిత్యం పని ఒత్తిడిలో పరుగులు తీసే పోలీసులు ఆ పనులు పక్కన పెట్టి ఆటలు ఆడేందుకు మైదానంలో క్రీడలలో పాల్గొనాలని పోలీసు సిబ్బంది శాంతిభద్రతల పరిరక్షణతో పాటు క్రీడల్లో ప్రతిభ కనబర్చాలని పోలీసు అధికారులకు, సిబ్బందికి సూచించారు. నిత్యం పని ఒత్తిడితో విధులకు హాజరయ్యే పోలీసులకు మానసిక ప్రశాంతత కోసం స్పోర్ట్స్ నిర్వహిస్తున్నామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం పరి తపిస్తున్న పోలీసులకు ఆటల పోటీలు నూతన ఉత్సాహాన్ని ఇస్తాయన్నారు. పోలీసు సిబ్బందిలో క్రీడలు తమ శారీరక దృఢత్వాన్ని నిర్ధారిస్తా యని పోలీసు సిబ్బందిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తాయని జిల్లా ఎస్పీ అన్నారు. గెలుపు ఓటములు జీవితంలో భాగమేనన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకునేందుకు క్రీడలు దోహదపడతాయన్నారు. అలాగే ఆరోగ్యం, ఉల్లాసం, ఉత్సాహానికి క్రీడలు దోహదపడతాయన్నారు. సమాజంలో పోలీసు పాత్ర అనేది అత్యంత కీలకమని, పోలీసు ఉద్యోగం అనేది వత్తిడి, శ్రమతో కూడినదని, వత్తిడిని అధిగమించి ముందుకు వెళ్ళడానికి క్రీడా కార్యక్రమాలు బాగా దోహదం చేస్తాయని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శైలేందర్, ఏఆర్ ఎస్సైలు నరేష్ ,మహిపాల్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### సారంగాపూర్ లో సిఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు పండగ కార్యక్రమం



సారంగాపూర్ మండల (తెలంగాణ దినపత్రిక )నవంబర్ 30: రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ జిల్లాలో మధ్యాహ్నం 3 గంటలకి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు పండగ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యక్ష ప్రసారంలో సారంగాపూర్ రైతు వేదిక నందు రైతులందరూ హాజరైయ్యారు. రైతు వేదికకి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి ప్రదీప్ రెడ్డి, ఏ.ఈ.ఓ అంజనేలు ,వెంకటేష్ సారంగాపూర్ మండలం రైతులు హాజరైయ్యారు.

## నీతి నిజాయితీలతో

# పోలీసులు విధులు నిర్వర్తించాలి

## వృత్తిపరమైన జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలి

### - రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి
### - నూతన కానిస్టేబుల్ కు దిశ నిర్దేశం, నియామక ఉత్తర్వులు అందజేత





మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 30 (తెలంగాణ పత్రిక):- పోలీసులు విధి నిర్వహణలో అంకిత భావంతో పని చెయ్యాలని, పోలీసింగ్ లో ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోని, ప్రజలకు సేవలు అందించాలని, వృత్తిపరమైన జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని, బాధతో పోలీసు స్టేషన్‌కు వచ్చే వారికి భరోసా ఇచ్చేలా విధి నిర్వహణ ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్, ఐజి సూచించారు. శనివారం రామగుండం పోలీస్ కమిషనరేట్లో నూతనంగా విధుల్లో చేరుతున్న పోలీస్ సిబ్బందికి నియమక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల నుండి పోలీస్ శాఖకు ఎంపికైన 392 మందిలో 236 మంది సివిల్ కానిస్టేబుళ్లు కాగా అందులో 83 మంది సివిల్ మహిళా కానిస్టేబుళ్లు, 156 మంది ఆర్మడ్ కానిస్టేబుళ్లు, అందులో 37 మంది ఆర్మడ్ మహిళా కానిస్టేబుళ్లు వివిద పోలీస్ శిక్షణ కేంద్రాలకు శిక్షణకు వెళ్ళి, 9 నెలల కఠినమైన పోలీస్ శిక్షణ పూర్తి చేసుకుని, నేడు కమీషనరేట్ కు రావడం జరిగిందని తెలిపారు. కొత్తగా విధుల్లో చేరనున్న కానిస్టేబుళ్లు బాధతో పోలీసు స్టేషన్‌కు వచ్చే వారికి మేమున్నామనే భరోసా కల్పించాలని దిశానిర్దేశం చేశారు. విధి నిర్వహణలో కమ్యూనిటీ పోలీసింగ్‌కు ప్రాధాన్యమివ్వాలన్నారు. పోలీసు శాఖలో పూర్తి బాధ్యతలు నిర్వహించేందుకు ఎంపిక చేయబడిన ప్రతి ఒక్కరు ప్రజలకు అందుబాటులో ఉండి, సేవలు అందించాలని సూచించారు. ఎలాంటి ప్రలోభాలకు గురికా కుండా, నీతి నిజాయితీతో విధులు నిర్వహిస్తే, ప్రజలు ఆదరిస్తారని తెలిపారు.పోలీస్ శాఖలో ఉద్యోగం అంటేనే అనేక సవాళ్లతో కూడుకున్న ఉద్యోగమని, మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని తెలిపారు. పోలీస్ జీవితంలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యమైన దని,అధికారులు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిం చాలని సూచించారు. పోలీసులకు ప్రధాన బాధ్యత ప్రజల రక్షణ అని, వారి హక్కులకు,ఆత్మగౌరవానికి భంగం కలగకుండా, ప్రజలతో మంచి నడవడికను అలవాటుచేసుకోవాలన్నారు. పోలీసు శాఖ అంటేనే క్రమశిక్షణ కు మారుపేరు అని, అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ, తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ, అధికారుల మన్ననలు పొందాలని, అంకిత భావంతో సేవలు అందిస్తూ వృత్తిపరమైన జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. శిక్షణలో నేర్చుకున్నఅంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కోరారు. నేరాల నియంత్రణ, కొత్త టెక్నాలజీ వినియోగంలో తెలంగాణ పోలీసులకు మంచి గుర్తింపు ఉన్నదని,చట్టబద్ధమైన పౌరులుగా మీ సేవలను చూసి సమాజం గౌరవించేలా ఉండాలన్నారు. ప్రతీ ఒక్కరూ క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసి, మంచి పోలీస్ వ్యవస్థకు కృషి చేయాలని, కమీషనరేట్‌కు, తెలంగాణ పోలీస్ కు, రాష్ట్రానికి మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఆర్ ఏసీపీ సుందర్ రావు, ఏఓ అశోక్ కుమార్, ఆర్ఐ లు దామోదర్, మల్లేశం, వామన మూర్తి, శ్రీనివాస్, సూపరిండెంట్లు ఇంద్ర సేనా రెడ్డి, మనోజ్ కుమార్,సంధ్య, ఇన్స్పెక్టర్ లు, ఆర్ ఎస్ఐ లు పాల్గొన్నారు.

## రైతు పండుగ బహిరంగ సభకు

# తరలి వెళ్లిన రైతులు నాయకులు



రేగోడ్ ప్రతినిధి నవంబర్ 30: తెలంగాణ పత్రిక :రేగోడ్ మండల కేంద్ర ము నుండి మహబూబ్ నగర్ లో నిర్వహిస్తున్న రైతు పండుగ సభకు టీఎస్ ఆర్టీసి బస్సులో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రేగోడు మండల కేంద్రం నుంచి వివిధ గ్రామాల రైతులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని, రైతాంగ సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. ఒక్క ఏడాదిలోనే అన్నదాతల సంక్షేమానికి రూ. 54,280 కోట్లు ఖర్చు చేసిన ప్రజా ప్రభుత్వం.గతంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏక కాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికే దక్కిందన్నారు. రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పిస్తూ, సన్న ధాన్యానికి క్వింటల్ కు 500 రూపాయలు బోనస్ అందజేయడంతో రైతుల మోములో వెలుగులు నిండాయని అన్నారు. అదేవిదంగా సంక్రాంతి నుండి రైతు భరోసా పథకం ద్వారా ఎకరాకు 7500 పెట్టుబడి సహాయం అందజేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని త్వరలోనే నెరవేర బోతుందని వారు భీమ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రేగోడు మండల వ్యవసాయ శాఖ ఏవో జావిద్ ఏఈ ఓలు, వినీత్ మహేష్, రైతులు కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన

# ఫుడ్ అందించాలి పి డి ఎస్ యు




తెలంగాణ పత్రిక ఖమ్మం ఏన్కూరు (నవంబర్ 30) :రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్ ఘటనలపై రాష్ట్ర ప్రభుత్వం వైఖరిని నిరసిస్తూ ప్రభుత్వ పాఠశాలలు బంద్ విజయవంతం శనివారం ఏన్కూర్ ఏఐఎస్ఎఫ్ మండల సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలు బంద్ నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రతాప్ ,రాజు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో గురుకులాలలో,ఆశ్రమ పాఠశాలల్లో ,కేజీబీవీపీ హాస్టల్లో జరుగుతున్న ఫుడ్ పాయిజన్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం విద్యారంగం పట్ల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తుందన్నారు నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను పరిరక్షిస్తానని చెప్పి రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో గురుకుల హాస్టల్ లో కేజీవీబీలలో తరచుగా ఫుడ్ పాయిజన్ జరిగి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రభుత్వం వారిపట్ల మొండి వైఖరి అవలంబిస్తుందని ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని విడనాడి ఫుడ్ పాయిజన్ సంఘటనలపై విచారణ జరిపించాలన్నారు మరలా ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమంలో నిర్వహిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నరేష్ సాయి గోపి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా వ్యాసరచన పోటీలు నిర్వహించబడును

### మండల విద్యాధికారి మధుసూదన్ రెడ్డి



మేడిపల్లి, భీమారం. నవంబర్30 (తెలంగాణ పత్రిక) భీమారం మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 01-12-2024 ఆది వారం రోజున ఉదయం, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా మొదటిరోజు విద్యాశాఖకు కేటాయించగా జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో 6 వ తరగతి నుండి 10 వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు "పునరుత్పాదక శక్తి వనరులు" అనే అంశం మీద వ్యాసరచన పోటీలు నిర్వహించబడునని, ప్రతి పాఠశాల నుండి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని పోటీలను జయ ప్రదం చేయాలని, పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమ తులు అందజేస్తామని మండల విద్యాధికారి మధుసూదన్ రెడ్డి తెలిపారు.

# పల్లె ఆరోగ్య కేంద్రానికి నిర్లక్ష్య జ్వరం...?

## విధుల పట్ల పల్లె దవఖాన డాక్టర్లు నిర్లక్ష్యం..!

### - పల్లె దవాఖానకు ఎవరు పట్టించుకోని రోగం వచ్చింది..?-

### రోగాన్ని నయం చేసే వైద్యులే లేరా..!!?- జిల్లా వైద్యాధికారి పర్యవేక్షణ కరువు..!!



టేక్మాల్ నవంబర్ 30: తెలంగాణ పత్రిక :ప్రజా సంక్షేమమే తమ ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుంది. అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ పేదల ఆరోగ్యాలకు కాపాడేందుకు సౌకర్యాలు సరైన మందులు అందుబాటులో అన్ని సౌకర్యాలు సమకూర్చుతుంది. కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తూ.. పల్లె దవఖానాలను నిర్మిస్తూ వాటికి తగిన సిబ్బందిని నియమిస్తూ, ప్రజలకు అవసరమైన సదుపాయాలు మందులను చేస్తున్నా వైద్య అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతుంది. అయినా అధికారుల పనితీరులో మాత్రం మార్పు రావండలేదు. ప్రజాల ఆరోగ్యాన్ని మాత్రం గాలి కొదిలేస్తున్నారు. ఉన్నతాధికారుల మాత్రం పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు అంటున్నారు. దీంతో గ్రామీణ ప్రాంతాల ప్రజల. తెలంగాణ పత్రిక తో తమ బాధలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక అయోమయంలో ఉన్నామని మొరపెట్టుకున్నారు. మెదక్ జిల్లా టేక్మాల్ మండల వ్యాప్తంగా ఎలకుర్తి పాల్వంచ, ధనూర, బోడ్మట్ పల్లి ఎల్పుగొండ, సూరంపల్లి, తంప్లూర్ గ్రామాలలో 5000 వేల మంది జనాభాకు ఒక పల్లె దవాఖానాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు సేవలు అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటు చేసి అక్కడ డాక్టర్లును నియమించారు. కానీ మండల ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి పల్లె దవఖానల డాక్టర్లకు హుకుం జారీ చేశారు. మీరు రోజుకు ఒక్కరు చొప్పున టేక్మాల్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి విధులు నిర్వహించాలని పల్లె దవఖాన డాక్టర్లు వారంలో ఒక రోజలు, మరో డాక్టర్ మరో రోజులు అంటు వంతుల వారీగా విధులు నిర్వహించాలని పల్లె దవాఖానా డాక్టర్లకు మండల వైద్యాధికారి ఉక్కుమ్ జారీ చేశారు.. సూరంపల్లి పల్లె దవఖాన డాక్టర్ల ను ఫోన్లో వివరణ అడగగా నేను లీవ్ లో ఉన్నానని ఆయన వివరణ ఇచ్చాడు. తంపులూరు పల్లె దవాఖానా ను విజిట్ చేయగా నేను వారానికి ఒకసారి ప్రతి శనివారం టేక్మాల్ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహించాలని ఆ డాక్టర్ సమాధానం ఇచ్చాడు. మిగతా వారంతా విధులకు డుమ్మా కొట్టారు. దీంతో పల్లె దవాఖానాలకు నిర్లక్ష్యం రోగం అంటుకుంది. నయం చేసే వైద్యులే లేరా...? ఆరోగ్య శాఖ మంత్రి గారి ఇలాఖలోనే ఇలా ఎందుకు అలా. పల్లె దవాఖానకు ఎవరూ పట్టించుకోని రోగం వొచ్చింది. పట్టించుకునే అధికారుల లేరా. గ్రామాలలో పల్లె దవాఖానాలలో డాక్టర్ లేక పేషంట్లు వెనుతిరిగి ప్రైవేట్ ఆర్ఎంపి వైద్యులను ఆశ్రయించి కూలి నాలి చేసుకుని కుటుంబ నెట్టుకొస్తూ జీవనం సాగిస్తున్నారు. చేసేది ఏమీ లేక ప్రైవేట్ దవాఖానలను ఆశ్రయించి తమ జేబులను కాలు చేసుకుంటున్నారు. ప్రైవేటు ఆర్ఎంపీ వైద్యులు అందిన కాడికి దోచుకొని తమ జేబులు గుల్ల చేస్తున్నామని మేము చాల నష్టపోతున్నామని స్థానిక ప్రజల ఆవేదన చెందుతున్నారు. పల్లె దవఖానలో డాక్టర్లు లేక పోవడంతో రోగులు నిరాశ నిస్పృహాలకు లోనై వెనుది రిగి వెళుతున్నారు. ఉన్నా సిబ్బంది డాక్టర్ లేదని చెప్పడంతో రోగులు చాల మంది రాలేక పోతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఉద్యోగులు పనిచేసే చోట వైద్యులు ఉండాలని చూచిస్తుంది. కాగా ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కి తమ విధులకు ఇష్టానుసారంగా హాజరవుతున్నారు. అక్కడున్న సిబ్బందిని అడిగితే మా డాక్టర్ మండల కేంద్రాంలో డ్యూటీ లో ఉన్నారంటూ సాకుతో దుమ్మాలు కొడుతున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజల నాడి వారికి దొరికి పోయి ఎవరు ఏ అధికారి



ఏమి చేయలేదన్న ధీమాతో ప్రభుత్వ ఉద్యోగాన్ని పార్ట్ టైం ఉద్యోగంగా మార్చేస్తున్నారు. అంతే కాకుండా ఇక్కడి వారికి పట్టణాల్లో సొంత వేరే వ్యాపారాలతో బిజీ అయి పట్టణాలకే పరిమితం అవుతున్నారని పలు ఆరోపణలు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా జిల్లా వైద్యాధికారులు



స్పందించి పల్లె దవాఖానాలను తనిఖీ చేసి నిర్లక్ష్యపు డాక్టర్లపై విచారణ చేపట్టి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు చెబుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక నవంబర్ 30 :కారు సైకిల్ ను ఢీ కొట్టిన సంఘటనలో వ్యక్తి మృతి చెందిన సంఘటన తంగళ్ళపల్లి మండలం పద్మనగర్ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పద్మ నగర్ గ్రామానికి చెందిన నాగిశెట్టి ప్రసాద్ (36) ఉదయం వాకింగ్ వెళ్లి సైకిల్ పై ఇంటికి వెళుతున్న సమయంలో సిద్దిపేట నుండి సిరిసిల్ల వైపు వస్తున్న మారుతి షిఫ్ట్ డిజైర్ కారు డ్రైవరు అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి ప్రసాద్ వెళుతున్న సైకిల్ ను ఢీ కొట్టి పారిపోగా ప్రసాద్ కు తీవ్ర గాయాలు స్థానికులు గమనించి సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా అప్పటికే ప్రసాద్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుని భార్య నాగిశెట్టి మీనాక్షి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అజాగ్రత్తగా నడిపిన కారు డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తంగళ్ళపల్లి ఎస్సై బి.రామ్మోహన్ తెలిపారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన పోరిక గోవింద్ నాయక్ మరియు ఇతర నాయకులు




తెలంగాణ పత్రిక నవంబర్ 30,(ములుగు జిల్లా ప్రతినిధి )ములుగు మండలం పత్తి పల్లి గ్రామం చింతల పల్లి కి చెందిన సారపాటి లక్ష్మా రెడ్డి మరణించగా ఆయన పార్థీవ దేహానికి నివాళులు అర్పించి ఆయన కుమారుడు చంద్రా రెడ్డి మరియు ఇతర కుటుంబ సభ్యులను ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ మరియు నాయకులు పరామర్శించిన్నారు, .ములుగు మాజీ యం. పి. పి,భూక్యము రళి మంజుల,బుర్రి సాంబయ్య, మంద ప్రభాకర్, గ్రామ పార్టీ అధ్యక్షులు మూల్త కొమురయ్య,దొంమేటి మాధవ రెడ్డి,ఎనగంధుల మొగిలి, ముల్త సంపత్,లింగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## .. నర్మల రైతు వేదికలో రైతుల పండగ ప్రత్యక్ష కార్యక్రమం..



(గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 30)శనివారం రోజున మహబూబ్ నగర్ లో జరిగిన రైతు పండుగ కార్యక్రమం లో భాగంగా గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రత్యక్ష ప్రసారం మరియు రైతులతో ముఖాముఖి కార్యక్రమం రైతు వేదిక, నర్మల ( వీడియో కాన్ఫరెన్స్) నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల వ్యసాయాధికారి సలవుద్దీన్ మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ – తిరుపతి, వైస్ చైర్మన్ పాతూరి అంజి రెడ్డి డైరెక్టర్ మల్యాల రాజ్ వీర్, నర్మల కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఓరుగంటి నర్సింలు , ఏఈఓలు ప్రవీణ్, అజయ్, ముకుంద కుమార్, సాయి రైతులు పాల్గొన్నారు.

# సాగు సంక్షేమానికి అన్ని చర్యలు

## రైతు పండుగ వేడుకల్లో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్-హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా





సిరిసిల్ల, నవంబర్ 30.(తెలంగాణ పత్రిక):రాష్ట్రంలో సాగు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నదని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. రైతు పండుగ కార్యక్రమంలో భాగంగా మహబూబ్నగర్లో నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించగా వీడియో కాన్ఫరెన్స్లో వేములవాడ పరిధిలోని హనుమాజీపేట రైతు వేదిక నుంచి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు సీఎం ప్రసంగాన్ని వీక్షించారు. వ్యవసాయం సంక్షేమానికి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సీఎం వివరించారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయాన్ని పండుగలా చేసుకునేలా అనేక చర్యలు చేపట్టిందని గుర్తు చేశారు దాదాపు 21 వేల కోట్ల రైతుల రుణాన్ని మాఫీ చేసి చరిత్ర సృష్టించిందని గుర్తు చేశారు తెలిపారు రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరతో వారి ధాన్యం సేకరిస్తుందని రెండు రోజుల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు పడేలా చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు సన్న రకం దాన్యం సాగుచేసిన రైతులకు అదనంగా 500 రూపాయలు క్వింటాలుకు అందజేస్తుందని తెలిపారు తీసి ఆధ్వర్యంలో సీసీఐ ఆధ్వర్యంలో జిల్లాలు ఐదు పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని వివరించారు. వర్షాలతో నష్టపోయిన పంట నష్టపోయిన రైతులకు కూడా పరిహారం అందజేసిందని తెలిపారు. ఇక్కడ వేములవాడ ఆర్డిఓ రాజేశ్వర్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, అధికారులు, రైతులు, రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## .పదవి విరమణ పొందిన ఏఎస్ఐ ఘనంగా సన్మానించిన ఎస్ఐ శ్రీకాంత్..




(గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 30) రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట పోలీస్ స్టేషన్ లో గత రెండు సంవత్సరాల నుండి ఏఎస్ఐ గా విధులు నిర్వహించిన ప్రభాకర్ రెడ్డి శనివారం రోజు న పదవి విరమణ పొందారు ఏఎస్ఐ ప్రభాకర్ రెడ్డి దంపతులకు ఎస్సై శ్రీకాంత్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వీరయ్య, జనార్దన్ రెడ్డి, జంపన్న, శ్రీనివాస్, రాజు, నరేష్ మల్లేశం తోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతి చెందిన చుంచు వీరలక్ష్మి కి నివాళులు అర్పించిన బి ఆర్ ఎస్ నాయకులు



హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 30 (తెలంగాణ పత్రిక):హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలంలోని దేవన్నపేట లో చుంచు వీరలక్ష్మి గత కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం రాత్రి 10 గంటలకు మృతి చెందింది. ఈ సంఘటన తెలిసిన బి ఆర్ ఎస్ నాయకులు పలువురు ఈ కుటుంబాన్ని పరామర్శించి చుంచు వీరలక్ష్మికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వీరిలో మండల అధ్యక్షుడు బండి రజనీ, పంజాల భూపాల్ గౌడ్, చుంచు రవి, చుంచు విజేందర్, మేకల సుధన్, సూరం వాసుదేవ రెడ్డి, దామెర సాగర్, నందిపాక మొగిలి, చుంచు అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్. బాల మల్లేష్ హఠాన్మరణం తీవ్ర దిగ్భాంతిని కలిగించింది

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,ఎమ్మెల్యే కూనంనేని, ఎస్.కె సాబీర్ పాషా



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి నవంబర్ 30 తెలంగాణ పత్రిక :కొత్తగూడెం : సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్. బాలమల్లేష్ హఠాన్మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దుం భవన్ రెడ్ గార్డుగా పనిచేసి అంచలంచలుగా రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎదిగినాడు. పార్టీలో ఏఐఎస్ఎఫ్ నాయకుడుగా ఆ తర్వాత పార్టీలో వివిధ పదవుల నుండి జీవితం మొత్తాన్ని పార్టీకే అంకితం చేసిండు బాల మల్లేష్. ఆయన మామ ఏఆర్ దేవరాజ్ పార్టీలో రాష్ట్ర నాయకుడిగా పని చేశాడు. రంగారెడ్డి జిల్లాలో పార్టీకి కొంత సంక్షోభం వచ్చిన కాలంలో జిల్లా పార్టీని నిలబెట్టడానికి తక్కువ వయసులోనే కృషి చేశాడు. పార్టీలో ఏ పని అప్పజెప్పినా వీర సైనికుడిగా పనిని స్వీకరించి పూర్తి చేసేవాడు. ఇటీవలనే సిపిఐ జాతీయ సమితి సభ్యులుగా ఎన్నికయ్యారు. హనుమకొండలో జరిగిన రాష్ట్ర నిర్మాణ సమితి సమావేశంలో సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. బి కే ఏం యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, బీసీ హక్కుల సాధన సమితికి ప్రధాన కార్యదర్శిగా బాల మల్లేష్ పనిచేస్తున్నాడు. అన్ని వామపక్ష పార్టీలను, మేధావులను, సామాజిక కార్యకర్తలను సమన్వయం చేసే విషయంలో అలుపెరగకుండా అందరి తలలో నాలుక లాగా ఉండేవాడు. మేడ్చల్ జిల్లా, వికారాబాద్ జిల్లాలకు పార్టీ నుండి నిర్మాణ బాధ్యుడిగా కూడా ఉన్నాడు. ఖమ్మం జిల్లా పార్టీ కార్యదర్శి పోటు ప్రసాదు అంతిమయాత్రలో ఆరోగ్యం బాగోలేదు అంటూనే పాల్గొన్నాడు. బాల మల్లేష్ మృతికి సిపిఐ రాష్ట్ర సమితికి తీరని లోటు. ఆయన మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా.

# కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళనం

తెలంగాణ పత్రిక వెంకటాపురం నవంబర్ 30:వెంకటాపురం మండలం ఆలుబాక మరియు బోధపురం పంచాయతీ లో శనివారం జరిగినటువంటి కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కిరణ్ కుమార్ వర్మ పాల్గొని గ్రామస్తులతో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకోవటం జరిగింది. పంచాయతీ లోను పలు సమస్యలు ఉన్నాయని చెప్పటం జరిగింది. అట్టి సమస్యలను గౌరవ. భద్రాచలం శాసనసభ్యులు డా: తెల్లం వెంకటరావు గారి దృష్టికి తీసుకువెళ్లి వీలైంత త్వరగా ఈ సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు సాగుతానని బోధపురం గ్రామస్తులకు తెలియపరచటం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటాపురం మండల కాంగ్రెస్ పార్టీ %బాజ% సెల్ అధ్యక్షులు రావుల నాని, సినీయర్ నాయకులు చిట్టీమల్ల దేవా, ఎడ్ల వంశీ, సుంకరి తరుణ్ నాయుడు , కంతి ప్రశాంత్, ఎక్కేల సతీష్, మజ్జ వెంకటేష్, మడకం వెంకటేష్, పోడెం జీవన్, కాక సాంబాశివరావు , లోడిగా గోవిందరాజు, పూజారి సమ్మయ్య, కోడిపే రాజు,కుర్సం బాలాజీ,లంగారి నాగబాబు మరియు పాల్గొన్నారు.



# ఆర్ఎస్పీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ మంత్రులకు సవాల్ విసిరిన భూక్య జంపన్న.

ములుగు నవంబర్30 తెలంగాణ పత్రిక( ములుగు జిల్లా ప్రతినిధి )బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గురుకులాల బాట అనగానే కాంగ్రెస్ మంత్రులు ఆర్ఎస్పీ పై మతిస్థిమితం లేని మాటలు మాట్లాడం సరికాదు,మీకు దమ్ముంటే ఆధారాలు చూపించండి అంతే గానీ ఆధారాలు లేని ఆరోపణలు చేస్తే మాత్రం ఊరుకునేదే లేదు అన్ని అన్నారు.కెసిఆర్ నాయకత్వం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గురుకులాల కార్యదర్శిగా ఉన్నప్పుడు విద్యార్థులకు ఇలాంటి ఆహారం అందేదో పిల్లలను అడిగిన చెప్తారు అంతేగాని మీరు చేసినతప్పుల నుతప్పించుకోవడానికి గురుకులాల్లో అద్భుతాలు సృటించిన ఆర్ఎస్పీ పై తప్పుడు విమర్శలు చేయడం సరికాదు అన్ని అన్నారు. ఈ కార్యకారమం లో గుండారపు రాజు , శ్రీను రెడ్డి , విక్రమ్ యాదవ్,అన్నారపు నాగార్జున,శ్రీకాంత్, బాదావత్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మీ-షాదీ ముభారక్ చెక్'లను అందజేసిన ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు

(తెలంగాణ పత్రిక ) వెంకటాపురం నవంబర్ 30 ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని ఆర్ గెస్ట్ హౌస్ సమీపంలోనితెలంగాణ ప్రజాప్రభుత్వం నిరుపేదలైన ఆడబిడ్డల కళ్యాణ సహాయర్ధంగా అందజేస్తున్న కళ్యాణలక్ష్మి–షాదీ ముభారక్"లి పథకాలకు సంబంధించి అర్హులైన సుమారు 61 మంది ఆడబిడ్డలకు ములుగు జిల్లా కలెక్టర్,అధికారులు మరియు స్థానిక నాయకుల సమన్వయంతో సంబధిత లబ్ధిదారులకు సహాయక చెక్కులను అందజేసిన భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు ఈ కార్యక్రమంలో...!జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ వెంకటాపురం మండల అధికారులు పోలీసు అధికారులు, సిబ్బంది మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,అభిమానులు స్థానిక లబ్ధిదారులు, సోషల్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు

రంగారెడ్డి నవంబర్ 30 (తెలంగాణ పత్రిక):-ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్నామని పట్టణ ప్రాంతాలలో సదుపాయాల కల్పనలో భాగంగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,కొత్త రోడ్లకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని రాష్ట్ర ఐటీ శాఖ పరిశ్రమల శాఖ,జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు.శనివారం రోజు మహేశ్వరం నియోజకవర్గంలోని జల్ పల్లి,తుక్కుగూడ మున్సిపాలిటీలతో పాటు కందుకూరు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ఐటీ శాఖ పరిశ్రమల శాఖ,జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు శంకుస్థాపనలు చేశారు.ముందుగా జల్ పల్లి మున్సిపల్ పరిధిలో ఆర్. సి. ఐ. రోడ్డు ప్రక్కన 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులతో 1.43 లక్షల వ్యయంతో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి,బడంగ్ పేట్ లో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి,తుక్కుగూడలో 1.43 లక్షల వ్యయంతో మరొక పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి ఒక కోటి 50 లక్షల వ్యయంతో సిసి రోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.అనంతరం కందుకూరు మండలంలోని నెదునగల్ జెడ్పీ రోడ్ నుండి మద్దెలకుంట తండా వరకు 8 కోట్లు వ్యయంతో నిర్మించనున్న బీటి రోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన గావించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులకు 18 వేల కోట్ల రుణమాఫీ చేయడం జరిగిందని,సన్నబియానికి ప్రోత్సహకంగా 500 రూపాయలు అదనంగా చెల్లించడం జరుగుతుందని తెలిపారు.మహబూబ్ నగర్ లో



రైతు పండుగ నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈ ప్రభుత్వం ప్రతినెల 5000 ఉద్యోగాలు నిరుద్యోగులకు కల్పిస్తున్నామని,ఈ సంవత్సర కాలంలో 50వేల ఉద్యోగాలు టీపీఎస్సీ ద్వారా నియామకాలు చేపట్టడం జరిగిందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను విజయవంతంగా పూర్తి చేయటం జరుగుతుంది అని తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, టి యూ ఎఫ్ ఐ డి సి ఛైర్మన్ చల్లా నరసింహారెడ్డి,స్థానిక నాయ కులు కే.లక్ష్మారెడ్డి,మున్సిపల్ మేయర్ పారిజాత రెడ్డి,కార్పొరేటర్లు ,ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత రెడ్డి,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వేంకటేశ్వర రావు,తదితర నాయకులు పాల్గొన్నారు.

# రెమా బైబిల్ కాలేజ్ నాగపూర్ ఇండియా లో డిప్లమా గ్రాడ్యుయేషన్ పొందిన

దుర్గం కరుణ శ్రీ (హెప్సిబా ) ప్రభాకర్:సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్30 (తెలంగాణ పత్రిక ): బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ సతీమణి దుర్గం కరుణ శ్రీ ( హెప్సిబా ) రెమా బైబిల్ కాలేజ్ నాగపూర్ ఇండియా,క్యాంపస్ నందు ఫౌండర్ /ప్రెసిడెంట్ రెవ. యన్.వై. థోరట్ మరియు డా. సంజయ్ మరియు కాతి థోరట్, రెవ. కెన్నెత్ డబ్ల్యూ హెగేన్ - రేమా ప్రెసిడెంట్ యు. యస్. ఏ.ల ద్వారా సిస్టర్ దుర్గం కరుణ శ్రీ (హెప్సిబా ) ప్రభాకర్ బైబిల్ ఆధ్యాత్మిక డిప్లొమా గ్రాడ్యుయేషన్, పరిశుద్ధత్మ యొక్క మార్గదర్శకత్వం డిప్లమా థియ్యాలజి గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ మరియు అభిషేకం పొందినారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ పొందటం ఎంతో సంతోషం గా ఉందని.దేవుని పరిచర్య కొరకు నన్ను పురికొల్పి 6 వ తరగతి చదివిన నన్ను నా భర్త 10 వ తరగతి మరియు ఇంటర్ మీడియట్ చదివించి,ఇప్పుడు నాగార్జున విశ్వావిద్యాలయం గుంటూరు, దూర విద్యా కేంద్రం లో బి. ఏ. చదివిస్తూ, ఏమి రాని నన్ను ఇంగ్లీష్ మిడియంలో



బైబిల్ కోర్స్ చదవటానికి ప్రోత్సహ పరిచిన నా భర్త గురించి ఎంత చెప్పిన తక్కువే అని అన్నారు.ఆలాగే నా కొరకు ప్రార్ధన చేసిన సంఘ బిడ్డలందరికి ప్రభు పేరట వందనాలు తెలుపుతూ,నేను బేతెస్థ మినిస్ట్రీస్ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తానని అన్నారు.

# కార్తీకదీపం జ్ఞాన శక్తిని ప్రసాదిస్తుంది

## - దీప కాంతిలో అమ్మవారు సమస్త దోషాలు తొలగిస్తుంది

## - బ్రహ్మశ్రీ, చంద్రశేఖర శర్మ సిద్ధాంతి క్షేత్ర వ్యవస్థాపకులు





గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 30, (తెలంగాణ పత్రిక): మహాలక్ష్మి స్వరూపమైన కార్తీక దీపాల వరస జ్ఞానప్రదమైన శక్తిని ప్రసాదిస్తుందని వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్ర వ్యవస్థాపకులు, దేవి ఉపాసకులు బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి, శ్రీ సంతాన మల్లికార్జున క్షేత్ర వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ హరినాథ శర్మ సిద్ధాంతిలు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం వర్గల్ క్షేత్రంలో కార్తీకదీప మహెూత్సవాన్ని పురస్కరించుకొని భక్తులను ఉద్దేశించి వారు ప్రసంగించారు. కార్తీకదీపం వెలిగిస్తే అజ్ఞానమనే అంధకారాన్ని తొలగించి జ్ఞానం ప్రసాదిస్తుందని, అమ్మవారి కటాక్షాన్ని కలిగిస్తుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా సమస్త దోషాలు తొలగించడంతో పాటు దీప కాంతిలో ఆ జగన్మాత శ్రీ విద్యా సరస్వతి అమ్మవారు కటాక్షిస్తుందని అన్నారు. దీప వెలుగులు ఉన్నచోట అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, కీర్తి ప్రతిష్టలు, ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తాయని చెప్పారు. కార్తీక మాస పర్వదిన సందర్భంగా వెలిగించే వెలుగులు సమాజంలో చెడు, దుఃఖం, నిరుత్సాహంలను తొలగిస్తుందని, అందుకే కార్తీక దీప%శీ% ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపే గొప్ప పండుగగా ప్రసిద్దికెక్కినట్లు పేర్కొన్నారు. దీప కాంతుల్లో జగన్మాత అమ్మవారు దేదీప్యమానంగా విరాజిల్లుతుందని, అందుకే దీపాన్ని ఆరాధించి, పూజించి, సేవిస్తే సంపూర్ణ అనుగ్రహం సిద్ధిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసమని చెప్పారు. శివకేశవులకు ప్రీతిపాత్రమైన కార్తీక మాసంలో లోక కళ్యాణార్థమై నిర్వహిస్తున్న ఈ దీపోత్సవం అందరికీ సకల శుభాలు ఇస్తుందని, అంతేగాకుండా సకల దేవతా స్వరూపిణి గోమాతను సంరక్షించి పూజిస్తే ఆ కుటుంబం ఆర్థికంగా, ఆరోగ్యంగా బలపడుతుందని అన్నారు. కార్తీకదీప మహెూత్సవంలో పాల్గొన్న భక్తులు ధన్యులని, వారి కుటుంబాలకు అమ్మవారి కృపా కటాక్షాలు ప్రసాదిస్తుందని, ఉత్తమమైన మానవ జన్మకు సార్థకత దక్కుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు రాజశేఖర శర్మ, గుండేశ్వర శర్మ, హరీష్ జోషి, సుదీర్ శర్మ, అభిరాం శర్మ, ఆలయ కమిటీ నిర్వాహకులు దాచేపల్లి వెంకట కృష్ణారావు, బొమ్మిడాల సత్యనారాయణ, పొద్దుటూరి నర్సింహ రావు, గంగిశెట్టి సుధాకర్, మల్లారెడ్డి, వెంకట్రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి బస్తి కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తునం

## ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చేందుకు కృషి-ఖాజగూడ లో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి బస్తీబాట



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, నవంబర్ 30, (తెలంగాణ పత్రిక) శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ ఖజాగూడ లో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, బస్తీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో సమస్యలను కార్పొరేటర్ దృష్టికి ఖాజాగూడ కాలనీ వాసులు తీసుకొని రాగా వారు తక్షణమే స్పందించి అక్కడే ఉన్న జిహెచ్ఎంసి మరియు జలమండలి అధికారులతో ఆయా సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై అధికారులతో చర్చించారు.వెంటనే కొత్త భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ పనులను మరియు సీసీ రోడ్డులు కావలసిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ప్రతిపాదనలు సిద్ధం కాగానే నిధులు మంజూరు చేయించి త్వరగా పూర్తి చేసి ప్రజల కష్టాలు తీరుస్తామని తెలిపారు.ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్, మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా దృశ్య భూగర్భ డ్రెయినేజీ పైప్ లైన్ డయా పెంచి లెవల్స్ తో అనుసంధానం చేస్తూ ఒక్క కాలనీ నుండి మరొక కాలనీ కి మధ్యన ఇబ్బందులు తల్లెత్తకుండ పనులు ప్రణాళిక బద్దంగా అన్ని కాలనీలకు దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. గత నాలుగేళ్లలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి కృషి చేయడం నా ధ్యేయం అని తెలిపారు.ఎలాంటి సమస్య ఉన్న ఇబ్బంది పడకుండా తనని సంప్రదించాలని స్థానికులకు హామీ ఇచ్చారు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎం నరేంద్ర రెడ్డి, జిహెచ్ఎంసి ఏఈ రషీద్, ఎలక్ట్రికల్ ఏఈ లిఖిత,రంగారెడ్డి జిల్లా అర్బన్ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు అరుణ్ గౌడ్, గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి, సీనియర్ నాయకులు, కృష్ణ యాదవ్, సంజీవ,శేఖర్, దుర్గ రామ్, సీనియర్ నాయకురాలు భారతి భాయి,నిర్మల, ఇందిరా,జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ భిక్షపతి, సూపర్వైజర్ పవన్, మహేష్ రెడ్డి,స్థానిక నేతలు, కాలనీ వాసులు,తదితరులు పాల్గొన్నారు..

# మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లను వినియోగంలోకి తేవాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి నవంబర్ 30 (తెలంగాణ పత్రిక): కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లు గడిచిన రెండేళ్లుగా నిరుపయోగం గా ఉన్నాయని, తక్షణమే వాటిని వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన షాపింగ్ కాంప్లెక్స్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ల్లో వారం, పది రోజుల్లో మహిళా సంఘాలతో ఫుడ్ కోర్టులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. షాపులను సుందరంగా తీర్చిదిద్ది వాటిని మహిళలకు అప్పగించి వివిధ రకాల ఫుడ్ స్టాల్స్ ను అందుబాటులోకి తేనున్నట్లు చెప్పారు. వివిధ రకాల టిఫిన్స్, స్నాక్స్, భోజనంతో పాటు రుచికరమైన ఆహార పదార్థాలను మహిళా సంఘాలు తయారు చేసుకొని ఇక్కడే వ్యాపారాలు జరుపేలా చూస్తామన్నారు. ఈ షాపింగ్ కాంప్లెక్స్ ద్వారా మహిళలకు ఆర్థిక భరోసా




లభించేలా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. షాపింగ్ కాంప్లెక్స్ లకు చుట్టూ సోలార్ లైటింగ్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎం.విద్యాచందన, మున్సిపల్ కమిషనర్ శేషాంజనేయ స్వామి, 35వ వార్డ్ కౌన్సిలర్ రుక్మాంధర్ బండారి, అధికారులు, స్థానికులు ఉన్నారు.

# మాలల సింహ గర్జనను జయప్రదం చేయండి

## -ఎస్సి వర్గీకరణ దళితుల విచ్చిన్నానికి కుట్ర -జై భీం ఎడ్యుకేటెడ్ యూత్ అధ్యక్షులు మరాటి వివేక్

యాచారం నవంబర్ 30 (తెలంగాణ పత్రిక):-సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో జరగబోయే మాలల సింహ గర్జన సభకు యాచారం మండల మాల కుల బంధువులు ఉద్యోగ,ఉపాధ్యాయ,యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా జై భీం ఎడ్యుకేటెడ్ యూత్ అధ్యక్షులు మరాటి వివేక్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సుప్రీమ్ కోర్ట్ తుది తీర్పు ప్రకారం ఎస్సి వర్గీకరణ జరిపినట్లయితే మాది గలు మినహా మిగతా ఎస్సి ఉపకులాలు అన్నిటికీ భవిష్యత్తులో ఉద్యోగ ఉపాధి ఆర్థిక రాజకీయ రంగాలలో పెను ప్రమాదం ఉందని అభిప్రాయ పడ్డారు.వర్గీకరణ కేవలం ఒక వర్గం యొక్క ఓట్లు దండుకునే కార్యక్రమమని ఇది దళితుల ఐక్యతను దెబ్బ తీసే విధంగా దళిత జాతుల నిర్మూలనకు దారి తీసే విధంగా తద్వారా బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగానికి పూర్తి విరుద్ధంగా ఉందని ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కల్పించే చర్య అని దీనికి వ్యతిరేకంగా రేపు జరగబోయే మాలల సింహ గర్జన సభలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా



పిలుపునిచ్చారు.ఈ యొక్క కార్యక్రమంలో యూత్ వ్యవస్థాపకులు మరాఠి యాదయ్య,కమిటీ సభ్యులు కాలే యాదయ్య,పంబాల యాదయ్య,తెలగమల్ల నరేందర్,మరాఠి నర్సింహా,పెరుమాండ్ల రాజు,బుగ్గారాములు,రమేష్,బండి అలెగ్జాండర్,తెలగమల్ల ప్రశాంత్,పంబాల శివాజీ,గుండె ఎల్లమ్మ,పెరు మాండ్ల లక్ష్మమ్మ,యాదమ్మ,భూపతి సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# - హిందూస్తాన్ లీవర్ కోకాకోలా బేవరిజెస్ ఫాక్టరీని ప్రారంభించనున్న సీఎం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 30 (తెలంగాణ పత్రిక): డిసెంబర్ 2 న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సిద్దిపేట జిల్లా ములుగు మండలం బండతిమ్మాపూర్ లో నూతనంగా నిర్మించిన హిందూస్తాన్ లీవర్ కోకాకోలా బేవరిజెస్ ఫాక్టరీని ప్రారంభించే అవకాశం ఉన్నందున జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి శనివారం పరిశీలించారు. ములుగు మండలం బండతిమ్మాపూర్ గ్రామంలో గల కోకాకోలా ఫ్యాక్టరీని సందర్శించి రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు సంభందించిన ఏర్పాట్ల గురించి ఫ్యాక్టరీ అధికారులతో చర్చించారు. ప్రభుత్వం తరపున చేయాల్సిన ఏర్పాట్లను చేయాల్సిందిగా సంభంధిత అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట గజ్వెల్ ఆర్డీఓ చంద్రకళ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్యా, డీపీఓ దేవకీదేవి, జిల్లా ఉద్యానవన అధికారి సువర్ణ, డీపీఆర్ఓ రవికుమార్, టిజిఐఐసి జోనల్ అధికారి అనురాధ, డిప్యూటీ జోనల్ అధికారి జ్యోతి, ములుగు తహసీల్దార్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా నీరజ పుట్టినరోజు వేడుకలు

## జరిపించిన గారపాటి సూర్యనారాయణ అనురాధ దంపతులు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి నవంబర్ 30 (తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం మందలపల్లి గ్రామం ప్రకాష్ నగర్ కాలనీలోలో గారపాటి దంపతుల ముఖ్య అనుచరుడు చింతలచెరువు భాగ్యరాజు రాజీవ్ గాంధీ దావీదు వీరి ముద్దుల మేనకోడలు పవిత్ర (అలియాస్) నీరజ పుట్టినరోజు సందర్భంగా మాజీ జిల్లా దిశ కమిటీ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ జిల్లా స్థాయి నాయకులు ఫీడ్ ద నీడ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఛైర్మన్ గారపాటి సూర్యనారాయణ అనురాధ దంపతులను ఉయ్యూరులో వారి ఇంటి వద్ద కలిసిన అన్నదమ్ములు భాగ్యరాజు రాజీవ్ గాంధీ దావీదు ముగ్గురు కలిసి తన మేనకోడలు నీరజ పుట్టినరోజు సందర్భంగా మీ పుణ్య దంపతుల చేతుల మీదగా మా మేనకోడలు నీరజ పుట్టినరోజు వేడుకలు జరిపించాలని కోరారు మీ మేనకోడలు కాదు మన మేనకోడలు మనం జరిపిద్దాం కానీ సూర్య సార్ వాళ్ళ పిన్ని కాలం చెల్లించినందున మేము రాలేక పోతున్నందుకు బాధపడుతున్నాము మీరు నీరజ పుట్టినరోజు ఘనంగా జరిపించండి ఆ ఖర్చు మేము ఇస్తాము అని మరొక్కసారి మాన వత్వం సాటుకున్నారు ఆ పుణ్య దంపతులు ఆ మాట విన్న వెంటనే మేనమామలు సంతోషంతో కన్నీళ్లు పెట్టుకొని మాట్లాడుతూ మేము చిన్న తనం నుంచి ఎంతోమంది నాయకులను చూస్తున్నాం నాయకులు ఎవరైనా సరే ఎలక్షన్ ముందు మాత్రమే వచ్చి నేను మీ వాడిని అని భుజం మీద చేయి వేసి ఏమి కావాలి అన్న మొహమాటం పడకుండా అడగండి నేను చేస్తాను అని అంటారు ఆ తర్వాత ఏదైనా






అవసరం వచ్చి వెళితే ఓకే చూద్దాం చేద్దాం అంటూ కాలం గడిపేస్తుంటారు అలాంటి ఈ రోజుల్లో కూడా చిన్న పెద్ద, పేద సాధ అంటూ తేడా లేకుండా ఒక పేదింటి ఒక దళిత ఆడపిల్లని మన మేనకోడలు అని అన్న అంత గొప్ప మనసున్న పుణ్య దంపతులను ఏమని ఆరాధించాల్లో తెలియటం లేదు ఎంత ఆరాధించిన తక్కువే ఒకటి మాత్రం నిజం దేవుడు ఉన్నాడు అని ఖచ్చితంగా చెప్పవచ్చు ఎందుకంటే ఈ దంపతులను చూసిన తర్వాత ఆ దేవుడి మీద నమ్మకం కలిగింది అని సంతోషంతో కన్నీరు పెట్టుకున్నారు మేనమామలు..

# మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయాలి

## మండల అధ్యక్షుడు మీర్జాపూర్ సాయన్న



తెలంగాణ పత్రిక కోటగిరి నవంబర్ 30. కోటగిరి మండల కేంద్రంలోని మాల మహానాడు మండల నాయకులు హైదరాబాదులో జరిగే మాలల సింహ గర్జన సభకు ఆయా గ్రామాల నుండి మాలలందరూ అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు మిర్జాపూర్ సాయన్న పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ పేరుతో మాల కులస్తులను మోసం చేస్తున్న ప్రభుత్వాలకు మన సత్తా ఏంటో చూయించాలన్నారు. నేడు జరగబోయే సింహ గర్జన సభకు ఉమ్మడి మండలాల నుండి 1000 మంది మాల నాయకులతో తరలి వెళు_న్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాల మహానాడు ఉపాధ్యక్షులు పుప్పల సైదయ్య అంబేద్కర్ సంఘ అధ్యక్షులు బ్యాగరి రాములు జీవన్ మోరే జంగం సాయిలు పాల గంగారం ఆయా గ్రామాల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు మాల మహానాడు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుల గణన శిక్షణ ఉద్యోగులు నిరసన



తెలంగాణ పత్రిక ఖమ్మం: వైరా (నవంబర్ 30)మండలంలోని సమగ్ర కుటుంబ కుల గణన సర్వే శిక్షన ఉద్యోగులు గత రెండు రోజులు నుంచి నిరసనలో భాగంగా ఎంఈఓ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెగ్యులర్ చేస్తానని స్కేలు హామీ ఇచ్చిన మేనిఫెస్టో పొందుపరచడం జరిగింది వంద రోజులలో రెగ్యులర్ చేస్తాం ఇచ్చిన హామీనీ నిలబెట్టుకోవాలని పేర్కొన్నారు ఈ నిరసనలకు భాగంగా పి ఆర్ టి యు, యుటిఎఫ్, ఎస్టిఎఫ్ ఎస్ టి యు, ప్రధాన సంఘాలు మద్దతు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో రవి బాబు , యేసు కృప, సైదమ్మ అజిత,ప్రేమ లీల తదితరులు పాల్గొనడం జరిగింది

# వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సోదరుని మృతి పట్ల సంతాపం తెలిపిన. రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి నవంబర్ 30 తెలంగాణ పత్రిక :కొత్తగూడెం : వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సోదరుడు వాల్యా నాయక్ ఇటీవల మరణించారు. కొత్తగూడెం లక్ష్మీదేవిపల్లి మండలం ఎదురుగడ్డలో ఎమ్మెల్యే స్వగృహంలో డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు ఆయనను కలిసి, ఆయన సోదరుని మృతి పట్ల సంతాపం తెలిపారు. వాల్యా నాయక్ కుమారుడు, లిజిల్లా సర్పం చ్ సంఘం మాజీ అధ్యక్షులు మాలోత్ బలరాం ను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారుమాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వై. వెంకటేశ్వరరావు, మాలోత్ కోటి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో మాజీవార్డు సభ్యుడు శ్రీపతి రెడ్డి మృతి

## – శ్రీపతి రెడ్డి మృతి బాధాకరమన్న గ్రామస్తులు..

చిగురుమామిడి,నవంబర్30(తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామ తాజామాజీ వార్డు సభ్యుడు కూతురు శ్రీపతి రెడ్డి(43) శనివారం ఉదయం గుండెపోటుతో మృతి చెందినట్లు నవాబుపేట రెడ్డి సంఘం అధ్యక్షుడు కూతురు సంపత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సంపత్ రెడ్డి మాట్లాడుతూ వార్డు సభ్యుడిగా గ్రామ అభివృద్ధిలో ముఖ్యపాత్ర పోషించారని,అందరితో కలివిడిగా ఉండే శ్రీపతి రెడ్డి అకస్మాత్తుగా మృతి చెందడం బాధాకరమని చెప్పారు. గ్రామ రెడ్డి సంఘం డైరెక్టర్ గా రెడ్డి సంఘం అభివృద్ధికి తన వంతుకృషి చేశారని,శ్రీపతి రెడ్డికి భార్య సౌజన్య,కుమారుడు సీతన్ రెడ్డి(12),కూతురు శ్రీఖ రెడ్డి(10)లు ఉన్నట్లు సంపత్ రెడ్డి తెలిపారు.గ్రామంలో ఎలాంటి కార్యక్రమం ఉన్న సామాజిక సేవకుడిగా ముందుండి అందరిని ప్రోత్సహించేవాడని,యువతను ప్రోత్సహించడంలో శ్రీపతి రెడ్డి ముందుండేవాడని గ్రామ యువకుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.గ్రామ యువకులను, విద్యార్థులను ప్రోత్సహించేవాడని శ్రీపతి రెడ్డి మృతి బాధాకరమని బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు.



# సిద్దిపేట జిల్లా కమిటీ అసోసియేషన్ పనితీరు బాగుంది

## సిద్దిపేట జిల్లాలో త్వరలో కబడ్డీ ఇండోర్ స్టేడియం:ఎన్సీ సంతోష్



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 30, (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్రంలోనే సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ పనితీరు బాగుందని తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేష్ అన్నారు.

శనివారం సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్సీ సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా గౌరారంలో నిర్వహించిన జిల్లా సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాసాని వీరేష్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా నుండి అతి చిన్న వయసులోనే జిల్లా నుండీ తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నికైన శివకుమార్ ను రాష్ట్ర అధ్యక్షులు కాసాని వీరేష్ అభినందించారు. సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్సీ సంతోష్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల నిర్వహణ అద్భుతమని ఎన్సి సంతోష్ ను అభినందించారు. సిద్దిపేట జిల్లా హైదరాబాద్ తర్వాత ఏ కార్యక్రమమైనా విజయవంతం చేయడానికి అనుకూలమైన ప్రాంతమని అన్నారు. రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా క్రీడాకారులకు శాశ్వతంగా కబడ్డీ క్రీడా మైదానంతో పాటు ఇండోర్ స్టేడియం కూడా నిర్మిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ గౌరవ సలహాదారులు చిన్ని కృష్ణ, కోశాధికారి సత్యం, ఉపాధ్యక్షులు, ప్రేమ్ నారాయణ, జాయింట్ సెక్రటరీ మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఐవీ పట్ల అందరికీ అవగాహన కల్పించాలి

## కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. సునీత రాణి

కోరుట్ల, నవంబర్ 30(తెలంగాణ పత్రిక ): హెచ్ఐవి,ఎయిడ్స్ పై అప్రమత్తంగా ఉండాలని, హెచ్ఐవీ పట్ల ప్రజలందరికీ అవగాహన కల్పించాలని కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీత రాణి వైద్య సిబ్బందికి సూచించారు. డిసెంబర్ 01 ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం ను పురస్కరించుకొని గోడపత్రికలు, బ్యానర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సునీత మాట్లాడుతూ ప్రజలు హెచ్ఐవీ, ఎయిడ్స్ పై అప్రమత్తంగా ఉండాలన్నారు. హెచ్ఐవి అనేది హ్యూమన్ ఇమ్యూనో డెఫిషీయన్సీ వైరస్ (మానవుని శరీరం రోగనిరోధక శక్తిని క్షీణింప చేయునది) ద్వారా వస్తుందని,వాడిని సిరంజీలు తిరిగి వాడినా, హెచ్ఐవీ పాజిటివ్ ఉన్న వారి బ్లడ్ ఇతరులకు ఎక్కించినప్పుడు, పాజిటివ్ ఉన్న తల్లి నుంచి బిడ్డకు ఇది సంక్రమిస్తుందన్నారు.ఇందుకు నివారణ ఒక్కటే మార్గంఅని,అలాగే హెచ్ఐవీ వ్యాధిగ్రస్తులతో తిరిగినా, కలిసి భోజనం చేసినా కరచాలనం చేసినా,వారి వాడిని వస్తువులు మనం తాకీనా హెచ్ఐవీ రాదని, హెచ్ఐవీ పాజిటివ్ ఉన్న వ్యక్తులు ఏఆర్ టి సెంటర్ ద్వారా ఉచిత ముందులతో ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటూ జీవితాంతం జీవించే వచ్చని తెలిపారు.2030 నాటికి హెచ్ఐవీ లేని




సమాజం స్థానే మన అందరి లక్ష్యమని విధంగా ప్రజలందరికీ అవగాహన కల్పించిసమాజం ఆరోగ్యానికి తోడ్పడాలని తెలిపారు. హెచ్ఐవీ బాధితుల ను అందరితో సమానంగా చూడాలని సూచించారు. ఈ నెల 30వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో హెచ్ఐవీ, ఎయిడ్స్ నివారణ పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు,ఐసిటిసి సిబ్బంది, ఎస్ ఎస్ కె సిబ్బంది, వైద్య సిబ్బంది, ల్యాబ్ టెక్నీషియన్లు, ట్రేని ల్యాబ్ టెక్నీషియన్స్ తదితరులు పాల్గొన్నారు.

# నియంత్రణ కోతకుట్టులేని (ఎన్ ఎస్ వి)ఆపరేషన్ శిబిరం

## వేములవాడ గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్

వేములవాడ తెలంగాణ పత్రిక నవంబర్ 30 :రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ కార్యక్రమం పురుషులకు ఉచితంగా కుటుంబ నియంత్రణ కోత కుట్టు లేని (ఎన్ ఎస్ వి) ఆపరేషన్ శిబిరంను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వసంతరావు రాజన్న సిరిసిల్ల డాక్టర్ పెంచలయ్య డి సిహెచ్ వేములవాడ ఆధ్వర్యంలో వేములవాడ గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ లో రెండో రోజు లో భాగంగా శనివారం (30.1124) శిబిరంలో డాక్టర్ పెంచలయ్య, డాక్టర్ వసంతరావు, డాక్టర్ రవీందర్, డాక్టర్ రమేష్ (ఎన్ ఎస్ వి)సర్జన్ లతో24 మందికి శస్త్ర చికిత్స పురుషులకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయడం జరిగింది . ఈ కార్యక్రమం లో డాక్టర్ దివ్యశ్రీ, డాక్టర్ రేఖ, డాక్టర్ అనిత, డాక్టర్ రేణు ప్రియ,



డాక్టర్ లక్ష్మణ్ ప్రసన్న సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వ్యక్తిని హత్య



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 30: కామారెడ్డి పట్టణంలో ఉన్న గాంధీ గంజి లోని కొత్తగా నిర్మితమవుతున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కాంప్లెక్స్ లో ఒక గుర్తు తెలియని వ్యక్తిని, ఏదో ఒక బలమైన ఆయుధంతో, తలపై, ఇతర శరీర భాగాలపై కొట్టి, చంపినారు అనే సమాచారం రావడంతో అక్కడికి వెళ్లి పరిశీలించినట్లు పట్టణ సిఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మార్కెట్ కాంప్లెక్స్ లోకి వెళ్లి పరిశీలించడం జరిగిందని, మార్కెట్ కమిటీ కార్యదర్శి నర్సింలు పోలీస్ స్టేషన్కు సమాచారం ఇచ్చి, అతని పేరు వివరాలు తెలుసుకోగా, సాయి ( యేసు,) వయసు సుమారు 30-40 సంవత్సరాలు ఉంటుందని, నిన్న రాత్రి రోజులాగే అక్కడ పడుకునే ప్రాంతంలో పక్కన ఉన్న వేరొక రాష్ట్రానికి చెందిన భార్యాభర్తలతో గొడవ జరగగా, వారు ఇతనిని ఏదో ఒక ఆయుధంతో కొట్టి చంపి ఉండవచ్చని దరఖాస్తు ఇచ్చినాడు. ఇట్టి విషయం నందు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని, ఈ చనిపోయిన వ్యక్తి కుడిచేతిపై “శ్రావణ్య”అని ఇంగ్లీషులో పచ్చబొట్టు ఉంది అని, ఎడమ చేతిపై త్రిశూలం, దమరుకం, ఓం పచ్చబొట్టు కలదు అన్నారు. అంతేగాక అతనిని కొట్టి చంపిన వారిని పట్టుకోవడం కోసము ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి, చనిపోయిన వ్యక్తి ఆచూకీ తెలుసుకోవడం కోసం మరొక టీంను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ఫోటోలలో ఉన్న ఆనవాళ్లను చూసి గుర్తుపట్టిన వారు ఎవరైనా కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ నందు తెలియపరచగలరని ఆయన తెలిపారు. లేదా సిఐ కామారెడ్డి టౌన్ 8712686145 ఈ నెంబర్కు ఫోన్ చేయాలన్నారు.

# రైతు పండుగ, రైతు మహాసభకు తరలిన గజ్వేల్ రైతులు






గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 30, (తెలంగాణ పత్రిక):మహబూబ్ నగర్ జిల్లా ఆమిస్తాపూర్ లో శనివారం జరిగే రైతు పండుగ – రైతు సదస్సు, కార్యక్రమానికి గజ్వేల్ మండలం లోని వివిధ గ్రామాల నుండి యాభై మంది రైతులు ఉదయం 9 గంటలకు గజ్వేల్ ఐఓసి కార్యాలయం నుండి వారికి కేటాయించిన ఆర్టీసి బస్సులో బయలు దేరివెళ్లారు. ఇందులో భాగంగా ముఖ్య మంత్రి, రేవంత్ రెడ్డి సన్నవడ్ల కు, రూ. 500 బోనస్ గురించి, రైతురుణ మాఫీ, ఇతర రైతు సంక్షేమ పథకాలపై రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ఇట్టి ప్రత్యక్ష ప్రసారం గజ్వేల్ రైతువేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వార సాయంత్రం 4గంటలకు వీక్షించడానికి అన్ని ఏర్పాట్లు చేశారు.

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, రాధిక, గజ్వేల్ రైతు వేదిక నుండి హాజరైనారు మండల రైతులు గజ్వేల్ రైతువేదికలో హాజరై ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో,ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, డైరెక్టర్లు నర్సింహరెడ్డి, కరుణాకర్ రెడ్డి, యాదయ్య, గజ్వేల్ ఎడిఎ బాబు నాయక్, ఎడిఎ దుబ్బాక మల్లయ్య, ఎఓ నాగరాజు, ఎఈఓలు, రైతులు హాజరయ్యారు.

# క్షయ నిర్మూలనకు అవగాహన సదస్సులు నిర్వహించాలి

## జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్

కోరుట్ల నవంబర్ 30(తెలంగాణ పత్రిక ).క్షయ నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ అన్నారు. కోరుట్ల మండలం ఏరియా ఆసుపత్రి లో క్షయ విజేతలకు టీబి అలర్ట్ ఇండియా, ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.. ఈ సందర్భంగా క్షయ వ్యాధి లక్షణాలు, నివారణ, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలపై వివరించారు.. గతంలో క్షయ వ్యాధికి గురై సంపూర్ణంగా చికిత్స వాడి కోలుకున్న టీబీ ఛాంపియన్స్(క్షయ విజేత)లు గ్రామాల్లో అవగాహన కల్పించాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో డిపి పిఎం కట్ట హరీష్, ,టీబీ సూపర్వైజర్ ఇమ్రాన్, ఆంజనేయులు,మల్లికార్జున్ టీబీ అలర్ట్ ఇండియా జిల్లా బాధ్యులు దాసరి అనిల్ ,శ్రీనివాస్ తదితరులున్నారు..

# తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ సహాయ కార్యదర్శి గా వేముల శ్రీనివాస్.



కోరుట్ల (తెలంగాణ పత్రిక )నవంబర్ 30.తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర నూతన కార్యవర్గం లోకి జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ పద్మశాలి నేత వేముల శ్రీనివాస్ ను తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ సహాయ కార్యదర్శి గా నియమిస్తూ తెలంగాణ చేనేత ఐక్య వేదిక అధ్యక్షులు రాపోలు వీర మోహన్ గురు వారం ఉత్తర్వులు జారీచేశారు.ఇట్టి నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని వీర మోహన్ పేర్కొన్నారు.వేముల శ్రీనివాస్ మాట్లాడుతూ పద్మశాలి జాతి చైతన్యం కోసం చేనేత పరిశ్రమ పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు.అతని నియామకానికి కృషి చేసిన తెలంగాణ చేనేత ఐక్య వేదిక అధ్యక్షులు రాపోలు వీర మోహన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు.

# చికిత్స పొందుతూ రాజు కన్నుమూత..



( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు నవంబర్ 30:మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ యువకుడు కన్నుమూసిన ఘటన మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం లో చోటుచేసుకుంది.ఎస్సై చిర్ర రమేష్ బాబు తెలిపిన వివరాలకు ప్రకారం.. మండలంలోని ఎర్రబెల్లి గూడెం గ్రామానికి చెందిన గడ్డం రాజు(24) తాగుడుకు బానిసై ఖాళీగా తిరుగుతుంటాడు. పొలం పనులు చేయడానికి రమ్మని తల్లిదండ్రులు రాజును మందలించడంతో మనస్థాపానికి గురై నవంబర్ 29న పురుగుల మందు తాగాడు. చికిత్స కోసం వరంగల్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతూ శనివారం కన్నుమూశాడు.ఈ మేరకు రాజు తండ్రి వెంకన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఎలిగేడు లో ఘనంగా వివేక్ జన్మదిన వేడుకలు



ఎలిగేడు, నవంబర్-30 (తెలంగాణ పత్రిక): ఎలిగేడు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి పుట్టిన రోజు వేడుకలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పి వైస్ చైర్మన్ మండిగా రేణుక రాజనరసయ్య,శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూ, తండ్రి ఆశయాలను కొనసాగిస్తూ తనకంటూ గుర్తింపు పొందిన గొప్ప వ్యక్తి అని, మంత్రివర్గంలో భాగస్వామిగా ప్రజల కోసం మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక జన్మదిన వేడుకలు నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సామరాజేశ్వర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ నరహరి సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ భూమేష్, అడ్డగుంట శ్రీనివాస్ గౌడ్, మండిగ రేణుక రాజనరసయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మీ-షాదీ ముభారక్ చెక్'లను అందజేసిన ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు

(తెలంగాణ పత్రిక ) వెంకటాపురం నవంబర్ 30 ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని ఆర్ గెస్ట్ హౌస్ సమీపంలోనితెలంగాణ ప్రజాప్రభుత్వం నిరుపేదలైన ఆడబిడ్డల కళ్యాణ సహాయర్ధంగా అందజేస్తున్న కళ్యాణలక్ష్మీ-షాదీ ముభారక్”లి పథకాలకు సంబంధించి అర్హులైన సుమారు 61 మంది ఆడబిడ్డలకు ములుగు జిల్లా కలెక్టర్,అధికారులు మరియు స్థానిక నాయకుల సమన్వయంతో సంబధిత లబ్ధిదారులకు సహాయక చెక్కులను అందజేసిన భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు ఈ కార్యక్రమంలో...!జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ వెంకటాపురం మండల అధికారులు పోలీసు అధికారులు, సిబ్బంది మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,అభిమానులు స్థానిక లబ్ధిదారులు, సోషల్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరసన దీక్ష



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 30: రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల ఎంఆర్సి కేంద్రాల ముందు సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం వారి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా కామారెడ్డి మండలంలోని ఎమ్మార్సీ కార్యాలయం ముందు మండల సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరసన కార్యక్రమం తెలియజేసి వారి డిమాండ్లను డిసెంబర్ 3 లోపు నెరవేర్చకుంటే తర్వాత సమ్మెకు వెళ్తామన్నట్లు ప్రకటించరు. ఈ కార్యక్రమంలో శైలజ, మాధవి, కాళిదాస్ , సారిక, భక్తమల,మానస, కృష్ణంరాజు, గోపాల్ ,శంకర్,గణేష్,చిరంజీవి, రాములు,కవిత, సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ఉపాధ్యక్షులుగా నారాయణదాసు వెంకన్న



తుంగతుర్తి : నవం బర్ 30. తెలం గాణ పత్రిక ప్రతినిధి: తుంగతుర్తి మం డల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నా యకులు నారాయణ దాసు వెంకన్నను నూతన కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ తుంగ తుర్తి మండల అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకన్న మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర పీసీసీ ఉపాధ్యక్షులు మాజీ మంత్రి సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, దామోదర్ రెడ్డి సర్వోత్తమ రెడ్డి, మరియు తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామిల్,సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ గార్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నజీర్ బాబా ఉర్సు ఉత్స వాలలో పాల్గొన్న డీఎస్పీ



తుంగతుర్తి : నవంబర్ 30.( తెలంగాణ పత్రిక ) ప్రతినిధి : జాజిరెడ్డిగూడెం మండల శివారులోని హజ్రత్ సయ్యద్ ఖాజా నసీరుద్దీన్ బాబా సందల్ ఉత్సవాలు శుక్రవారం గాయత్రి రాత్రి అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి జరిగింది.పోలీస్ స్టేషన్లో గంధానికి ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు.పోలీస్ స్టేషన్లో జెండాను గద్దెపై ప్రతిష్టించారు. అర్వపల్లి స్టేషన్ నుండి దర్గా వరకు సుమారు మూడు కిలోమీటర్ల దూరం వరకు ఊరేగింపుగా మోసుకొచ్చి బాబాకు సమర్పించడంతో ఊరు ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి భక్తులకు ఔసౌకర్యం కలగకుండా డి.ఎస్పీ రవి. ముగ్గురు సీఐలు 12 మంది ఎస్సైలు 60 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## మున్సిపాలిటీ చైర్మన్ అధ్యక్షతన అత్యవసర సమావేశం



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 30, (తెలంగాణ పత్రిక):గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ ఎన్సీ రాజమౌళి అధ్యక్షతన, కమీషనర్ గోల్కొండ నర్సయ్య ఆధ్వర్యంలో శనివారం అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాలలో తేదీ: 01-12-2024 నుండి 09-12-2024 వరకు జరిగే వివిధ అంశాలపై పాలకవర్గ సభ్యులతో చర్చించి ఆమోదం పొందడం జరిగింది. ఈ సమావేశంలో వైస్-చైర్మన్ జకీయోద్దీన్, కౌన్సిల్ సభ్యులు, కో-అప్షన్ సభ్యులు సెక్షన్ హెడ్స్ పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణోత్సవ అభినందన సభ

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ ఆర్టీసీ డిపోలో పదవి విరమణ పొందిన ఏడీసీ శంకర్ డ్రైవర్లు రామయ్య, ప్రవీణ్ కుమార్ శనివారం పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా డ్రైవర్ ఉద్యోగం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఏ ఉద్యోగికీ అయిన పదవి విరమణ పొందడం మామూలే అన్నారు. ఇన్ని సంవత్సరాలుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. డిఎం పావన్ మాట్లాడుతూ డ్రైవర్ ఉద్యోగానికి వానాకాలం ఎండాకాలం చలికాలం అనేది ఉండదని, ఏ సమయంలో అయినా డ్యూటీ చేయాల్సిందే అని అన్నారు. డ్రైవర్ ఉద్యోగంలో ఎంతో బాధ్యతగా ఉండాలని అన్నారు. డ్రైవర్ వారి కుటుంబాలు ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ బాబు నాయక్, సూపర్ ఇండెంట్ పాల్, ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## విద్యార్థి శ్రవ్య మృతి పై సమగ్ర దర్యాప్తు చేయండి

### - డిసిపి,ఎసిపి లకు రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ ఆదేశం

దుబ్బాక ప్రతినిధి,నవంబర్30(తెలంగాణ పత్రిక):అనుమాన స్పదంగా మరణించిన గిరిజన న్యాయ విద్యార్థి శ్రావ్య మృతి పై సమగ్ర దర్యాప్తు చేసి నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకొవాలని డిసిపి,మలక్ పేట ఎసిపి లను రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు.దళిత బహుజన ఫ్రంట్ అధ్వర్యంలో శ్రవ్య తల్లిదండ్రులు శనివారం రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.విషయంపై స్పందించిన రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ డిసిపి, ఎసిపి లతో ఫోన్ లో మాట్లాడి శ్రవ్య మృతి పై తల్లి దండ్రులు, దళిత,గిరిజన సంఘాలు అనుమానాలు వ్యక్తం చెస్తున్నందున సమగ్రంగా కేసును దర్యాప్తు చేసి శ్రవ్య మృతికి కారణాలను గుర్తించాలన్నారు.కేసును రాజి చేసుకొవాలని బాధితులపై ఒత్తిడి చేస్తూ కేసును నీరు గార్చెందుకు ప్రయత్నిస్తున్న ఎస్.ఐ సురేష్ పై చర్యలు తీసుకొవాలన్నారు.ఈ సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి,హైద్రాబాదు జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి సభ్యురాలు పులి కల్పన,బాధితురాలు తల్లిదండ్రులు కంసి,ఇస్లావత్ రమేష్ లు మాట్లాడుతూ శ్రవ్య కేసును హత్య, అత్యాచారం,



ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసుగా మార్చి నిందితుడైన న్యాయవాది రవిందర్ ,నవిన్ రెడ్డిలపై అత్యాచారం, హత్య,ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చెసి కఠినంగా శిక్షించాలని డిమాండ్.కేసును తప్పు దోవ పట్టిస్తున్న మలక్ పేట ఎస్ఐ సురేష్ ను సస్పెండ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ నాయకులు శంకర్,మృతురాలు సొదరుడు సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఫూడ్ పాయిజన్ ఘటనల పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం తగదు

### - కామారెడ్డి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం- ఎస్ ఎఫ్ ఐ, పి డి ఎస్ యు, ఏఐఎస్ఎఫ్




తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 30: వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాపితంగా ఫుడ్ పాయిజన్ ఘటనలపై ప్రభుత్వ పాఠశాలనూ శనివారం బంద్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బుధవారం కుమార్,పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు జి సురేష్,ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు శివ, బీవీఎం రాష్ట్ర కార్యదర్శి విఠల్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11నెలలో కల్తీ ఆహారంతో, ఫుడ్ పాయిజన్ల సంఘటనలు, పాము కాటుతో, విద్యార్థుల మరణం, మధ్యాహ్న భోజనం పథకంలో కారం మెతుకులతో, చాలీచాలని భోజనాలతో ప్రభుత్వం విద్యా రంగన్ని నిర్లక్ష్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. తూతూ మంత్రంగా పర్యవేక్షణలు చేయడం,విద్య శాఖకు మంత్రి లేకపోవడం సిగ్గుచేటన్నారు. వెంటనే విద్యాశాఖ మం త్రిని నియమించి ఫుడ్ పాయిజన్ల ఘటనపైన సమీక్ష నిర్వహించి దీర్ఘకాలిక కమిటీ వేయాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద, మధ్యతరగతి విద్యార్థుల మీద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడలన్నారు. మధ్యాహ్న భోజనం సంబంధించిన నిధులను పెంచి, నాణ్యత కలిగిన భోజనాలను అన్ని ప్రభుత్వ పాఠశాలలో,గురుకుల కేజీబీవీలలో,సంక్షేమ హాస్టల్స్‌లలో అనేక ఘటనలు జరుగుతున్న ప్రభుత్వం చోద్యంచూస్తుందన్నారు. వెంటనే విద్యరంగ సమస్యలు పట్టించుకోకపోతే ప్రభుత్వానికి తగిన గుణపాఠం జరుగుతుందని హెచ్చరించారు.కామారెడ్డి జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు బందు విజయవంతంఅయిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఎఫ్ ఐజిల్లా నాయకులు మణికంఠ, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సంపత్,పిడిఎస్ యు జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణ, జిల్లా నాయకులు సతీష్,శ్రీరామ్, శ్రీకాంత్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## తొగుట సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఏర్పాటు

తొగుట, నవంబర్ 30, (తెలంగాణ పత్రిక): తొగుట మండల వనరుల కేంద్రంలో తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఏర్పాటు చేసినటువంటి మండల స్థాయి నిరసన దీక్షలో భాగంగా శనివారం ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ అమలు కోసం పాఠశాల విద్యాశాఖలోని సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యా శాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని, తక్షణమే పేస్కేల్ అమలు సాధనకై మండల స్థాయిలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారి యొక్క ముఖ్యమైన డిమాండ్స్ ను వెల్లడించారు. రెగ్యులర్ చేసేంతవరకు తక్షణమే సమగ్ర శిక్ష ఉద్యోగుల అందరికీ పేస్కేల్ అమలు చేయాలని, రీఎంగేజ్ విధానాన్ని తొలగించాలని, అన్ని ప్రభుత్వ నియామకాలలో వెయిటేజ్ ను కల్పించాలని, పిటిఐలకు మిగతా సమగ్ర శిక్ష ఉద్యోగుల వలె 12 నెలల వేతనం చెల్లించాలని, జీవిత బీమా,ఆరోగ్య బీమా పది లక్షలు, పదవి విరమణ బెనిఫిట్స్ కింద పదిలక్షలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలస్థాయిలో ఎంఐఎస్ రాజు, కేజీవీబిలోనిస్పెషల్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి,సిఆర్పీలు, స్వర్ణలత,అనురాధ,ప్రియాంక మేడమ్‌లు,క్లస్టర్ స్థాయిలో సిఆర్పీలు వెంకట స్వామి,స్వర్ణలత,శ్రీనివాస్,బాలకృష్ణ,పాఠశాల స్థాయిలో పిటిఐలు ఆంజ నేయులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.



## నాణ్యత విషయంలో రాజీ పడొద్దు

### విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి - గురుకుల హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



కొండపాక, నవంబరు 30, (తెలంగాణ పత్రిక): విద్యార్థులకు అందించే భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి మధ్యాహ్న భోజననిర్వాహకులకు తెలిపారు. సరుకుల కొనుగోలులో ప్రభుత్వ నియమాలు అనుసరించాలని అన్నారు. శనివారం సాయంత్రం కొండపాక మండల పరిధిలోని రాజీవ్ రహదారి ప్రక్కన మెదక్ ఇంజనీరింగ్ కళాశాల భవన సముదాయంలో నిర్వహిస్తున్న మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ వెనకబడిన తరగతులు అభివృద్ధి శాఖ బాలుర గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల(గొల్లపల్లి)ను జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆకస్మికంగా సందర్శించారు. ఈ గురుకులం భవనం అద్దె భవనంలో నిర్వహిస్తున్నట్లు ఇందులో 500 మంది విద్యార్థులు చదువుతున్నట్లు ప్రిన్సిపల్ కలెక్టర్‌కు తెలిపారు.

కిచెన్‌షెడ్‌ను పరిశీలించారు. కిచెన్ లో కూరగాయలను, స్టోర్ గదిలో బియ్యం,పప్పులు ఇతర వంట సామాగ్రి పాడవకుండా సేఫ్టి మెథడ్స్ పాటించాలని సూచించారు. కాలం చెల్లిన సరుకులు, బియ్యం నాణ్యతలో ఎలాంటి రాజి పడవద్దని తెలిపారు. ఎట్టి పరిస్థితిలో మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని ఆదేశించారు. అలాగే విద్యార్థులకు రుచికరంగా వండాలని సిబ్బందికి తెలిపారు. సాయంత్రం స్నాక్స్ లో భాగంగాఅటుకులను రూచి చూశారు. అన్నం కూరగాయలు మెను ప్రకారం మంసాహరంకూడా అందించాలనితెలిపారు. వంటలో ఎలాంటి పొరపాట్లు రాకుండా వంట సిబ్బందికి, విద్యార్థులకు భోజనం అందించాలన్నారు. చదువు విషయంలో ఎలాంటి చిన్న సమస్య ఎదురైన వెంటనే పరిష్కారించాలని ప్రిన్సిపాల్ ఇతర అధికారులను ఆదేశించారు.

## రైతుల ధాన్యం సేకరణలో తూకంలో మోసం: సీపీఎం

పాలకుర్తి నవంబర్ 30(తెలంగాణ పత్రిక): జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని ఈరవెన్ను గ్రామంలో ఏల్లరాయిని తొర్రూర్ సొసైటీ ఈరవెన్ను సెంటర్ ను సిపిఎం పార్టీ పరిశీలించగా రైతులను మోసం చేస్తూ ఒక కిలో ఒక బస్తాకు ఎక్కువ జోకడం జరిగింది వెంటనే అధికారుల దృష్టికి తీసుకుపోగా స్థానిక పాలకుర్తి ఎమ్మార్వో వచ్చి పరిశీలించడం జరిగింది సెంటర్లో రెండు కాంటాలు ఉండగా ఒక కాంటాలో ఒక కిల తేడా రావడం జరిగింది రైతులు కూడా హాజరు కావడం జరిగింది ఎమ్మార్వో మాట్లాడుతూ నష్టం జరిగిన రైతులకు తక్షణమే న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు ఉన్నత అధికారుల దృష్టికి కూడా తీసుకపోతామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం కార్యదర్శి మాచర్ల సారయ్య మండల కమిటీ సభ్యులు ఏదునూరి మదార్ సిపిఎం గ్రామ నాయకులు కొనకటి బుచ్చయ్య. కొంతం నాగరాజు .జక్కుల రాజు జక్కుల. సోమన్న పెద్ద ఎత్తున రైతులు పాల్గొనడం జరిగింది



## వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థి



కొండపాక, నవంబర్ 30,(తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా స్థాయి ఇన్స్పైర్, వైజ్ఞానిక ప్రదర్శనలో సిరిసినగండ్ల జిల్లా ప్రస్తుత ఉన్నత పాఠశాల విద్యార్థి బంజేరు వినయ్ ప్రదర్శించిన నమూనా భయం బహుమతి కైవసం చేసుకుంది. గణిత శాస్త్ర సీనియర్ విభాగంలో ప్రథమ బహుమతి పొంది రాష్ట్రస్థాయి బాలల వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైంది. శనివారం విద్యార్థి వినయ్ ను ప్రధానోపాధ్యాయులు పెద్ది విట్టల్, గైడ్ టీచర్ రూపరాణి, ఉపాధ్యాయులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆశలకు పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలి

**-జాబ్ చార్ట్ ప్రకారమే పనులు చేయించాలి**

**- బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు**



నర్సంపేట నవంబర్ 30( తెలంగాణ పత్రిక ప్రతినిధి) ఆశ వర్కర్లకి గత సంవత్సరం నుండి పెండింగ్ లో ఉన్న లెప్రసి సర్వే,పల్స్ పోలియో టిబి సర్వే డబ్బులు వెంటనే చెల్లించాలని తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (బిఆర్టియు అనుబంధ) సంఘం ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా డిఎంహెచ్ ఓ సాంబశివరావు కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు ఆశా వర్కర్ల అధ్యక్షురాలు కలువాల లలిత మాట్లాడుతూ... పెండింగ్ బిల్లులు ఇవ్వకుండానే మళ్లీ సర్వే చేయాలని చెప్పడం సరికాదని సర్వే కు ఉపయోగించే రిజిస్టర్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. జాబ్ చార్ట్ లో లేని పనులను ఆశ వర్కర్లచే వైద్యాధికారులు చేపిస్తున్నారని తక్షణమే వాటిని నిలిపివేయాలని సబ్ సెంటర్ డ్యూటీలు ఆశాల పరిధిలో లేకపోయినా ఒకవైపు డ్యూటీలు వేసి మరోవైపు సర్వేలు చేయాలని ఫీల్డ్ లో ఉండాలని చెప్పటం వల్ల మానసిక పని ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు. సబ్ సెంటర్ డ్యూటీ లు తమ పరిధిలోకి రాదని తేల్చి చెప్పిన ఆశావర్కర్లకు జీతాలు చేయడం లేదని ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. ఇది ఇలానే మళ్లీ పునరావతమైతే డి ఎంహెచ్ ఓ ఆఫీసు ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో అనిత, సంధ్య,మల్లీశ్వరి, శమ, సాలమ్మ, సునీత, మంజుల, రేఖా తదితరులు పాల్గొన్నారు.

## గతుకులమయంగా గ్రామీణ రహదారులు



మల్లాపూర్:కంకర తేలిఅధ్వానంగా రేగుంట-వెంపల్లి పంచాయతీ రహదారి మల్లాపూర్ మండలంలోని పంచాయతీ రహదారులు అధ్వానంగా మారడంతో ప్రయాణానికి ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారు. మండలంలోని రేగుంట-వెంపల్లి రహదారికి ఏడాది కిందట రూ.55 లక్షలు మంజూరైనప్పటికీ పనులు ప్రారంభం కాకపోవడంతో రాయికల్‌కు చేరుకోవడానికి వెంపల్లి, వెంకట్రావుపేట, జగన్నాథ పూర్‌లకు చెందిన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మల్లాపూర్ మండల కేంద్రం నుంచి మొగిలిపేట,రత్నాపూర్, గుం డంపల్లి వెళ్లేందుకు గతంలో నిర్మించిన రహదారులకు కనీస మరమ్మతు చేపట్టాలని పలుమార్లు ప్రజాప్రతినిధులను కోరుతున్నా పట్టించు కోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. మల్లాపూర్ మండల కేంద్రం నుంచి గుండంపల్లి వెళ్లే రహదారికి నిధులు మంజూరు కాగా పనులు చేపట్టిన గుత్తేదారు కంకర వేసి వదిలేయడంతో రహదారిపై ప్రయాణ మంటేనే ప్రజలు జంకుతున్నారు.

## మద్యం తాగి రోడ్డెక్కితే కటకటాలే!



కరీంనగర్ :కొందరు మారడంలేదు. ఈ నిర్లక్ష్యంతో ఈ ఏడాది జనవరి నుంచి గత నెల 30 వరకు కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 2321 మద్యం తాగి వాహనం నడిపిన (డ్రంకెన్ డ్రైవ్) కేసులు నమోదయ్యాయి. అందులో 226 మంది వాహనదారులకు శిక్ష పడింది. ఎక్కువ శాతం రెండోసారి పట్టుబడిన వారే కావడం గమనార్హం. తాగి వాహనం నడపడం ప్రమాదమని పోలీసులు అవగాహన కల్పి స్తూ.. కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు.

అయి నా కొందరు మారడం లేదు. మద్యం మత్తులో రోడ్డు ప్రమాదాలతో అనేకమంది తీవ్రంగా గాయపడగా.. మరికొందరు వారి కుటుంబాలను ఆర్థికంగా గుల్ల చేసుకుంటున్నారు. ఈ ఏడాది 476 రోడ్డు ప్రమాదాలు జరగగా.. 111 మంది మృతి చెందారు. అందులో 40 ఏళ్లలోపు వారు 63 మంది ఉన్నారు. వీటిని నివారించేందుకు కమిషనరేట్ పోలీసులు ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. కమిషనరేట్ పరిధిలోని పోలీసు ఠాణా పరిధిలో మద్యం మత్తులో వాహనం నడుపుతున్న వారిని బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షిస్తున్నారు.

## పదవి విరమణ పొందుతున్న ఏఎస్ఐ బీచుపల్లికి ఘన సన్మానం





**-పదవీ విరమణ పొందిన పోలీసు అధికారి సేవలకు అభినందన**
**- న్యాయం కోసం ఎదురు చూసే బాధితులకు అండగా నిలిచేదే పోలీసు ఉద్యోగం**
**- పోలీసు అధికారులు విరమణ తర్వాత మరింత చురుకుగా జీవన విధానాన్ని మలచుకోవాలి**
**- ఉద్యోగ విరమణ తర్వాత కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్ష**
**- జిల్లా సాయుధ దళాల అదనపు ఎస్పీ వీరారెడ్డి**

వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 30 తెలంగాణ పత్రిక పోలీస్ శాఖలోఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా,వనపర్తి వివిధ పోలీస్టేషన్లలో కానిస్టేబుల్,హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ గా 36 సంవత్సరాల పాటు విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందుతున్న వనపర్తి జిల్లా ఆత్మకూరు ఏఎస్ఐ బీచుపల్లి ని శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాసాయుధ దళాల అదనపు ఎస్పీ వీరారెడ్డి శాలువ,పూలమాలలతో ఘనంగా సత్కరించి వారి సేవలను అభినందించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ పదవీ విరమణ సమయంలో ప్రతి ఉద్యోగికి సంతోషం,బాధ రెండూ ఉంటాయన్నారు. పదవీ విరమణ తర్వాత ఒక కొత్త జీవితం మొదలవుతుందని,ప్రతి ఒక్కరూ ఎదో ఒక వ్యాపారం పెట్టుకోవడం ద్వారా నచ్చిన రంగంలో ముందుకు సాగాలని సూచించారు. పదవీ విరమణ తర్వాత ఖాళీగా ఉంటే నిరుత్సాహం ఏర్పడుతుందని అలా కాకుండా సంతోషంగా కుటుంబంతో గడపాలని చెప్పారు. పదవీ విరమణ తర్వాత వచ్చే మొత్తాలను ప్రయోగాలు చేయకుండా ప్రణాళికాయుతంగా వినియోగించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికీ ఉద్యోగ విరమణ తప్పదని అయితే అదే సమయంలో ఉద్యోగం చేస్తూనే తమ కుటుంబాలను సంతోషంగా ఉండేలా చేసుకున్న పోలీసు అధికారులు ఉద్యోగ విరమణ తర్వాత మరింత చురుకుగా జీవన విధానాన్ని మలచుకోవాలన్నారు. ఏ రంగంలోనైనా కష్టపడి పని చేసినప్పుడే అందుకు తగిన గుర్తింపుతో పాటు ఉన్నత స్థానాలకు చేరుకోగలమన్నారు. పోలీస్ ఉద్యోగం ద్వారా ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం గర్వకారణమన్నారు. న్యాయం కోసం ఎదురు చూసే బాధితులకు అండగా నిలిచే అవకాశం పోలీసు ఉద్యోగం ద్వారా లభిస్తుందని, పోలీస్ ఉద్యోగం ఎంతో ఉన్నతమైనదని చెప్పారు. పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన జీపీఫ్ , ఇన్స్యూరెన్స్, భద్రత సాంక్షన్ బిల్స్ అందజేశారు. రావాల్సిన బెనిఫిట్స్ ను త్వరగా అందేలా చూడాలని సెక్షన్ అధికారులను ఆదేశించారు. ఈ పదవీ విరమణ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు, ఆత్మకూరు ఎస్సై నరేందర్, సూపరింటెండెంట్లు, సయ్యద్ ఇంతియాజ్, రాజవర్ధన్, సినియర్ అసిస్టెంట్ వినోద్,ఎస్పీ సీసీ మధు, పదవి విరమణ పొందుతున్న ఏ ఎస్సై బీచుపల్లి వారి కుటుంబ సభ్యులు, జిల్లా పోలీస్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాక్లూర్ మండలంలో నర్సింగ్ కళాశాలను సందర్శించిన: కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 30మాక్లూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం సందర్శించి సదుపాయాలను పరిశీలించారు. కళాశాల ప్రిన్సిపాల్ ను, నర్సింగ్ విద్యార్థినులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అడ్మిషన్లు పూర్తయ్యాయా ? తరగతులు సక్రమంగా కొనసాగుతున్నాయా? అని ఆరా తీశారు. ప్రహరీ, రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలను పంపించాలని, అలాగే నిధులు మంజూరైన పనులను వెంటనే ప్రారంభించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఆర్డీవో రాజేంద్ర కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ శాంతి తదితరులున్నారు.



## నిజామాబాద్ జిల్లాకు విద్యాశాఖ ఆర్జేడీ

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 30విద్యాశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ సత్యనారాయణ శనివారం జిల్లాలో పర్యటించారు. ఆయనతోపాటు గతంలో జిల్లా విద్యాశాఖ అధికారిగా పనిచేసిన దుర్గాప్రసాద్ కూడా ఉన్నారు. డిచ్ పల్లి కేజీబీవీని సందర్శించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అలాగే జిల్లా కార్యాలయంలో సూపరింటెండెంట్ గా పనిచేసిన శంకర్ పదవీ విరమణ చేయడంతో ఆయనను సన్మానించారు. అయితే పాత డీఈవో దుర్గాప్రసాద్ పై విచారణ నిమిత్తం జిల్లాకు వచ్చినట్లు పలువురు ఉపాధ్యాయులు, కార్యాలయ సిబ్బంది గుసగుసలాడుతున్నారు. గతంలో జిల్లా డీఈవోగా దుర్గా ప్రసాద్ ఉన్న సమయంలో పలు అక్రమాలకు పాల్పడ్డారని, దీంతో విచారణ చేపడుతున్నట్లు సమాచారం. అయితే దీనిపై ఆర్జేడీని వివరణ కోరగా ఎటువంటి సమాచారం ఇవ్వలేదు. అలాగే జిల్లా కేంద్రంలోని



దారుగల్లి ప్రభుత్వ పాఠశాలలో విచారణ కూడా చేపట్టినట్లు తెలిసింది.

## జీవన్‌రెడ్డి నోరు అదుపులో పెట్టుకో..

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 30ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి వినయ్ రెడ్డి హెచ్చరించారు. ఆర్మూర్ సీ కన్వెన్షన్ హాల్లో శనివారం ఆయన మాట్లాడుతూ.. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిలపై జీవన్ రెడ్డి వ్యాఖ్యలను ఆయన ఖండించారు. కాంగ్రెస్ పార్టీ గురించి మరొక్క సారి మాట్లాడితే జీవన్ రెడ్డి చిట్టా బయటపెడతామన్నారు. సమావేశంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ షేక్ మున్ను, ఏఎంసీ ఛైర్మన్ సాయిబాబా గౌడ్, కౌన్సిలర్ ఆకుల రాము, నాయకులు పండిత్ పవన్, జిమ్మీ రవి, కొంత%శీ% మురళి, ఎస్



## కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ కుటుంబ సభ్యులను పరామర్శించినా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి జిల్లా శ్రీరంగపూర్ మండలం నవంబర (తెలంగాణ పత్రిక) సోమవారం రాత్రి సుమారు తొమ్మిది గంటలకు వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ సోదరుడు మురళి(42)గుండె పోటుతో మృతిచెందాడు. విషయం తెలుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శనివారం రోజున శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని రాజేంద్ర ప్రసాద్ యాదవ్ నివాసంలో మృతుడు మురళి చిత్ర పటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ సోదరుడు మురళి హఠాత్మరణం చెందడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం నింపారు, ఈ కార్యక్రమంలో



శ్రీరంగపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సింహగర్జనకు తరలిరావాలి

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 30హైదరాబాద్ లోఆదివారం నిర్వహించనున్న మాలల సింహగర్జనకు మాలలు, మాల ఉద్యోగులు స్వచ్ఛందంగా తరలిరావాలని మాల ఉద్యోగుల సంఘం నాయకుడు అలుక కిషన్ కోరారు. శనివారం సుభాష్ నగర్ లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మాదిగ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా నిర్వహించనున్న సింహ గర్జనకు అందరూ ఐక్యంగా తరలివచ్చి మాలల సత్తాను ప్రభుత్వాలకు చూపించాలన్నారు. కొంతమంది రాజకీయ నాయకులు స్వార్థ ప్రయోజనాల కోసం కుట్ర కు తెర లేపుతున్నారని ఆయన విమర్శించారు. మాల సామాజిక వర్గానికి చెందిన ప్రతి ఒక్క ఉద్యోగి సింహగర్జనకు తరలిరావాలని కోరారు.



## "లా" కాలేజ్ ప్రథమ వార్షికోత్సవం ప్రెషర్స్ డే కార్యక్రమం





**-న్యాయవ్యవస్థను కాపాడడంలో లాయర్ల పాత్ర కీలకం**
**-ఎలాంటి హెూదాలో ఉన్న వ్యక్తిని ప్రశ్నించే హక్కు కేవలం న్యాయవాదులకు మాత్రమే**
**-వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 30 తెలంగాణ పత్రిక న్యాయాన్ని న్యాయవ్యవస్థను కాపాడడంలో లాయర్ల పాత్ర కీలకంగా ఉంటుందని లాయర్లందరూ ప్రతినిత్యం న్యాయాన్ని కాపాడాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. వనపర్తి పట్టణంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్ లో శనివారం నిర్వహించిన ఎస్ డి ఎం లా కాలేజ్ ప్రథమ వార్షికోత్సవం,ప్రెషర్స్ డే కార్యక్రమానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరై మాట్లాడుతూ ఎలాంటి హెూదాలో ఉన్న వ్యక్తులను సైతం ప్రశ్నించే హక్కు కేవలం న్యాయవాదులకు మాత్రమే ఉంటుందని ఇలాంటి న్యాయవాద విద్యను అభ్యసించే ప్రతి ఒక్క విద్యార్థి న్యాయాన్ని కాపాడాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. న్యాయవ్యవస్థ చాలా పటిష్టమైనదని సందర్భాలు వేరైనా కాలాతీతమైన న్యాయమే గెలుస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పరీక్షలలో ఉత్తమ ప్రథమ కనిపించిన మొదటి సంవత్సరం విద్యార్థులకు ఆయన మెడళ్లను బహుకరించారు. అదేవిధంగా మొదటి సంవత్సరం విద్యాభ్యాసం కోసం కాలేజీలో చేరిన విద్యార్థులందరికీ గుర్తింపు కార్డులను ఎమ్మెల్యే అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ భాస్కర్,కళాశాల ఎగ్జిక్యూటివ్ నెంబర్ అనంతరాజు, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్,పట్టణ ప్రముఖ వైద్యుడు పగిడాల శ్రీనివాస్, పొల్కేపహాడ్ గ్రామ మాజీ సర్పంచ్ సత్యశీల రెడ్డి కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు కు తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు, రైతులు

వనపర్తి జిల్లా,చిన్నంబావి మండల ప్రతినిధి,(తెలంగాణ పత్రిక)30 మహబూబ్ నగర్ లో నిర్వహించే రైతు సదస్సుకు చిన్నంబావి మండలంలోని వివిధ గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,రైతులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ప్రజాపాలన విజయోత్సవ సభ లో భాగంగా చివరి రోజు తెలంగాణరాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి పాల్గొనడంతో కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. రైతుల పండుగ రైతుల గురించి పరిశోధనా స్టాళ్లు ఏర్పాటు చేశారని ప్రతి ఒక్కరూ కూడా ఆధునిక పద్ధతులు తెలుసుకోవాలని కాంగ్రెస్ నాయకులు రైతులకు సూచించారు. కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు తరలివెళ్లారు



## రాష్ట్రస్థాయి సెపక్ తక్రా పోటీలకు ఐపీఎస్ విద్యార్థి

**-ఐపీఎస్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్.**

సుల్తానాబాద్,నవంబర్-30 (తెలంగాణ పత్రిక) : అక్టోబర్ 30న కరీంనగర్ జిల్లాలో ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన 14 సంవత్సరాల బాలుర సెపక్ తక్రా పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఎం. కళ్యాణ్ గుణాకర్ ఆరవ తరగతి విద్యార్థి డిసెంబర్ 1, 2 వ తేదీలలో కామారెడ్డి జిల్లా లో జరిగే రాష్ట్రస్థాయి సెపక్ తక్రా పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు సత్యం తెలియజేశారు. పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వల్ల



మానసికంగా,శారీరక ఆరోగ్యకరంగా దృఢంగా తయారవుతారని,క్రీడలను ప్రోత్సహించడంలో ఐపీఎస్ పాఠశాల ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, శివ, సతీష్, పాల్గొన్నారు.

## ప్రాణదాత కటుకం గణేష్ కు చిరు సన్మానం



కోరుట్ల (తెలంగాణ పత్రిక )నవంబర్ 30.జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన కటుకం గణేష్ కు ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు పొందిన సందర్భంగా అవార్డు గ్రహీత కటుకం గణేష్ కు కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావులు చిరు సన్మాన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా జువ్వాడి బ్రదర్స్ మాట్లాడుతూ కోరుట్ల ప్రాంతంలో ఒకప్పుడు రక్తం దొరకగా ఎంతోమంది ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయని, ఇప్పుడు గత కొన్ని సంవత్సరాల నుండి సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ రక్తదాన ఉద్యమాన్ని ప్రారంభించిన నుండి కోరుట్ల ప్రాంతంలోనే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాలలో రక్తదానానికి కొదవ లేకుండా చూస్తున్న కటుకం గణేష్ ధన్యజీవని వారు పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలను చేపట్టి ఇంకా మెరుగైన సేవలు అందించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్ గౌడ్, మహిపాల్ రెడ్డి, కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం, కాంగ్రెస్ నాయకులు అన్నం అనిల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్, గంగుల రాంగోపాల్, ప్రజాపక్షం ఆర్ సి రిపోర్టర్ మహమ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## రైతు పండుగ సభకు బయలుదేరిన జనం

తెలంగాణ పత్రిక చారకొండనాగర్కర్నూల్ జిల్లా చారకొండ మండలం లో నుంచి చంద్రాయన్ పల్లి, గోకారం, అప్పారెడ్డిపల్లి కాంగ్రెస్ కార్యకర్తలు రైతుఅందరూ కలిసి భూత్పూర్ మండలంలోని అమిస్తాపూర్ గ్రామంలో జరుగుతున్న రైతు పండగ సందర్భంగా శనివారం రోజున భారీగా సభకు బయలుదేరారు .రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతు పండుగ సభను నిర్వహించిన సందర్భంగా పెద్ద ఎత్తున రైతులు హాజరయ్యారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బాధగోని సాంబయ్య గౌడ్, సుపరి పర్వతాలు, పార్టీ అధ్యక్షులు చెలికేశ్వరం నారాయణ, కుమార్,



కొండల్ ,శంకర్, శ్రీను, సహదేవ్, రమేష్ సురేష్,బలచంద్రి, వెంకటయ్య , వీరయ్య , బక్కయ కాంగ్రెస్ కార్యకర్తలు రైతులు .

# కాంగ్రెస్ కార్యాలయంలో ప్రెస్ మీట్



మెట్టుపల్లి, 30,నవంబర్, ( తెలంగాణ పత్రిక ). మెట్పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈరోజు కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగారావు పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక షుగర్ ఫ్యాక్టరీ బకాయి 170 కోట్లు చెల్లించిందని షుగర్ ఫ్యాక్టరీ ద్వారా త్వరలో కమిటీ ద్వారా ఫ్యాక్టరీని తెరిపిస్తామని గత ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మరియు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత 100 రోజుల్లో ఫ్యాక్టరీ జరిపిస్తానని,లేకపోతే ఉరేసుకుంటానని దొంగ హామీ ఇచ్చి గెలిసి చెరుకు రైతులను మోసం చేశారని,కానీ కాంగ్రెస్ ప్రభుత్వం షుగర్ ఫ్యాక్టరీ బకాయిలు కట్టిందని గత ప్రభుత్వం ఉద్యోగులకు 15వ తారీకు వరకు జీతాలు రాలేదని మా ప్రజా పాలన ప్రభుత్వం వచ్చాక ఒకటో తారీకు జీతం వస్తున్నాయని రైతులను ఉద్యోగస్తులను ప్రజలను నిరుద్యోగులను మోసం చేసి ఇంటింటికి ప్రభుత్వ ఉద్యోగం. దళితులకు మూడు ఎకరాల భూమి .ఇల్లు లేని అందరికీ డబల్ బెడ్ రూమ్. స్కాలర్షిప్లు విద్యార్థులకు ఇవ్వకుండా విద్యార్థులను కూడా మోసం చేసిందని , మూడేళ్ల నుంచి నా ఫోను కూడా ట్యాపింగ్ చేశారని, ప్రస్తుత ఎమ్మెల్యే పొద్దున ఒక మాట సాయంత్రం మాట మాట్లాడుతున్నాడని ఆయన మానసికంగా సైకాలజిస్ట్ కు చూయించుకొని ఆరోగ్యం సరి చేసుకోవాలని ప్రజా పాలన ప్రభుత్వం చేస్తున్న రైతులకు కొత్తగా ఉద్యోగాలు అభివృద్ధి పనులకు తట్టుకోలేక ఆందోళన చెందుతున్నాడని అన్నారు.కాంగ్రెస్ పార్టీ గల్ఫ్ లో మృతి చెందిన బాధితులకు ఐదు లక్షల రూపాయలు ప్రజా ప్రభుత్వం ఇవ్వగా దానిని చెక్కులు పంచుతున్నాడని కానీ ఇది ప్రజా పాలన ప్రభుత్వంలో చేస్తున్న అభివృద్ధి పని ప్రజాలకు తెలపడం లేదని పది సంవత్సరాలు పాలన చేసి అవినీతి అప్పులు చేసిన ప్రభుత్వము నీతి సూక్తులు చెబుతుందని ఒక్క సంవత్సరంలో ఇంత అభివృద్ధి చేసిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అని అన్నారు. ఇక్కడ ఎమ్మెల్యే నేను స్టేట్ నాయకుడినిఅనిచెప్పుకుంటున్నారని అది ప్రజలు గుర్తించాలని అభివృద్ధిని అభివృద్ధిగా చూడాలని తప్పులుంటే తెలుపాలని కానీ ఆరోపణలు చేయడం తగదని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం ,మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరు మహేందర్ రెడ్డి ,కౌన్సిలర్ రాజయ్య ఎర్రోళ్ల హనుమాన్లు ,జట్టి లక్ష్మణ్ ,కోఆప్షన్ మార్గం గంగాధర్, మాధవరెడ్డి ,నర్సాగౌడ్ ,చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్ ,పాలెపు నీల ,ముఖీమ్, సలీం , తుమ్మల పెల్లి రాంప్రసాద్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నర్సింగరావు



మెట్టుపల్లి, 30.నవంబర్, ( తెలంగాణ పత్రిక ).మెట్పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈరోజు కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి నర్సింగ్ రావు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ఈరోజు 28 మంది సీఎం రిలీఫ్ లబ్ధిదారులకు 10 లక్షల 19500 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని పేద ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొంది వారికి కొంత మేర సహాయం చేయాలని ఉద్దేశంతో ప్రభుత్వ%శీ% సీఎం రిలీఫ్ ఫండ్ నిధుల ద్వారా కొంతమేర సహాయం చేసినట్టు అవుతుందని అన్నారు.ఈ ప్రజా పాలన ప్రభుత్వం అత్యధికంగా ఇస్తుందని దీనిని ప్రవేట్ హాస్పిటల్ చికిత్స పొందిన వారు సద్వినియోగం చేసుకోవాలని అలాగే ప్రజాపాలన ప్రభుత్వం పేదలకు సంవత్సరంలోనే అత్యధిక అభివృద్ధి చేసిందని రైతులను రుణమాఫీ నుండి విముక్తి కల్పించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, మహేందర్ రెడ్డి ,ఎలాల జలపతి రెడ్డి ,కౌన్సిలర్ యమ రాజయ్య, ఎర్రోళ్ల హనుమాన్లు, జట్టి లక్ష్మణ్ కో ఆప్షన్ మార్గం గంగాధర్ ,మాధవరెడ్డి చర్లపల్లి రాజేశ్వర్గౌడ్ నర్సాగౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

# ఏ.ఎన్.ఎం, చౌకీదార్ పోస్టులకు దరఖాస్తు సమర్పించాలి

**-అంతర్గం మండల విద్యాశాఖ అధికారి ఏకాంభరం.**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-29 (తెలంగాణ పత్రిక): డిసెంబర్ 3 లోపు ఏ.ఎన్.ఎం,చౌకీదార్ పోస్టులకు దరఖాస్తు సమర్పించాలని అంతర్గాం మండల విద్యా శాఖ అధికారి ఏకాంభరం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.అంతర్గాం మండలం లింగా పూర్ గర్ల్స్ హాస్టల్ నందు ఏ.ఎన్.ఎం,చౌకీదార్ పోస్టులు ఖాళీగాఉన్నాయని,ఏం.ఎన్.ఎంపోస్టుకుఇంటర్మీడియట్, ఏఎన్ఎం కోర్సు పూర్తి చేసిన మహిళా అభ్యర్థి, చౌకీదర్ పోస్టుకు పదవ తరగతి పాసై, 25 సంవత్సరాల పైబడిన మహిళా అభ్యర్థి దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని, ఆసక్తి అర్హత కలవారు డిసెంబర్ 3లోగా తమ దరఖాస్తులను కుందనపల్లి లోని కేజీబీవీ రామగుండంలో సమర్పించాలని మండల విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆలయ కమిటీ నియామక ఉత్తర్వులను అందజేసిన జువ్వాడి సోదరులు.



కోరుట్ల (తెలంగాణ పత్రిక )నవంబర్ 30.జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలోని వెంకటాపూర్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ నియామక ఉత్తర్వులను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావులు నూతన కమిటీ చైర్మన్, డైరెక్టర్లకు శనివారం అందజేశారు. నూతన కమిటీలో చైర్మన్ గా కటుకం రాజేశ్ నేత, డైరెక్టర్లుగా పిట్టల రమేష్, ధ్యాగ రాజిరెడ్డి, పోతుగంటి రాజేశంగౌడ్, బర్కము గంగాలక్ష్మి నర్సయ్య, నుతిపల్లి మధు, గంద్ర వెంకట గోపాలరావులు ఉన్నారు. నూతన కమిటీని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు శాలువాతో ఘనంగా సన్మానించారు. నూతన కమిటీ నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొంతం రాజం, శ్రీ వెంకటేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ కటుకం రాజేశ్ నేత, కాంగ్రెస్ నాయకులు విట్టల రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చిట్టి బాబు, ధ్యాగ గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పేరుమండ్ల సత్యనారాయణ గౌడ్, బిసి సెల్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, కౌన్సిలర్.నాగభూషణం, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగంధుల రమేష్, మాజీ ఎంపిపి నేరెళ్ల దేవేందర్, కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు ముహమ్మద్ నసీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ పాయిజన్ 'ఘటనపై విద్యాసంస్థలు బంధు విజయవంతం





**-ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో**
**-ఫుడ్ పాయిజన్ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలి**

పెబ్బేరు, నవంబర్ 30(తెలంగాణ పత్రిక )రాష్ట్రంలో రోజురోజుకు ప్రభుత్వ పాఠశాలల్లో ఫుడ్ ఫాయిజాన్ కేసులు వెలుగుచూస్తున్న,ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని ఎస్ఎఫ్ఐ పెబ్బేరు మండల అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్ , ఆంజనేయులు మండిపడ్డారు. శనివారంరోజు రాష్ట్రవ్యాప్తంగా ఎస్ ఎఫ్ ఐ, ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల బందులో భాగంగా మండల వ్యాప్తంగా, విద్యాసంస్థల బందు చేసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పై ముఖ్యమంత్రి రివ్యూ చేసి ఈ తరహా ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్ తో ఇప్పటికీ నలుగురు విద్యార్థులు మృతి చెందగా,920 మంది ఫుడ్ పాయిజన్ తో ఆస్పత్రి పాలైనరన్నారు. రాష్ట్రంలో నాసిరకం బియ్యం నిత్యవసర వస్తువులు అందించకుండా అధికారులు తనిఖీలు చేపట్టాలని,పెరిగిన ధరలను అమలు చేస్తూ నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివ,శేఖర్ సూరి, అజయ్, శివ,గణేష్ బాలు అంజి పాల్గొన్నారు

# మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, జీవన్ రెడ్డి తోడు దొంగలు..

**-పది నెలల్లో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి సంక్షేమంపై దమ్ముంటే చర్చకు రండి.**
**-మహిళల గురించి మాట్లాడే నైతిక హక్కు వారికి లేదు:డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి**



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) ప్రతినిధి నవంబర్ 30బాల్కొండ ఎమ్మెల్యేప్రశాంత్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి తోడు దొంగలని డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి విమర్శించారు.జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ..పదేళ్లలో బీఆర్ఎస్ చేయని అభివృద్ధి, అమలు చేయని సంక్షేమ పథకాలను తమ కాంగ్రెస్ ప్రభుత్వం పదినెలల కాలంలోనే చేసిందని, దమ్ముంటే ప్రశాంత్, జీవన్ బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు.బహిరంగ చర్చకు ఆహ్వానించినా వారు స్పందించడం లేదని ఎద్దేవా చేశారు.రైతాంగం,పింఛన్లపై వారం రోజులుగా వారిద్దరూ అబ్బాలను ప్రచారం చేస్తున్నారని,మహిళలపై మాట్లాడే నైతిక హక్కు వారికి లేదని విమర్శించారు. జనవరి నుంచి మహిళలకు ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తామన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి,సీనియర్ నాయకులు జావిద్ అక్రమ్, సీనియర్ నాయకుడు నరాల రత్నాకర్,యువజన కాంగ్రెస్ నాయకుడు రామర్తి గోపి తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ,నిజాయితీతో విధులు నిర్వర్తించి ఉన్నత స్థాయికి చేరాలి

**-అంకితభావంతో ప్రజలకు సేవలందిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలి**
**-తొమ్మిది నెలలు ప్రాథమిక శిక్షణను పూర్తి చేసుకొని జిల్లాకు -కేటాయించబడిన 78 మంది పోలీస్ కానిస్టేబుల్ ఆఫీసర్స్ తో**
**-సమావేశమైన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి నవంబర్ 30 (తెలంగాణ పత్రిక) తొమ్మిది నెలల పాటు బేసిక్ ట్రైనింగ్ ను పూర్తి చేసుకొని జిల్లాలో విధులను నిర్వర్తించడానికి కేటాయించబడిన 78 మంది కానిస్టేబుల్ ఆఫీసర్స్ తో ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ గారు హెడ్ క్వార్టర్స్ నందు గల కాన్ఫరెన్స్ హాల్లో సమావేశమయ్యారు.ఇందులో 28 మంది సివిల్ కానిస్టేబుళ్ళు (పురుషులు),17 మంది ఉమేన్ కానిస్టేబుళ్ళు,25 మంది ఏఆర్ కానిస్టేబుళ్ళు(పురుషులు),08 మంది ఏఆర్ ఉమేన్ కానిస్టేబుళ్ళు మొత్తం 78 మంది రిపోర్ట్ చేయడం జరిగింది.వీరితో సమావేశమైన జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ,నిజాయితీతో విధులు నిర్వర్తించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. అంకితభావంతో ప్రజలకు సేవలు అందిస్తూ ప్రజలలో పోలీస్ శాఖపై మరింత నమ్మకాన్ని పెంపొందించాలని తెలిపారు.ప్రతి ఒక్కరూ కొత్త క్రిమినల్ చట్టాలపై అవగాహన పెంచుకొని సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు.మానసికంగా,శారీరకంగా దృఢంగా ఉంటూ,ఉన్నతాధికారుల ఆదేశాలను పాటిస్తూ బాధ్యతగా తమ యొక్క కేటాయించిన విధులను నిర్వర్తించాలని తెలిపారు. విధులు పరంగా ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికితీసుకురావాలనికోరారు.నీతి,నిజాయితీతో పనిచేసే వారికి పోలీస్ శాఖలోఎల్లప్పుడూ ప్రత్యేక గుర్తింపు ఉంటుందని అన్నారు.కష్టపడి సాధించిన ఉద్యోగంలో తమకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకొని ఉన్నత స్థాయికి చేరాలని తెలియజేసారు.ప్రస్తుతం పోలీస్ శాఖలో వినియోగిస్తున్న సాంకేతికతపై అవగాహన పెంచుకుని దానికనుణంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ,అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్రశిక్ష ఉద్యోగులను తక్షణమే రెగ్యులర్ చేయాలి



నర్సాపూర్ ప్రతినిధి నవంబర్:30( తెలంగాణ దినపత్రిక ) మినిమం టైం స్కేల్ అమలు చేయాలి ఎమ్మార్సీ కార్యాలయం ముందు ఉద్యోగుల నిరసనమెదక్ జిల్లా కౌడిపల్లిలో తెలంగాణ పాఠశాల విద్యాశాఖ లో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేసి వెంటనే పేస్కేల్ అమలు చేయాలని, అదేవిధంగా ఉద్యోగులకు జీవిత బీమా, ఆరోగ్య భీమా పదవి విరమణ బెనిఫిట్స్ అందించాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. శనివారం నాడు ఎమ్మార్సీ కార్యాలయం ముందు కౌడిపల్లి ఉమ్మడి మండలాలకు చెందిన ఎంఐఎస్ కోఆర్డినేటర్, సిఆర్పిలు, పిటిఐలు, కంప్యూటర్ ఆపరేటర్లు, మెసెంజర్ లు కలిసి ఎంఆర్సి కార్యాలయం ముందు సమగ్ర శిక్ష ఉద్యోగులు రాష్ట్ర పిలుపు మేరకు మెదక్ జిల్లా ఎంఐఎస్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు ఆధ్వర్యంలో నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులను మేము అధికారంలోకి రాగానే రెగ్యులర్ చేసి అప్పటివరకు పేస్కేల్ అమలు చేస్తామని మాటిచ్చాడని, తక్షణమే పేస్కేల్ అమలు చేసి, రెగ్యులర్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్ నరేష్,సీఆర్పీలు, అంజయ్య, మల్లేశం, రాజశేఖర్, పిటిఐ లు కృష్ణగౌడ్, సత్యం, యాదగిరి, మహిపాల్, అజీమ్, సౌజన్య, సంగీత, మెసెంజర్ సంజీవులు పాల్గొన్నారు.

# జిల్లా లో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

**- జిల్లా ఎస్.పి . డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్**



(తెలంగాణ పత్రిక )నవంబర్ 30 ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో మెదక్ జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని (డిసెంబర్ 01 వ తేది నుండి 31 వ తేదీ వరకు) పాటు జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని మెదక్ జిల్లా ఎస్.పి . డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్ తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లాలో ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. గారు హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపినారు.

# ఆర్థిక సహాయం అందజేసిన బిజెపి రాష్ట్ర నాయకులు



నర్సాపూర్ ప్రతినిధి నవంబర్:30( తెలంగాణ దినపత్రిక కౌడిపల్లి మండలం సలాబత్ పూర్ గ్రామంలో బిజెపి కార్యకర్త చాకలి మధు గారు ప్రమాదవశత్తు మరణించడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపి తన వంతు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కౌడిపల్లి మండల్ మైనారిటీ మోర్చా అధ్యక్షులు మోమిన్ బూత్ అధ్యక్షులు మన్నె దుర్గేందర్ బూత్ కమిటీ సభ్యులు ప్రభాకర్ వెంకటేష్ కరుణాకర్ గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు

# శాంతిభద్రతల పరిరక్షణతో పాటు క్రీడల్లో ప్రతిభ కనబర్చాలి జిల్లా ఎస్.పి . డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్





(తెలంగాణ పత్రిక) నవంబర్ 30 ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో మెదక్ జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. జిల్లా పోలీస్ కార్యాలయ మైదానంలో వాలీబాల్ కోర్ట్ ను ప్రారంబించినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్ మాట్లాడుతూ.. ఖాకీ బట్టలతో నిత్యం పని ఒత్తిడిలో పరుగులు తీసే పోలీసులు ఆ పనులు పక్కన పెట్టి ఆటలు ఆడేందుకు మైదానంలో క్రీడలలో పాల్గొనాలని పోలీసు సిబ్బంది శాంతిభద్రతల పరిరక్షణతో పాటు క్రీడల్లో ప్రతిభ కనబర్చాలని పోలీసు అధికారులకు, సిబ్బందికి సూచించారు. నిత్యం పని ఒత్తిడితో విధులకు హాజరయ్యే పోలీసులకు మానసిక ప్రశాంతత కోసం స్పోర్ట్స్ నిర్వహిస్తున్నామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం పరితపిస్తున్న పోలీసులకు ఆటల పోటీలు నూతన ఉత్సాహాన్ని ఇస్తాయన్నారు. పోలీసు సిబ్బందిలో క్రీడలు తమ శారీరక దృఢత్వాన్ని నిర్ధారిస్తాయని పోలీసు సిబ్బందిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తాయని అన్నారు. గెలుపు ఓటములు జీవితంలో భాగమేనన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకునేందుకు క్రీడలు దోహదపడతాయన్నారు. అలాగే ఆరోగ్యం, ఉల్లాసం, ఉత్సాహానికి క్రీడలు దోహదపడతాయన్నారు. సమాజంలో పోలీసు పాత్ర అనేది అత్యంత కీలకమని, పోలీసు ఉద్యోగం అనేది వత్తిడి, శ్రమతో కూడినదని, వత్తిడిని అధిగమించి ముందుకు వెళ్ళడానికి ఇలాంటి క్రీడా కార్యక్రమాలు బాగా దోహదం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ శ్రీ. శైలేందర్ ఏ. ఆర్ ఎస్ ఐ లు శ్రీ. నరేష్ మహిపాల్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం,మందములపరమేశ్వర్ రెడ్డి,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్నవంబర్ 30 ( తెలంగాణ పత్రిక)ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్,మంగాపురం కాలనీ సంబంధించిన బి వంశీ అనారోగ్య సమస్యతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేపించాలని కాంగ్రెస్ నాయకుడు ఉదయ్ కిరణ్ , తెలియజేయడంతో అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం కింద ఎల్ ఓ సి ద్వారా ?1,60,000/-రూపాయలు,పిహారిక?2,50,000/-,ఉమదేవి ?1,50,000/-ఉప్పల్ లక్ష్మ రెడ్డి కాలనీ ,మంజూరు చేయించి శనివారం ఎల్ఓసి పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి అందజేశారుఈ కార్యక్రమం లో తౌఫిక్ రఫీక్ ,తుమ్మల దేవి రెడ్డి, అలీమ్ ,అన్వర్ ,హనుమంత్ అఫ్గల్ ,తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా ఇందిరాగాంధీ స్టేడియం లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

(తెలంగాణ పత్రిక) నవంబర్ 30 ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో 3-12-2024 ఇందిరాగాంధీ స్టేడియం (గ్రౌండ్స్) మెదక్ యందు ఉదయం 10:30 కు జిల్లా స్థాయి అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది ధ్యానంద్ స్టాచ్ నుంచి ఇందిరాగాంధీ స్టేడియం వరకు ర్యాలీ నిర్వహించబడును 19బి11-2024 నిర్వహించిన క్రీడ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయగలరని పెట్టి క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతులకు ఈ కార్యక్రమంలో బహుమతులు ప్రధానం కార్యక్రమం ఉంటుంది ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో జిల్లాలోని దివ్యాంగులు అందరు పాల్గొని విజయవంతం చేయగలరని కోరుతున్నాం జిల్లా మహిళ శిశు వికలాంగుల మరియు వయో.వృద్ధుల సంక్షేమ శాఖ మెదక్ జిల్లా

# తలమడ్ల ప్రభుత్వ పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 30: రాజంపేట మండలం తలమడ్ల ఎం.పీ.పీ .ఎస్ పాఠశాలలో లో ఆర్ బి ఎస్ కే తాడ్వాయి వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహించారు.ఇందులో భాగంగా ప్రతి విద్యార్థిని విద్యార్థులకు కంటి నిర్వహించారు. అవసరమైన వారికి అద్దాలు ఇవ్వడానికి నిర్ణయించి కంటి అద్దాలను ఆర్డర్ చేయడం జరిగింది .ఈ కార్యక్రమం లొ వైద్యులు హరీష్ గౌడ్, దివ్య ఫార్మాసిస్ట్ ప్రధానోపాధ్యాయులు రమేష్ కుమార్ గౌడ్, ఉపాధ్యాయులు కవిత, సునీల్ గంగమోహన్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన విజయోత్సవాలను విజయవంతం చేయాలి.





మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 30: తెలంగాణ పత్రిక స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని శనివారం అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు సంబంధిత వివిధ శాఖల అధికారులతో కలిసి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు,మండల, గ్రామ ప్రత్యేక అధికారులతో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల నిర్వహణ కార్యక్రమాన్ని సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. డిసెంబర్ 1 నుంచి 9 వరకు నిర్వహించే ప్రజాపాలన ,ప్రజా విజయోత్సవాల్లో భాగంగా అన్ని మండల కార్యాలయాల్లో ప్రభుత్వ లోగో ఏర్పాటు చేసుకోవాలని, అన్ని కార్యాలయాలు పరిశుభ్రత పాటించాలని, విద్యుత్ దీపాలతో అలంకరించాలని, ఆయా శాఖల వారీగా విజయ గాథలను ఇవ్వాలని సూచించారు. డిసెంబర్ 7, 8, 9వ తేదీల్లో గ్రామ స్థాయిలో, 10 నుంచి 11 వ తేదీల మండల స్థాయిలో, 16-21 వరకు జిల్లా స్థాయిలో సీఎం కప్ ఆటల పోటీలు నిర్వహించాలని, ఆ తదుపరి నెగ్గిన ఆటగాళ్లను రాష్ట్ర స్థాయికి పంపించాలని, ఈ మేరకు పాఠశాలల పీఈటీల సహకారంతో ఈ పోటీలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నాగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, జిల్లా వైద్యాధికారి శ్రీరామ్, జిల్లా విద్యాధికారి రాధా కిషన్ , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రవి సతీమణి ప్రధమ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన పలువురు నాయకులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్ నవంబర్ 30( తెలంగాణ పత్రిక) కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం రవి సతీమణి కీఎశేఎ గడ్డం లక్ష్మి ప్రసన్న మొదటి వర్ధంతి సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి, పొన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఇతరులు పాల్గొని గడ్డం లక్ష్మీ ప్రసన్న చిత్రపటానికి నివాళులు అర్పించడం జరిగింది.

# 6 గ్యారెంటీలు 66 మోసాలు, కాంగ్రెస్ ప్రభుత్వం పైన నిరసన, యాత్ర ప్రముఖ పుప్పాల వెంకటేశ్వర్లు,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 30( తెలంగాణ పత్రిక)సోమవారం ఉదయం 10:00 గంటలకు,ఉప్పల్ %ఇ% రోడ్. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర బీజేపీ ఉప్పల్ నియోజకవర్గంలోని 10 డివిజన్లో నుండి నాయకులు కార్యకర్తలు వాళ్ల డివిజన్లో ఉన్నటువంటి "రేషన్ కార్డ్ "బాధితులను తీసుకొని రావలెను.అక్కడి నుంచి "సివిల్ సప్లైఆఫీస్"కివెళ్లినిరసనతెలుపుదాం,బాధితులకుకొత్తంషన్కార్డుఅందేలాచూద్దాం...ఈకార్యక్రమానికిముఖ్యఅతిథులుగా,బీజేపీరాష్ట్రఉపాధ్యక్షులుమాజీమ్మెల్యేప్రభాకర్,ఉప్పల్మాజీఎమ్మెల్యేసుభాష్రెడ్డి,హబ్సిగాడకార్పొరేటర్చేతనహరీష్రామంతపూర్ కార్పొరేటర్ శ్రీవాణి వెంకట్రావు

యాత్ర ప్రముఖులు
1)రాంప్రదీప్
2)శ్రీధర్ రెడ్డి
3)పుప్పాల వెంకటేశ్వర్లు
పాల్గొంటారు

# రాష్ట్ర అవార్డు గ్రహీత సూపర్ బ్రెయిన్ యోగా అంశంపై కార్యశాల నిర్వహించినారు...



వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ మండల నవంబర్ 30 (తెలంగాణ పత్రిక)కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర అవార్డు గ్రహీత, ఇటీవల గుంజీళ్ళ మాష్టారుగా పేరొందిన అందె జీవన్ రావు "సూపర్ బ్రెయిన్ యోగా" అంశంపై కార్యశాల నిర్వహించినారు. సూపర్ బ్రెయిన్ యోగా అనేది గుంజీళ్ళ మెరుగైన విధానమని, ఈ యోగా వలన మెదడు చురుకుదనం పెరిగి జ్ఞాపకశక్తి మెరుగుపడుతుందని తాజా పరిశోధనలు తెలియజేస్తున్నాయని, ఆ పరిశోధనా వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు వివరించినారు. క్రమ పద్ధతిలో సూపర్ బ్రెయిన్ యోగా చేయడం వలన విద్యార్థులలో జ్ఞానము, ఏకాగ్రత, గుర్తుంచుకోవడం, అభ్యసనం, సమస్యా పరిష్కారం, మెరుగైన శ్రద్ధ, సృజనాత్మకత, ఆసక్తి, మానసిక శక్తి, మానసిక సమతుల్యత, రోగ నిరోధక శక్తి మొదలైనవి పెంపొంది ఆందోళన నుండి ఉపశమనం కలుగుతుందని తెలిపినారు. బహుళ ప్రయోజనాలున్న సూపర్ బ్రెయిన్ యోగా ఆరోగ్యవంతమైన మేధో సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని అన్నారు. పాఠశాలలో సూపర్ బ్రెయిన్ యోగాను ప్రతిరోజు ప్రార్థనా సమయంలో విద్యార్థులచే చేయించడం ద్వారా విద్యార్థి లోకం సమగ్రాభివృద్ధికి దోహదపడవచ్చునని తెలిపినారు. తరువాత కార్యశాలలలో భాగంగా విద్యార్థులచే 14 రౌండ్లు సూపర్ బ్రెయిన్ యోగా చేయించినారు. తాను రాష్ట్ర మరియు అంతర్జాతీయ సదస్సులలో సూపర్ బ్రెయిన్ యోగ అంశంపై సమర్పించిన పరిశోధనా పత్రాల ప్రతులను కళాశాల ప్రిన్సిపాల్ నకు అందజేసినారు. విద్యార్థులు అడిగిన సందేహాలను అందె జీవన్ రావు తగిన సమాధానాలతో నివృత్తి చేసినారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపన్యాసకులు కురుమూర్తి, వెంకట కృష్ణ, శ్రీనివాసులు, మండల విద్యాధికారి హన్మంతు , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు నాగేంద్రం గౌడ్, భోదన బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులకు రూ.10కోట్లు చెల్లించకుండా పరార్..ఐపీ పెట్టడంతో పసుపు రైతుల లబోదిబో




నిజామాబాద్ (తెలంగాణ పత్రిక)- జిల్లా ప్రతినిధి, నవంబర్ 30 నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ (శ్రద్ధానంధ్ గంజ్)లో ఓ కమీషన్ ఏజెంట్ బోర్డు తిప్పేశాడు.ఈ ఘటన అలస్యంగా వెలుగు చూసింది. గంజ్ లో కమీషన్ ఏజెంట్ (అడితి దుకాణం)గా కొన్నేళ్లుగా కార్యకలాపాలు నిర్వహించే ట్రేడర్ రాత్రికి రాత్రే ఉడాయించాడు.దీంతో వ్యాపారికి పసుపు విక్రయించిన రైతులు లబోదిబోమంటున్నారు. సదరు వ్యాపారి ఐపీ కూడా పెట్టడంతో తమ డబ్బులు వస్తాయో రావోనని ఆందోళన చెందుతున్నారు.గత సీజన్ కు సంబంధించిన పసుపును రైతుల నుంచి తీసుకుని కమీషన్ పై దందా చేసిన సదరు ఏజెంట్ వాటికి సంబంధించిన లెక్కల పుస్తకాలతో సహా రాత్రికిరాత్రే నిజామాబాద్జిల్లాతోపాటు జగిత్యాల జిల్లా కుబిచాన ఎత్తేయడం మార్కెట్ లోచర్చనీయాంశమైంది.నిజామాబాద్ జిల్లాతోపాటు జగిత్యాల జిల్లా కు చెందిన రైతులు సదరు ట్రేడర్ కు పసుపును ఇచ్చినట్లు సమాచారం.రైతుకు చెల్లించాల్సిన డబ్బులు సుమారు రూ.10 కోట్ల వరకు ఉంటుందని అంచనా.ఇటీవల కాలంలో ఇంత పెద్ద మొత్తంలో రైతులకు టోపీ పెట్టిన ఘటన జరగలేదు. కోట్ల రూపాయలను కమీషన్ ఏజెంట్ ముంచిన విషయం ఇప్పటికీ చాలమంది రైతులకు తెలియకపోవడానికి సబ్ ఏజెంట్లే కారణమని తెలిసింది. అయితే సంబంధిత కమిషన్ ఏజెంట్ కార్యకలాపాలు నిర్వహించే దుకాణం తెరిచి ఉండగా.. ఈ వ్యవహారంపై దుకాణంలో పనిచేసే వారిని వివరణ కోరగా.. తమ యజమాని అనారోగ్యంతో ఆస్పత్రిలో ఉన్నాడని చెప్పడం గమనార్హం. అక్కడ ఉన్న ఇతర వ్యాపారులు మాత్రం పసుపు రైతులతోపాటు ఇతరులకు ఐపీ నోటీసులు వచ్చాయని చెబుతున్నారు. ఈ విషయమై వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులను వివరణ కోరగా.. తమకు సమాచారం లేదని తెలిపారు. ప్రతి సీజన్ లో ఏవరో ఒక వ్యాపారి వ్యవహారం వివాదాస్పదమవుతూనే ఉంది.దళారులను నమ్మి 3 పోబద్దని,నేరుగా వచ్చి ఈ - నామ్ ద్వారా పంట ఎంబడిని విక్రయించాలని రైతులకు వ్యవసాయ మార్కెట్ అధికారులు చేస్తున్న వినతులను రైతులు పెడచెవిన పెట్టి మూల్యం చెల్లించుకుంటున్నారు.

# చలో రైతు పండుగ సభకు తరలి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.

### -మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి



వెల్దుర్తి నవంబర్ 30: తెలంగాణ పత్రికతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ, సన్నధాన్యంకు 500 బోనస్ అందించి రైతులకు అండగా నిలిచిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేష్ రెడ్డి అన్నారు. మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం నుండి శనివారం మహబూబ్ నగర్ లో నిర్వహిస్తున్న రైతు పండుగ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేసిన అధికారులు మండల పరిధిలోని రైతులను మహబూబ్ నగర్ లో నిర్వహిస్తున్న రైతు పండుగ సభకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గతంలో రైతులను అన్ని రకాలుగా మోసం చేసిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం నేడు ఉనికిని కాపాడుకునేందుకు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చేంతవరకు రైతులకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో.వ్యవసాయ అధికారి ఝాన్సీ, మండల పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి, తాజా మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్. మాజీ అధ్యక్షుడు నరసింహారెడ్డి, యువ మండల అధ్యక్షుడు మహేష్ యాదవ్. ఎదులపల్లి మాజీ సర్పంచ్ దుర్గా గౌడ్ ,శేఖర్, రవితేజ, వెంకట్ రెడ్డి, కుమార్ కిష్టయ్య, నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# శ్రీ సీతారామచంద్ర స్వామి వారి గుడికి వాటర్ డ్రంబు అందజేత



చిన్నకోడూర్. నవంబర్. 30.( తెలంగాణ పత్రిక) సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం రామంచ గ్రామంలో, ప్రముఖ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ సీతారామచంద్ర అభయాంజనేయ స్వామివారికి కార్తీక మాసం శనివారం సందర్భంగా. కీర్తిశేషులు జంగాపల్లి నరసయ్య జ్ఞాపకార్థంగా, జంగాపల్లి నరసయ్య కుమారుడు, జంగాపల్లి స్వామి ముదిరాజ్ గుడికి విరాళంగా(1200.. రూపాయల). భక్తుల సౌకర్యార్థం వాటర్ డ్రమ్మును ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చిన్నకోడూరు మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము ప్రశాంత్,గ్రామ ప్రధాన కార్యదర్శి కొమ్ము రాజు, ప్రధాన కార్యదర్శి నారాయణరావుపేట నర్సింలు. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్యార్థుల భోజనం నాణ్యతను పర్యవేక్షణ చేయాలి

### -జిల్లా కలెక్టర్ ఆశిష్ సా%శీ%గ్వాన్

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 30.పాఠశాలలు, వసతి గృహాల్లోనీ విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత కలిగి ఉండే విధంగా ఆయా ఇన్చార్జిల పర్యవేక్షణ నిర్వహిస్తూ ఉండాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని మండల విధ్యాధికారులు, వసతి గృహాల సంక్షేమ అధికారులకు ఆహార భద్రత పై ఓరియంటేషన్ కమ్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో జరుగుతున్న వార్తలపై జిల్లాలోని యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం, వసతి గృహాల్లోని విద్యార్థులకు రుచికరమైన, నాణ్యత గల భోజనం అందించాలని తెలిపారు. ఫుడ్ పాయిజన్ కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. త్రాగునీరు కలుషితం, వస్తువులు, పదార్థాలు గడువు తేదీ ముగిసినవి వాడకుండా చూడాలని తెలిపారు. బియ్యం లో పురుగులు ఉండకుండా, వంటలు వన్డే ముందు పరిశీలించాలని తెలిపారు. పురుగులు పట్టిన బియ్యం ను పౌర సరఫరాల సంస్థకు తిరిగి పంపించాలని సూచించారు. ఎలుకలు రాకుండా చర్యలు తీసుకోవాలని, సరుకులు, బియ్యం సంచులను బెంచీలపై ఏర్పాటు చేయాలని తెలిపారు.వంటలు వండే ముందు సరుకులను మంచిగా కదగాలనీ తెలిపారు. జిల్లాలో ప్రతీ ఇన్స్టిట్యూట్ కు ఆయా ప్రిన్సిపాల్ లతో కమిటీలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కమిటీ ప్రతీ రోజు విద్యార్థులకు అందించే భోజనాలను పరిశీలించాలని, విద్యార్థులతో భోజనాలు చేయాలని తెలిపారు. మండల మానిటరింగ్ అధికారులు ఆయా మండలంలోని స్కూల్స్, హాస్టల్ లను మానిటరింగ్ చేయాలని అన్నారు. ఫుడ్ ఇంచర్జీలకు, వంటలు వండే వారికి అవసరమైన శిక్షణ, సూచనలు అందించాలని తెలిపారు. ఏమైనా సమస్యలు వచ్చినపుడు అదనపు కలెక్టర్ (రెవిన్యూ) కు తెలియజేయాలని అన్నారు. అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్ మాట్లాడుతూ, ఇప్పటికే జిల్లా, మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతీ పాఠశాలల్లో/ఇన్స్టిట్యూట్ లలో కమిటీలను ఏర్పాటు చేయాలని అన్నారు. మండల, డివిజన్, జిల్లా స్థాయి కమిటీ లు ఆయా ఇన్స్టిట్యూట్ లను విజిట్ చేసి విద్యార్థులతో పాటు భోజనాలు చేయాలని తెలిపారు. అంతకుముందు ఫుడ్ ఇన్స్పెక్టర్ శిరీష పవార్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, వేడి భోజనం విద్యార్థులకు అందించాలని, చేతులు శుభ్రంగా కడగాలనీ తెలిపారు. ఎన్ఫోర్స్మెంట్ టీమ్ పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించే విధంగా విద్యార్థులకు అవగాహన కల్పించాలని




తెలిపారు. తరచూ విద్యార్థులకు మెడికల్ చెక్ అప్ నిర్వహించాలని సూచించారు. గడువు ముగిసిన సరుకులను వాడకుండా ఉండాలని తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ సీఈవో /జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి చందర్ నాయక్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి దయానంద్, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిణి రజిత, జిల్లా విద్య శాఖాధికారి రాజు, మండల విద్యాధికారులు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నన్ గండ్ల చెన్నారెడ్డి పల్లెలో టీబీ వైద్య శిబిరం నిర్వహించిన వైద్యాధికారులు.





తెలంగాణ పత్రిక ప్రతినిధి 1 మహబూబ్నగర్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కృష్ణ మరియు టిబి,నివారణ అధికారి డాక్టర్ మల్లికార్జున్ ఆదేశానుసారంగా నవాబుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎండీ రఫీక్ సార్ , హెల్త్,ఐ సి ఎం ఆర్ ఆధ్వర్యంలో ఇనుమాంగండ్ల,ఆరోగ్య ఉప కేంద్రం,చెన్నారెడ్డిపల్లి గ్రామం లో క్షయ వ్యాధి అనుమానితులను గుర్తించేటందుకు ఏ సి ఎఫ్ యాక్టివ్ కేస్ ఫీడింగ్ క్యాంప్ నిర్వహించడంజరిగింది.క్యాంపులో భాగంగా మొత్తం 72 అనుమానితులకు ఎక్స్రే తీయడం మరియు 16 మంది అనుమానితులకు కళ్ళే పరీక్ష చేయడం జరిగింది . క్యాంపులో భాగంగా వైద్య సిబ్బంది,సూపెర్వైషర్స్ జయశిలా,విజయఎస్జుబాలరాజ్ఎస్టిఎల్ఎస్,ఎల్టిభవానిసింగ్,శ్రీనుహెచ్ ఏ మేల్ ఐ సి ఎం ఆర్ ఎక్స్రే టెక్నీషియన్, స్వాతిూవీర్మల్లేష్వాల్త్అసిస్టెంట్కేజియా,స్థానికఏఎన్ఎం,ఆశాకార్యకర్తలునర్సమ్మ.మల్లమ్మ,నీలమ్మ,జయమ్మరములమ్మ చెన్నారెడ్డిపల్లి రుక్కంపల్లి పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ కు సన్నద్ధమవుదాం:ఇంచార్జ్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కనకదుర్గ

నిజామాబాద్ జిల్లా (తెలంగాపత్రిక)నవంబర్30ప్రజాహితమేప్రధాన లక్ష్యంగా కొనసాగుతున్న ప్రజా న్యాయపీఠాలను విజయవంతం చేయడానికి సన్నదమవుదామని ఇంచార్జీ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కనకదుర్గ అన్నారు.డిసెంబర్ 14 న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ ను జిల్లా కోర్టు ప్రాంగణంలోని కోర్టులతో పాటు ఆర్మూర్, బోధన్ కోర్టులలో ప్రారంభం కానున్నాయని తెలిపారు. న్యాయవాదులు,పోలీసు అధికారులు,కోర్టు సిబ్బంది తో కూడిన సన్నాహక సమావేశంలో వివాదాలను అభిమతం ప్రసంగించారు.న్యాయ ఎదుర్కొంటున్న న్యాయార్థుల మేరకు సివిల్ దావాలను,రాజీపడదగిన క్రిమినల్ కేసులను రాజీపద్దతిన పరిష్కరించి అవార్డులు అందజేయడం జరుతుందని తెలిపారు. అప్పీలుకు వీలులేని విధంగా సదరు కేసులను చట్టం గుర్తిస్తుందని వివరించారు. తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు మంథని రాజేందర్ రెడ్డి మాట్లాడుతు సమాజ శ్రేయస్సు కోసం,వ్యక్తుల మధ్య సయోధ్య కుదిర్చి అందరికి ఆమోదయోగ్యమైన పరిష్కార వేదిక జాతీయ లోక్ అదాలత్ అని అన్నారు.జిల్లా పోలీసు శాఖ లోక్ అదాలత్ విజయవంతానికి కృషి చేస్తుందని అదనపు పోలీస్ కమిషనర్ బస్వారెడ్డి తెలిపారు.సమావేశంలో జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి,సినీయర్ సివిల్ జడ్జి పద్మావతి,జూనియర్ సివిల్ జడ్జిలు కుష్బూ ఉపధ్యాయ్, శ్రీనివాసరావు,చైతన్య,హరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి....ఆధునిక యుగంలో టెక్నాలజీ విరివిగా ఉపయోగిస్తున్న నేపధ్యంలో సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కనకదుర్గ కోరారు.లోక అదాలత్ సన్నహక సవశ అనంతరంసంబంధితఅధికారుల్యాయవాదులు,కక్షిదారులకు సైబర్ నేరాల విషయిఖిలీ పోంఅన్నారు.చట్టంలోడిజిటల్ అరెస్ట్ అనేది లేదని అలాంటి కాల్సుపట్టించుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. పుస్తకం హస్తభూషణం అనే నానుడి ప్రకారం పౌరుల చేతిలో పుస్తకం ఉండేదని టెక్నాలజీ పెరిగినందున ప్రతి వారి లో స్మార్ట్ ఫోన్ ఉంటుంన్నదని అన్నారు.సెల్ డాటా ను ఊయోగించుకుంటు సైబర్ నేరగాళ్ల వలలో పడుతు కోట్లాది రూపాయల ఉండేదని టెక్నాలజీ పెరిగినందున ప్రతి వారి చేతిలో స్మార్ట్ ఫోన్ ఉంటుంన్నదని అన్నారు. సెల్ ఫోన్ డాటానుఊయోగించుకుంటు సైబర్ నేరగాళ్ల వలలో పడుతు కోట్లాది రూపాయల మోసానికి గురి అవుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తంచేశారు.భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్ కి బాత్ కార్యక్రమంలో సైబర్ నేరాల బాధితుల పట్ల ఆందోళన వ్యక్తం చేసిన విషయాన్ని ప్రస్తావించారు.అందమైన ఫోన్లతో ఆడుకుంటు అందమైన జీవితాన్ని ఆగం చేసుకుంటున్నామని జడ్జి కనకదుర్గ విచారం వెలిబుచ్చారు.స్మార్ట్ ఫోన్లను అవసరం మేరకు వినియోగించుకోవాలని భవిష్యత్ ను అంధకారం చేసుకోరాదని ఆమె



అన్నారు. ఆన్ లైన్ అంటు అత్యశకు పోయి డబ్బులు పోగొట్టుకోరాదని ఆమె ప్రజలకు విన్నవించారు. సైబర్ నేరాలతో 2023 సంవత్సరంలో దాదాపు పదిహేడు వందల కోట్ల రూపాయల పైచిలుకు మోసాలకు ధనవంతులు,మధ్యతరగతి ప్రజలు నష్టపోయారని ఆమె తెలిపారు.అనంతరం సైబర్ నేరాల గురించి లఘుచిత్రం ప్రదర్శించారు.

# డిసెంబరు 1 నుండి 9వ తేదీ వరకు జిల్లాలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు

### -జిల్లా కలెక్టర్ ఆశిష్ సా%శీ%గ్వాన్

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 30.డిసెంబర్1 నుండి 9 వ తేది వరకు జిల్లాలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు ఘనంగా పెద్ద ఎత్తున నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు డిసెంబర్ 1 నుండి 9 వరకు జిల్లాలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు అన్ని శాఖల సమన్వయంతో ఘనంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని తెలిపారు. శాఖల ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శాఖాపరంగా కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వ శాఖల ద్వారా చేపట్టిన కార్యక్రమాల విజయగాధాలను తెలిపే విధంగా ఫ్లెక్సీ లను ఏర్పాటు చేయాలని



సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, వి.విక్టర్, జిల్లా అటవీ అధికారిణి నిఖిత, జడ్పీ సీఈవో చందర్ నాయక్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, వివిధ శాఖలఅధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# 1న సిపిఎం బహిరంగ సభకు తరలిరండి

### - సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య

కొండపాక, నవంబర్ 30, (తెలంగాణ పత్రిక):1న గజ్వేల్ పట్టణంలో సిపిఎం జిల్లా 3వ మహాసభల సందర్భంగా జరిగే బహిరంగ సభకు హమాలీ, రైతులు, కూలీలు, భారీగా తరలిరావాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య పిలుపునిచ్చారు. శనివారం రోజున వెలికట్ట, మాత్ పల్లి, కోనాయిపల్లి, మంగోల్, మేదినిపూర్, గ్రామాల హమాలి కార్మికుల, రైతు సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్ నర్సయ్య మాట్లాడుతూ డిసెంబర్ 1, 2తేదీలలో సిపిఎం సిద్దిపేట జిల్లా 3వ మహాసభలు గజ్వేల్ పట్టణంలో జరుగుతున్నాయని 1వ తేదీన భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని, దానికి అధిక సంఖ్యలో ప్రజలు, కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. మహాసభలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల మీద కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించి రానున్న కాలంలో పోరాటాలను ఉధృతం చేసేందుకు ఈ మహాసభ వేదిక కానున్నదని అన్నారు.1న బహిరంగ సభకు ఈ బహిరంగ సభకు



ముఖ్య అతిథులుగా సిఐటియు, రాష్ట్రఅధ్యక్షులు చుక్క రాములు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు నాగయ్య, సిఐటియు, రాష్ట్రఅధ్యక్షులు చుక్క రాములు హాజరవుతున్నారని తెలిపారు. 1న జరిగే బహిరంగ సభకు ఉమ్మడి మండలం నుండి అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కొమురయ్య నాయకులు కొమురవెల్లి కనకయ్య, మీస అయిలయ్య, పోశయ్య, హమాలీ వర్కర్స్ నాయకులు ఎర్రబోయిన కనకయ్య, పెరుగు శ్రీనివాస్, జంగిటి కనకయ్య, బర్మ యాదయ్య, అశోక్, సాయి, దాసరి స్వామి బిక్షపతి మల్లయ్య సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా రిక్రూట్ అయిన ఎ.ఆర్ / సివిల్ కానిస్టేబుళ్లకు పోస్టింగ్స్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసిన:ఇంచార్జీ పోలీస్ కమీషనర్...

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) ప్రతినిధి నవంబర్ 30

పోలీస్ పరేడు గ్రౌండ్ యందు నిజామాబాద్ పోలీస్ విభాగంలో నూతనంగా రిక్రూట్ అయిన 344 మంది ఎ.ఆర్ మరియు సివిల్ కానిస్టేబుళ్లకు (పురుషులు / మహిళలు) ఎవ్వరి విభాగంలో వారికి పోస్టింగ్స్ ఇస్తూ నిజామాబాద్ ఇంచార్జీ పోలీస్ కమీషనర్ సి.హెచ్. సింధూశర్మ, ఐ.పి.యస్. ఉత్తర్వులను జారీచేయడం జరిగింది.సివిల్ విభాగంలో మొత్తం 218 కి గాను పురుషులు 150 మంది మహిళలు 68 మంది గలరు.ఎ.ఆర్ విభాగంలో మొత్తం 126 కి గాను పురుషులు 87 మంది, మహిళలు 39 మంది గలరు.ఈ సందర్భంగా అదనపు పోలీస్ కమీషనర్ (అడ్మిన్) కోటేశ్వర రావు మాట్లాడుతూ శిక్షణ పూర్తి చేసుకొని వచ్చిన సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.సిబ్బంది శిక్షణ కాలంలో నేర్చుకున్న నూతన పద్ధతులను మీ సర్వీసు మొత్తం పనికి వస్తాయని,ప్రతీ ఒక్కరు క్రమశిక్షణతో మెలగాలని, ప్రతీ ఒక్కరు తమ



పై అధికారి సూచనలను తూ.చ తప్పకుండా పాటించాలని ఏ విషయం అయినను తమ పై అధికారికి తెలియజేయాలని సూచించారు.ఈ సందర్భంగా ఎ.ఆర్ ఎ.సి.పి నాగయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం రిజర్వు ఇన్స్పెక్టర్స్ సతీష్,శ్రీనివాస్,తిరుపతి, ఆఫీస్ సూపరింటెండెంటులు శంకర్,బషీర్ మరియు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు పండుగ సభ రైతులకు నిజంగా పండగా

తెలంగాణ పత్రిక చారకొండచారకొండ మండల కేంద్రం నుంచి ఎమ్మెల్యే డాక్టర్ చిక్కులు వంశి కృష్ణ పిలుపుమేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండె వెంకట గౌడ్, జమ్మకింది బలరాం గౌడ్ ఆధ్వర్యంలో భూత్పూర్ మండలంలోని అమిస్తాపూర్ గ్రామంలో నిర్వహించిన రైతు పండుగ సభకి మండల కేంద్రం నుంచి భారీగా జనం తరలి వెళ్లారు. ప్రజా పాలన లో రైతులకు అండగా ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలపడానికి మండల అధ్యక్షులు జమ్మకిది బలరాం గౌడ్ అన్నారు. అలాగే మండలంలో జూపల్లి గ్రామాలతో పాటు మండలంలో ఉన్న అన్ని గ్రామాల నుంచి రైతులందరితోపాటు పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు బయలుదేరుతున్నామని ఆయన అన్నారు.



# జీవన్‌రెడ్డి దిష్టిబొమ్మకు శవయాత్ర

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 30

సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, వినయ్‌రెడ్డిలపై మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా నందిపేటలో కాంగ్రెస్ నాయకులు జీవన్‌రెడ్డి దిష్టిబొమ్మకు శవయాత్ర నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేదిలేదని జీవన్‌రెడ్డిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నందిపేట మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# 17 తేమ శాతం రాగానే ధాన్యం కొనుగోలు చేయాలి

### -అదనపు కలెక్టర్ డి.వేణు
### - పెద్దపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించిన అదనపు కలెక్టర్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్-30 (తెలంగాణ పత్రిక): కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం 17 తేమ శాతం రాగానే కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.శనివారం అదనపు కలెక్టర్ డి.వేణు పెద్దపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. పెద్దపల్లి మండలంలోని పెద్దబొంకూర్, కొత్తపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం నాణ్యతను నిరంతరం పరిశీలించాలని, ధాన్యం తేమ శాతం 17 రాగానే



వెంటనే కొనుగోలు చేసి, సెంటర్ కు కేటాయించిన రైస్ మిల్లులకు త్వరితగతిన తరలించే లా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 100% కొనుగోలు చేసిన ధాన్యం వివరాల ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు లేకుండా చూడాలని అన్నారు.ఈ పర్యటనలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 218 మంది కానిస్టేబుళ్లకు పోస్టింగ్ లు

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 30

పోలీసుశాఖలనూతనంగా రిక్రూట్ అయిన సివిల్ కానిస్టేబుళ్లకు పోలీస్ స్టేషన్ లలో పోస్టింగ్ లు ఇస్తూ నిజామాబాద్ ఇన్ చార్జి కమిషనర్ సింధుశర్మ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాకు 218 మంది సివిల్ కానిస్టేబుళ్లను కేటాయించారు. ఈనెల 21న శిక్షణ పూర్తి చేసుకున్న 150 మంది పురుష, 68 మంది మహిళా కానిస్టేబుళ్లను పోలీస్ స్టేషన్ లకు అలాట్ చేస్తూ ఇచ్చారు.



## పదవి విరమణ చేసిన సిబ్బందికి వీడ్కోళ్ళు కార్యాక్రమం



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) ప్రతినిధి నవంబర్ 30 నిజామాబాద్ పోలీస్ శాఖలో నవంబర్ 30న "పదవి విరమణ" చేయడం జరుగుతున్న నేపద్యంలోని వారి వివరాలు... నవంబర్ నెలలో పదవి విరమణ చేసిన సిబ్బంది1.కొంకటి సదానందం, ఆర్.ఎస్.ఐ, పోలీస్ హెడ్క్వార్టర్స్, నిజామాబాద్ పోలీస్ శాఖలో (42) సంఎల సర్వీసు పూర్తి చేసి " పదవి విరమణ " పొందినారు పదవి విరమణ" వీడ్కోలు కార్యాక్రమం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వ హించడం జరిగింది.వీరికి శాలువలతో సత్కరించి" పదవి విరమణ శుభాకాంక్షలు సర్టిఫికేటు(జ్ఞాపికలతో) " ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ అదనపు డి.సి.పి (అడ్మిన్)బి. కోటేశ్వరరావు మాట్లాడుతూ.. పోలీస్ శాఖలో ఎంతో పనివత్తిడితో విధులు నిర్వహించి ఎలాంటిరిమార్కు లేకుండా పదవి విరమణ చేయడం ఎంతో గొప్ప విషయమని,ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పక ఉంటుందని,మీరు డిపార్టుమెంటల్ కు చేసిన సేవలు ఎంతో ఘననీయమని, పదవి విరమణ అనంతరము మీకు ఎలాంటి అవసరం వచ్చిన మీకు ఎల్లవేళల సహాయపడుతామని,మీరు మరియు మీ కుటుంబ సభ్యులు అయురారోగ్యాలతో ఉండాలని,మీ పిల్లల భవిష్యత్తుభాగుండాలని ఆకాంక్షించారు.ఈ వీడ్కోళ్లు సందర్భంగా స్పెషల్ బ్రాంచ్ ఎ.సి.పి ఎస్. శ్రీనివాస్ రావ్,ఆర్మ్డ్ రిజర్వు ఎ.సి.పి నాగయ్య,పోలీస్ కార్యాలయం ఆఫీస్ సూపరింటెండెంట్లు శంకర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం,రిజర్వు ఇన్స్పెక్టర్స్ మరియు వారికుటుంబ సభ్యులు హాజరుకావడం జరిగింది.

# పార్టీ విధేయుడికి పట్టాభిషేకం ..!?

**- తూంకుంట నర్సారెడ్డికి నమ్మిన బంటు..**
**- శ్రీనన్న సైన్యం నిరాశలో ఉందా..!?**
**- 18ఏళ్ల కృషీవలుడికి పార్టీ సత్కారం..**

కుకునూరుపల్లి, నవంబర్ 30,(తెలంగాణ పత్రిక):విరుపాక శ్రీనివాస్ రెడ్డి.. ఉమ్మడి కొండపాక మండలంలో ఈయన పేరు తెలియని వారు ఉండరు. ఈయనది ఉమ్మడి కొండపాక మండలం మేదినీపూర్ అనే చిన్న గ్రామం. ఒకమారుమూల పల్లెటూరు వ్యవసాయ ఆధారిత కుటుంబంలో జన్మించారు. ఈయనది రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం కానప్పటికి ఈయన తండ్రి విరుపాక నర్సారెడ్డి గతంలో ఉపసర్పంచ్ గా పనిచేసారు. పుట్టి, పెరిగిన ప్రాంతానికి సేవ చేయాలన్న తపనతో యుక్త వయసులోనే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతలకు ఆకర్షితులై పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పని చేస్తూనే, సాధ్యమైనంత మేరకు సామాజిక సేవ చేస్తూ ముందుకు సాగుతున్న ఈయనకు కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ వరించే అవకాశం ఉన్నట్లు విశ్వాసనియ వర్గాల సమాచారం.

### కరుడుకట్టిన కాంగ్రెస్ వాది..

చిన్నతనంలోనే రాజకీయాలలో రావాలనే ఆసక్తి ఈయనను కరుడుకట్టిన కాంగ్రెస్ వాది అనే పేరు వచ్చేలా చేసింది. ఎన్నో ఏళు గా కాంగ్రెస్ పార్టీని పట్టుకొని పార్టీ ఏ ఆదేశం ఇచ్చిన ఒక క్రమశిక్షణ గల కార్యకర్తగా పార్టీలో ఈయనకు మంచి గుర్తింపు తెచ్చి పెట్టింది. నేటి రాజకీయాల్లో కండువాలు మార్చే సంస్కృతి ఉన్నప్పటికీ ఈయన మాత్రం పార్టీనే పట్టుకొని వేలాడుతున్నారు. పార్టీ పదేళ్లు అధికారంలో లేకున్నా మండల పార్టీ అధ్యక్షుడిగా తన సొంత ఖర్చులతో పార్టీని ముందుకు తీసుకెళ్లిన దాంట్లో ఈయన పాత్ర కీలకం అని చెప్పుకోక తప్పదు.

తూముకుంట నర్సారెడ్డికి నమ్మిన బంటు..

సిద్దిపేట డీసీసీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి అనుచరుడిగా ఈయనకు మంచి గుర్తింపు ఉంది. జిల్లా రాజకీయాలలో నర్సారెడ్డి ఏ నిర్ణయం తీసుకున్న ఈయన పాత్ర అందులో తప్పకుండా ఉంటుందని ఈయన సన్నిహితులు చర్చికుంటున్నారు. ఒకరకంగా చెప్పాలంటే నర్సారెడ్డి కి సోదరుడిగా, అనుంగు అనుచరుడిగా ఈయన మండల రాజకీయాల్లో చాలా కీలకంగా ఉన్నారు. మండలంలో జిల్లా పార్టీ ఏ నిర్ణయం తీసుకున్న శ్రీనివాస్ రెడ్డి పాత్ర కీలకంగా ఉంటుంది. నర్సారెడ్డి గతంలో ఎమ్మెల్యేగా పోటీ చేసిన సందర్భంలో అధికార బిఆర్ఎస్ అప్పుడు బలంగా ఉన్నప్పటికీ, ఈ నియోజకవర్గం ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి పోటీ చేసినది అయినప్పటికీ, ఈయన మీద ఎంతో ఒత్తిడి ఉన్నా, అధికార పార్టీ ప్రలోభాలకు లొంగకుండా పార్టీ సిద్ధాంతలకు కట్టుబడి, నర్సారెడ్డిపై ఉన్న అభిమానంతో ఈయన కాంగ్రెస్ పార్టీనీ వీడలేదు. పార్టీపై ఉన్న విధేయత, నాయకుడిపై ఉన్న ప్రేమ ఈయనను ఉన్నత పదవులు అధిరోహించేలా చేస్తుంది. ఒక నాయకుడి పట్ల ఈయనకు ఉన్న ప్రేమ, అదే సమయంలో నాయకుడికి ఈయనపై ఉన్న ప్రేమ ఈ మండల రాజకీయాల్లో అందరికి ఆదర్శప్రాయంగా నిలుస్తుంది.



### శ్రీనన్న సైన్యం నిరాశలో ఉందా..!?

మండల రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీకి ఈయన "కేరాఫ్ అడ్రస్" గా మారారు. పదేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేదు. ఏ ఎన్నికైన, ప్రచారం అయినా ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీకి చెప్పుకొదగ్గ క్యాడర్ లేదు. కానీ నేడు మండల రాజకీయం శ్రీనివాస్ రెడ్డి కేంద్రంగా సాగుతుంది. నేడు కాంగ్రెస్ పార్టీ మండలంలో బలంగా ఉంది, చేరికలు జరుగుతున్నాయి. అంటే ఒకటి కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడం, రెండవది శ్రీనివాస్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షునిగా ఉండడం. పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రాగానే మండలంలో శ్రీనివాస్ రెడ్డికి జిల్లా స్థాయి పదవి వస్తుందని అంతటా చర్చ జరిగింది. కార్యకర్తలు కూడా తమ నాయకునికి మంచి పదవి వస్తే చితికిన తమ బతుకులు బాగుద్దాయని అందరు ఆశపడ్డారు. ఎందుకంటే శ్రీనివాస్ రెడ్డి పార్టీకి చేసిన కష్టం కూడా అలాంటిదే. ఒకానొక సందర్భంలో సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ పదవి వరిస్తుందని, ఈయన కూడా రేసులో ఉన్నారనీ, ఒకదశలో పదవి ఖాయం కూడా అయిందని కార్యకర్తలు లోలోపల ఎంతో సంతోష పడ్డారు. కానీ ఆ పదవి హుస్నాబాద్ నియోజకవర్గానికి, మంత్రి పొన్నం ప్రభాకర్ అనుచరుడికి వెళ్లడం శ్రీనన్న సైన్యానికి ఎంతో నిరాశను మిగిల్చింది. కష్టపడ్డ తమ నాయకుడికి ప్రాధాన్యత గల పదవి దక్కలేదని కార్యకర్తలు ఎంతో మధనపడ్డారు. డీసీసీ అధ్యక్షులు నర్సారెడ్డి బుజ్జగింపు మేరకు చల్ల బడ్డ కాంగ్రెస్ క్యాడర్ తమ నాయకుడిని మార్కెట్ కమిటీ చైర్మన్ గా చూడాలన్న ఉత్సాహంతో ఉంది అన్న గుసగుస వినిపిస్తుంది. చూడాలి మరి కాంగ్రెస్ పార్టీ క్యాడర్, శ్రీనన్న అభిమానుల కోరిక తీరాలంటే మరెన్ని రోజులు ఆగాలో..

### 18ఏళ్ల కృషీవలుడికి పార్టీ సత్కారం..

తన రాజకీయ ప్రస్థానాన్ని కాంగ్రెస్ తోనే ప్రారంభించిన శ్రీనివాస్ రెడ్డి. 18ఏళ్లుగా ఇదే పార్టీలో కొనసాగుతున్నారు. పార్టీ అధికారంలో ఉన్నా, లేకున్నా పార్టీ కోసం అంకితభావంతో పని చేస్తున్నారు. ఏనాడు పదవుల కోసం ఆరాటపడకుండా ఒకే పార్టీని అంటుపెట్టుకొని ఉన్నారు. దేశంలో "జంపింగ్ జపాంగ్" ల పర్వం కొనసాగుతుంది. గ్రామ స్థాయిలో ఒక మామూలు కార్యకర్తగా ఉండి, తమ నాయకుడు కూడ ఒకానొక సందర్భంలో వేర్వేరు కారణాలతో పార్టీలు మారుతున్నప్పటికి నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేస్తున్న శ్రీనివాస్ రెడ్డి లాంటి పార్టీకి విధేయత కల్గిన కార్యకర్తల గురించి, ఈ సందర్భంలో చెప్పుకోవడం మాత్రం తప్పదం లేదు. పార్టీకి విధేయత ఉండే వాళ్లకు సముచిత స్థానం లభిస్తుంది అని చెప్పడంలో కాంగ్రెస్ పార్టీ తీసుకున్న ఈ నిర్ణయం పార్టీకి విధేయతగా ఉంటున్న ప్రతి కార్యకర్తలో భరోసాను నింపే కార్యక్రమంగా కార్యకర్తలు సంబరపడుతున్నారు. చూడాలి మరి పార్టీ అధికారంలోకి రావడంలో కృషి చేసిన కార్యకర్తల పట్ల భవిష్యత్ లో పార్టీ వారిని సంతృప్తి పరిచేందుకు ఎలాంటి నిర్ణయాలు తీస్కుంటుందో. 18ఏళ్లుగా పార్టీ నీ పట్టుకొని ఉన్న శ్రీనివాస్ రెడ్డికి పార్టీ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవీతో సత్కారం చేయనుంది.

### విరుపాక శ్రీనివాస్ రెడ్డి అను నేను..

పార్టీకి సుధీర్గకాలం సేవలందించిన తమ నాయకుడి ప్రమాణ స్వీకారం రోజు కోసం పార్టీ క్యాడర్, అభిమానులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు, బాణసంచా కాల్చి తమ నాయకునికి శు భాకాంక్షలు తెలుపడం కోసం ఎదురుచూస్తున్నారు. జిల్లా పార్టీ ఆ రోజు ఎలాంటి ఏర్పాట్లు చేస్తుందో, అతిథులుగా ఎవరిని ఆహ్వానిస్తుందో, ఎంత మందితో సభను నిర్వహించేందుకు సమాయత్తం అవుతుందో చూడాలి.. ఆ సభ యొక్క పూర్తి పిక్చర్ రావాలంటే శ్రీనన్న అభిమానులు మరిన్ని రోజులు వేచిచూడాలి..

## రాష్ట్ర స్థాయి పోటీలకు బయలుదేరిన మెదక్ రగ్బీ టీమ్

చేగుంట ప్రతినిధి నవంబర్ 30: తెలంగాణ పత్రిక: ఈనెల ఐదున చేగుంట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజి గ్రౌండ్ లో జరిగిన ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి క్రీడల పోటీలకు రగ్బీ సెలెక్షన్ లో భాగంగా మెదక్ జిల్లాకు సెలెక్ట్ అయిన క్రీడాకారులతో ఈ నెల 30, డిసెంబర్ 1,2 వ తేదీలలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని స్టేడియం గ్రౌండ్ లో జరిగే యస్.జి. ఎఫ్ అండర్ 14 రాష్ట్ర స్థాయి క్రీడల పోటీలకు జిల్లా జట్టు తరలి వెళ్ళడం జరిగిందని కొచ్ కారణం గణేష్ రవికుమార్ తెలిపారు.గత సంవత్సరం మెదక్ జిల్లా క్రీడల పోటీలకు బాలికల జట్టు ద్వితీయ స్థానం సాధించగా,బాలుర జట్టు క్రీడల పోటీల్లో తృతీయ స్థానం సాధించిందని ఆయన తెలిపారు. ఈ క్రీడల పోటీల్లో అండర్ 14 బాలికల జట్టులో లాస్య,కావ్య,ప్రవస్వీ,దేవి,కల్పన,విలక్షణ,శ్రావణ భార్గవి,నివేదిత,సాహితీ,శ్రావణి,అనురాధ,ఆశ్వి బాలుర విభాగంలో బాలు,కార్తీక్,దీక్షిత్,లక్ష్మణ్,నవదీప్,నందు,సాయితేజ,గణేష్,సాయి



నయన్, శ్రీరామ్,శివకుమార్,నమృత్,టీమ్ కోచ్ లుగా మల్లీశ్వరి,శ్రీనాథ్ టీమ్ మేనేజర్లు గా ప్రవీణ్,నర్సింలు వ్యవహరిస్తున్నారని కరణం గణేష్ రవికుమార్ ఆయన తెలిపారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం అందజేత

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 30 (తెలంగాణ పత్రిక):- జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా మంచిర్యాల, వరంగల్, ఖమ్మం, విజయవాడ జాతీయ రహదారి 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో జాతీయ రహదారి విస్తరణలో బాధితులు కోల్పోయిన వివరాలను మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ రహదారి 163జి 384 కిలోమీటర్ల మేర ఉంటుందని, రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన వారి జాబితా ప్రకారం బాధితులకు నష్టపరిహారం చెల్లించడం జరిగిందని, ఆర్బిట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మొదటి జాబితాలో పరిహారం అందని అర్హత గల వారు సంబంధిత పత్రాలు, బ్యాంక్ పాస్ పుస్తకాలతో సంప్రదించినట్లయితే రికార్డులు పరిశీలించి సరిగ్గా ఉన్నట్లు నిర్ధారణ జరిగితే సంబంధిత లబ్దిదారుల నుండి అక్విటెన్సీ తీసుకొని పరిహారం చెల్లించే విధంగా చర్యలు



తీసుకోవాలని తెలిపారు. భూములలో చెట్లు, బోర్లు, పైప్‌లు ఉన్నట్లయితే సంబంధిత ఫొటోలు తీసుకొని ప్రక్క భూమి రైతు వద్ద సంతకం తీసుకొని తహశిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని, నిర్దేశిత ధరల ప్రకారం పరిహారం చెల్లించడం జరుగుతుందని, నష్టపోయిన వారు ఆలస్యం చేయకుండా త్వరగా దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుండె ఆపరేషన్ నిమిత్తమై సకాలంలో ఓ నెగిటివ్ రక్తం అందజేత

**- రక్తదానంతో ఆదర్శంగా నిలుస్తున్న రక్తదాత పర్ష తృషాల్..**
**- ఐవిఎఫ్ సేవాదళ్,రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు..**

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 30:హైదరాబాదులోని ప్రైవేట్ వైద్యశాలలో 19 సంవత్సరాల బాలుడు లంక దైవిక్ కు గుండెత వ్యాధితో బాధపడుతున్నడంతో ఆపరేషన్ నిమిత్తమై ఓ నెగిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన పర్ష వెంకటరమణ ప్రభుత్వ ఉపాధ్యాయులు యొక్క చిన్న కుమారుడు పర్ష తృషాల్ ఓ నెగిటివ్ రక్తాన్ని సకాలంలో అందజేసి ఉండ ఆపరేషన్ విజయవంతంగా పూర్తి కావడానికి సహకరించడం జరిగిందని అన్నారు.కుటుంబంలోని తండ్రి తో పాటు ఇద్దరు కుమారులు అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి కావలసిన రక్తాన్ని అందజేస్తూ ఆదర్శంగా నిలవడం అభినందనీయమని వీరిని స్ఫూర్తిగా తీసుకొని రక్తదానానికి ముందుకు రావాలని సకాలంలో రక్తాన్ని అందజేసిన రక్తదాతకు ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా



తరఫున అభినందనలు తెలియజేశారు.దేశవ్యాప్తంగా లక్షలాదిమందికి ప్రతినిత్యం రక్తం అవసరం ఉంటుందని ఆ రక్తాన్ని సకాలంలో అందజేయకపోతే వారి ప్రాణాలే పోయే పరిస్థితులు ఏర్పడతాయని రక్తదానానికి ముందుకు రావాలని రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాడాలని అన్నారు.

## నిజామాబాద్ ప్రజలు ఈ దిగువ నిబంధనలు తూ.చ తప్పకుండా పాటించాలి

**- ఇంచార్జీ పోలీస్ కమీషనర్ వెల్లడి...**

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) ప్రతినిధి నవంబర్ 30ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా విగ్రహాలను ప్రతిష్టించరాదు.ముఖ్యంగా జనరద్దీగా ఉండే ప్రాంతాలు పార్కులు.ఐలాండ్ ప్రభుత్వ భవనాలు లాంటి చోట్ల ఎటువంటి విగ్రహాలను ఏర్పాటు చేపట్టరాదు. విగ్రహాల ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలోని కమిటీ యొక్క అనుమతులు తప్పనిసరిగా పొందవలసి ఉంటుంది.ఎక్కువ శబ్దంతో డి.జే లను ఏర్పాటు చేయరాదని, ఇలా చేయడం వల్ల దీర్ఘకాలికంగా అనారోగ్యంతో బాధపడే వృద్ధులు, చిన్న పిల్లలు మహిళలు ఇబ్బంది పడే అవకాశాలు ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. రెసిడెన్షియల్ స్థలంలో, కమర్షియల్ స్థలాల్లో రాత్రి సమయంలో 55 డెసిబెల్స్ సౌండ్ వాడాలని రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు డి.జే ల సౌండ్ సిస్టం పూర్తిగా నిషేదం గలదు. పోలీసుల అనుమతి తప్పనిసరి తీసుకోవాలి.ఊరేగింపులు,బహిరంగ సభల్లో పరిమితులకు మించిన ధ్వని శబ్దం ఉత్పత్తి చేసే డి.జేలు సౌండ్ సిస్టంలు నిజామాబాద్ కమీషనరేటు పరిధిలో నిషేదం గలదు. ఎవరైనా సభలు, సమావే శాలు జన సంచార ప్రదేశాల్లో లౌడ్ స్పీకర్లు పెట్టాలని భావిస్తే సంబంధిత అధికారుల నుండి ముందస్తుగా అనుమతి తీసుకోవాలి. 500 మందితో కూడిన సమావేశాలు లేదా సభలు నిర్వహించాలని భావిస్తే సంబంధిత అసిస్టెంటు పోలీస్ కమీషనర్ అనుమతి తప్పనిసరి. 500 మంది కంటే ఎక్కువ జనాలతో కూడిన కార్యక్రమనికి 72 గంటల ముందుగా పోలీస్ కమీషనర్ అనుమతి తీసుకోవాలి.మాల్స్,సినిమా థియేటర్స్, హెూటల్స్, ఎగ్జిబిషన్, బిజినెస్ ప్రదేశాల వద్ద ప్రజల కోసం సెక్యూరిటి నిబంధనలు తప్పనిసరి పాటించాలి. ప్రతీ ఒక్కరు క్యూ పద్దతిని తప్పనిసరి పాటించాలి.డ్రోన్ల వాడకం వలన ఎక్కువ ప్రమాదాలు పొంచి ఉన్న నేపద్యంలో నియంత్రణ చర్యలు తీసుకోవడం జరగుతుందని,ఈ డ్రోన్ల ఉపయోగం వలన జనజీవనానికి విఘాతం కలగడమే కాకుండా శాంతి భద్రతలకి విఘాతం వాటిల్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, ఎవరయినా ప్రజా ప్రయో జనాల దృష్ట్యా ప్రారంభించదలచినచో ముందస్తుగా సంబంధిత ప్రభుత్వ సంస్థలు, పోలీసు మరియు ఏవియేషన్ అధికారుల నుండి క్లియరెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలి.జిల్లాలో నకిలీ గల్ఫ్ ఏజెంట్లకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పాస్పోర్టు, వీసా, రవాణా, టూరిస్ట్ తదితర సేవలు కల్పిస్తామని, మాయమాటలు చెప్పి చాలా మంది గల్ఫ్ ఏజెంట్లు అనదికారికంగా వ్యాపారాలు నిర్వహిస్తూ అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు. కావున జిల్లా ప్రజలు గల్ఫ్ ఏజెంట్లకు తమ ఇల్లు అద్దెకు ఇచ్చే ముందుజాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. అటువంటి వారు అద్దెకు వస్తే ముందస్తుగా వారి సమాచారాని సంబంధిత పోలీసు స్టేషన్ వారికి తెలియజేయండి. ఎవరైనా అనుమానస్పదంగా కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి.నిజామాబాద్ జిల్లాలో " ఎ" (పెద్దలు) సర్టిఫికేట్ పొందిన సినిమాలను మైనర్లు చూడటానికి థియేటర్లను అనుమతించరాదు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వ్యక్తులు నిజామాబాద్ వీదుల్లో చట్టాన్ని గౌరవించే పౌరుల పట్ల ముఖ్యంగా మహిళలు మరియు పిల్లల పట్ల అసభ్యకరమైన, వికృత మరియు అసభ్యకరమైన ప్రవర్తన ను ప్రదర్శిస్తున్నట్లు నివేధికలు సూచిస్తున్నాయి. సాధారణంగా రోడ్డు వినియోగదారులకు మరియు ముఖ్యంగా మహిళలు మరియు పిల్లలకు చికాకు మరియు ఆటంకము కలిగించి ప్రజా ప్రశాంతతకు దారితీస్తుంది.కావున బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడాన్ని నిషేధిస్తూ ఆదేశాలు జారీచేయడం జరిగింది.ముఖ్యగమనిక:పైన తెలియజేసిన నిబంధనలను ఎవ్వరయిన అతిక్రమించిన యెడల వారిపై సంబంధిత చట్టాల ప్రకారం తగు చర్యలు తీసుకోవడానికి నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్, డివిజన్లోని పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్. ఓలకు / ఎస్.ఐలకు నిజామాబాద్ ఇంచార్జీ పోలీస్ కమీషనర్ సి.హెచ్. సింధూశర్మ, ఐ.పి.యస్. అధికార ఉత్తర్వులను జారీచేయడం జరిగింది.ఇట్టి ఉత్తర్వులు తేది 01-12-2024 నుండి తేది : 15-12-2024 వరకు అమలులో ఉంటుంది కావున ప్రజలందరూ సంబంధిత పోలీస్ అధికారులకు సహకరించగలరని తెలిపారు.

## సీఎం నిధులతో మల్లాపూర్ డివిజన్ అభివృద్ధికి మరింత కృషి చేస్తాం

**- మలి అనిల్ కుమార్**
**- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్ , నవంబర్ 30( తెలంగాణ పత్రిక)ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి చొరవతో మల్లాపూర్ డివిజన్ లోని పలు రోడ్డు పనులకోసం సీఎం నిధులతో 60 లక్షల రూపాయలు మంజూరు చేసిన సందర్భంగా శనివారం గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ రానున్న రోజులలో సీఎం నిధులతో మల్లాపూర్ డివిజన్ అభివృద్ధికి మరింత కృషి చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి మల్లాపూర్ లో అనేక అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు బెల్లం శ్రీనివాస్, పీ.జీ .సుదర్శన్,జమీలా బేగం,మక్తాల బాలరాజ్ గౌడ్,దంతూరి రాజు గౌడ్, ఎం.శ్రీనివాస్ రెడ్డి,మల్లాపూర్ కాంగ్రెస్ అధ్యక్షులు కప్పరా సాయి గౌడ్, మల్లాపూర్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కోయగూర



బాలరాజ్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ జానీ భాయ్, జోష్, జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్,సెక్రటరీ రూపేందర్, ఎస్. వి .కిట్టు,కరుణాకర్ గౌడ్ ,చారీ,సురేష్,వర్మ,మైనారిటీ అధ్యక్షులు ఫాస్సిద్దీన్,సోనీ గౌడ్, నజ్మా, మహిళా అధ్యక్షురాలు శైలజ, జనరల్ సెక్రటరీ ఇంతియాజ్ బేగం,వర్కింగ్ ప్రెసిడెంట్ లావణ్య, జాయింట్ సెక్రటరీ ఇజరోతబోను, ఎస్ సి. సెల్ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మి,అక్కుహరి,వినేష్,గోవింద్,రఘు,సురేష్,ఇమ్రాన్ తదితరులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు మరియు బస్తి వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉప్పల్ మిని శిల్పారామం లో సాంస్కృతిక కార్యక్రమాలు, అలరించిన శ్రీకృష్ణ పారిజాతం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 30 ( తెలంగాణ పత్రిక)ఉప్పల్ మినీ శిల్పారామం లో అమెరికా సంయుక్త రాష్ట్రాలలో గల మేరీల్యాండ్ రాష్ట్ర కేంద్రంగా ప్రముఖ నాట్య గురువు డాక్టర్ శుభ మార్వాడ ప్రణవ నాట్యం సంస్థ ను ఏర్పరచి ఎంతోమంది కూచిపూడి కళాకారులను తీర్చి దిద్దారు . ఆ శిష్యులతో శనివారం మినీ శిల్పారామం ఉప్పల్ యందు "శ్రీ కృష్ణ పారిజాతం" నృత్య ప్రదర్శన ఇచ్చారు. శ్రీకృష్ణుడిని కలవడానికి వచ్చిన నారదుడు రుక్మిణి దేవి కి పారిజాత పుష్పాన్ని ఇస్తాడు ఆ విషయం తెలిసి సత్యభామ అలుగుతుంది.అపుడు శ్రీకృష్ణుడు ఏకంగా పారిజాత చెట్టు నీ తీసుకొచ్చి సత్యభామ పెరట్లో నాటుతాడు. ఆ పుష్పాలు రుక్మిణి దేవి పెరట్లో వాలడం ఇద్దరికీ గొడవ జరగడం , సత్యభామ అహంకారాన్ని వీడి తప్పులు తెలుసుకొని కృష్ణుడిని వేడుకోవడం ఈ ఘట్టాలను కళాకారులూ ప్రనూష రెడ్డి, అంబికా శ్రీ, ప్రణవి, సంధ్య, నర్తించారు.గురువు గారు డాక్టర్ శుభ మార్వాడ నట్టువాంగం, పై సహకరించారు

## ఉచిత బియ్యం మరో నాలుగేళ్లు పొడిగింపు..!

ఇబ్రహీంపట్నం: పేదలకు అందిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని మరో నాలుగేళ్ల పాటు కేంద్ర ప్రభుత్వం ఉచితంగా అందించనుంది. కరోనా విపత్తుకు ముందు రేషన్ కార్డు దారులకు ఒక్క రూపాయికి కిలో బియ్యాన్ని అందజేశారు. కరోనా సమయంలో కేంద్రం పేదలకు ఉచితంగా రేషన్ బియ్యాన్ని పంపిణీ చేయడం ప్రారంభించగా ప్రస్తుతం మరో నాలుగేళ్ల పాటు ఇవ్వాలని నిర్ణయించింది. ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ అన్న యోజనలో భాగంగా రేషన్ కార్డుదారులకు కేంద్రం బియ్యాన్ని పంపిణీ చేస్తుంది. జిల్లాలో సుమారు 3 లక్షల వరకు రేషన్ కార్డులుండగా సుమారు 6 లక్షల మంది లబ్ధిదారులున్నారు. నెలకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున బియ్యాన్ని అందజేస్తున్నారు. గతంలో ఒక్క రూపాయి కిలో బియ్యాన్ని అందజేయగా కరోనా నుంచి ఉచిత పంపిణీ చేస్తున్నారు. తాజాగా కేంద్రప్రభుత్వం ఉచిత బియ్యం పంపిణీని మరో నాలుగేళ్ల పాటు అమలు చేయాలని నిర్ణయించింది. దీంతో జిల్లాలో 6 లక్షల మందికి లబ్ధి కలగనుంది. ఉచితంగా బియ్యాన్ని పంపిణీ చేయడం ద్వారా పేదలకు మేలు జరుగుతుందని పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు పోషకాహార లోప నివారణకు కేంద్ర ప్రభుత్వం చౌకధరల దుకాణాల్లో అందించే బియ్యంలో ఫోర్టిఫైడ్ బియ్యాన్ని కలుపుతున్నారు. ఈ బియ్యం అనేక పోషకాల మిలితం. ఒక క్వింటాల్ బియ్యంలో ఒక కిలో ఫోర్టిఫైడ్ బియ్యాన్ని కలుపుతున్నారు.

# కేటీఆర్. ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ కుట్రపన్ని ప్రభుత్వంపై ఫుడ్ సైజనింగ్ చేయించి దుష్ప్రచారం చేస్తున్నారు

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 30. కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ ??ఘటనలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, రిటైర్డ్ బ్యూరో క్రాట్, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌తో కలిసి ప్రభుత్వంపై కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు.ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ ఆదరణ చూసి ఇక బిఆర్ఎస్ పార్టీ అంతరించిపోతుందని భయపడి కాంగ్రెస్ పథకాలపై దుష్ప్రచారం చేస్తున్నారురైతు భరోసా ఇచ్చాము. ఒకే దఫా 19 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసి 70 శాతం మంది రైతులకు లబ్ధి పొందేలా చేశాం ఇంకా 3 వేల కోట్లు రుణము చేయబోతున్నాందీనిపై కూడా రైతులకు రుణమాఫీ కాలేదని కుట్ర పన్నుతున్నారుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యకు ప్రాముఖ్యత ఇస్తూ సంక్షేమ హాస్టల్స్ లో డైట్, కాస్మొటిక్ చార్జీలను పెంచడం తో పేద విద్యార్థులలో విద్య పట్ల ప్రభుత్వ చర్యల పట్ల ఆసక్తి, విశ్వసనీయత పెరిగింది. దీన్ని దెబ్బతీసి ప్రభుత్వ ప్రతిష్ఠతను దిగజార్చేందుకు విద్యార్థులలో ఆత్మ స్థైర్యాన్ని దెబ్బతీసేందుకు బిఆర్ఎస్, ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ చేస్తున్న భారీ కుట్ర నే ఈ ఫుడ్ పాయిజన్అధికారం లో ఉన్నపుడు బిఆర్ఎస్ నాయకులు ఇష్టమున్నట్టు దోచుకున్నారు.రాష్ట్రాన్ని అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడి దోచు కొని నాశనం చేసిన బిఆర్ఎస్ లక్షల కోట్ల అప్పులు చేసి ఆర్థికంగా రాష్ట్రాన్ని దివాళా తీశారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని రకాల హామీలను నెరవేర్చేందుకు కృషి చేస్తుంది.కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రతి అభివృద్ధి పై ప్రజలకు ఉపయోగపడే మంచి కార్యక్రమాలపై బిఆర్ఎస్ అబద్దాలు ప్రచారం చేస్తూ రాజకీయంగా పూట గడుపుకుంటుంది 50 వేల ఉద్యోగాలు 10 నెలలలో ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది.. 10 ఏళ్లలో చేయలేని పనులు ఒక సంవత్సరంలో చేసి చూపించాము.ఇచ్చిన హామీల.ప్రకారం మహిళలకు బస్ ఉచిత ప్రయాణాలు, 200 యూనిట్ల కరెంట్, 500 రూపాయలకే సిలిండర్, ఆరోగ్య శ్రీ పథకాలు లాంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నాంఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు. పట్టణ యువజన అధ్యక్షుడు గుడుగుల శ్రీనివాస్ బ్లాక్



కాంగ్రెస్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్. లీగల్ సెల్ అధ్యక్షులుదేవరాజు గౌడ్. కౌన్సిలర్ ప్రసాద్. యువజన కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్(చందు)పంతులు శీను. తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల సురక్షిత,భద్రత కోసం మై ఆటో ఇస్ సేఫ్

**- ప్రయాణికులకు ఆటోలో సురక్షితంగా ప్రయణిస్తున్నామనే నమ్మకం కలిగించాలి.**

**- జగిత్యాల పట్టణంలోని 1500 ఆటోలకి క్యూఆర్ కోడ్ తో అనుసంధానం**

**- ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, పరిమితి లోపు ప్రయాణికులను ఎక్కించుకోవాలి**

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్**

జగిత్యాల,నవంబర్ 30(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)ప్రయాణికుల సురక్షిత, భద్రత కోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ఆటో రిక్షాల సర్వీసెస్ వాహన యాజమాన్యం నుండి అవసరమైన డాక్యుమెంట్లు,సమాచారం సేకరించి డిజిటలైజ్ చేసిన తర్వాత క్రోడీకరించిన సమాచారంను మై ఆటో ఇస్ సేఫ్ అప్ క్యూ ఆర్ కోడ్ ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ జిల్లా పోలీస్ గ్రౌండ్ లో శనివారం రోజు ప్రారంబించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...జగిత్యాల పట్టణంలో సుమారు 1500 ఆటో లకు (ఆటో ముందు, వెనక, డ్రైవర్ సీట్ వెనకాల ప్రయాణికులకు కనిపించే విధంగా) స్టిక్కరింగ్ చేయడం జరిగిందని రాబోవు కాలంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి ఆటోకు కూడా ఈ స్టిక్కరింగ్ చేయడం జరుగుతుందన్నారు. ప్రయాణికులు ఎవరైనా ఆటోలో ప్రయాణించే





ముందు మొదటగా ఆ ఆటోకు "మై ఆటో ఇస్ సేఫ్" అనే స్టిక్కరింగ్ ఉందా అని గమనించాలని అన్నారు. ఆటోలో ప్రయాణిస్తున్నప్పుడు ఆటో డ్రైవర్ మీతో అసభ్యంగా ప్రవర్తించిన, దురుసుగా మాట్లాడిన, మరేయితర సమస్యలు ఎదుర్కొన్న మీరు ప్రయాణిస్తున్న ఆటో డ్రైవర్ సీట్ వెనకాల గల క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసిన వెంటనే అట్టి ఆటో డ్రైవర్ కు సంబంధించిన పూర్తి సమాచారం మీ మొబైల్ నందు కనిపిస్తుంది వాటితో పాటుగా ఎమర్జెన్సీ కాల్,ఎమర్జెన్సీ కంప్లైంట్ ఆప్షన్స్ రావడం జరుగుతుందన్నారు.ఎమర్జెన్సీ కాల్ లేదా టెక్స్ట్ రూపంలో స్పందించినప్పుడు ప్రయాణికులు ప్రయాణిస్తున్న ప్యాసింజర్ వాహనం యొక్క లైవ్ లొకేషన్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ కి వెళ్తుంది వారు వెంటనే దగ్గరలో ఉన్న పోలీస్ వారికి సమాచారం అందవేయడంతో వెంటనే స్పందించి వాహనం యొక్క లైవ్ లొకేషన్ కి చేరుకుంటారని అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు "మై ఆటో ఇస్ సేఫ్" స్టిక్కరింగ్ పోస్టర్ ను రిలీజ్ చేస్తూ, ఆటో డ్రైవర్లకు అందించడం జరిగింది. ఎస్పీగారు స్వయంగా ఆటో లో కూర్చొని క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసిన అనంతరం వివరాలను తెలియజేశారు.ఆటోలో ప్రయాణిస్తున్నప్పుడు డ్రైవర్ ప్రయాణికులతో అసభ్యకరంగా ప్రవర్తించిన,ర్యాష్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్,హిట్ అండ్ రన్ చేసిన ఈ అప్ ద్వారా కంప్లైంట్ చేయవచ్చు అన్నారు.ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ ట్రాఫిక్ నియంత్రణలో భాగస్వామ్యం కావాలని, ఆటో లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దు అని పరిమితి మించి ఎక్కించుకుంటే చర్యలు తీసుకుంటాం అన్నారు.మద్యం తాగి వాహనాలు నడపడం నేరం అని డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టు పడితే వాహనాలు సీజ్ చేసి కేసు నమోదు చెస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్, ఆర్టీవో శ్రీనివాస్, టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, రూరల్ సీఐ కృష్ణ రెడ్డి, క్యూఆర్ కోడ్ అప్ రుపకర్త రమేష్ రెడ్డి, ఆర్ ఐ వేణు, ట్రాఫిక్ ఎస్. ఐ మల్లేశం, పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు,ఓనర్స్ పాల్గొన్నారు..

## మీ జిమెయిల్ స్టోరేజీ పూర్తిగా నిండిపోతే ఇలా చేస్తే సరిపోతుంది!

నేటి యాంత్రిక కాలంలో జిమెయిల్ అకౌంట్ లేకుండా ఏ ఒక్కరు ఉండరు అనేది తెలిసిన విషయమే. అదేవిధంగా స్మార్ట్ ఫోన్ ఉన్న ప్రతి ఒక్కరికి జీమెయిల్ అకౌంట్ అనేది ఉంటుంది. ఎందుకంటే ఈమెయిల్ అకౌంట్ లేకుండా అసలు ఫోన్ ఆన్ చేయడమే చాలా కష్టం. ఆండ్రాయిడ్ ఫోన్లలో ఇది తప్పనిసరి కావడంతో జిమెయిల్ అకౌంట్ అనేది తప్పనిసరి అయిపోయింది. అయితే గత కొంతకాలంగా స్మార్ట్ ఫోన్ యూజర్లను ఒక సమస్య వేధిస్తోంది. నీ జీమెయిల్ స్టోరేజీ 15 జిబి పూర్తిగా అయిపోయిందని ఓ మెసేజ్ వస్తూ, ఇంకాస్త స్పేస్ కావాలంటే కొనుగోలు చేయమని గూగుల్ మెసేజ్ లు పెడుతుండడంతో చాలామంది వినియోగదారులు కంగారుపడుతున్నారు. అయితే ఇక్కడ అందరికీ స్పేస్ కోసం డబ్బులను వెచ్చించే స్తోమత అందరికీ ఉండకపోవచ్చు. సాధారణంగా ఫోన్ వాడుతున్న ప్రతి ఒక్కరూ, ఫోటోలు వీడియోలు క్రమం తప్పకుండా తీయడంతో, ఆ 15 జిబి కొద్ది సమయంలోనే బ్యాకప్ రూపంలో నిండిపోవడంతో ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నాయని ఇట్టే మనం అర్థం చేసుకోవచ్చు. అయితే అలాంటప్పుడు కొన్ని చిట్కాలు ద్వారా స్టోరేజీని మ్యారేజ్ చేసుకోవచ్చని కొంతమంది నిపుణులు చెబుతున్నారు. దానికోసం గూగుల్ స్టోరేజ్ ఆప్షన్ లోకి వెళ్లి 'క్లీన్ అప్' ఆప్షన్ ఎంచుకొని అవసరమైన డేటాను ఉంచుతూ, అవసరం లేని డేటాను డిలీట్ చేయడం ద్వారా కొంత మేర స్పేస్ సంపాదించవచ్చు. అదేవిధంగా, ఎక్కువ



మోతాదులో స్పేస్ ఆక్యుపై చేసిన ఫైళ్లను కంప్రెస్ (కుదించడం) చేయడం ద్వారా మరికొంత స్పేస్ పునరుద్ధరణ చేయవచ్చు. అదేవిధంగా ఎక్కువగా ఎవరైనా గూగుల్ క్రోమ్ వంటి వాటిని వాడినట్లయితే, అందులోని గత హిస్టరీని తొలగించడం ద్వారా కొంతమేర స్పేస్ సంపాదించవచ్చు. ఇక స్మార్ట్ ఫోన్లు ఉపయోగిస్తున్నటువంటి ప్రతి ఒక్కరు తెలుసుకోవలసిన విషయం ఏమిటంటే, మీరు ఎలాంటి ఫోటోని క్లిక్ చేసిన, అది గూగుల్ క్లౌడ్ లో స్టార్ కాబడుతుంది కాబట్టి, అవసరమైనప్పుడు మాత్రమే మీ ఫోన్ కెమెరాను వాడవలసిందిగా నిపుణులు సూచిస్తున్నారు.

# 35 శాతమే వేతన పెంపు

బోయింగ్ కంపెనీ ప్రతిపాదనకు కార్మికుల తిరస్కారం రెంటాన్ (వాషింగ్టన్) : వేతనాల పెంపుపై బోయింగ్ కంపెనీ తాజాగా చేసిన ప్రతిపాదనలను ఫ్యాక్టరీ కార్మికులు వ్యతిరేకించారు.తమ ధర్నాను కొనసాగించారు. వేతనాల పెంపు కోరుతూ గత ఆరు వారాలుగా కార్మికులు కొనసాగుతున్న సమ్మె కారణంగా బోయింగ్ ఫ్యాక్టరీలో ఉత్పత్తి నిలిచిపోయింది. కంపెనీ యాజమాన్యం ఇచ్చిన కాంట్రాక్ట్ ఆఫర్‌పై బుధవారం ఓటింగ్ జరిగిందని, ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ మెషినిస్ట్స్ అండ్ ఏరోస్పేస్ వర్కర్స్ సభ్యులు 64శాతం మంది దీన్ని వ్యతిరేకించారని స్థానిక యూనియన్ నేతలు తెలిపారు. ఏటికేడాది కంపెనీ కార్మికులను మోసం చేస్తూ సరిగా వ్యవహరించనప్పుడు అందుకు తగిన పర్యవసానాలు వుంటాయన్నది సుస్పష్టమని, ఇందుకు సాక్ష్యాలు కూడా వున్నాయని ఐఎఎం డిస్ట్రిక్ట్ 751 యూనియన్ అధ్యక్షుడు జాన్ హెూల్డెన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కంపెనీ ఈ ఓటింగ్‌పై వెంటనే ఎలాంటి వ్యాఖ్య చేయలేదు.జనవరిలో అలాస్కా ఎయిర్‌లైన్స్ విమానం తలుపు ఊడిపోయిన నేపథ్యంలో పలు సంస్థల దర్యాప్తులను ఎదుర్కొంటున్న బోయింగ్‌కు ఇదొక సవాళ్ల సంవత్సరంగా మారింది. అటువంటి పరిస్థితుల్లో సెప్టెంబరు 13న ఈ వివాదం




రేగింది. ఈ సమ్మె కారణంగా కంపెనీకి నగదు అందుబాటులో లేకుండా పోయింది. నాలుగేళ్ల కాలంలో 35శాతం వేతనాలు పెంచుతామన్నది కంపెనీ ఇచ్చిన తాజా ఆఫర్. తొలుత కంపెనీ ఇచ్చిన ఆఫర్ 25శాతం పెంపు కావడంతో కార్మికులు సమ్మె చేపట్టారు. ఆరు వారాల సమ్మె నేపథ్యంలో కంపెనీ తాజాగా 35శాతానికి పెంచింది. దాన్ని కార్మికులు తిరస్కరించారు. మూడేళ్ల కాలంలో 40శాతం వేతనాలను పెంచాలని యూనియన్ డిమాండ్ చేస్తోంది.

# సూపర్ హిట్ జోడి...



అమరావతి: ఒకరేమో సీఎం.. మరొకరేమో డిప్యూటీ సీఎం.. వారిద్దరి లక్ష్యం ప్రజాసంక్షేమ పాలన సాగించడమే. అయితే ఒకరిది సుధీర్ఘ రాజకీయ చరిత్ర.. మరొకరిది అందుకు భిన్నమైనా ఊహించని రీతిలో రాజకీయ రంగప్రవేశం చేసి, సక్సెస్ అయ్యారు. అంతవరకు ఒకే కానీ.. అనతి కాలంలోనే డిప్యూటీ సీఎంగా ప్రజల మన్ననలు పొందడమే కాక, ఏకంగా పల్లెలనుఅభివృద్ధి బాటలో పయనింపజేసేందుకు భారీ ప్రణాళిక రూపొం దించారు ఆయన. అందుకు సీఎంగా సుధీర్ఘ అనుభవం గల ఆ నేత.. తన ప్రభుత్వంలో భాగమైన డిప్యూటీ సీఎంకు అభినందనలు తెలిపారు. ఇంతకు అభినందించిన సీఎం చంద్రబాబు అయితే..అభినందనలు అం దుకున్న వారు ఎవరో మళ్లీ ప్రత్యేకంగా చెప్పాలా.. ఆయనే ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక.. పాలనా పరమైన అంశాలపై డిప్యూటీ సీఎం పవన్ అనతికాలంలోనే పట్టు సాధించారు. అంతేకాదు తనకు అప్పగించిన అటవీ, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలపై పూర్తి అవగాహనతో అడుగులు వేస్తున్నారు పవన్. అందుకే కాబోలు తొలుత విస్తృత సమావేశాలు నిర్వహించి, తన శాఖల స్థితిగతులు అన్నీ తెలుసుకున్నారు. ఇక మంత్రిగా రంగంలోకి దిగిన తొలిసారే.. రాష్ట్రవ్యాప్త పల్లెపండుగకు పవన్ పిలుపునిచ్చారు. ఈనెల 14 నుండి 20వతేదీ వరకు అన్ని పంచాయతీలలో పంచాయతీ వారోత్సవాలు నిర్వహించాలని ఆదేశించారు.పండుగ అంటే మామూలు పండుగ కాదు వేల కోట్ల రూపాయలతో గ్రామాల అభివృద్ధి బాటకు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే పల్లె పండుగ అన్ని గ్రామాలలో విజయవం తంగా సాగుతోంది. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని 13,326 గ్రామాలలో మొత్తం 30 వేల పనులు చేపట్టాలనే బృహత్ సంకల్పంతో రూ.4,500 కోట్లు ఖర్చు చేసి.. పల్లెలకు వెలుగులు నింపనున్నారు. అంతేకాదు జాబ్ కార్డు ఉన్న ఏ ఉపాధి హామీ కూలీ కూడా ఖాళీగా ఉండరాదన్నది కూడా పవన్ లక్ష్యం. అందుకే గ్రామసభలు నిర్వహిస్తూ.. ఎక్కడికక్కడ అభివృద్ధి ప్రణాళికలు కూడా సిద్ధం చేస్తున్నారు అధికారులు. ఇలా పవన్ నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా పల్లె పండుగ విజయవంతంగా సాగుతోంది. అంతే ప్రజా స్పందన కూడా వస్తోంది. అందుకే కాబోలు సుధీర్ఘ రాజకీయ చరిత్ర గల సీఎం చంద్రబాబు తాజాగా ప్రకటన విడుదల చేశారు. పవన్ ను అభినందిస్తూ.. రానున్న రోజుల్లో ఇలాంటి మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పల్లెల్లో సంతోషాలు నింపేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పేందుకు చాలా సంతోషిస్తున్నా నంటూ చంద్రబాబు ప్రకటించారు. అయితే పవన్ మాత్రం తన సినిమా డైలాగ్ మాదిరిగా.. తగ్గేదెలే అంటూ తనదైన స్టైల్ లో పాలనా అంశాలపై దృష్టి సారించి దూసుకుపోతున్నారు.

# యూబ్యూటర్లకు అదిరిపోయే న్యూస్.. ఆదాయం పెరిగేలా కొత్త ఫీచర్



ప్రముఖ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ యూట్యూబ్‌కు ఉన్న ఆదరణ ఎలాంటిదో ప్రత్యేకంగా చెప్పాల్సిందే. ప్రపంచవ్యాప్తంగా ఈ యాప్‌కు విపరీతమైన క్రేజ్ ఉంది. యూట్యూబ్ ద్వారా ఎంతో మంది తమ ట్యాలెంట్‌ను ప్రపంచాన్ని చాటుకుంటున్నారు. అంతేనా భారీగా ఆదాయం సైతం ఆర్జిస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా క్రియేటర్ల కోసం కొత్త ఫీచర్‌ను తీసుకొచ్చింది యూట్యూబ్. క్రియేటర్లకు ఆదాయం పెంచడమే లక్ష్యంగా ఈ కొత్త ఫీచర్‌ను తీసుకొచ్చారు. షాపింగ్ అఫ్లియేట్ ప్రోగ్రామ్ పేరుతో యూట్యూబ్ కొత్త ఫీచర్‌ను పరిచయం చేసింది. ఈ ఫీచర్ సహాయంతో ర్హులైన క్రియేటర్లు తన వీడియోల్లో ఉత్పత్తులను ట్యాగ్ చేసి ఆదాయాన్ని సంపాదించుకోవచ్చు. కాగా ఈ ఫీచర్ ఇప్పటికే దక్షిణ కొరియా, అమెరికా లాంటి దేశాల్లో అందేబాటులోకి రాగా.. ఈ సేవల్ని తాజాగా మరిన్న దేశాలకు విసర్తించేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఇందులో భాగంగా యూట్యూట్ తాజాగా ఈ సేవలను భారత్లోనూ లాంచ్ చేసింది. ఇందుకోసం గాను మింత్రా, ఫ్లిప్‌కార్ట్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. అర్హులైన కంటెట్ క్రియేటర్లందరికీ ఈ సదుపాయం అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు యూట్యూబ్ తెలిపింది. ఈ ఫీచర్‌ను పొందాలంటే క్రియేటర్లు ముందుగా యూట్యూబ్ షాపింగ్‌లో సైనప్ అవ్వాల్సి ఉంటుంది. మీ దరఖాస్తును యూట్యూబ్ అమోదం తెలిపిన తర్వాత ఈ సదుపాయాన్ని యాక్సెస్ చేసుకోవచ్చు. దీంతో యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేసే వీడియోలు, షార్ట్‌లు, లైవ్‌స్ట్రీమ్‌లో ఉత్పత్తులను ట్యాగ్ చేయొచ్చు. యూజర్లకు ఆ ఉత్పత్తులు నచ్చితే పక్కనే ఉన్న షాపింగ్ సింబల్‌పై క్లిక్ అప్రొడక్ట్ వివరాలు కనిపిస్తాయి. దీనికోసం వేరే బ్రౌజర్ పేజ్‌కు కూడా వెళ్లాల్సిన పనిలేదు. అక్కడే ఉత్పత్తి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చన్నమాట. ఈ సేవల్ని తాజాగా మరిన్న దేశాలకు విసర్తించేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఇందులో భాగంగా యూట్యూట్ తాజాగా ఈసేవలను భారత్లోనూ లాంచ్ చేసింది. ఇందుకోసం గాను మింత్రా, ఫ్లిప్‌కార్ట్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. అర్హులైన కంటెట్ క్రియేటర్లందరికీ ఈ సదుపాయం అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు యూట్యూబ్ తెలిపింది.అంతేకాదు నచ్చిన ప్రొడక్ట్‌ని అక్కడే పిన్ చేసుకునే అవకాశం కూడా కల్పించారు.